తిరువరంగత్తముదనార్ విరచిత

# ఇరామానుశనూత్తందాది

## దివ్యసూర్యాలోక వ్యాఖ్యానసహితము



తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

T.T.D. Religious Publications Series No. 1027

Price :

*శ్రీమతే రామానుజాయ నమః*

భగద్రామానుజులవారికి కూరత్తాళ్వారులు ముఖ్యశిష్యులు, ఆంతరంగికులు. కూరత్తాళ్వారులకు 'తిరువరంగత్తముదనారు' ప్రముఖ శిష్యుడు. వీరికి శ్రీరంగామృతకవి అని నామాంతరం. వీరు శ్రీరంగవాసి, శ్రీరంగనాథులవారి ఆలయంలో పౌరోహిత్యం నిర్వహించేవారు, విద్వత్కవి.

తిరువరంగత్తముదనారు 'ఇరామానుశనూత్తందాది' అనే దివ్యప్రబంధాన్ని రచించి రామానుజులవారి ఆమోదముద్రచే ప్రకాశితం చేశారు. దీనికి ద్రావిడవేదమగు నాలాయిరదివ్యప్రబంధంలోకూడా సముచితస్థానం ఉంది.

ఈ రచన నూటయెనిమిది గాథలతో (పాశురాలతో) 'ఇరామానుశన్' అనే మకుటనియమంతో భగద్రమానుజుల దివ్యస్తుతి చేసింది. ప్రపన్నులు ఈ రచనను గాయత్రీ మంత్రంవలె అనుదినం జపిస్తారు. కనుక దీనికి 'ప్రపన్న గాయత్రి' అనే పేరు రూఢమైంది.

శ్రీరామానుజులవారి కీర్తి వైభవవిశేషాలను, సరళసుందరమైన శైలిలో వెల్లడించిన ఈ దివ్యప్రబంధం - ప్రస్తుతం విశేష వ్యాఖ్యానంతోకూడా వెలువడింది.

ఈ దివ్య ప్రబంధాన్ని శ్రీవైష్ణవలోకం, శ్రీరామానుజులవారిదాసులు, పాఠకలోకం తప్పక చదవండి, చదివించండి, తరించండి.

Published by Dr. D. Sambasiva Rao, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams, Tirupati and Printed at T.T.D. Press, Tirupati.

తిరువరంగత్తముదనార్ విరచిత

# ఇరామానుశనూత్తందాది

## దివ్యసూర్యాలోక వ్యాఖ్యానసహితము

వ్యాఖ్యాత

**ఆసూరి శ్రీనివాసాచార్యులు**

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

**2016**

**Tiruvarangattamudanar's**
# IRĀMĀNUŚA NŪTTANDĀDI

**'DIVYA SŪRYĀLŌKA' Commentary**

**By**
**Asuri Srinivasacharyulu**

T.T.D. Religious Publications Series No. 1027
© All Rights Reserved

*First Edition :* 2014

*Second Edition :* 2016

*Copies :* 2000

*Published by :*
**Dr. D. Sambasiva Rao**, I.A.S.
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

*D.T.P:*
Chief Editor's Office,
TTD, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

## ముందుమాట

శ్రీవైష్ణవసంప్రదాయంలో ఆళ్వారుల, ఆచార్యుల స్థానం ప్రముఖంగా కనిపిస్తుంది. పన్నిద్దరాళ్వారుల పాశురాలను ఒక గ్రంథంగా క్రోడీకరించిన వారు శ్రీనాథమునులు. వీరు మొదటిదశ వైష్ణవాచార్యపరంపరలో ప్రధానులు. వీరి తరువాత యామునాచార్యులు, రామానుజాచార్యులు ఆ సంప్రదాయాన్ని స్థిరపరచి లోకంలో వ్యాప్తిచేసిన మహానుభావులు. నాథమునులు క్రోడీకరించిన గ్రంథంలో నాలుగువేల పాశురాలు ఉండడం వల్ల అది 'నాలాయిర దివ్యప్రబంధం' గా పేరుపొందింది. వైష్ణవ భక్తితత్త్వాన్ని, వైష్ణవ క్షేత్రాల ప్రాశస్త్యాన్ని సమగ్రంగా వివరించే ఈ గ్రంథం ద్రావిడవేదంగా భావింపబడుతూ ఉంది. జీవుడు, దేవుడు, ప్రకృతి అనే మూడంశాలకు అస్తిత్వమున్నదని చెప్పే సంప్రదాయం శ్రీ సంప్రదాయం. దీనికి విశిష్టాద్వైత సంప్రదాయమని రూఢి ఏర్పడింది. ఈ సంప్రదాయం నాథమున్యాది ఆచార్యుల కాలంలోనే రూపొందినా ప్రసిద్ధి పొందింది మాత్రం రామానుజాచార్యుల కాలం లోనే.

విశిష్టాద్వైత సంప్రదాయాన్ని సుస్థిరపరచడానికి, శ్రీమన్నారాయణుడే పరతత్త్వమని నిరూపించడానికి రామానుజులవారు శ్రీభాష్యాది గ్రంథాలు రాశారు. విశిష్టాద్వైతం రామానుజులమూలంగా ఒక మహాసంప్రదాయంగా విశ్వవ్యాప్తమైంది. రామానుజులు లక్ష్మణుని అంశతో జన్మించినట్లు చెపుతారు. అందుకే వారికి లక్ష్మణాచార్యులని కూడా పేరేర్పడింది. శ్రీమన్నారాయణుని పాదపద్మాలపై మనస్సును నిలిపి సర్వమూ మరచినందువల్ల వీరు భగవద్రామానుజులని సార్థకనామధేయులైనారు. ఈ సంప్రదాయా న్ననుసరించి భగవంతునికంటే భగవద్భక్తులైన ఆచార్యులకే గొప్పస్థానముంది. ఆచార్యసేవ భగవత్సేవకన్నా గొప్పది. అదే మోక్షపదవిని అందిస్తుంది. అందువల్లనే భగవద్రామానుజాచార్యులవారు శ్రీవైష్ణవలోకంలో తిరుగులేని ఆచార్యులుగా ముముక్షువులను అనుగ్రహిస్తున్నారు. వైష్ణవ దేవాలయాలలో రామానుజాచార్యులవారి సన్నిధి కూడా ఉండడాన్ని బట్టి వారికున్నట్టి ప్రాధాన్య ప్రాభవాలు వ్యక్తమవుతున్నాయి.

విశిష్టాద్వైత సంప్రదాయ ప్రచారాన్ని రామానుజులవారు కొందరు శిష్యులకు అప్పజెప్పి వారిని ఆ కార్యంలో నిమగ్నులయ్యేటట్లు చేశారు. వీళ్లు గురువుగారినే దైవంగా భావించి అనేకరకాలుగా స్తుతించారు. అప్పటినుండి రామానుజుల శిష్యప్రశిష్యులు ఆ స్తుతులను ప్రచారం చేస్తూ రామానుజ స్మరణే మోక్షప్రాప్తికి మార్గమని విశ్వసిస్తున్నారు. అలాంటి ప్రశిష్యులలో తిరువరంగత్తముదనార్ ఒకరు. వీరు రామానుజులను కీర్తించడానికి **'ఇరామానుశనూత్తందాది'** అనే ప్రబంధాన్ని రచించారు. తమిళభాషలోని ఈ ప్రౌఢప్రబంధం రామానుజులయందే ప్రపత్తి కలవారు సులభంగా సంసారసాగరాన్ని దాటగలరని ప్రబోధిస్తున్నది. ప్రపన్నులచే నుతింపబడే యతిరాజైన లక్ష్మణమునీంద్రులే పరమప్రాప్యులని ప్రకటిస్తున్న ఈ ప్రబంధం ప్రపన్నగాయత్రిగా రూపొందించబడింది.

రామానుజ సంప్రదాయకులైన భక్తపాఠకులకందరికి పఠనయోగ్యం, ఆచరణయోగ్యం చేయడానికి రామానుజ శిష్యపరంపరకు చెందినవారే అయిన శ్రీ ఆసూరి శ్రీనివాసాచార్యులు ఈ ప్రౌఢప్రబంధానికి వ్యాఖ్యానం రచించారు. సరళంగాను, స్పష్టంగాను రచింపబడిన**ఇరామానుశనూత్తందాది** వ్యాఖ్యానం పఠితలకు సులభగ్రాహ్యంగా ఉంటూ వాళ్ల ఆధ్యాత్మికావసారాన్ని తీర్చగలుగుతుందనడంలో సందేహం లేదు. సూర్యాలోకనంతో లోకంలోని చీకట్లు పారిపోయి వెలుగు నిండినట్లు రామానుజ దివ్యస్తుతి పఠనంతో సాధకుల మానసాలలో ఆధ్యాత్మికజ్ఞానజ్యోతి ప్రకాశిస్తుందన్న ఆశయంతో శ్రీనివాసాచార్యులు ఈ వ్యాఖ్యకు ఆపేరు పెట్టినట్లుంది. ఈ వ్యాఖ్యానగ్రంథాన్ని ఆస్తికులైన పాఠకులు ఆదరించి ఆధ్యాత్మికజ్ఞానం పొందగలరని ఆకాంక్ష.

*సదా శ్రీవారి సేవలో....*

**కార్యనిర్వహణాధికారి**

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.







# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఇరామానుశనూత్తందాది - ప్రాముఖ్యము | xi-xii |
| 2. | విజ్ఞాపనము | xiii-xiv |
| 3. | తనియన్లు | xv-xx |
| 4. | ఇరామానుశనూత్తందాది | 1-141 |
| 5. | ఇయల్‌శాత్తుత్తనియన్లు | 142-149 |
| 6. | ఈ దివ్యప్రబంధము - గ్రంథకర్త | 150-152 |
| 7. | ఇరామానుశనూత్తందాది త్తనియన్ కారికై | 153 |
| 8. | శ్రీభగవద్రామానుజస్తుతిః | 154-172 |

## ఇరామానుశనూత్తందాది - ప్రాముఖ్యము

ఈ గ్రంథము పఠించుట ముముక్షువుల కత్యంతావశ్యకమనుటను గూర్చి ప్రపన్నామృతము 125 వ అధ్యాయమునుండి ప్రమాణశ్లోకములు.

**శ్లో|| యతీంద్రపూజనం నిత్యం కుర్వం స్తద్భక్తితో వసేత్**
**పఠన్ ప్రపన్నగాయత్రీం యతీంద్రవిషయాం శుభామ్ (71)**

ప్రతినిత్యము శ్రద్ధాభక్తులతో యతిరాజగు రామానుజులనుపూజించుచు తత్స్తుతియగు ప్రపన్నగాయత్రి అను ఈ దివ్యప్రబంధమున్శ్రీవైష్ణవుడు తప్పక పఠింపవలెను.

**శ్లో|| తత్కైంకర్యరతస్సమ్యక్ కాలం వ్యపనయన్ సదా**
**యతీంద్రపూజనాత్సద్యో నరో నిష్కల్మషో భవేత్ (72)**

రామానుజకైంకర్యైకాసక్తచిత్తుడై కాలక్షేపము చేయవలెను. తత్పూజ ఒక్కటిచే మాత్రమే నరుడు సర్వపాపవినిర్ముక్తుడగును.

**శ్లో|| తస్మాత్ ప్రపన్నగాయత్రీం భక్త్యా పఠతి యః పుమాన్**
**స సర్వపాపనిర్ముక్తో బ్రహ్మలోకే మహీయతే (73)**

దీనిని త్రికరణశుద్ధిగా పారాయణము చేయువాడు సకలపాప విముక్తుడై బ్రహ్మలోకమున సంపూజ్యుడగును.

**శ్లో|| క్వాఽపి ప్రపన్నగాయత్ర్యాః పాఠకో దుర్లభో భువి**
**తస్మాత్ ప్రపన్నగాయత్ర్యాః పారాయణమతంద్రితైః (74)**

ప్రపన్నగాయత్రిని పఠించువారీలోకమున దుర్లభులు. కాననే దానిని సావధానముగా పఠింపదగును.

**శ్లో॥ కర్తవ్యం వైష్ణవైర్నిత్యం యావజ్జీవం ముముక్షుభిః**
**శ్రీరంగార్యకృతాం దివ్యాం యతీంద్రవిషయాం శుభామ్ (75)**

తిరువరంగత్తముదనారను నామాంతరమున విలసిల్లు శ్రీరంగామృతకవిశేఖరునిచే ఈ దివ్యప్రబంధము యతిరాజు విషయమున నిర్మితము. దీనిని ప్రపన్నులాజీవనపాఠముచేసి తమకు తామే శుభమును చేకోర్చుకొనవలెను.

**శ్లో॥ ప్రతిపద్య మహాదివ్య రామానుజపదాంకితమ్**
**అష్టోత్తరశతైః పద్యైః సదా తాం సంహితాం పరామ్ (76)**

ప్రతిపద్యమును రామానుజ దివ్యపదాంకితమైనందుననే ప్రతిపద్య రసోమయమైనది ఈ దివ్యప్రబంధము. ఇది అష్టోత్తరగాథాప్రమిత మహాసంహిత. (108 పూసలుగల తులసీమాలవంటిదే యిదియును.)

**శ్లో॥ సర్వప్రారబ్ధసంహర్త్రీం మోక్షదానైకపత్రికామ్**
**వేదాంతసారాం మహతీం నిస్తులాం నిఖిలార్థదామ్ (77)**

ఇది సకల ప్రారబ్ధదూరీకరణచణము. మోక్షదాన సమర్థమగు పత్రిక. సర్వవేదాంతసారము. మిక్కిలి గొప్పది. నిస్తులము. సర్వార్థప్రదము.

**శ్లో॥ ఏతాం ప్రపన్నగాయత్రీం భక్త్యా పఠతి యః పుమాన్**
**సర్వపాపవినిర్ముక్తో యాతి విష్ణోః పరం పదమ్ (78)**

ఇట్టి యీ ప్రపన్నగాయత్రిని భక్తిపూర్వకముగా పఠించువాడు సర్వపాప వినిర్ముక్తుడై శ్రీమహావిష్ణువుయొక్క పరమపదమును నిస్సంశయముగా చేరుకొనును.

# విజ్ఞాపనము

**శ్లో॥ "పురాణమిత్యేవ న సాధు సర్వం**
**న చాపి కావ్యం నవమిత్యవద్యం,**
**సన్తః పరీక్ష్యా౽న్యతరద్భజన్తే**
**మూఢః పరప్రత్యయనేయబుద్ధిః"**

శ్రీమన్నారాయణుడు శ్రీదేవి ద్వారా భూలోకమునకు ప్రవర్తింపజేసినందున విశిష్టాద్వైతసిద్ధాంతమునకు శ్రీసంప్రదాయమని పేరు రూఢమయినది. క్రమశః భాగవతోత్తముల పరంపరగా విశ్వవ్యాప్త మయినందున భాగవతసంప్రదాయమని గూడ దీనికి నామాంతర మేర్పడినది. ఈ సిద్ధాంతమును విష్వక్సేనులద్వారమున శఠకోపులనబడు నమ్మాళ్వారులు అధికరించినారు. వీరు పన్నిద్దరాళ్వారులనబడు దివ్యసూరులలో ప్రముఖులు. వీరి శ్రీముఖసూక్తిపరీమళమే తిరువాయ్‌మొళి అను దివ్యప్రబంధము. భక్తామృతము, విశ్వజనానుమోదనము, సర్వార్థదము అయిన ఈ శఠకోప వాఙ్మయము సహస్ర శాఖోపనిషత్సమాగమమయినందున ద్రావిడ వేదసాగరమని వాసి గాంచి నట్టిది.

విశిష్టాద్వైతసిద్ధాంతరహస్యము లన్నిటికిని మహాత్ములగు ఈ పై దివ్యసూరుల ముఖకమల వినిస్సృతమగు నాలాయిరదివ్యప్రబంధమే ఆకరము. నాల్గువేలపాశుర (పద్య) ములు గలది గాన ఇది నాలాయిర మయినది. వైదికులకు చతుర్వేదము లెట్టివో నాలాయిరము శ్రీవైష్ణవుల కట్టిది.

సుమారు వేయివత్సరములకు పూర్వము ఈసిద్ధాంతమును ఆసేతు శీతాచలము విరివిగా ప్రవర్తింపజేసినవారు భగద్రామానుజులవారు. లక్ష్మణస్వామి అంశమున అవతరించినందున వీరికి లక్ష్మణార్యులని గూడ నామాంతరము. రామానుజులన రాముని తమ్ముడనియే గదా అర్థము! తమ అకుంఠితకృషిచేతను సదాచరణచేతను ఈమతమును వీరెంత వృద్ధిలోనికి తెచ్చినారనగా ఈదర్శనమునకు శ్రీరామానుజదర్శనమనియే పేరు రూఢమయినది.

రామానుజులవారు మతప్రచారమునకై డెబ్బదినలుగురు గృహస్థులగు సింహాసనాధిపతుల నేర్పాటు చేసిరి. తన్మతానుయాయులందరు ప్రతిపాద్యు డగు శ్రియఃపతిని గాక ఆచార్యచూడామణి యగు శ్రీరామానుజులనే పరమప్రాప్యముగా ఎంచినవారు కాననే నారాయణనామస్మరణమునకు మారుగా రామానుజస్మరణమే మోక్షప్రాప్తిమార్గమని వారి అధ్యవసాయము. ఈ విషయము ద్రావిడమున గురుపరంపరాప్రభావమునను, సంస్కృతమున ప్రపన్నామృతమునను, ఆంధ్రమున ఆచార్యసూక్తిముక్తావళియందును ప్రపంచితము.

ఆదిశేషావతారులైన యీ రామానుజుల మహిమాతిశయము వర్ణింప నేరితరము! అయినను వారి ప్రశిష్యులగు తిరువరంగత్తముదనార్ అను మహాప్రౌఢకవి తమ పరమాచార్యులగు రామానుజులవారి స్తుతిని ప్రౌఢ ప్రబంధరీతిలో ప్రతిపాదించు ఈదివ్యప్రబంధమును నిర్మించిరి. రామానుజుల ఆమోదముద్రగూడ దీనిపై పడినది. బ్రాహ్మణులకు గాయత్రీమంత్రమువలె ప్రపన్నుల కనుదిన జప్యమయినందున ఇది 'ప్రపన్నగాయత్రి' అనబడినది. విష్ణుచిత్తుల తిరుప్పల్లాణ్డు నాలాయిరమునకు ప్రారంభగ్రంథము కాగా దానికి నిగమనప్రబంధమని పేర్వడసిన ఈ దివ్యకావ్యప్రాశస్త్యము వేరుగా నుడువనేల!

భగవదభిరుచియను మా తిరుప్పావు లఘువ్యాఖ్యకు విజ్ఞలోక మాశాతీతముగనే విలువ కట్టినది. దానితో ఆత్మప్రత్యయము పెరిగి శ్రీచరణ రేణుకటాక్షమే మరల ఈ దివ్యప్రబంధవ్యాఖ్య దివ్యసూర్యాలోకముగా ఈ సాధకుని లేఖిని నుండి యీ రీతిగ వెలువడుచున్నది. దీనికి లభించు ఆదరాభిమానములను బట్టి యిట్టి వ్యాఖ్యలు మరికొన్ని యీ లేఖిని నుండి వెలువడగలవు.

సుధీవిధేయుడు,
"శ్రీచరణరేణువు"

శ్రీమతే రామానుజాయ నమః

# తనియన్లు

## (స్తుతిపద్యములు)

శ్లో॥ శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్,
యతీంద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్.

శ్లో॥ లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్,
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్.

శ్లో॥ యో నిత్యమచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే.

శ్లో॥ మాతా పితా యువతయస్తనయా విభూతి
స్సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా.

శ్లో॥ భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాఙ్ఘ్రిరేణు పరకాలయతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్.

శ్లో॥ శ్రీరంగార్య కృపాపాత్రం రామానుజ పదాశ్రయం,
శ్రీనృసింహార్య సత్పుత్రం జగన్నాథగురుం భజే.

శ్లో॥ వందే వందారు వాత్సల్యే స్వాచార్య పదపంకజే,
యత్సేవనా దీదృశోఽయం జాతో విద్యావిశారదః.

శ్లో॥ శ్రీమాన్ వేంకటతాతార్యో వైయాకరణ కేసరీ,
అస్మద్దేశికవర్యో మే సన్నిధత్తాం సదా హృది.

శ్లో॥ యత్పాదపద్మప్రావణ్యా దభవం జ్ఞానలేశవాన్,
వన్దే తం విష్ణుభక్తాగ్ర్యం వకుళాభరణం మునిమ్.

కర్త: వేదప్పిరాన్ భట్టర్ –

**శ్లో॥ మున్నై వినై యకల మూఙ్గిఱ్కుడి యముతన్**
**పొన్నమ్కళ ల్కమలప్పో తిరణ్డుమ్, ఎన్నుడై య**
**శెన్నిక్కణి యాక చ్చేర్తినేన్, తేన్పులత్తా**
**ర్కెన్ను క్కడవుడై యేన్ యాన్.** 1

**టీక:** మున్నై = మునువు చేసిన. వినై = పాపములు, అకల = తొలగుటకై, మూఙ్గిల్ + కుడి = మూఙ్గిల్ అను(వేణు) వంశమున (అవతరించిన), అముదన్ = తిరువరంగత్తముదనారుయొక్క. పొన్ + అమ్ = బంగారము వలె అందమైన, కమలమ్ + పోదు = తామరపూవుల వంటి, కళల్ = శ్రీచరణములు, ఇరణ్డుమ్ = రెంటిని, ఎన్ + ఉడైయ శెన్నిక్కు = నాయొక్క శిరస్సుకు, అణి + ఆక = ఆభరణముగా, శేర్త్తినేన్ = చేకూర్చుకొన్నాను. యాన్ = (అట్టి) నేను, తెన్పుల త్తార్క్కు = దక్షిణదిశలో ఉండువారికి (యమభటులకు), ఎన్నుక్కు = ఎందుకు, కడవుడైయేన్ = స్వాధీనుడను కావలెను :



**వివ:** ఈ దివ్యప్రబంధరత్నమును అనుగ్రహించిన తిరువరంగత్తముదనారు అను కవీంద్రునియొక్క శ్రీచరణకమలద్వయమును చూడామణిగా ధరించిన నేను దక్షిణదిశాధిపతి యగు యమధర్మరాజు కెట్లుస్వాధీనుడ నగుదును ?

* * *

**కర్త:** వేదప్పిరాన్ భట్టర్–

**శ్లో॥ నయన్తరు పేరిన్బ మెల్లామ్పళు తెన్ఱు నణ్ణినర్పాల్,**
**శయమ్ తరు కీర్తి యిరామానుశముని తాళిణై మేల్,**
**ఉయర్న్ద కుణత్తు త్తిరువరఙ్గత్తము తోఙ్గు మన్బా**
**లియమ్బుమ్ కలిత్తుఱై, అన్దాతియోత విశై నెఞ్జమే !** 2

**టీక:** నెఞ్జమ్ = ఓ మనసా:, నయమ్ = (శబ్దాది) విషయ(సుఖ) ములు, తరు = ఇచ్చునట్టి, పేర్ = గొప్ప, (తుచ్ఛమైన), ఇన్బమ్ = ఆనందము, ఎల్లామ్ = అంతయును, శయమ్ = (సంసార) జయమును, తరు = ఇచ్చునవి (అని), కీర్తి = కీర్తిగల, ఇరామానుశముని = భగవద్రా మానుజులవారి, తాళ్ + ఇణైమేల్ = చరణ యుగళిపై, ఉయర్న్ద = వర్ధిల్లుచున్న, కుణత్తు = సద్గుణసంపద గల, తిరువరఙ్గత్తముదు = తిరువరంగత్తముదనారు, ఓఙ్గుమ్ = పెరుగుచున్న, అన్బాల్ = ప్రీతితో, ఇయమ్బుమ్ = పలికిన, కలిత్తుఱై = కలిత్తుఱై అను ఛందస్సుతో బద్ధ మైన, అన్దాతి = ఈ రామానుశనూత్తందాదిని, ఓత = అధ్యయనము చేయుటకు, ఇశై = (దయతో) సమ్మతింపుమా:

**వివ:** "ఓ మనసా! విషయము లిచ్చు తుచ్ఛసుఖములు మీసాలపై తేనియలు అను జ్ఞానమును తన్నాశ్రయించు ప్రపన్నులకు కల్గించి వారికి అసార మగు సంసారముపై విజయముసాధించి యిచ్చు సామర్థ్య వై భవములు

గలది భగవద్రామానుజుల చరణరాజీవయుగళి. అట్టి యతి రాజుల వారిని లక్ష్యముగా నుంచుకొని భాగవతోత్తమ గుణవర్ణనైక తత్పరుడగు శ్రీరంగామృతకవి యను నామాంతరము గల యీ మహాకవిచే భక్తిపూర్వకముగా రచింపబడినది సుమా యీ వరిష్ఠకృతి ! 'కలిత్తుఱై' అను వృత్తములతో సుబద్ధమై ద్రావిడఛందోరూప మైన యీ దివ్యప్రబంధము నధ్యయనము చేయుటకు యిపుడే సంకల్పము చేయుము. ఆలసింపకుము. 'ఆలస్యా దమృతం విషమ్' గదా ! " అని పల్కుచున్నారు కవిస్తుతిపరముగా ఈ రెండు పాశురములను అనుగ్రహించిన శ్రీ వేదప్పిరాన్ భట్టర్‌వారు. ఈ స్తుతి అంతాదిరూపము, అనగా ముక్తపదగ్రస్తము. ఒక పద్యాంతమున వదలిన పదమును ఆగామిపద్యాదిని గ్రహించుటయే అంతాదియను ద్రావిడకావ్యభేద లక్షణము.

ఈ కృతిరత్నము ఏకావళి వలె కంఠధారణయోగ్యము. ప్రౌఢమయ్యును ఇది యీ విలక్షణ ప్రక్రియచే సులభముగా ధారణయోగ్య మయినది. ఇట్టివి గదా భగవద్రామానుజ పదాంకితమైన యీ దివ్య ప్రబంధరత్న మహిమ వైభవములు !

* * *

**కర్త:** తిరువరంగత్తముదనార్‌తో పాటు మరికొందరు పెద్దలు.

**శ్లో॥ శొల్లిన్‌తొకై కొణ్డునతడిప్పోతుక్కు త్తొణ్డు శెయ్యుమ్,**
**నల్ల న్బ రేత్తు మున్నామ మెల్లా మెన్తన్ నావినుళ్ళే,**
**అల్లుమ్ పకలు మమరుమ్‌పడి నల్‌కు, అఱుశమయ**
**వెల్లుమ్ పరమ విరామానుశ వితెన్ విణ్ణప్పమే** 3



**టీక:** అఱు = ఆరు, శమయమ్ = (వేదబాహ్య) మతములను, వెల్లుమ్ = ఖండించిన, పరమ = సర్వోత్కృష్టులైన, ఇరామానుశ = ఓ రామానుజా! ఉనదు = మీ యొక్క, అడిప్పోదుక్కు = పాదపద్మములందు, తొణ్డు = స్తోత్రము (వాచికకైంకర్యము), శెయ్యుమ్ = చేయునట్టి, నల్ = మంచి, అన్బర్ = భక్తిగల యీ కవివరునిదైన, శొల్లిన్ = ఈ దివ్యవాణీమాలిక యొక్క, తొకై = (108) సంఖ్యను, కొణ్డు = (మనసా) గ్రహించి, ఏత్తుమ్ = స్తుతించుచున్న, ఉన్ = దేవరయొక్క, నామమ్ = తిరునామములు, ఎల్లామ్ = అన్నియును, ఏన్‌తన్ = నాయొక్క, నావిన్ + ఉళ్ళే = నాల్క లోపల, అల్లుమ్ పకలుమ్ = రాత్రింబగళ్ళు, అమరుంపడి = అమరునట్లు, నల్కు = అనుగ్రహింపుము, ఇతు = ఇదే, ఎన్ = నాయొక్క, విణ్ణప్పమ్ = విన్నపము.

**వివ:** వేదబాహ్యములగు షణ్మతములను ఖండించిన శ్రీరామానుజా ! మీపాద కమలార్చనాపరాయణుడును, పరమభక్తాగ్రగణ్యుడును నైన తిరువరంగ త్తముదనారు మీ ఆశ్రితవాత్సల్యాది గుణములను యథాశక్తిగా త్వన్నామాంకితముగా వర్ణించిన అష్టోత్తరశతగాథా ప్రమితమగు ఈ దివ్యప్రబంధము సదా నాజిహ్వారంగమున నర్తన మాడునట్లను గ్రహింపుమా !

* * *

**కర్త:** సోమాశి యాణ్డాన్. (దీనిని తిరునారాయణపుర ప్రాంతీయులు మాత్రమే అనుసంధింతురు.)

**పా॥ ఇనియెన్‌కుఱై నమక్కెమ్బెరుమానార్ తిరునామత్తినాల్**
**మునితన్ద నూత్తెట్టు చ్చావిత్తిరి యెన్ను నుణ్పొరుళై,**
**కృలి తన్ద శెఞ్జొల్ కలిత్తుఱైయన్దాతి పాడి త్తన్దాన్,**
**పునితన్ తిరువరత్తజ్గము తాకియ పుణ్ణియనే** 4

**టీక:** ముని = సర్వేశ్వరుడు, తన్ద = (చతుర్ముఖబ్రహ్మకు) ఇచ్చిన, నూత్తు + ఎట్టు = నూటయెనిమిదిమార్లు జపింపదగిన, శావిత్తిరి ఎన్నుమ్ = సావిత్రియను (గాయత్రీ) మంత్రముయొక్క, నుణ్ = సూక్ష్మ మైన, పొరుళై = అర్థమును, ఎమ్బెరుమానార్ = ఉదైయవరుల (శ్రీరామానుజుల) యొక్క, తిరునామత్తాల్ = తిరునామములచేత, కలి = సామర్థ్యమును, తన్ద = ఈయ దగిన. శెమ్ + శొల్ = సుభగ శబ్దరూపమై, కలిత్తుఱై = కలిత్తుఱై అను ఛందస్సుతో నిర్మితమై, అన్దాతి = అన్తాదిరూపమైన యీ ప్రబంధమును, పాడి = గానయోగ్యముగా సృష్టించి, పునితన్ = పవిత్రులై, తిరువరఙ్గత్తముదన్ + ఆకియ = తిరువరంగత్తముదనా రనెడు, పుణ్ణియన్ = పుణ్యాత్ములు, తన్దాన్ = ఇచ్చినారు, ఇని = ఇక మీద, నమక్కు = మనకు, ఎన్ = ఏమి, కుఱై = కొరత !

**వివ:** సృష్టిసమయమున చతుర్ముఖ ప్రజాపతికి సర్వేశ్వరు డుపదేశించిన గాయత్రీమంత్రసారము సంగ్రహించి అతిసుందరమైన యీ ప్రబంధమును భగవద్రామానుజస్తుతిగా విరచించినారీ కవిలోక చూడామణి. పరమపవిత్రులైన యీ శ్రీరంగామృతకవీంద్రులు దీనిని లోకమున సృష్టించిన తర్వాత మన కిక ఏమి కొరత !

* * *

# ఇరామానుశనూత్తందాది

## (ఆంధ్ర టీకా వ్యాఖ్యలతో)

**పా॥ * పూమన్ను మాదు పొరున్దియమార్ బన్, పుగళ్ మలిన్ద**
**పామన్నుమాఱ నడిపణిన్దుయ్న్దవన్, పల్కలైయోర్**
**తామ్ మన్నవన్ద విరామానుశన్ శరణారవిన్దమ్,**
**నామ్ మన్ని వాళ, నెఞ్జే శొల్లువో మవన్ నామఙ్గళే.** **1**

**టీక:** నెఞ్జే = ఓ హృదయమా, పూ = (తామర) పువ్వున, మన్ను = నిత్య నివాసము చేయు, మాతు = (లోక) మాత (లక్ష్మీదేవి – ఆ పువ్వు వదలి వచ్చి), పొరున్దియ = నివసించు, మార్పన్ = భోగ్యమయిన వక్షము గలవాని (మాధవుని) యొక్క, పుగళ్ = కల్యాణగుణములు, మలిన్ద = పొంగి పొరలుచున్న, పా = పాశురములందు, మన్ను = నిష్ఠగల, మాఱన్ = శఠకోపులను నామాంతరము గల నమ్మాళ్వారుల యొక్క, అడి = శ్రీపాదములను, పణిన్దు = ఆశ్రయించి, ఉయ్న్దవన్ = ఉజ్జీవించిన (తరించిన) వారును, పల్ + కలైయోర్ = పలు శాస్త్రములందు నిష్ణాతులు సైతము, తామ్ = స్వయముగా, మన్న = ఆశ్రయించుటకు వీలుగ, వన్ద = (భువికి దిగి) వచ్చి (అవతరించి) న వారును అగు, ఇరామానుశన్ = రామానుజమునియొక్క, శరణారవిన్దమ్ = చరణారవిందములను, నామ్ = మనము, మన్ని = ఆశ్రయించి, వాళ = ఉజ్జీవించుటకు, అవన్నామఙ్గళే = ఆ యతిరాజుల దివ్యనామములను, శొల్లువోమ్ = కీర్తింతము (రమ్ము).

---

ఈ చిహ్నముగల వానిని రెండేసిమార్లు పఠించవలెను

# దివ్యసూర్యాలోకము
## అను లఘువ్యాఖ్య

కవి ఈ పాశురమున తమ హృదయమును "మనమా ! మన మా యతిపతి శ్రీచరణకమలముల నాశ్రయించి భవబంధము ఉత్తరించునట్లు వారి దివ్యనామముల ననుసంధింతము ర" మ్మని సంబోధించుచున్నారు.

పద్మమున నిత్యనివాసము చేయునట్టిది పద్మాదేవి. శైత్యసౌగంధ్య మార్దవాదులకు నెలవగునట్టి అట్టి పద్మమును గూడ వదలి మహాలక్ష్మి తద్దివ్యమంగళవిగ్రహ సౌందర్యాకృష్టయై మాధవుని వక్షస్సీమ నధివసించెను. శ్రీచరణరేణులిప్త వక్షస్కు డగుటయే శ్రీమన్నారాయణుని వరిష్ఠత. అట్టి లక్ష్మీపతియొక్క కల్యాణగుణవిశేషవర్ణనా ప్రచురమై యుండటయే దివ్యప్రబంధముల ఉపాదేయతకు నిదానము. ఆ ప్రబంధములందు గూడ భక్తామృతమును, విశ్వజనీనమును, సకలార్థ ప్రదమును, తిరువాయ్‌మొళి అను పేర ప్రసిద్ధమును నైన సహస్రగీతికి స్రష్టఅగుటచేతనే శ్రీశఠకోపసూరి ప్రపన్నజనకూటస్థులుగా శ్రీభాగవతసంప్రదాయాభిజ్ఞులచే సంకీర్తితులైనారు. ఆ శఠకోపుల చరణరాజీవములను సదా తమ కనన్యశరణ్యముగా భావించు ప్రపన్న జనైకమూర్ధన్యులు (బ్రహ్మసూత్ర) భాష్యకారులైన భగవద్రామానుజులు. ఎన్ని కళలు నేర్చినను ఆ రామానుజపద సమాశ్రయణము చేయని వారికి ముక్తి గగనకుసుమము. చేసినవారి కది కరబదరము. ఆ మహామహుని నామసంకీర్తనమే మన కిహపర తారకము సుమీ. కాన రామానుజ చతురక్షరినే మనము తారకమంత్రముగా జపింతము.



**పా॥ * కళ్ళార్ పొళిల్ తెన్నరఙ్గన్, కమలప్పదఙ్గళ్ నెఞ్జిల్**
**కొళ్ళా మనిశరై నీఙ్గి, క్కు రైయ ప్పిరానడిక్కీళ్**
**విళ్ళాదవన్బ నిరామానుశన్ మిక్క శీలమల్లాల్**
**ఉళ్ళా దెన్నెఞ్జు, ఒన్ఱఱియే నెనక్కు త్త పేరియల్వే. 2**

**టీక:** కళ్ = తేనెతో, ఆర్ = సమృద్ధమైన, పొళిల్ = తోటలు గల, తెన్ = అందమైన, అరఙ్గన్ = రంగనాథుని, కమలమ్ = తామరపువ్వువంటి, పదంగళ్ = శ్రీపాదములు, నెఞ్జిల్ = మనస్సులో, కొళ్ళా = నిలుపుకొనని, మనిశరై = మనుజులను, నీఙ్గి = వదలి, కుఱైయల్ = తిరుక్కుఱైయలూరులో (అవతరించిన), పిరాన్ = ఉపకారకు (లైన తిరుమఙ్గైయాళ్వారు) లయొక్క, అడిక్కీళ్ = శ్రీపాదమూలమును, విళ్ళాత = వీడని, అన్బన్ = భక్తిగల, ఇరామానుశన్ = రామానుజుల యొక్క, మిక్క = నిరవధికమగు, శీలమ్ = సౌశీల్యమును, అల్లాల్ = తప్ప, ఎన్‌నెఞ్జు = నామది, ఒన్ఱు = మరి (ఒకదానిని), ఉళ్ళాతు = తలపదు (ఇట్లు), ఎరక్కు = నాకు, ఉత్త = లభించిన. పేర్ = మంచి, ఇయల్వు = స్వభావమునకు, ఒన్ఱు = ఒక కారణము గూడ, అఱియేన్ = ఎరుగను.

**వ్యా:** ఈ కవివరుని మనస్సు యతిరాజుల కల్యాణగుణాంభోధిలో నిమగ్న మయ్యెను. ఇట్టి మహాపురుషార్థము తమకు నిర్హేతుకముగనే లభించె గదా అని వారాశ్చర్యపడుచున్నారు–

రంగనాథుని పేరైన తలపనట్టి పాపాత్ముల సంసర్గముననే యింతవరకు కాలము గడపుచున్న నా స్వాంత మిపు డాదుష్టులను వదలి తిరుమంగై యాళ్వారుల పాదసేవయందు కాలము గడపుచుండభగవద్రామానుజులవారి సౌశీల్యచింతాపరాయణైకప్రవణమై పోయినదే ! ఏమి ఆశ్చర్యమిది !! ఇది ఆ యాచార్యుల నిర్హేతుక కృపావిలసనమే గాని వేఱు గాదు !!!

**పా॥ పేరియల్ నెఞ్జే యడిపణిన్దే, నున్నైప్పేయ్ ప్పిఱవి**
**ప్పూరియరో డుళ్ళ శుత్తమ్ పులత్తి, ప్పొరువరుమ్శీర్**
**ఆరియన్ శెమ్మైయి రామానుశమునిక్క న్బు శెయ్యుమ్**
**శీరియ పేఱుడై యార్, అడిక్కీ ళెన్నైచ్చేర్త్తదఱ్కే. 3**

**టీక:** పేర్ = గొప్ప, ఇయల్ = స్వభావముగల, నెఞ్జే = (నా) మనమా ! పేయ్ = అసురమైన, పిఱవి = జన్మముగల, పూరియర్ + ఓడు = క్షుద్రులతో, ఉళ్ళ = (నాకు) గల, శుత్తమ్ = చుట్టరికమును, పులత్తి = వదలించి, పొరువు = సాటి, అరుమ్ = లేని, శీర్ = కల్యాణగుణాన్వితులును, ఆరియన్ = అచార్యులును, శెమ్మై = ఋజుస్వభావులును అగు, ఇరామానుశ మునిక్కు = రామానుజులపట్ల, అన్బు = భక్తి, శెయ్యుమ్ = చేయుటయే, శీరియ = గొప్ప, పేఱు + ఉడైయార్ = పరమపుషార్థముగా గల (కూరేశు వంటి) వారియొక్క, అడిక్కీళ్ = శ్రీచరణరేణువుల క్రింద, ఎన్నై = నన్ను, శేర్త్తదర్కే = చేర్చినందుకే, ఉన్నై = నిన్ను (నీకు), అడిపణిన్దేన్ = నమస్కరించినాను.

**వ్యా:** సంసారులను వదలి శ్రీరామానుజపాదకమలైక ప్రవణు లైన భాగవతోత్తముల శ్రీచరణరేణువు కాదగిన భాగ్యమును తమకు కల్గించిన తమచిత్తము నెట్లీ కవివర్యులు శ్లాఘించుచున్నారో !

మనసా, నీవెంత మంచిదానవు ! సత్కర్మానుష్ఠానమున కయోగ్యమైన నీచ కులమున జన్మించినందున అరిషడ్వర్గములకు వశుడనై నేను ఆసురప్రకృతి గల దుష్టుల సహవాసముతో కాలము గడపితిని. నీవు నా కిద్దానిని తొలగించి నిరుపమ శమాదిగుణసాగరులును, వాత్సల్యదయాశాంత్యాది సద్గుణాకరులును, శ్రీయతిరాజులయెడ భక్తినే పరమ పురుషార్థముగ నమ్మినవారును అయిన భాగవతో త్తముల శ్రీచరణకమలరేణువుగా నన్నొనరించినావు గదా ! “దీనికి ప్రత్యుపకార మేమియున్ దవిలి యొనర్పఁజాల వసుధాస్థలి వర్ధిలు బ్రహ్మకల్పముల్:”



శెమ్మై = ఋజుత్వము–త్రికరణశుద్ధ్యా సత్ప్రవర్తనము.

ఆరియన్ = ఆర్యుడు. ఆర్యలక్షణ మిది –

**శ్లో॥ “కర్తవ్య మాచరన్ కామ మకర్తవ్య మనాచరన్**
**తిష్ఠతి ప్రకృతాచారే య స్స ఆర్య ఇతి స్మృతః.”**

శాస్త్రవిహితకర్మము లాచరించుచు, అకర్తవ్యముల విసర్జించుచు నడచుకొనువా డార్యుడు. ఆర్యుడు – ఆచార్యుడు – ఈ రెండు పదములును సమానార్థకములే. చూడుడు–

**శ్లో॥ “ఆచినోతి హి శాస్త్రార్థా నాచారే స్థాపయత్యపి,**
**స్వయ మాచరతే యస్మా త్తస్మా దాచార్య ఉచ్యతే.”**

తాను సంగ్రహించిన శాస్త్రార్థముల నితరులకు బోధించుటతో ఆగక స్వయముగా ఆచరించువాడాచార్యుడు.

**పా॥ ఎన్నైప్పువియిలొరు పొరుళాక్కి, మరుళ్ శురన్ద**
**మున్నైప్పళవినై వేరఱుత్తు, ఊళిముదల్వనై యే**
**పన్న ప్పణిత్త విరామానుశన్ పరన్ పాదము మెన్**
**శెన్నిల్ తరిక్క వైత్తాన్, ఎన క్కే దుమ్ దైవిల్లైయే 4**

**టీక:** ఎన్నై = (మహాపాపినైన) నన్ను, పువియిల్ = (ఈ) భువిపై ఒరు = ఒక, పొరుళ్ = (గణ్యమైన) వస్తువుగా, ఆక్కి = చేసి (సృష్టించి) మరుళ్ = అజ్ఞానముతో, శురన్ద = పెరుగుచున్న, మున్నై = అనాదియై, పళై = ప్రాచీన (సంచిత) మైన, వినై = పాపములను, వేర్ = మొదలంట, అఱుత్తు = ఛేదించి, ఊళి = కాలాది సకలపదార్థములకు, ముదల్వనైయే = మొదలయినవాని (సర్వేశ్వరు) నే, పన్న = (అందరు) అనుసంధించునట్లు, పణిత్త = (శ్రీభాష్యాదిముఖముగా) ప్రతిపాదించిన

ఇరామానుశన్ = శ్రీమద్రామానుజులు, వరన్ = (తమ) పరమమైన, పాదముమ్ = శ్రీచరణములను కూడ, ఎన్ = నా యొక్క, శెన్ని = శిరస్సున, తరిక్క = (నేను) తరించునట్లు, వైత్తాన్ = ఉంచినారు, ఎనక్కు = నాకు, ఏతుమ్ = ఏవిధమైన, శితైవు = హానియు, ఇల్లైయే = లేనేలేదు.

వ్యా: శ్రీభగవద్రామానుజులు శ్రీభాష్యాది గ్రంథనిర్మాణముచే శ్రీమన్నారాయణుడే పరతత్త్వమని లోకమున ఎలుగెత్తిచాటిన వారు. మహాపాపినై నందున తత్త్వజ్ఞాన మన నేమియో యెరుగని అకించనుడనగు నన్నుగూడ తమ జ్ఞానోపదేశముచే భ్రమరకీటన్యాయమున ఒక గణ్యపదార్థముగ చేసినారు. నా ప్రబలపాపములను సమూలముగ ఛేదించి నేను తరించుటకు వీలుగా తమ శ్రీచరణరేణువులను నాశిరమున ఉంచినారు. ఇక నాకేమి కొఱత !

పరన్‌పాతముమ్ = పరముని పాదములను – అని, తరిక్క = ధరించునట్లు – అని అర్థాంతరములు.

పరమపురుషుని ప్రతిపాదింపలేనివా రాచార్యులుకా నవకాశము లేదు. వారిచే భగవంతుని పాదములు శిష్యుల శిరసులపై ధరింపజేయుటకు కారణమైన వారు గదా రామానుజులు! సకలాచార్యులకు రామానుజులే ప్రతినిధి–ప్రాణము. కావుననే భగవత్సమాశ్రయణ మవసర మని యెంచినవాడు ఎంత మహాపండితుడైనను రామానుజదాసుడ నైతిని అని తద్విధేయుడై పలుకక తప్పదు. దీనికి సింహగిరి కృష్ణమాచార్యవర్యచరిత్ర దృష్టాంతము. ఇది "ఆచార్యసూక్తిముక్తావళి" లోను, 'శ్రీగోదాగ్రంథమాల' వారి "ద్వాదశసూరిచరిత్ర" లోను, "నరసింహ తాండవము" అను హరికథ లోను ప్రపంచితము.



**పా॥ ఎనక్కుత్త శెల్వ మిరామానుశన్, ఎన్ఱిశై యగిల్లా**
**మనక్కుత్త మాన్దర్ పళిక్కిఱ్పుగళ్,అవన్ మన్నియశీర్**
**తనక్కు త్త వన్బనవ న్తిరునామజ్గళ్ శాత్తు మెన్ పా**
**వినక్కుత్తజ్కాణగిల్లార్, పత్తియేయ్న్ద వియల్విదెన్టే** **5**

**టీక:** ఎనక్కు = నాకు ఉత్త = లభించిన, శెల్వమ్ = సంపద, ఇరామానుశ = రామానుజులే, ఎన్ఱు = అని (స్తుతించుటకు), ఇశైయకిల్లా = అధ్యవసించియుండని (సమ్మతింపని), మనమ్ + కుత్తమ్ = మనోమాలిన్యము (గల), మాన్దర్ = మానవులు, పళిక్కిల్ = దూషించినచో, పుగళ్ = (అదియే) పొగడ్త (భూషణము కాగలదు). అవన్ = ఆ రామానుజులకు, మన్నియ = సహజములగు. శీర్‌తనక్కు = కల్యాణగుణములందు, ఉత్త = తగిన (మంచి), అన్బర్ = ప్రీతి గలవారు, పత్తి = (ఈ భగవద్రామానుజస్తుతి) భక్తితో, ఏయ్న్త = వెలువడిన, ఇయల్విఁతు = ప్రవృత్తిగలది, ఎన్ఱు = అని, అవన్ = ఆ యతిరాజుల, తిరునామజ్గళ్ = తిరునామములను, శాత్తుమ్ = ప్రతిపాదించుచున్న, ఎన్ = నాయొక్క, పా + ఇనమ్ = పాశురముల సమూహమునందలి, కుత్తమ్ = దోషమును, కాణకిల్లార్ = చూడరు (పరిగణింపరు).

**వ్యా:** తాము నిందాస్తుతుల కతీతులమై యీ గ్రంథరచన చేయుచున్నామనుచున్నారు.

శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదసంధానులై సర్వము మరచినందుననే రామానుజులు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" (పరబ్రహ్మ స్వరూపము తెలిసికొన్నవాడు పరబ్రహ్మయే అగును) అనువేదసూక్తానుసారము "భగవద్రామానుజు" లను సార్థకనామము నందిరి. అట్టి రామానుజులే తమ

సర్వస్వ మని భావించు ఆచార్యప్రపన్ను లీగ్రంథమును కటాక్షించినచో గుణాలంకార రసపిచ్ఛిలమైన యీ స్తుతి వారి హృదయమునుబలవంతముగా ఆకర్షించునేగాని అందలి శబ్దార్థదోషములపై దృష్టి ప్రసరింపదు. రామానుజులపై సదభిప్రాయము లేని కలుషాత్ము"లీగ్రంథమున రామానుజ స్తుతి యొక్కటే గాని రసాలంకారాది కావ్యగుణము లిందు మృగ్యములు" అని దూషణ చేసినను ఆ వాక్కులు ఈ గ్రంథము యెడల నిజముగ భూషణమువలెనే పనిచేయును.

రామనామ జపముకంటె రామానుజనామ జపమే సద్యఃఫలప్రద మనుట కీశ్లోకము ప్రమాణము-

**శ్లో॥ "యో జపే ల్లక్ష్మణమనుం నిత్య మేకాన్త సంస్థితః,**
**ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి"**

లక్ష్మణనామమంత్రము నిత్యము ఏకాంతమున ఏకాగ్రతతో జపించువాడు సర్వపాపవినిర్ముక్తుడై విష్ణుసాయుజ్య మందును. ఆ లక్ష్మణులే యీ రామానుజులని వేరుగ వివరింప నక్కరలేదు గదా ! శ్రీమన్నారాయణుని శయ్య యగు అదిశేషువే త్రేతాయుగమున లక్ష్మణుడై, ద్వాపరయుగమున బలరాముడై, కలియుగమున రామానుజులై అవతరించె నని శ్రీవైష్ణవుల ప్రగాఢ విశ్వాసము ! దీనికీ పద్యముపష్టంభకము-

**సీ॥ సర్వజ్ఞుఁడై సర్వశక్తి సంపన్నుఁడై**
**సత్యసంకల్పుఁడై సర్వశేషి**
**యైన సర్వేశ్వరుఁ డమితజన్మము లెత్తి**
**యొక్కాత్మ నైననుఁ జక్కపఱుప**
**శక్తుండు గాక విచారింప-శేషుఁ డా**
**హరితోఁడఁ బంతములాడి వచ్చి**



**రామానుజార్యాఖ్య భూమిక ధరియించి**
**జ్ఞానాంజనంబున మానవులకుఁ**

**జూపె నచ్యుతపదదాస్య సులభ ధనము**
**ఇట్టి కలి మిచ్చు సద్గురుఁ డెందుఁ గలఁడు**
**ఇతని యంఘ్రు లుపాయ ముపేయ మనుచు**
**వాదిభీకర గురుఁడనె మోద మలర.**

*- నంబూరి కేశవాచార్యకవి.*

**పా॥ ఇయలు మ్పొరుళుమిశై యత్తొదుత్తు, ఈన్క విగళన్బాల్**
**మయల్కొణ్డువాళ్ త్తుమిరామానుశనై,మదియిన్మైయాల్**
**పయిలుఙ్కవిగళిల్ పత్తియిల్లాద వెన్పావినెఞ్జాల్**
**ముయల్గిన్ఱనన్, అవన్ఱన్ పెరుఙ్కీర్త్తి మొళిన్దిడవే 6**

**టీక:** ఇయలుమ్ = శబ్దమును, పొరుళుమ్ = అర్థమును, ఇశైయ = అమరి యుండునట్లు, తొడుత్తు = చేర్చి, ఈన్ = మధురమైన, కవికళ్ = కవులు, అన్బాల్ = వ్యామోహముతో, మయల్కొణ్డు = పరవశత్వము నంది, వాళ్తుమ్ = స్తుతించుచున్న, ఇరామానుశనై = ఉద్దెయవ ర్లనబడు రామానుజులను, వయిలుమ్ = (పదబంధముచే) ప్రతిపాదించుచున్న, కవికళిల్ = (కవుల) కవితలయందు, పత్తి = భక్తి, ఇల్లాత = లేని (లగ్నము కాని), ఎన్పావినెఞ్జాల్ = నాయొక్క పాపిష్ఠిమనస్సుతో, అవన్ఱన్ = ఆ యతిరాజులవారి, పెరుమ్ = గొప్ప (బుద్ధి), ఇన్మైయాల్ = లేనందున, ముయల్కిన్ఱనన్ = ఉత్సాహపడు చున్నాను.

**వ్యా:** కవికులశేఖరులు మాత్రమే నుతించునట్టి శ్రీమద్రామానుజులను స్తుతింపదగిన చిత్తశుద్ధిలేని తమ్మిందు నిందించుకొనుచున్నారు-

మృదుమధురపదగుంఫనతో సరసార్థము ఘటించు సామర్థ్యముగల మహాకవీశ్వరులు ఇతర విషయముల పొంత బోక శ్రీరామానుజుల విషయమే అనేక ప్రబంధములుగా నిర్మించినారు. అచార్యానుభవ పరీవాహ రూపమగు ఆ కవితలను నేను భక్తితో పరిశీలించినవాడను కాను. ఎంతమాత్రము సత్కవితాపరిశ్రమ చేయకుండగనే నేను బుద్ధిహీనతచే ఆ యాచార్యవర్యుల నిరవధికకీర్తి స్తుతింప ఉత్సాహ పడుచున్నాను. నేనెట్టి అవివేకిని ?

**పా॥*మొళియైక్కడక్కుమ్ పెరుమ్పుగళాన్, వఞ్జముక్కుఱుమ్బామ్,**
**కుళియైక్కడక్కుమ్ నమ్కూ రత్తాళ్వాన్, శరణ్ కూడియపిన్**
**పళియైక్కడత్తు మిరామానుశన్ పుగళ్ పాడియల్లా**
**వళియైక్కడత్తల్, ఎనక్కి నియాదుమ్ వరుత్తమన్ఱే. 7**

**టీక:** వఞ్జ = వంచనచేయు (తప్పు దారిని బట్టించు), ముక్కుఱుమ్బు + అమ్ = మూడుగోతుల (తోకూడిన), కుళియై = మురికిగుంటను. కడక్కుమ్ = దాటినవారును, మొళియై = వాక్కును, కడక్కుమ్ = మించిన (వర్ణింవనలవి కాని), పెరుమ్ = గొప్ప, పుకళాన్ = కీర్తిగలవారును, నమ్ = మన(స్వామియైన), కూరత్తాళ్వాన్ = కూర (గ్రామ) నాథుల, శరణ్ = శరణములను, కూడియపిన్ = ఆశ్రయించిన తర్వాత, పళియై = (నిందవలె అనుభవించి తీరవలసిన) కర్మలను, కడత్తుమ్ = (మనకు) నివర్తింపజేయుచున్న, ఇరామానుశ = రామానుజుల యొక్క, పుకళ్ = కల్యాణగుణములను, పాడి = పాడి, అల్లావళియై = (స్వరూపమునకు) తగనిమార్గమును, కడత్తల్ = లంఘించుట, ఎనక్కు = నాకు, ఇని = ఇక (మీద), యాతమ్ = ఎట్టి, వరుత్తమ్ = కష్టమును, అన్ఱు = కాదు.

**వ్యా:** భగద్రామానుజుల శ్రీచరణరేణువులైన కూరనాథుల చరణశరణ మొక్కటే నా కీ అన్తాదిరూప రామానుజస్తుతిమాలను గ్రథించు యోగ్యత కల్గించిన దనుచున్నారు-



నరకావహ మైనది మదత్రయము. మహాత్ముల నవమానము చేయు ఈమదముల కతీతులై మహాప్రభావశీలురై విలసిల్లుచున్న కూరత్తాళ్వారుల చరణముల నాశ్రయించినాను నేను. తదాశ్రయణ సామర్థ్యముచే భక్తలోకపాపపుంజమును దూదిపింజలవలె ఎగురుగొట్టు పరమదయాశీలు రైన శ్రీరామానుజుల కల్యాణగుణములు ధ్యానించుచు దారి తప్పియైనను కుంభీపాకాది నరకముల దరిజేరకుండుట నాకు సులభసాధ్యమయినది గదా ! అహో ! ఏమి నాభాగ్యము !!

ముక్కుఱుమ్బు = మూడు గోతులు. విద్యామదము, ధనమదము, అభిజనమదము అనునవియే మూడు గోతులు. అట్టి గోతులు మూడుగలది. పళి = మురికిగుంట. అల్లావళియై క్కడత్తల్ = స్వరూపాననురూపమార్గ తరణము. ఇట-

సూక్తము "తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్య ముపైతి " "సదాచార్యసమాశ్రయణము సలిపినవాడు పుణ్యపాప రూపమార్గము ఉత్తరించి నిరఞ్జనుడై పరమపురుషునితో సామ్యము నందును" అను శ్రుతిసూక్తి స్మృతిపథమున మెరుపువలె తట్టక మానునే !

**పా॥ వరుత్తుమ్ పుఱవిరుళ్ మాత్త, ఎమ్పొయ్గైప్పిరాన్ మఱైయిన్**
**కురుత్తిన్ పొరుళై యుమ్ శెన్దమిళ్ తన్నైయు మ్కూట్టియొన్ఱ**
**త్తిరిత్తన్ఱెరిత్త తిరువిళక్కై త్తన్తిరువుళ్ళత్తే**
**యిరుత్తుమ్పరమన్, ఇరామానుశ నెమ్మిఱైయవనే 8**

**టీక:** వరుత్తుమ్ = (చేతనులను) పీడించునట్టి, పుఱమ్ = బాహ్యమైన. ఇరుళ్ = అంధకారమును, మాత్త = దూరము చేయుటకై, ఎమ్ = మా(కు), పొయ్గైప్పిరాన్ = ఉపకారకులైన పొయ్గైఆళ్వారులు, మఱైయిన్ = వేదములయొక్క, కరుత్తిన్ = అంతము (ఉపనిషత్తు)

లందలి, పొరుళైయుమ్ = అర్థములను, శెమ్‌తమిళ్‌తన్నైయుమ్ = సుందర (మధుర) మైన ఆరవ భాషలో, కూట్టి = చేర్చి, ఒన్ఱ = (వానిని) ఒకటియగునట్లు, తిరిత్తు = జోడించి, అన్ఱు = (అప్పుడు) పూర్వము, ఎరిత్త = వెలిగించిన, తిరువిళక్కై = దివ్యదీపమును, తన్ తిరువుళ్ళత్తే = తమభవ్యహృదయమున, ఇరుత్తమ్ = ప్రతిష్ఠించుకొన్న, పరమన్ = మహావైభవశాలియగు, ఇరామానుశన్ = శ్రీరామానుజులే, ఎమ్ ఇఱైయవన్ = మా ప్రభువు.

వ్యా: ఇంతవర కీప్రబంధమున కుపోద్ఘాతము కల్పించి యిపుడు ప్రతి పాద్యస్తుతి ప్రారంభించుచున్నారు. ఇది పొయ్‌గై ఆళ్వారుల స్తుతి.

సృష్టిస్థితిలయకారకుడు సర్వేశ్వరుడు. ఆయన ఆజ్ఞ లేనిదే తృణమైన చలింపదు. "తేన వినా తృణాగ్ర మపి న చలతి" గదా - అని ఆస్తికులు తలచుచుండ జగత్తు తనకు తానే పుట్టి పెరిగి లయించును- దానికి నియంత లేడు" అని కొందరు వాదింపసాగిరి. ఆ వాదము కొందరు నమ్మి నేత్రగోచర వస్తువుల స్వరూపము గూడ గుర్తింపలేక అజ్ఞానాంధకారమున నుండిరి. అట్టివారి అజ్ఞానము బాపుటకై నిర్హేతుకజాయమాన కరుణాధీనులై పొయ్‌గై ఆళ్వారులు సకలవేదాంతార్థ సారమును తిరుక్కోవలూరులో ఒక తుపానులో ప్రసాదించిరి. ఆదియే నాలాయిరదివ్యప్రబంధమునకు ప్రణవప్రాయ మైన'వైయమ్ తకళియా' అను గాథతో ప్రారంభమైన 'ఇయఱ్పా'లోని ముదల్ తిరువన్దాది అను దీపరత్నము. అట్టిమహోజ్జ్వలరత్నదీపమును తమ హృదయకమలమున సుప్రతిష్ఠితము కావించుకొన్న భగవద్రామానుజులే మాకు నాథులు.

పొయ్‌కై = కాంచీపురములోని ఒక పద్మసరోవరము. అందవతరించి నందుననే వీరు పొయ్‌కై ఆళ్వారులు అను సార్థకనామము కాంచినారు. కూట్టి = అనురూపముగా కూర్చి, ఒకచో క్షీరనీరన్యాయముగా, మరొకచో తిలతండులన్యాయముగా -



అన్ఱు = ఆసమయమున, ఏసమయమము ? తిరుక్కోవలూరులో ఒకకాళరాత్రి అది. కన్ను పొడుచుకొన్నను కానవచ్చుట లేదు. పొయ్‌కై ఆళ్వారు, పూదత్తాళ్వారు, పేయాళ్వారు అనబడు ముదలాళ్వారులు మూవురును ఒకయింటిలో చిన్న అరుగుమీద కాకతాళీయముగా సమావేశ మయి చోటు చాలనందున నిలబడియే ఉండిరి. వారి దివ్య వాణి తాననుభవించుటకును, లోకముచే ఆస్వాదింపజేయుటకును శ్రియఃపతి ఆముువ్వరి నడుమ అదృశ్యముగాను క్రిక్కిరిసియుండెను. ఆ పీడనమునకు గురి యయిన ఆ ప్రథమ దివ్యర్షిత్రయ ముఖకమల వినిస్సృత మధుబిందు సందోహమే ఇయఱ్పాలోని ముదల్ తిరువందాధి ఇరండామ్ తిరువన్దాది, మూన్ఱామ్ తిరువందాదులు. అన్తాదిఛందోమయమైన ప్రథమ ద్వితీయ తృతీయ కృతిరత్నము లవి ! తిరువిళక్కు = దివ్యదీపము అనగా జ్ఞానదీపము.

**శ్లో॥ "తేషా మేవానుకమ్పార్థ మహ మజ్ఞానజం తమః**
**నాశయా మ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా."**

మూఢులపై దయ తలచియే జ్ఞానదీపము ననుగ్రహించి నేను వారి అజ్ఞానాంధకారమును భాస్వరమైన జ్ఞానదీపముతో రూపుమాపెదను అని శ్రీకృష్ణభగవాను డానతిచ్చెను గదా!

**పా॥ ఇఱైవనై క్కాణు మిదయ త్తిరుళ్ కెడ, ఞానమెన్ఱుమ్**
**నిఱైవిళక్కే త్తియ పూద త్తిరువడిత్తాళ్‌గళ్ నెఞ్జ**
**త్తుఱైయ వైత్తాళు మిరామానుశన్ పుగళోదుమ్‌నల్లోర్**
**మఱైయినైక్కాత్తు, ఇన్దమణ్ణిగ త్తేమన్నవైప్పవరే 9**

**టీక:** ఇఱైవనై = స్వామిని, కాణుమ్ = దర్శించుటకు(సాధనమైన), ఇదయమ్ + ఇరుళ్ = హృదయము (అను గుహ) లోని, (అజ్ఞానమను) అంధకారము, కెడ = ధ్వంస మగునట్లు, జ్ఞానమ్ = జ్ఞానము, ఎన్ఱుమ్

= అను, నిఱై = నిండు, విళక్కు = దీపమును, ఏత్తియ = వెలిగించిన, పూదమ్ + తిరుపడి = పూజ్య లయిన పూదత్తాళ్వారుల, తాళ్‌గళ్ = శ్రీపాదములు, నెఞ్జత్తు = అంతరంగమున, ఉఱైయ = స్థిరముగ, వైత్తు = ఉంచి (నెలకొల్పుకొని). పుకళ్ = దివ్య గుణములను, ఓతుమ్ = అనుసంధించు (జపించు), నల్లోర్ = మంచివారు (సత్పురుషులు మాత్రమే), మఱైయినై = వేదములను, కాత్తు = కాచి, (రక్షించి) ఇన్ద = ఈ, మణ్ + అకత్తే = భూవలయమున, మన్న = (వానిని) స్థిరముగ, వైప్పవరే = ఉంచెదరు (నిలుప సమర్థులు)

**వ్యా:** ఇది పూదత్తాళ్వారుల స్తుతి.

భగవత్సాక్షాత్కారమునకు ప్రధానసాధనము హృదయము. దానిని సదా అజ్ఞానాంధకార మావరించి యుండును. అది ద్వితీయ ప్రబంధమగు రెండవ తిరువన్దాది అను నిండుదీపము వెలిగించినవారు పూదత్తాళ్వారులు. వారి శ్రీపాదములు శరణముగా తమ యంతరంగ పీఠమున నిలుపుకొని తదుపదేశామృత సింధులహరులలోనే శ్రీరామానుజు లోలలాడుచుందురు. ఆ యతిపతి దివ్యగుణానుసంధానమే సత్పురుషులు కాలక్షేపముగ చేసికొందరు అట్టివారు మాత్రమే సుడీ పుడమిపై శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులు !

పూదత్తిరువడి = పూదత్తాళ్వారులు – భూతయోగిపాదులు. ఆచార్యపాదులు తాతపాదులు పోలిన పదములు సంస్కృతసాహితీ సంప్రదాయ పరిజ్ఞాతలకు శ్రుతచరములు. పాదశబ్దము పూజ్యతావాచకము గూడ. భగవంతుని వలెనే ప్రత్యుత అంతకంటె మిన్నగ కూడ పూజ్యులు భాగవతులు. భగవత్ప్రేమైక నిష్ఠులే భాగవతులు. మరి భాగవతలోకోత్తరులగు ఈ యాళ్వారులు భగవ త్పాదములవలెనే పూజ్యులనుటకే పూదత్తిరువడి అను సార్థకపద మిట ప్రయుక్తము.



**పా॥ మన్నియ పేరిరుళ్ మాణ్డపిన్, కోవలుళ్ మామలరాళ్**
**తన్నొడుమాయనైక్కణ్డమైకాట్టుమ్,తమిళ్ త్తలైవన్**
**పొన్నడిపోత్తుమిరామానుశఱ్కన్బుపూణ్డవర్‌తాళ్**
**శెన్నియిఱ్చూడుమ్, తిరువుడైయా రెన్ఱుమ్‌శీరియరే** **10**

**టీక:** మన్నియ = స్థిరమైన, పేర్ = గొప్ప, ఇరుళ్ = చీకటి, మాణ్డపిన్ = (దివ్యసూరిద్వయప్రబంధనిర్మాణముతో) నశించిన తర్వాత,కోవలుళ్ = తిరుక్కోవలూరులోని, ఆయనై = గోపాలదేవుని, మా = విలక్షణమైన, మలర్ + ఆళ్ తన్నొడుమ్ = (తామర) పూవున (నుద్భవ మైన) స్త్రీ (యగు లక్ష్మీదేవి) తో, కణ్డమై = దర్శించిన రీతిని, ('తిరుక్కణ్డేన్' అని) కాట్టుమ్ = (ప్రబంధరూపముగా) దర్శింపజేసిన, తమిళ్‌తలైవర్ = ద్రావిడపండితాగ్రగణ్యు లైనవారి (పేయాళ్వారుల) యొక్క, పొన్ = స్పృహణీయ మగు, అడి = శ్రీచరణములు, పోత్తుమ్ = స్తుతించు, ఇరామానుశఱ్కు = ఎమ్బెరుమానారులయందలి, అన్బు = ప్రీతిని, పూణ్డవర్ = అభరణముగా అలంకరించుకొనువారియొక్క, తాళ్ = శ్రీపాదములు, శెన్నియిల్ = శిరస్సున, శూడుమ్ = ధరించుచున్న, తిరు = సిరి, ఉడైయార్ = కలవారు (కూరేశాదులు), ఎన్ఱుమ్ = సదా, శీరియర్ = శ్లాఘ్యులు.

**వ్యా:** ఇందు పేయాళ్వారులను స్తుతించుచున్నారు.

పొయ్‌కై ఆళ్వారులు, పూదత్తాళ్వారులు అను ప్రథమదివ్యసూరి ద్వయమును వెలిగించిన ప్రబంధదీపములచే హృదయమున దాగిన అజ్ఞానాంధకారము పేయాళ్వారులకు మటుమాయ మయ్యెను. తర్వాత తిరుక్కోవలూరిలో లక్ష్మీదేవితోపాటు గోపదేవుడుగూడ వచ్చి తనకుసేవ నందించిన విషయమును "తిరుక్కణ్డేన్" అని ప్రారంభించిన మూడవ తిరువన్దాదిని దివ్యప్రబంధరూపముగా ప్రకాశింపజేసివారు యోగిత్రయములో

మూడవవా రయిన యీ యాళ్వారులు. ద్రావిడపండిత ధూర్వహు లయిన ఆ పేయాళ్వారుల యొక్క శ్రీపాదములను స్తుతించు రామానుజులయందు భక్తిగల (కూరేశాది) మహనీయుల శ్రీపాదములను చూడామణిగా అతిప్రీతితో ధరించు భాగ్యవంతులే మనకెల్లరకు సదా శ్లాఘ్యులు.

తిరువుడైయార్ = సంపద గలవారు భగవదారాధనకంటె భాగవ తారాధనమే ప్రపన్నుల కవశ్యానుష్ఠేయ మను అధ్యవసాయముగలవారు.

**శ్లో॥ మమ మద్భక్తభక్తేషు ప్రీతి రభ్యధికా భవేత్,**
**తస్మాన్మద్భక్తభక్తాశ్చ పూజనీయా విశేషతః.**

నాభక్తులయెడకంటె తద్భక్తులయెడనే నాకు ప్రీతిమెండు కాననే నాభక్తభక్తులే ప్రపన్నులకు విశేషించి పూజ్యులు అని భగవానుని శ్రీ సూక్తి !

శ్రీకులశేఖరపెరుమాళ్ గూడ దీనినే ధృఢపరచినారు గదా-

**శ్లో॥ "మజ్జన్మనః ఫల మిదం మధుకైటభారే**
**మత్ప్రార్థనీయ మదనుగ్రహ ఏష ఏవ,**
**త్వద్భృత్యభృత్య పరిచారక భృత్యభృత్య**
**భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ !"**

ఓ మధుకైటభారే! నేను నిన్ను కోరున దిది ఒక్కటి మాత్రమే.

నా జన్మకు పురుషార్థ మింత మాత్రమే ఓ జగన్నాథా! నన్ను నీవు నీభృత్య భృత్య భృత్య పరంపరలో చివరివానినిగా స్మరించిన అదియే నాకు చాలును.

**పా॥ శీరియ నాన్మఱై చ్చెమ్బొరుళ్, శెన్దమిళా లళిత్త**
**పారియలుమ్పుగ ళ్పాణ్పెరుమాళ్, శరణామ్బదుమ**
**త్తారియల్ శెన్నియి రామానుశన్ తన్నై చ్చార్న్దవర్ దమ్**
**కారియవణ్మై, ఎన్నాల్ శొల్లొణా దిక్కడలిడత్తే.** **11**



**టీక:** శీరియ = శ్లాఘ్యమైన, నాన్మఱై = నాల్గువేదములయొక్క, శెమ్ = స్వారస్యము గల, పొరుళ్ = అర్థములను, శెమ్ = చక్కని, తమిళాల్ = ద్రావిడ దివ్యప్రబంధముచే, అళిత్త = కృపచేసిన వారును, పార్ = భువిపై, ఇయలుమ్ = వ్యాపించిన, పుగళ్ = కీర్తిగల, పాణ్పెరుమాళ్ = తిరుప్పాణాళ్వారుల, శరణ్ + ఆమ్ = చరణము లనెడి, పదుమత్తార్ = పద్మములతో, ఇయల్ = అలంకృత మైన, శెన్ని = శిరస్సు గల, ఇరామానుశన్ తన్నై = రామానుజువారిని, శార్న్దవర్దమ్ = చేరి (ఆశ్రయించి) నవారియొక్క, కారియవణ్మై = కార్య (అనుష్ఠాన) వై లక్షణ్యము, ఇ = ఈ, కడల్ + ఇడత్తే = సముద్రముచే చుట్టబడిన భూమియందు, ఎన్నాల్ = నాచేత, శొల్ + ఒణాతు = (సంపూర్ణముగా) చెప్పసాధ్యము కాదు.

**వ్యా:** ఇక తిరుప్పాణాళ్వారుల నుతించుచున్నారు-

శియఃపతియొక్క స్వరూపరూప గుణవిభూత్యాదులను విశదీకరించు నవి చతుర్వేదములు. అందలి గంభీరార్థములను అందమైన ద్రావిడ భాషలో సుందరముగా ప్రతిపాదించునట్టి "అమలనాదిపిరాన్" నిర్మించిన మహాభక్తకవి గదా తిరుప్పాణాళ్వారులు. వారికీర్తి దిగ్దిగంతపరివ్యాప్తము. వారి శ్రీచరణరేణువులు శిరసావహించినందుననే రామానుజులు భగవ ద్రామానుజులయినారు అట్టి యతిరాజులవారి నాశ్రయించిన మహాను భావుల అనుష్ఠానవైలక్షణ్యమును వర్ణించుట అతి సామాన్యుడ నయిన నావంటి వానికి సాధ్యమా !

శెమ్పొరుళ్ = స్వారస్యార్థము, 'అమలనాదిపిరాన్' సర్వోపనిషత్ప్రతి పాదితమై సారతమమైన అమృతము.

'సాహి శ్రీ రమృతా సతామ్' సత్పురుషుల కాముక్తిమార్గమే అమృత తుల్యము గదా.

శెమ్‌పొరుళ్ = సారభూత మైన అర్థము.

**శ్లో॥ "అసార మల్పసారం చ సారం సారతం త్యజేత్,**
**భజేత్సారతమం శాస్త్రం రత్నాకర ఇవామృతమ్."**

అని గదా అభియుక్తోక్తి !

అసారము, అల్పసారము, సారము, సారతరము ఐనదానిని వదలి రత్నాకరము నందలి అమృతమును మాత్రమే స్వీకరించునట్లు బుద్ధిమంతులు సారతమశాస్త్ర (భగవద్విషయ) మును మాత్రమే స్వీకరింపనగును. ఆ భగవత్తత్త్వ మొక్కటియే గదా "ఆరావముదు" 'భక్తు డెంత క్రోలినను తృప్తి నీయని అతృప్తామృతము' అని శ్రీశఠకోపదివ్యసూరిచే వాకొనబడినది.

**పా॥ ఇడఙ్కొణ్డ కీర్తి మళిశైక్కి ఱైవన్, ఇణైయడిప్పో**
**దడఙ్గుమిదయ త్తిరామానుశన్, అమ్పొఱ్పాద మెన్రుమ్**
**కడఙ్కొణ్డిఱైఞ్జు న్తిరుమునివర్కన్ని క్కాదల్ శెయ్యా**
**త్తిడఙ్కొణ్డఞానియర్కే,అడియేనన్బుశెయ్ వదువే 12**

**టీక:** ఇడమ్ = లోకమును, కొణ్డ = కైకొనిన (జగద్వ్యాప్తమైన), కీర్తి = గొప్ప కీర్తిగల, మళిశైక్కు = తిరుమళిశై అను నగరమునకు, ఇఱైవన్ = స్వామి (యైన భక్తి సారయోగీంద్రుని) యొక్క, ఇణై = (జంటగా) చేరియున్న, ఆడి + పోతు = శ్రీపాదపద్మములు, ఆడైఙ్గుమ్ = అణగి (ఇమిడి) యున్న, ఇదయత్తు = హృదయముగల, ఇరామానుశన్ = రామానుజులయొక్క, అమ్ = విలక్షమై, పొన్ = అందమైన, పాతమ్= శ్రీపాదము(ల)ను, ఎన్రుమ్= సర్వకాలములందును, కడమ్ = (స్వరూప) ప్రాప్తమని, కొణ్డు = స్వీకరించి (తలచి), ఇఱైఞ్జుమ్ = అశ్రయించుట యను, తిరు = సిరి (సంపద) గల, మునివర్క్కు + అన్ని (దానినే)



మననము చేయువారికి (మహాత్ములకు) తప్ప, కాతల్ = (ఇతరులయందు) భక్తి, శెయ్యా = చేయని (చూపని), తిడమ్‌కొణ్ణ = దృఢమైన, (అధ్యవసాయము గల), ఞానియర్క్కే = (మహా) జ్ఞానులయెడ (మాత్రమేసుడీ !), అడి = దాసుడ (పాదభూతుడ) నైన, ఏన్ = నేను, అన్బు = భక్తిని, శెయ్‌వతు = చేయునది !

**వ్యా:** అష్టాంగయోగుల కగ్రణి యైన తిరుమళిశైఆళ్వారుల నిట శ్లాఘించుచున్నారు–

తిరుమళిశై ఆళ్వారులు తమ అష్టాంగయోగపూర్వక మహాభక్తిచే ప్రసిద్ధి నందిన భక్తాగ్రేసరులు. తత్పాదకమలప్రవణులు శ్రీయతిరాజు. వారి చరణార విందములకు మాత్రమే సర్వదేశ సర్వకాల సర్వావస్థలందును భక్తిపూర్వకముగ సాష్టాంగదండప్రణామము చేసి సకృత్ప్రపన్నులయి సదా తత్స్మరణము చేయువారిని మాత్రమే నేను త్రికరణశుద్ధిగా ధ్యానింతును, సేవింతును. పూజింతును. ఇతరుల నెంతమాత్రమును– వారెంత గొప్పవారైనను సరే –నేను మనస్సుతోకూడ తలంపను. ఇది నా నిశ్చయము!

సాష్టాంగదండప్రణామము = ఎనిమిది అంగములతో తన అస్తిత్వము వీడి నేలపై శరీరమును దండము వలె పడవైచి నమస్కరించుట. దీని లక్షణమిది–

**శ్లో॥ "జానుభ్యాం చ తథా పద్భ్యాం పాణిభ్యామురసా ధియా**
**శిరసా వచసా దృష్ట్యా ప్రణామోఽష్టాంగ ఈరితః"**

మోకాళ్ళను పాదములను చేతులను ఱొమ్మును తలను నేలపై ఆనించి బుద్ధిపూర్వకముగా దృష్టి నిలిపి నమస్కారము అని వాక్కుతో గూడ ఉచ్చరించుచు దండ మిడుటయే సాష్టాంగదండప్రణామము.

ఇడమ్ కొణ్డకీర్తి = పాదాక్రమణముచే త్రివిక్రమునివలె అపరిమేయ భక్తి యోగప్రభావముచే త్రిభువనములను లోగొన్న మహాకీర్తిమంతులు. వీరి కీర్తి విశదీకరించుట కిది తావు గాదు. జిజ్ఞాసువులు ఆచార్యసూక్తిముక్తావళ్యాది ప్రబంధములలో ఈ మహాయోగి దివ్యజీవిత చరిత్రము పరిశీలింప గలరు.

కడమ్కొణ్డిఱైఞ్జుమ్ = ప్రాప్యముగ ఆశ్రయించువారు.

భగవత్పాదములకంటె భాగవతపాదములే సమాశ్రయణీయము లనుటకు-

**శ్లో॥ "సిద్ధిర్భవతి వానేతి సంశయోఽచ్యుతసేవినామ్**
**న సంశయోఽస్తి తద్భక్తపరిచర్యాతతాత్మనామ్."**

సాక్షాద్విష్ణుభక్తులకు సిద్ధి లభించునా లేదా అనుట సంశయాస్పదము. కాని తద్భక్తభక్తులకు పరిచర్య చేయు భాగవతోత్తములకు మాత్రము ఆ సిద్ధి(ముక్తి) కరతలామలకము.

అన్బుశెయ్వతువే = భక్తి గలిగియుండుట. తదీయభక్తియే తదీయారాధనము. ఇది యిట్లు యతిరాజవింశతిలో విశదీకరింపబడినది-

**శ్లో॥ వాచా యతీంద్ర ! మనసా వపుషా చ యుష్మత్**
**పాదారవిన్దయుగళం భజతాం గురూణామ్,**
**కూరాధినాథ కురుకేశ ముఖాద్యపుంసాం**
**పాదానుచిన్తనపర స్సతతం భవేయమ్.**

ఓ యతి రాజా! త్రికరణశుద్ధిగా నీపాదద్వంద్వము భజించునట్టి ఆచార్యవర్యులు కూరత్తాళ్వారులు తిరుక్కురుకైప్పిరాన్పిళ్లాన్ మొదలైన మహాభాగవతోత్తముల చరణములనే శరణముగా సదా నమ్మునట్లు నన్ను గ్రహింపుము.



**పా॥ శెయ్యుమ్పశు న్తుళబత్తొళిల్ మాలైయుమ్, శెన్దమిళ్**
**పెయ్యుమ్మఱై త్తమిళ్ మాలైయుమ్, పేరాదశీ రరఙ్గ**
**త్తయ్యన్ కళఙ్గణియుమ్ పరన్తాళన్ఱియాదరియా**
**మెయ్యన్, ఇరామానుశన్ శరణె కది వేఱెనక్కే 13**

**టీక:** శెయ్యుమ్ = (తాము) చేసిన (కట్టిన), పశుమ్ = పచ్చని (వాడిపోని) తుళపమ్ = తులసియొక్క, పొళిల్ = నైపుణ్యముగల, మాలైయుమ్ = పుష్పమాలికయును, శెమ్ = (ప్రసాదగుణబంధురమగుటచే) సుందరమైన, తమిళ్ = అరభాషలో, పెయ్యుమ్ = నిర్మించిన, మఱై = వేదసమానమయిన, తమిళ్మాలైయుమ్ = ద్రావిడ (వేదరూపదివ్యప్రబంధ) మాలికాద్వయమును, పేరాత = నిరంతరమైన, శీర్ = సుగుణసంపద గల, అరఙ్గమ్ = శ్రీరంగమునకు, అణియుమ్ = సమర్పించినట్టి పరన్ = (శేషభూతులలో) ఉత్కృష్టులగు, తొండరడిప్పొడి = (భక్తాఙ్ఘ్రిరేణువు) ఆళ్వారులయొక్క, తాళ్ = శ్రీపాద (కమల) ములు, అన్ని = తప్ప, ఆదరియా = ఆదరింపని, మెయ్యన్ = సుశీలులైన, ఇరామానుశన్ = రామానుజులయొక్క, శరణ్ = చరణములే, ఎనక్కు = నాకు, వేరు = విలక్షణ (పరమ) మైన, కతి = గతి (ప్రాప్యము).

**వ్యా:** ఇక ఈ పాశురమున తొండరడిప్పొడి ఆళ్వారుల ద్వివిధమాలికా నిర్మాణనైపుణిని ప్రస్తుతించుచున్నారు...

శ్రీవిష్ణుచిత్తులని సార్థకనామధేయ మందిన పెరియాళ్వారుల వలెనే భక్తాఙ్ఘ్రిరేణువని ప్రసిద్ధినందిన తొండరడిప్పొడియాళ్వారులు అమ్లాన తులసీపుష్పాదిమాలికలను సుగంధిమూలికలుగా చేసి శ్రీరంగాధి నాథునకు సమర్పించి ధన్యతనందినారు. కాననే ఆస్వామి పరిమళరంగపతి యైనాడు. అంతేగాదు అస్వామివారి సహజగుణసంపదను వివరించు మరొక

దివ్యమాలికాద్వయము గూడ సులభసుందర ద్రావిడప్రబంధ శైలిలో "తిరుప్పళ్ళియెళుచ్చి" "తిరుమాల" అను పేరులతో వారు విరచించినారు. అట్టి భక్తాగ్రేసరుని శ్రీపాదములం దతివ్యామోహముతో శ్రీమద్రామానుజులు తద్భిన్నసర్వపదార్థజాతమును తృణప్రాయముగ ఎంచిరి. ఆ రామానుజుల చరణనళినములే మన కందరకును శరణము సుడీ !

ఐయన్ = చరాచరాత్మక సకలప్రపంచమునకు అధిపతి. ఆయనను మనము కోరదగినవి రెండుమాత్రమే. చూడుడీ శ్లోకము-

**శ్లో॥ "నాఽన్యా స్పృహా రఘుపతే, హృదయేఽస్మదీయే**
**సత్యం వదామి చ భవా నఖిలాంతరాత్మా;**
**భక్తిం ప్రయచ్ఛ రఘుపుంగవ నిర్భరాం మే**
**కామాదిదోషరహితం కురు మానసం చ "**

ఓ రఘుపతీ! నీ పాదపద్మములందు నిర్భరమగు భక్తిని నాకను గ్రహింపుము. నా మానసమును కామాదిదోషరహితముగా చేయుము. ఇంతకంటె నాకు వేరు కోరికలు లేవు. సర్వభూతాంతర్యామివైన నీవు నా మనస్సు నెరుగజాలవా ?

ఇరామానుశన్ శరణేగతి = రామానుజ చరణములే నాకు శరణము. ఉపాయము ఉపేయము. ఈ రెండు నాపాలిటి కాశ్రీచరణ ద్వయమే. ద్వయమంత్రస్మరణమును మించినది ఈ రామానుజచరణద్వయ స్మరణము.

ఇట ఈశ్లోకము ప్రకరణోచితము-

**శ్లో॥ "ఉపాయోపేయ భావేన తత్త్వతస్సర్వదేశికైః**
**సునిశ్చితాఙ్ఘ్రిపద్మాయ యతిరాజాయ మఙ్గళమ్;**

సమస్తపూర్వాచార్యులును శ్రీరామానుజుల పాదములనే యుపా యోపేయ భావముతో నమ్మి భవజలధి నుత్తరించిరి. అట్టి భగవద్రామాను



జులవారి దివ్యశ్రీచరణరేణువులము కాగలిగిన నాడే మనకు ముక్తి కరతలామలక మగుట !

**పా॥ కదిక్కు ప్పదటి, వెఙ్కానముఙ్కల్లు ఙ్కడలుమెల్లామ్,**
**కొదిక్కత్తవఙ్జెయ్యుమ్కొళ్ గైయ త్తేన్, కొల్లి కావలన్ శొల్**
**పదిక్కుమ్ కలైక్క వి పాడుమ్ పెరియవర్ పాదఙ్గళే**
**తుదిక్కుమ్ పరమన్, ఇరామానుశ నెన్నైచ్చేర్విలనే 14**

**టీక:** కొల్లి = కొల్లి నగరమునకు, కావలన్ = కావలికాయు చక్రవర్తి (రక్షకులైన కులశేఖరాళ్వారులు), కలై = (భక్తి) శాస్త్రమయమైన, శొల్ = (దివ్య) వాణిని, పతిక్కుమ్ = ఖచితము చేసిన, కవి = (రసవత్ప్రబంధ) కావ్యము (పెరుమాళ్ తిరుమొళిని) పాడుమ్ = పాడు (మధురగానము చేయు) చున్న, పెరియవర్ = పెద్దవారి (మహనీయుల) యొక్క, పాతఙ్గళే = శ్రీపాదములనే, తుతిక్కుమ్ = స్తుతించుచున్న, పరమన్ = శ్రేష్ఠులైన, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్నై = నన్ను, శోర్వు + ఇలన్ = ఎడబాయరు, కతిక్కు = (పరమ) పురుషార్థ(మోక్ష) మునకై, పతటి = తహతహలాడి, వెమ్ = ఘోరమైన, కానముమ్ = కాననములును, కల్లుమ్ = శిలలు(శైలములు)ను, కడలుమ్ = కడలియును, ఎల్లామ్ = (వీని)యన్నింటను, కొలిక్క = (శరీరము) కుతకుతలాడునట్లు, తవమ్ = అత్యుగ్రతపము, శెయ్యుమ్ = చేయునట్టి, కొళ్కై = స్వభావమును, అత్తేన్ = వదలినాను.

**వ్యా:** "**శ్లో॥ అనంతశాస్త్రం బహు వేదితవ్యం**
**అల్పశ్చ కాలో బహవశ్చ విఘ్నాః,**
**యత్సారభూతం తదుపాసితవ్యం**
**హంసో యథా క్షీరమివామ్బుమిశ్రమ్ "**

జ్ఞాతవ్యశాస్త్రము లనంతములు. మనకున్న కాల మత్యల్పము. ఎదురగు విఘ్నము లసంఖ్యేయములు. కాన హంసక్షీరన్యాయముగా హంస వలెనే సారాంశము మాత్రము స్వీకరింపదగినది అను ఆభాణకానుసారము విష్ణుభక్తిశాస్త్రమునందలి సారతమ పదార్థమును కొల్లినగరాధిపతి శ్రీకులశేఖరప్పెరుమాళ్ సంగ్రహించి రసవత్కవితాశైలిలో పరమ మధురముగా 'పెరుమాళ్ తిరుమొళి' అను దివ్యప్రబంధము ననుగ్రహించిరి. ఆ ప్రబంధమును అధ్యయనము చేయు భాగవతోత్తములయెడ అతిప్రావీణ్యము కలిగియున్న రామానుజులు నా దోషములను పరమభోగ్యముగా ఎంచి నన్ను స్వీకరించినారు. కాన పరమపురుషార్థ ప్రాప్తికి పంచాగ్ని మధ్యమునను వనపర్వతసముద్రతీరములందును తీక్ష్ణ తపస్సుచేయవలసిన బాధలు ఆ యాచార్యకరుణచే నాకు తప్పిపోయినవిగదా ! అహో నేనెంత సుకృతిని

కలై = కళ = కవితాకళ. ఈపదమునకు పూర్వాచార్యులు శాస్త్రమని అర్థము చెప్పినారు. కాని ఆ యర్థముతో పాటు కవితాకళయను అర్థాంతరము గూడ సంయోజ్య మని యీవ్యాఖ్యాతధారణ. దీని ఔచితిని సహృదయులు పరిశీలింతురు గాక !

మానవులకు హితబోధ కుపయోగించునవి మూడు–అవి వేదములు, పురాణములు, కావ్యములు అనునవి. వేదము ప్రభుసమ్మితము. దండప్రధానమై యిది హితము సాధించి యిచ్చును. పురాణములు మిత్ర సమ్మితములు. సుహృత్సమానమై యివి హితమును చేకూర్చును. కావ్యము కాంతా సమ్మితము. సరసకళాత్మక మైనందున నిది సూదిమందు(ఇన్‌జక్షన్) వలెనే ప్రయుక్త మైన వెంటనే హితమునకు దారి తీయును. ఇదేగదా సాహితీకళ ! దీనినే ఒక రసవత్కవి యిట్లు చమత్కరించెను :



**పా॥ ప్రణయుని ప్రౌఢదృష్టిఁ దలవంచి రహస్యమునందు మెల్ల మె**
**ల్లన మధురాధరంబు గదలం గడు తీయని మాటలాడ నెం**
**చిన సుకుమారికిం బలె స్ఫురించు తలంపుల నెల్లఁ జెప్పనో**
**పని తమితోడ నాతి రసవంతములై సరిపోవు నానుడుల్ !**

అంతకుముందు కావ్యశాస్త్రసిద్ధాంతానుసారము నవరసములే ఉండగా భక్తి యను భావమునకు మధురభక్తిరసరూప మిచ్చిన వారీ యాళ్వారులే అనుట సత్యదూరము కాబోదు. ఇతర నదు లుత్తరము నుండి భూలోకవాసుల హితమునకై అవతరింపగా ఈ భక్తిరసామృత సింధువు మాత్రము సకలరస సన్నిధి యగు గోపాలచూడామణిసన్నిధి చేరుటకు పరమపదాభిముఖమై అవలీలగా పర్వతారోహణము చేసినది. అసంఖ్యాక మయిన యిట్టి భక్తిమహానదీవేణికలను సృష్టించిన యీ ఆళ్వారుభక్తకవిపుంగవు లెంత ధన్యాతిధన్యులో గదా ! ఈ విషయ మింకను సూక్ష్మేక్షికతో సమీక్షింపదలచిన వారు "ద్వాదశసూరిచరిత్ర" ను తిలకింతురు గాక ! అల మతివిస్తరేణ.

పాడుమ్ పెరియవర్ = గానముచేయు భాగవతోత్తములు. నాథముని–యామునాచార్యు లనబడు ఆళవందారులు–పెరియనంబి, తిరుమలనంబి, తిరుక్కచ్చినంబి, తిరుక్కోట్టియూర్‌నంబి, తిరుమాలై యాండాను అని ప్రసిద్ధులైన మాలాధరనంబి మొదలగువారు.

**పా॥ శోరాదకాదల్ పెరుఞ్జుళిపాల్, తొల్లైమాలై యొన్ఱుమ్**
**పారాదవనై ప్పల్లాణ్డెన్ఱు కాప్పిడుమ్, పాన్మైయన్ తాళ్**
**పేరాద పుళ్ళత్తిరామానుశన్ తన్‌పిఱఙ్గియశీర్**
**శారా మనిశరై చ్చే రేన్, ఎనక్కెన్నతాళ్వినియే. 15**

**టీక:** శోర్ + ఆత = సంకోచము లేని (సంపూర్ణమైన), కాతల్ = భక్తి (అను ప్రవాహము) లో, పెరుమ్ = పెద్ద, కుళిప్పాల్ = సుడి (గుండము) న (చిక్కుకొని), తొల్లై = తొలి (అనాది) యైన, మాలై = వ్యామోహము కల్గించువాని (సర్వేశ్వరుని స్వభావమును వర్ణింపక), ఒన్ఱుమ్ = కొంచెమైనను, పారాతు = చూడక, అవనై = ఆ భగవానునికి, పల్లాణ్డు = మంగళము (అగుగాక). ఎన్ఱు = అని, కాప్పిడుమ్ = మంగళాశాసనము చేయుట అను, పాన్మైయన్ = స్వభావము గలవారి (పెరియాళ్వారు) యొక్క, తాళ్ = శ్రీచరణములను, పేరాత = విడువని, ఉళ్ళత్తు = ఉల్లము (మనస్సు) గల, ఇరామానుశన్‌తన్ = రామానుజులయొక్క, పిఱఙ్గియ = నిరవధికమైన, శీర్ = దివ్యగుణసంపదను, శారా = (తమకు రక్షకముగా) చేరని, మనిశరై = మనుజులను, శేరేన్ = చేరను (ఆశ్రయింపను), ఇని = ఇక మీద, ఎనక్కు = నాకు, ఎన్న = ఏమి, తాళ్వు = కొరత.

**వ్యా:** ద్రావిడదివ్యప్రబంధమునకు ప్రణవమును బోలిన పల్లాణ్డును పాడిన పెరియాళ్వారుల నిపుడు ప్రస్తుతించుచున్నారు–

తనరాజసభలో పరతత్త్వము స్థాపించి విజేతయై వచ్చిన విష్ణుచిత్తులను పాండ్యదేశాధీశ్వరుడు పట్టపుటేనుగుపై ఎక్కించి ఊరేగించెను. ఆ సమయమున తన భక్తు నభినందించుటకై మహాలక్ష్మీసమేతుడై సర్వేశ్వరు డాయనకు గరుడవాహనారూఢుడై ప్రత్యక్ష మాయెను. అపుడు తన యెదుట ఉన్న ఆ భగవంతుని స్వరూపస్వభావాదులను వర్ణించుటకు బదులుగా ఆ యాళ్వారులు ఎక్కడ దుష్టదృష్టి తగులునో యని స్వామి దివ్యమంగళ విగ్రహమునకు తిరుప్పల్లాండు అను దివ్యప్రబంధముతో మంగళము పాడిరి. అట్టి మహాభక్తాగ్రేసరు లయిన పెరియాళ్వారుల పాదములనే సదా మననము



చేసినవారై నందుననే వారు రామానుజముని అని సార్థకనామము గాంచిరి. విష్ణువు వలెనే విష్ణుచిత్తులను సైతము తమమదిలో నిలుపుకొన్న ఆ రామానుజుల దివ్యగుణానుసంధానము చేయని వారిని నేనెన్నడును తలపను. వారితో ఎట్టి సంబంధమును పెట్టుకొనను. రామానుజులే నాకు సర్వవిధరక్షకులు అను దృఢాధ్యవసాయముగల నాకీ భువిలో కొరత అనునదేమి కలదు !

**పా॥ * తాళ్ వొన్ఱిల్లామఱై తాళ్న్దు, తలముళుదుమ్ కలియే**
**ఆళ్‌గిన్ఱనాళ్ వన్దళిత్తవన్ కాణ్మిన్, అరఙ్గర్ మౌళి**
**శూళ్‌గిన్ఱమాలై యైచ్చూడిక్కొడు త్తవళ్ తొల్లరుళాల్**
**వాళ్‌గిన్ఱవళ్ళల్, ఇరామానుశ నెన్నుమ్ మామునియే 16**

**టీక:** అరంగర్ = శ్రీరంగనాథుని, మౌళి = శిరస్సున (కిరీటమందు), శూళ్‌గిన్ఱ = సమర్పింపదగిన, మాలైయై = కుసుమమాలికను, శూడి= (తనకొప్పున) దాల్చి, కొడుత్తవళ్ = ఇచ్చినయామె (గోదాదేవి) యొక్క, తొల్ = తొలి (అనాది యైన), అరుళాల్ = కృపచేత, వాళ్‌గిన్ఱ = ఉజ్జీవించు(వర్ధిల్లు)చున్న, వళ్ళల్ = ఉదారులైన, మాముని = మహాముని (యతిరాజు), ఎన్ఱుమ్ = అని ప్రసిద్ధులైన, ఇరామానుశన్ = రామానుజులు, ఒన్ఱు = ఒక (ఏవిధ మయిన). తాళ్వు =న్యూనతయును, ఇల్లా = లేనట్టి, మఱై = వేదములు, తాళ్న్దు = (కుదృష్టులచేత) అడుగునబడి(పోయి), తలముళుదుమ్ = భూమి యంతయును, కలియే = కలియుగమే, ఆళ్‌గిన్న = పరిపాలించుచున్న, నాళ్ = కాలమున, వన్దు = వచ్చి. (ఆ పరమపదము నుండి అవతరించి ఆవేదములను) అళిత్తవన్‌కాణ్మిన్ = రక్షించినవారుసుమీ !

**వ్యా:** శ్రీగోదాదేవి పరమకృపకు పాత్రులైన భగవద్రామానుజుల నిందు స్తుతించుచున్నారు–

సర్వప్రమాణములలో శ్రేష్ఠమయినది వేదము. ఆవేదము నిర్విశేష చిన్మాత్రవస్తువాదులైన కుదృష్టులచే కలియుగమున అడుగంటి పోయెను. ఆ కలి యను మత్తగజమును తనమేధ యను అంకుశముచే అడచి వేదమునకు జగత్తున భద్రత కల్పించిన వారు గదా రామానుజులు. శ్రీగోదాదేవి కృపకు పాత్రులయి నందుననే వారు అంతటివారు కాగలిగినారు.

అళిత్తవన్ కాణ్మిన్ రక్షించినవారు గదా. ఇచట నమ్మాళ్వారుల యీపాశుర మనుసంధేయము-

**పా॥ పొలిగ పొలిగ పొలిగ పోయిత్తువల్లుయిర్ చ్చాపమ్,**
**నలియుమ్ నరగముమ్ నైన్ద నమను క్కి ఙ్గి యాదొన్రు మిల్లై**
**కలియుమ్ కెడుమ్ కణ్డుకొణ్మిన్ కడల్వణ్ణన్ పూదఙ్గళ్**
**మలియప్పుగు న్దిశై పాడియాడి యుళితర క్కణ్డోమణ్మేల్.**

ఆహాహా! ఏమి సమృద్ధి, ఏమి సమృద్ధి, ఏమి సమృద్ధి ! ఈలోకమున మహాపాపము లన్నియు నిర్మూలనమయినవి. ఇక యముని కీలోకమున పనియే లేదు. కలికాలము పూర్తిగ రూపు మాసినది. శ్రీమహావిష్ణువుయొక్క ఆంతరంగికభక్తు లీవిశాలోర్వీమీద విచ్చలవిడిగా సంచరించుచుండుట కన్నులార గాంచిన మేమెంత ధన్యాత్ములము !

**పా॥ మునియార్ తుయరఙ్గళ్ మున్దిలుమ్, ఇన్బఙ్గళ్ మొయ్త్తిడినుమ్**
**కనియార్ మనమ్ కణ్ణమఙ్గై నిన్రానై, కలైపరవుమ్**
**తనియానై యైత్తణ్డమిళ్ శెయ్దనీలన్ తనక్కులగిల్**
**ఇనియానై, యెఙ్గళిరామానుశనై వన్దెయ్ దినరే. 17**

**టీక:** కలై = (కావ్య) శాస్త్రములచే, పరవుమ్ = ప్రతిపాదింపబడువాడును, తని = అద్వితీయమైన, ఆనై = మత్తగజసదృశుడై, కణ్ణమఙ్గై = తిరుక్కణ్ణమంగై యను దివ్యదేశమున, నిన్రానై = నిలువబడియున్న వానిని (సర్వేశ్వరుని) గూర్చి, తణ్ = తాపహరమగు, తమిళ్ =



ద్రావిడప్రబంధము, శెయ్త = చేసిన, నీలన్తనక్కు = తిరుమఙ్గై ఆళ్వారులకు, ఉలకిల్ = (ఈ) లోకమున, ఇనియానై = ప్రేమాస్పదులును, ఎఙ్గళ్ = మనస్వామియైన, ఇరామానుశనై = రామానుజుల వారిని, వన్దు = వచ్చి, ఎయ్తినర్ = ఆశ్రయించినవారు, తుయరఙ్గళ్ = కష్టములు, మున్దిలు = ముంచుకొని వచ్చినను, మునియార్ = విసుగు నందరు, ఇన్బఙ్గళ్ = సుఖములు, మొయ్త్తిడునుమ్ =చేరవచ్చినను, మనమ్ కనియార్ = మనస్సున (సైతము) పొంగరు.

**వ్యా:** ఎంబెరుమానారు నాశ్రయించివారు ద్వంద్వాతీతులగుదు రనుచున్నారు.

సకలశాస్త్ర ప్రతిపాద్యుడై అతిగంభీరుడై తిరుక్కణ్ణమంగపురములో వెలసి భక్తవాత్సల్యము చూపు సర్వేశ్వరుని యొక్క దివ్య మంగళవిగ్రహ విశిష్టతను స్పష్టీకరించునట్టివి పెరియతిరుమొళి మొదలగు దివ్యప్రబంధములు. అవి తమ ననుసంధించువారికి సంసారక్లేశమును పోగొట్టి పరమానందము కలిగించును. ఆ యుద్గ్రంథములు నిర్మించిన తిరుమఙ్గైయాళ్వారులకు పరమభక్తులయిన రామానుజులవారి నాశ్రయించినవారు తదాశ్రయణ ప్రభావముచే తమకు సంభవించిన సుఖదుఃఖములను కొంచెమైనను పాటింపక గాంభీర్యముతోనే ఉందురు

**శ్లో॥ "వికారహేతౌ సతి విక్రియన్తే**
**యేషాం న చేతాంసి త ఏవ ధీరాః"**

చిత్తవికారమునకు కారణ మున్నను మనుస్సున గూడ కలతచెందని వారు మాత్రమే ధీరులు గాదా !

**పా॥ ఎయ్ద ఱ్క రియ మఱైగళై, ఆయిర మిన్దమిళాల్**
**శెయ్దఱ్కులగిల్ వరుమ్శడకోపనై, చ్చిన్దైయుళ్ళే**
**పెయ్దఱ్కిశైయుమ్ పెరియవర్శీరై యుయిర్గ ళెల్లామ్**
**ఉయ్ద ఱ్కుదవుమ్, ఇరామానుశ నెమ్ముఱుదుణై యే 18**

**టీక:** ఎయ్‌తఱ్కు = (మందమతులు) ఎరుగుటకు, అరియ = అశక్యమైన, మఱైకళై = వేదములను, అయిరమ్ = వేయి (పాశురములసంఖ్య)తో, ఇన్ = అందమైన, తమిళాల్ = ద్రవిడభాషలో, శెయ్‌తఱ్కు = చేయు(నిర్మించు)టకు, ఉలకిల్(ఈ) లోకమునకు, వరుమ్ = వచ్చి (అవతరించి)న, శడకోపనై = శఠు (నాస్తికు) లనుకోపించు (నిర్జించు) నమ్మాళ్వారులను, శిన్దైయుళ్ళే = (చింత) మనస్సులో, పెయ్‌తఱ్కు = ధ్యానించుటకు, ఇశైయుమ్ = ఉవ్విళ్ళూరు, పెరియవర్ = పెద్ద (మహనీయు)లైన, మధుర కవులయొక్క, శీరై = జ్ఞానాదికల్యాణము లను, ఉయిర్‌కళ్ + ఎల్లామ్ = జీవులందరును, ఉయ్‌తఱ్కు = ఉజ్జీవించుటకై, ఉతవుమ్ = ఉపకరించి (ఉపదేశించి) న, ఇరామా నుశన్ = రామానుజులు, ఎమ్ = నాకు, ఉఱు = తగిన తుణై = శరణము.

**వ్యా:** మధురకవియాళ్వారుల ప్రాముఖ్య మిందు వర్ణితము.

వేదములు మందమతుల కగమ్యగోచరములై యుండునట్టివి. అట్టి వేదార్థమును శ్రావ్యమైన ద్రవిడభాషలో వేయిపాశురములలో తిరువాయ్‌మొళి అను దివ్యప్రబంధ ముఖముగా ప్రసాదించినవారు నమ్మాళ్వారులు. లోకోజ్జీవనార్థమై వారనుగ్రహించిన ఆ శ్రీముఖసూక్తి – భక్తామృతము, విశ్వజనానుమోదనము, సర్వార్థదము, సహస్రశాఖోపనిషత్స మాగమము. అట్టి మహామహిమాన్వితులగు శఠకోపస్వామిని తమహృదయ కమలమున సుప్రతిష్ఠితము గావించుకొన్న మహనీయులు మధురకవి యాళ్వారులు. మహాత్ము లయిన యీ మధురకవిచంద్రుని కల్యాణగుణ పరంపర ఉపదేశముఖముగా అనుగ్రహించిన రామానుజుల శ్రీచరణయుగళియే నాకు పరమశరణము !



పెరియవర్ = పెద్దవారు ; మధురకవియాళ్వారులు. వీరు తమ ఆచార్యవర్యు లగు శఠకోపులను సదా స్వకీయ హృదయసదనమున నిలుపుకొని యుండువారు. ఆ శఠకోపులు అనంతవేదసారమును మధుర ద్రావిడగాథ (పాశురము) లలో వివరించుటకై దివినుండి భువికి దిగి వచ్చినవారు. ఈ చరాచరప్రపంచ మంతయు భగవంతునిలో ఇమిడి యున్నది. ఆ భగవంతుడు నమ్మాళ్వారుల మదిలో దాగి యున్నాడు. అట్టి నమ్మాళ్వారులను తమ యెదలో ఇమిడ్చుకొన్న మహాఘనులు గదా మధురకవియాళ్వారులు. పెరియవర్ అను పదమున నింత మహార్థమిమిడి యున్నది. అహో! యేమి యీ శ్రీరంగామృతకవిమూర్ధన్యుని కవితాగత వ్యంగ్యమర్యాదా మధురిమాతిశయము !

ఈ దివ్యప్రబంధము గుణాలంకార రసాద్యుత్కర్షచే నైషధాది మహా ప్రబంధముల కెంతమాత్రమును తీసిపోదు గదా !

**పా॥ ఉఱుపెరుఞ్జెల్వముమ్ తన్దైయుమ్, తాయుమ్ ఉయర్ కురువుమ్**
**వెఱిదరు పూమగళ్ నాదనుమ్, మారన్ విళఙ్గియశీర్**
**నెఱిదరు ఞ్జెన్దమిళారణమే యెన్ఱిన్నీణిలత్తోర్**
**అఱిదరనిన్ఱ, విరామానుశ నెన క్కారముదే** **19**

**టీక:** ఉఱు = తగిన, పెరుమ్ = నిరతిశయమైన, శెల్వముమ్ = సంపద యను, తన్దైయుమ్ = తండ్రియును, తాయుమ్ = తల్లియును, ఉయర్ = గొప్ప, కురువుమ్ = గురువును, వెఱి = పరిమళము, తరు = ఇచ్చునట్టి, పూమకళ్ = కమల (నివాసిని) యగు స్త్రీ (లక్ష్మీదేవి) యొక్క, నాతనుమ్ = నాథు (డగుమాధవు) డును, ఇవియన్నియు, మాఱన్ = నమ్మాళ్వార్లు, విళంగియ = (సర్వేశ్వరునిదయచే తమకు) తోచిన , శీర్ = భగవద్గుణములను, నెఱి = క్రమముగా, తరుమ్ =

(మనకు) ఇచ్చు (ప్రకాశింపజేయు), శెమ్ = సుందరమైన, తమిళ్ = ద్రావిడ (వేద) మైన, అరణమ్ = ఉపనిషత్తే(తిరువాయ్‌మొళియే), ఎన్ఱు = అని, ఇ = ఈ, నీళ్ = విశాలమైన, నిలత్తోర్ = (భూ) లోకమువారు, అఱితర = ఎరుగునట్లు, నిన్ఱ = (విరాజిల్లి) యున్న, ఇరామానుశన్ = రామానుజులు, ఎనక్కు = నాకు, ఆర్ = పూర్ణమైన, అముతే = అమృతము. (అమృతమువలె పరము భోగ్యులు.)

**వ్యా:** తిరువాయ్‌మొళి అని ప్రసిద్ధి గాంచిన శ్రీముఖసూక్తి ఘనత యిందు ప్రపంచితము.

"ధనమూల మిదం జగ" త్తను సూక్తి ననుసరించి శ్రీమంతునే సర్వాధికునిగ సామాన్యలోకము గణించును. కాని శిష్టలోకము మాత్రము శ్రీముఖసూక్తి నధ్యయనము చేయువానినే దివ్యశ్రీసంపన్నునిగ పరిగణించును. ఈ దివ్యప్రబంధము తండ్రివలె కాలాంతరమున హితకారి యగును. తల్లివలె తత్కాల ప్రియంకర మగును. పద్మోద్భవయగు శ్రీదేవికి పతి యగు మాధవుని వలెనే ప్రాప్యప్రాపకములుగ నుండును. సర్వేశ్వరుడు సంపూర్ణానుగ్రహముతో తమకు గోచరమగునట్లు చేయగా వాని కళ్యాణగుణములను లోక సంగ్రహ దృష్టితో నమ్మాళ్వారులు ప్రసాదించినది గదా యీ తిరువాయ్‌మొళి. ఈ దివ్యప్రబంధము మాత్రమే తమకు సకలవిధబంధువుగాను, సర్వపురుషార్థములు గాను, సమస్త పురుషార్థకారణముగాను విశ్వసించి ప్రతిపత్తి చేసిన శ్రీరామానుజులే మనకు పరమభోగ్యమయిన అమృతము సుడీ. ఇందు సందియమే లేదు. ఎంచిచూడ !

ఇట రామానుజులవారి పరమాచార్యు లయిన యామునాచార్యుల వారి యీ శ్లోకార్థ మనుసంధేయము–



**శ్లో॥ "మాతా పితా యువతయ స్తనయా విభూతిః,**
**సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,**
**ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం**
**శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా."**

తల్లి,తండ్రి,యువతులు, తనయులు, సర్వసంపదలు అన్నియు మా వంశీయులకు ఆ నమ్మాళ్వారుల పాదపద్మములే. కులపతి యగు ఆ శఠకోపుల వకుళమాలాలంకృత మగు చరణనళినద్వయమునకే నేను శిరసువంచి సదా ప్రణతుడ నగుదును.

భావసాదృశ్యము గల శఠకోపుల యీ పద్యార్థము గూడ నిట నను సంధానము చేయనగును–

**ప॥ మిన్నున నున్న వారలును మేదివారలు నాస చేయు సం**
**పన్నుఁడె వచ్చి నామనసుఁ బట్టెను–నాకిఁక మచ్చెకంటి, వి**
**త్తోన్నతి, సత్సుతుల్ మిగులనోరిచి నాపయిఁ గూర్మి సేయు నన్**
**గన్న మదంబ, మత్పితయు నాసకలంబును నాతఁడే యగున్.**

ఆరణమ్ = ఆరణ్యకోపనిషత్తు "నామైకదేశే నామగ్రహణమ్" అను న్యాయమున ఆరణ్యక మను పదముపనిషత్తు కుపలక్షకము. ఆ ఉపనిషత్సంతతియే గదా వేదాంతము !

**పా॥ ఆరప్పొళిల్ తెన్గురుగైప్పిరాన్, అముద త్తిరువాయ్**
**ఈర త్తమిళిన్ ఇశై యుణర్న్దోర్‌గట్కు, ఇనియవర్‌దమ్**
**శీరైప్పయి న్ఱుయ్యుమ్ శీలక్కొళ్ నాదమునియై నెఞ్జాల్**
**వారిప్పరుగుమ్, ఇరామానుశ నెన్దన్ మానిదియే 20**

**టీక:** ఆరమ్ = చందనవృక్షములయొక్క, పొళిల్ = తోటలచే (పరివేష్టితమయి నందున), తెన్ = అందమైన, కురుకై = కురుకాపురికి, పిరాన్ = స్వామి (భక్తుల కుపకారకులు) ఆగు నమ్మాళ్వారులయొక్క, అముతమ్ +

తిరువాయ్ = అమృతమువంటి (భోగ్య మయిన) శ్రీముఖము నుండి వెలువడిన, ఈరమ్ = ఆర్ద్ర మైన (మనస్సును) కరగించు, తమిళన్ = అరవము (నందలి తిరువాయ్మొళి) యొక్క, ఇశై = గానమును, ఉణర్న్దోగట్కు = ఎగిరినవారికి, ఇనియవర్తమ్ = ప్రీతిపాత్రు లైనవారి యొక్క, శీరై = గుణములను, పయిన్టు = అనుసంధించి (అభ్యసించి), ఉయ్యుమ్ = ఉజ్జీవించెడి, శీలమ్కొళ్ = స్వభావము గల, నాతమునియై= శ్రీమన్నాథమునిని, నెఞ్జాల్ = మనస్సుతో, వారి = చేర్చి (అభి నివేశముతో), పరుగుమ్ = పానము చేయు, (అనుభవించు), ఇరామానుశన్ = శ్రీరామానుజులు, ఎన్తన్ = నాకు, మానితియే = మహానిధి సుమా.

**వ్యా:** శ్రీమన్నాథమునుల నిందు నుతించుచున్నారు-

కురుకాపురికి ఆళ్వార్ తిరునగరి అని నామాంతరము. అది చందన సమృద్ధోపవనరమణీయము. ఆ నగరమునకు స్వామి యైన నమ్మాళ్వారుల వదనకమలవినిస్సృతమగు శ్రీముఖసూక్తి (తిరువాయ్మొళి) యందలి అయత్నలబ్ధకవితాధార మధురశీతలమయి వినువారి వీనులకు విందు కల్గించును. ఆ కవితాపీయూష మాస్వాదించి మైమరచు పరమ భాగవ తోత్తముల పేరు వినినంత మాత్రముననే నాథముని బ్రహ్మానంద విహ్వలు లగుచుందురు. శఠకోపవాఙ్మధుపానైక ప్రవణులగు ఆ మహామునిని హృదయమందిరమున ప్రతిష్ఠించుకొని పరమప్రేమతో వారిని ధ్యానించు వారైనందుననే రామానుజులు భగవద్రామానుజు లైనారు. శ్రీవారి శ్రీచరణనళినద్వయమే మనకు శరణము. వారే మనపాలిటి మహానిధి !

నమ్మాళ్వారుల తిరువాయ్మొళిని శ్రుతిపేయంగా గానము చేసి కవిహృదయము నావిష్కరించువారిలో వారి కృపకు పాత్రులైన మధురకవి యొక్కరే సమర్థులు. ఆ కవి శిష్యపరంపరలోని పరాంకుశదాసుని ద్వారముననే నాథమునులవారికి కణ్ణినుణ్ శిరుత్తాంబు లభ్యమయినది.



దానిని నియమపూర్వకముగా జపించినందుననే నాథమునికి శఠకోపులు ప్రత్యక్షమై ఖిలమైన తిరువాయ్మొళిని ప్రసాదించినారు. ఈ యుపకారము స్మరించుకొనుచు రామానుజులవారు సదా నాథమునులనే ధ్యానించుకొను చుందురు. అట్టివారు మనకు నవనిధి అనుటలో సందియమేమి?

**పా॥ నిదియైప్పొళియుమ్ ముగిలెన్టు,నీశర్దమ్ వాశల్పల్ త్తి**
**త్తుదిగత్తులగిల్ తువళ్గిన్టిలేన్, ఇనిత్తూయ్ నెఱిశేర్**
**ఎదిగట్కిఱైవన్ యమునైత్తుఱైవన్ ఇణై యడియామ్**
**కదిపెత్తుడైయ, విరామానుశన్ ఎన్నైక్కాత్తననే. 21**

**టీక:** తూయ్ = పరిశుద్ధమైన, నెఱి = అనుష్ఠానముతో, శేర్ = చేరి (కూడియున్న), ఎతికట్కు = యతులకు, ఇఱైవన్ = స్వామియైన, యమునైత్తుఱైవన్ = యమునాతీరోద్భవుల, (యామునాచార్యుల), ఇణై = జతగూడిన, అడి + ఆమ్ = శ్రీపాదములనెడు,కతి = గతి (ప్రాప్యమును),పెత్తు + ఉడైయ = పొందియున్న, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్నై = నన్ను, కాత్తననన్ = కాపాడినారు, ఇని = ఇకమీద, నితియై = (నవ) నిధులను, పొళియుమ్ = వర్షించు, ముకిల్ = మొగిలు (మేఘము) ఎన్టు = అని, తుతిత్తు = స్తుతిచేసి, ఉలకిల్ = లోకమున, నీశర్తమ్ = నీచుల (నరపతుల) యొక్క, వాశ్ = వాకిలిని, పత్తు = పట్టుకొని (ఆశ్రయించి) యుండి, తువళ్కిన్టిలేన్ = వ్యాకులపడను.

**వ్యా:** ఆళవందారు లిందు ప్రస్తుతింపబడుచున్నారు-

యతిరాజగు రామానుజులవారు సదాచారసంపన్నులై యతి సార్వభౌములుగా వాసి కెక్కిన యామునాచార్యులవారి చరణనళినములనే శరణముగా సదా నమ్ముకొని ఉన్నవారు. ఆ యతిరాజే నన్ను సర్వ విధములుగా కాపాడుచుందురు. దురహంకారాది దోషదూషితులై విత్త మదమత్తచిత్తులైన క్షుద్రనరపతుల వాకిళ్ళలో వారిదర్శనములకై నేను

పడిగాపులు పడియుండను. అట్లు పడియుండి ఉండి ఎట్లో దర్శనము లభింపగా "మీరు ఇంద్రులు చంద్రులు ; మాబోటి కటికదరిద్రులపై నవనిధులు వర్షించు మహోదారమేఘములు మీరు" అని తెచ్చుకోలు ముఖవికాసముతో అట్టివారిని ప్రస్తుతింపవలసిన కర్మ నాకేమియు పట్టలేదు.

తుతికత్తు = స్తుతించి, అనునెడ శఠకోపుల శ్రీముఖూక్తి యందలి యీ ద్రవిడగాథయు దానికి తగిన క్రింది తెలుగుపద్యమునుప్రకరణోచితములు గదా–

**పా॥ శొన్నాల్ విరోదమి దాకిలుమ్ శొల్లువన్ కేణ్మినో,**
**ఏన్నావి లిన్కవి యానొరువర్కుమ్ కొడుక్కి రేన్,**
**తెన్నా తెనా వెన్టు వణ్డు మురల్ తిరువేఙ్గడత్తు,**
**ఎన్నానై యెన్నప్ప నెమ్బెరుమానుళ నాగవే.**

**ప॥ ఇది చెప్పంగ విరుద్ధమౌ నయినఁ గానిందేనునున్ బూని చె**
**ప్పెద నాలింపుఁడు భృంగఝాంకృతులతోఁ బెల్లొప్పు శ్రీవేంకటా**
**ద్రిదొనన్ నాయుపకారి, నాదొరయు, నా దేవుండు వాడుండ, ని**
**చ్చెదనే ? మామక జిహ్వాకాగ్రకవితాశ్రీ నేను వేఱొండ్లకున్ !**

**పా॥ కార్తిగై యానుమ్ కరిముగత్తానుమ్, కనలుమ్ ముక్కణ్**
**మూర్తియుమ్ మోడియుమ్ వెప్పుమ్ ముదుగిట్టు, మూవులగుమ్**
**పూత్తవనే యెన్టు పోత్తిడ వాణన్ పిళై పొఱుత్త**
**తీర్తనై యేత్తుమ్, ఇరామానుశ నెన్దన్ శేమవై ప్పే 22**

**టీక:** కార్తిగైయానుమ్ = కార్తికేయుడు (కుమారస్వామియు) ను, కరిముక త్తానుమ్ = కరిముఖుడు (గణపతియు)ను, కనలుమ్ = అగ్నిదేవుడును, ముక్కణ్మూర్తియుమ్ = ముక్కంటి (పరమశివుడు)యును, మోడియుమ్ = దుర్గయు, వెప్పుమ్ = జ్వరదేవతయు, ముదుగు + ఇట్టు = వెన్ను చూపి (పారిపోయిన తర్వాత), మూ + ఉలగుమ్ = మూడులోకములను, పూత్తవనే = (బ్రహ్మనాభీకమలమున) సృష్టించినవాడా, ఎన్టు = అని, పోత్తిడ = (ఆరుద్రుడే) స్తుతింపగా, వాణన్ = బాణాసురుని పిళై = అపరాధమును, పొరుత్త = క్షమించిన, తీర్తనై = పావనుని (సర్వేశ్వరుని), ఏత్తుమ్ = స్తుతించునట్టి, ఇరామానుశన్ = రామానుజుల వారు, ఎన్దన్ = నాకై, శేమమ్ + వైప్పే = (క్షేమముగా) దాచియుంచిన ధనము.



**వ్యా:** బాణాసురుని కాచిన శ్రీకృష్ణుని ఇందు స్తుతించుచున్నారు–

నీకు కృష్ణుని ఉపద్రవము లేకుండ చేసెద నని శివుడు బాణాసురునికి వర మిచ్చెను. కుమారస్వామి, విఘ్నేశ్వరుడు, అగ్నిదేవుడు, దుర్గ, జ్వరదేవత మొదలగువారు తనకు తోడు రాగా పరమశివుడు బాణుని రక్షించుటకు కృష్ణు నెదుర్కొనెను. కాని పోరులో వైష్ణవ తేజమునకు తట్టుకొనలేకపోయెను. అపుడు శ్రీకృష్ణుని ప్రార్థించెను. ఆర్తత్రాణపరాయణుడైన ఆ దేవాదిదేవుడు శివునిమాట మన్నించి బాణుని కాపాడెను.

శమదమాది సద్గుణభూషితుడైన శ్రీకృష్ణపరమాత్మ ననవరతము ధ్యానించుచుండు భగవద్రామానుజులే నాకు పూర్వులు దాచియుంచిన నిక్షేపము.

పోత్తిడ = స్తుతింపగా, శ్రీకృష్ణస్తుతి సర్వపాపహర మనుటకీశ్లోకద్వయార్థ ముపష్టంభకము–

**శ్లో॥ కృష్ణేతి మంగళం నామ యస్య వాచి ప్రవర్తతే,**
**భస్మీభవంతి రాజేంద్ర ! మహాపాతకకోటయః.**

**శ్లో॥ ప్రాయశ్చిత్తా న్యశేషాణి తపఃకర్మాత్మకాని వై,**
**తాని తేషా మశేషాణాం కృష్ణానుస్మరణం పరమ్.**

కృష్ణుడను మంగళకరనామ మెవరి వాక్కున నర్తనమాడునో వాని మహాపాతకకోటులు భస్మీభూతమయి పోవును. తపోమయమైన సర్వ కర్మములలో జరుగు లోపములకు కృష్ణనామస్మరణమే చరమప్రాయశ్చిత్తము.

**పా॥ వైప్పాయవాన్ పొరుళెన్ఱు, నల్లన్బర్ మనత్తగత్తే**
**ఎప్పోదుమ్ వైక్కు మిరామానుశనై, యిరునిలత్తిల్**
**ఒప్పారిలాద వరువినై యేన్వఞ్జనెఞ్జిల్ వైత్తు**
**ముప్పోదుమ్ వాళ్త్తువన్, ఎన్నామిదువవన్ మొయ్ పుగళ్క్కే. 23**

**టీక:** వైప్పు + ఆయ= నిక్షేపముగా ఉంచిన, వాన్ = అక్షయమైన, పొరుళ్ = ధనము, ఎన్ఱు = అని (తలచి), నల్ = గొప్ప, అన్బర్ = భక్తిగలవారు, మనత్తు + అకత్తే = మదిలోపల, ఎప్పోదుమ్ = ఎప్రోద్దును (సదా), వైక్కుమ్ = (ప్రతిష్ఠించి) ఉంచు (కొను), ఇరామానుశనై = శ్రీరామానుజులవారిని, ఇరు = (ఈ) విశాలమైన నిలత్తిల్ = పృథివిమీద, ఒప్పార్ = (నాతో) సమానులైన వారు, ఇలాత = లేని, ఉఱు = మిక్కిలి వినై = పాపముగల, ఏన్ = నేను, వఞ్జమ్ = వంచన (శీలము) గల, నెఞ్జిల్ = (నా) మదిలో, వైత్తు = ఉంచుకొని, ముప్పోదుమ్ = ముప్పొద్దులందును, వాళ్తువన్ = మంగళము పాడుచుందును, అవన్ = ఆయన (రామానుజులవారి) యొక్క, మొయ్ = సుందర (శ్లాఘ్య) మయిన, పుగళ్క్కు = కీర్తికి, ఎన్ = ఏమి (దోషము), ఆమ్ = అగునో,! (నాస్తుతి వారికీర్తికి కళంకాపాదకము కాదు గదా !)

**వ్యా:** నేను పొగడుటచే రామానుజుల ప్రతిష్ఠ కేమి మచ్చ వచ్చునో గదా అని భయపడుచున్నా రముదనా రిపుడు - రామానుజులవారి నొక్కరినే అక్షయనిధిగా ఆశ్రయించి కూరేశదాశథ్యాది మహాభక్తులు వారి అనంత



కల్యాణగుణగణములు కీర్తించుచుందురు. మహాపురుషుల కున్న అమలిన భక్తి నాకబ్బ దాయెనే ! నావంటి కపటి కంచుకాగడాతో వెదకినను కానుపింపదు గదా. అట్టి నాకు ప్రత్యక్షదైవతమైన రామానుజులను వాకొన నర్హత గలదా? ఇది తెలిసియుండి గూడ గుణహీనమైన నా యీ కవితతో వారిని నుతింప బూనుకొన్నానే ! మహాపాపినైన నాపొగడ్తచే వారికీర్తికి కళంక మంటుకొను నేమోగదా. అయ్యో ! ఎంతపని జరిగినది ? ఇక నాకేది దారి !

ఇది ఒక రీతి నైచ్యానుసంధానము-తనను తాను కించ పరచుకొనుట. నమ్మాళ్వారులు మొదటగా సర్వేశ్వరుని సన్నిధిని తమ నైచ్యము నివేదించు కొన్నారు. యామునాచార్యులు తమ అద్వితీయ స్తోత్రరత్నమున నైచ్యాను సంధానము నెట్లు చేసికొన్నారో-

**శ్లో॥ ధిగశుచిమవినీతం నిర్దయం మామలజ్జం**
**పరమపురుష ! యోఽహం యోగివర్యాగ్రగణ్యైః।**
**విధిశివసనకాద్యైర్ధ్యాతు మత్యన్తదూరం**
**తవ పరిజనభావం కామయే కామవృత్తః॥**

పరమపురుషా, ఛీ ! నేను అశుచిని, అవినీతుడను, నిర్దయుడను, నిర్లజ్జుడను. యోగివర్యాగ్రగణ్యులగు విధిశివసనకాది మహాపురుషుల ధ్యానమునకు కూడ అందని పరిచర్య చేయు అర్హత నాకెట్లు చేకూర గలదు ?

నల్అన్బర్ = మంచిభక్తి గలవారు. కూరత్తాళ్వారులు, ముదలియాండాన్ అను మరొక పేరు గల దాశరధి, ఎంబార్ అను మహాచార్యులు, తిరుక్కురు గైప్పిరాన్‌పిళ్ళాన్ మొదలగు వారు రామానుజుల కత్యంత సన్నిహితులగు కొందరు.

**పా॥ మొయ్త్త వెమ్ దీవినై యాల్ పల్లుడల్దొఱుమ్ మూత్తు, అదనాల్**
**ఎయ్త్తొళిన్దేన్ ముననాళ్గ ళెల్లామ్, ఇన్టుకణ్డుయర్ న్దేన్**
**పొయ్ త్తవమ్ పోత్తుమ్ పులైచ్చమయఙ్గళ్ నిల త్తవియ**
**క్త్తెత్త మెయ్ ఞానత్తు, ఇరామానుశ నెన్నుమ్ కార్తన్నైయే 24**

**టీక:** ముననాళ్ + ఎల్లామ్ = మునుపటిరోజు లన్నింటిలో, మొయ్త్త = (నాఆత్మను) క్రమ్ముకొని యున్న, వెమ్ = మిక్కిలి, తీ = తీక్ష్ణమైన, వినైయాల్ = పాపములచేత, పల్ఉడల్తొఱుమ్ = పలు ఒడలులలో (అనేక దేహములెత్తి), మూత్తు = ముదిమి నంది, అతనాల్ = దానిచేత, ఎయ్త్తుఒళిన్దేన్ = చిక్కిపోతిని, పొయ్ = అసత్య (అవైదిక) ములైన, తవమ్ = తపస్సులను, పోత్తుమ్ = రక్షించు (అనుష్ఠించు) చున్న, పులై + చమయఙ్గళ్ = నీచమతములను, నిలత్తు = ఈ భూమిమీద, అవియ = అవియు (నశించు) నట్లు, కైత్త = నిరసిం (ఖండిం)చిన, మెయ్ = యధార్థ(దివ్య)మైన, ఞానత్తు = జ్ఞానము గల, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్టుమ్ = అనెడు, కార్తన్నై = (కారు) కాలమేఘము బోలినవారిని, ఇన్టు = ఇపుడు, కణ్డు = చూచి, (ఎఱిగి), ఉయర్న్దేన్ = ఉత్కృష్టుడ నైతిని.

**వ్యా:** రామానుజుల నాశ్రయింప నోచుకొన్న తమపుణ్యపరీపాకము నిందు శ్లాఘించుకొనుచున్నారు–

ఎంతకాల మనుభవించినను తీరని పాపముల నెన్నో గతజన్మలలో చేసి యుండుటచే మహాదుఃఖముల ననుభవించినాను. రామానుజులవా రవతరించిన కాలమున నాభాగ్యవిశేషముచేత జన్మించినాను. అహింసా వైరాగ్యాదులైన ఆభాసధర్మముల ననుష్ఠించుచు వేదవిరుద్ధార్థముల నుపదేశించునట్టి సమస్తదుర్మతములను శ్రీరామనుజులు ఖండించి



పారమార్థికజ్ఞానము లోకుల కుపదేశించుటకే అవతరించినా రను విషయము తెలిసికొని నేను వారి నాశ్రయించినాను. వారు నన్ను చేపట్టగనే నాపాపపటలి అంతయును తూలరాశి వలెనే తూలి పోయినది. ఇపుడు సద్గోష్ఠిలో శ్లాఘ్యత నందుచున్న నేనెంత ధన్యాత్ముడను. ఆహా ! ఏమి నాభాగ్యము. నేటికి గదా నాజన్మ తరించెను !

తీవినై = అతిక్రూరపాపములు. పాపముతోపాటిహమున పుణ్యమును గూడ గ్రహించుటకే బహువచనము ప్రయుక్తము. పాపపుణ్యములు వదలించుకొన్ననాడే జీవి మోక్షార్హుడగును.

**సూ॥"తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమంసామ్యముపైతి"**
అని గదా శ్రుతి సూక్తి:

పొయ్త్తవమ్ = అసత్య (దాంభిక) తపస్సు: శాస్త్రవిహితము కానిది. రావణునిసన్యాసము, కాలనేమిజపము వంటిది.

శాస్త్రనిషిద్ధమైన తపస్సు నాచరించినవారి నాసురప్రకృతులుగా గీతాకారుడు వర్ణించి యుండుట యిట గమనింపదగును–

**శ్లో॥ "అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపోజనాః,**
**యజన్తే నామయజ్ఞైశ్చ దమ్భేనాఽవిధి పూర్వకమ్."**

**శ్లో॥ "కర్శయన్తః శరీరస్థం భూతగ్రామ మచేతసః**
**మాం చై వాన్తఃశరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్."**

**పా॥ కారేయ్కరుణై యిరామానుశ, ఇక్కడలిడత్తిల్**
**ఆరేయఱి నిన్న రుళిన్దన్మై, అల్లలుక్కు**
**నే రేయుఱైవిడమ్ నాన్ వన్దునీయెన్నై యయ్ త్తపిన్ ఉన్**
**శీరే యుయిర్కు యిరాయ్, అడియే ట్కిన్టు తిత్తిక్కు మే 25**

**టీక:** కార్ = మేఘముతో, ఏయ్ = సమానమైన, కరుణై = కరుణగల, ఇరామానుశ = ఓరామానుజాచార్యా, నాన్ = నేను, అల్లలుక్కు = దుఃఖమునకు, నేరే = సాక్షాత్తుగా, ఉఱైవిడమ్ = నివాసభూమిని, ఎన్నై = (ఇట్టి)నన్ను, నీ, మీరు, వన్దు = వచ్చి, = ఉయ్త్తపిన్ = (అనుగ్రహించుటకై) స్వీకరించిన తర్వాత, ఉన్ = మీయొక్క, శీరే = కల్యాణగుణములే, ఉయిర్క్కు = (నా) ఆత్మకు, ఉయిర్ + ఆయ్ = ఆత్మయై (ఆత్మవలె ధారకములై), అడియేఱ్కు = దాసుడనైన నాకు, ఇన్ఱు = ఇపుడు, తిత్తిక్కుమ్ = తీయ (మధురము) గానుండును, నిన్ = దేవర యొక్క, అరుళిన్ = కృపయొక్క, తన్మై = స్వభావమును, ఇక్కడల్ = ఈ కడలి (చే చుట్టబడిన), ఇడత్తు = భూలోకమున, యార్ = ఎవరు, అఱిపవర్ = ఎరుగుదురు ! (ఎరిగినవా రెవరును లేరు)

**వ్యా:** భగద్రామానుజుల ఘనౌదార్య మిందు వర్ణితము–

ఓస్వామీ, మేఘ మెట్లు నిమ్నోన్నత వివక్ష లేక సర్వత్ర వర్షించునో, అట్లే దేవరవారును సమస్తజనుల మీదను సమానముగనే మీ యపార కరుణను పరపుచుందురు. మీ యీస్వభావము ననుసరించియే మీరు అఖండదుః ఖాస్పదుడ నగు నావద్దకు వచ్చి నిరుపాధికముగ జనించిన మీకటాక్షముతో నామనోమాలిన్యము పోగొట్టినారు. తర్వాత దేవరవారి అనంతకల్యాణ గుణపరంపరనే మధురముగా ఆస్వాదించుచు ఎట్లో ఆత్మధారణ చేసికొను చున్నాను. మీ యీ ఘనౌదార్యము నెరుగగలవారీ విశాలోర్విపై ఎవరును కానుపింపరు గదా !

తిత్తుక్కు మే = తియ్యగా నుండును. రస్యమైనందున రామానుజ నామస్మరణ బ్రహ్మానందము కల్గించును. మధురకవి ఆళ్వారుల మధురరచన “కణ్ణినుణ్శిరుత్తాంబు” లోని మొదటి పాశురమున ఈభావసాదృశ్యము కాంచనగును–



**పా॥ కణ్ణిమణ్ శిరుత్తామ్బినాల్ కట్టుణ్ణ**
**పృణ్ణియ పెరుమాయ నెన్నప్పనిల్,**
**నణ్ణిత్తెన్కురుకూర్నమ్బి యెన్నక్కాల్**
**అణ్ణిక్కు మముతూరుమ్ ఎన్నావుక్కే !**

ఈ పాశురమున కనువాదము–

**ప॥ వాంఛఁ జిఱుత్రాటిచేఁ గట్టుపడిన పెద్ద**
**మాయకాఁడగు నా ప్రభు మాటకన్నఁ**
**గురుక కధ్యక్షుఁడగు శఠకోపు స్మరణ**
**నొల్కు నమృతంబు రుచియించు నాల్క కెపుడు.**

**పా॥ తిక్కు త్తకీర్తి యిరామానుశనై, యెన్శెయ్వినై యామ్**
**మెయ్క్కుత్తమ్ నీక్కివిళఙ్గియ మేగత్తై, మేవుమ్నల్లోర్**
**ఎక్కు త్తవాళరెదుపిఱప్పేదియ ల్వాగనిన్టోర్**
**అక్కుత్తమప్పిఱప్పు,అవ్వియల్వేనమ్మై యాట్కొళ్లుమే** **26**

**టీక:** ఎన్ = నాచే, శెయ్ = చేయబడిన, వినై + ఆమ్ = పాప మనెడు. మెయ్ = స్థిరమైన, కుత్తమ్ = దోషమును, నీక్కి = పోగొట్టి, విళఙ్గియ = ప్రకాశించుచున్న, మేకత్తై = మేఘమువలెమహోదారులై, తిక్కు = దిక్కులందు, ఉత్త = వ్యాపించి యున్న, కీర్తి = కీర్తిగల, ఇరామానుశనై = రామానుజులవారిని, మేవుమ్ = ఆశ్రయించిన నల్లోర్ = విలక్షణులు (మంచివారు), ఎక్కుత్తవాళర్ = ఏదోషము కలవారుగను, ఎతు = ఏ, పిఱప్పు = (నీచ) జన్మము కలవారుగను, ఎతు = ఏ, ఇయల్వు = (నికృష్టమైన) ఆచారము గలవారుగను, నిన్టోర్ = (ఆశ్రయించుటకు ముందు) ఉన్నారో, అక్కుత్తమ్ = ఆ దోషమును, అప్పిఱప్పుమ్ = ఆ (నీచ) జన్మమును, అవ్వియల్వు = ఆ నికృష్టాచారమును. నమ్మై = మనలను. ఆళ్ + కోళ్ళుమ్ = వశపరచుకొనుచున్నవి.

వ్యా: రామానుజుల నాశ్రయించినవారి దురాచారములు గూడ మన కుపాధేయములే అని యిందు నొక్కి వక్కాణించుచున్నారు-

నేను చేసిన పాపము లసంఖ్యములు. వాటిని దూరము చేయుటకే కంకణము కట్టుకొన్నవారు నా యాచార్యులు. పరదుఃఖకాతరత భగవద్రామానుజుల సుగుణములలో ప్రముఖము గదా ! దిగంత విశ్రాంత యశో విశాలురైన ఆ జగదాచార్యుల నాశ్రయించినవా రంతకు పూర్వ మెంతటి ఘోరాపరాధులైనను దురాచారపరాయణు లైనను, వెనుకంజ వేయక తమ నాశ్రయించిన తక్షణమే వారిని రక్షింతురు. ఇతఃపూర్వ మట్టివా రాచరించిన దురాచారాదులు మాకు పూజ్యతమములే యగును. అట్టివారి పూర్వ ప్రవర్తనలోని హేయతను దూరము చేసి వారికి పూజ్యత కల్గించు అద్భుతగుణము భగద్రామానుజుల చరణసమాశ్రయణమునకు గల దనుట పిండితార్థము. అర్థగంభీరమైన యీ పద్యగుళిక దీనికి ప్రమాణతరము గదా-

**సీ॥ "సకలపాతకములు సలుపువారైన కి**
**రాతాది దుష్కుల జాతు లైన,**
**వర్ణాశ్రమవిరుద్ధ బహువిధదారుణ**
**వృత్తుల బ్రతుకు నున్మత్తు లైన,**
**భూమి రామానుజమునిపాదపద్మము**
**లాశ్రయించిన నాఁడె యఖిలలోక**
**పూజ్యులై శ్రీసఖపుణ్యవిమానాయ**
**మానమనస్కు లై మనుదు రెచట,**

**వారి పూర్వాన్వయ క్రియావర్తనములె**
**యస్మదాదుల కర్హణీయంబు లగును,**
**వారెపో నిత్యసూరు లీవసుధ ననుచు**
**వాదిభీకరగురుఁడనె మోద మలర"**



**పా॥ కొళ్ళక్కుఱైవ త్తిలజ్గి, క్కొళున్దు విట్టోఙ్గియవున్**
**వళ్ళత్తనత్తినాల్ వల్వినై యేన్ మనమ్‌నీపుగున్దాయ్,**
**వెళ్ళైచ్చుడర్ విడు మున్ పెరు మేన్మైక్కిళుక్కి దెన్ఱు**
**తళ్ళు త్తిరజ్గుమ్, ఇరామానుశ వెన్‌తనినెఞ్జమే 27**

**టీక:** ఇరామానుశ = స్వామీ, కొళ్ళ = (భక్తులు) తీసికొను కొలదియు, కుఱైవు + అత్తు = కొరత నశించి (తరుగు లేనిదై), ఇలజ్గి = వెలుగుచు, కొళున్దు విట్టు = చిగిర్చి, ఓఙ్గియ = వర్ధిల్లుచున్న, ఉన్ = మీయొక్క, వళ్ళల్ + తనత్తినాల్ = ఔదార్యగుణముచేత, వల్ = క్రూరమైన, వినైయేన్ = పాపముగల నాయొక్క, మనమ్ = మనస్సులో, నీ = నీవు (మీరు), పుకున్దాయ్ = ప్రవేశించినావు (రు), వెళ్ళై = విశుద్ధమై, శుడర్‌విడుమ్ = ప్రకాశించునట్టి, ఉన్ = నీ (మీ) యొక్క, పెరు = నిరవధికమైన, మేన్మైక్కు = ప్రభావమునకు, ఇతు = ఇది (నామనస్సున మీరు చొచ్చుట) ఇళుక్కు = అవద్యాపాదకము, ఎన్ఱు = అని, ఎన్ = నాయొక్క, నెఞ్జమ్ = మనస్సు, తళ్ళుత్తు = శిథిలమై, ఇరజ్గుమ్ = పరితపించుచున్నది.

వ్యా: పాపిష్ఠుడనైన నా మనస్సున ప్రవేశించుట రామానుజులవారికి దోషాపాదక మగు నేమో యని మహాకవి యైన యీ భాగవతోత్తము లిందు పరితపించుచున్నారు-

ఓ రామానుజస్వామీ! మీ యౌదార్య మవ్యాజము- నిరవధికము. పాత్రాపాత్రవిచక్షణ లేకుండగనే కరుణను వర్షించు అక్షయప్రాతమది. ఎంత యిచ్చినను తరుగనిది గదా అది. ఈ యౌదార్యము చేతనే మహాపాపినైన నా దోషపుంజము గణింపక మీయందు నాకుగల ప్రావణ్యాతిశయమును మాత్రము పరిగణించి మీరు నా మలినహృదయమున నిస్సంకోచముగా

ప్రవేశించినారు. అత్యుజ్జ్వల మైన మీమహిమ నామనోమాలిన్యముచే కగ్గిపోవు నేమో గదా యని నామనస్సు అసహాయస్థిలో పడి చింతించి చివికిచివికి జీర్ణించుచున్నది. అయ్యో, నేనేమి చేయుదును!

**పా॥ నెఞ్జిల్ కఱైకొణ్డకఞ్జనై క్కాయ్న్దనిమలన్, నఙ్గళ్**
**పఞ్జిత్తిరువడిప్పిన్నైతన్ కాదలన్, పాదమ్ నణ్ణా**
**వఞ్జర్కరియ విరామానుశన్ పుగళన్ఱి యెన్ వాయ్**
**కొఞ్జిప్పరవగిల్లాదు, ఎన్న వాళ్విన్ఱు కూడియదే** **28**

**టీక:** నెఞ్జిల్ = (తన) మదిలో, కఱై = నలుపు (కోపము),కొణ్డ = వహించిన, కఞ్జనై = కంసుని, కాయ్న్ద = కోపగిం (నిగ్రహిం)చిన నిమలన్ = నిర్మలుడును, పఞ్జి = దూదివంటి, తిరు + అడి = శ్రీపాదములు గల నఙ్గళ్ = మనయొక్క, పిన్నైతన్ = (మాత) నప్పిన్నైపిరాట్టి(నీళాదేవి)కి, కాతలన్ = ప్రియుడును ఆగు కృష్ణునియొక్క, పాతమ్ = శ్రీపాదములను, నణ్ణా = ఆశ్రయింపని, వఞ్జర్క్కు = వంచకు (ఆత్మాపహారులగు చోరు)లకు, ఆరియ = (పొందుటకు) దుర్లభులైన, ఇరామానుశన్ = రామానుజుల యొక్క, పుగళ్ + అన్ఱి = గుణములను తప్ప, ఎన్ = నాయొక్క, వాయ్ = వాక్కు, కొఞ్జి = సంకోచ (ముగ్ధ) వాక్కుతో (మరియొకదానిని), పరకిల్లాత్తు = స్తుతింపజాలదు. ఇన్ఱు = ఇపుడు, కూడియతు = (నాకు సమ) కూడిన, వాళ్వు = అభ్యుదయము, ఎన్న = ఏమి, (ఎంత యద్భుతావహము!).

**వ్యా:** తమ వాక్కు కబ్బిన వాచామగోచర మహాభాగ్యము నిందు విను తించుచున్నారు.

సర్వసముడై ఉండి గూడ తన ఆశ్రితులకు విరోధియై తనను ద్వేషించిన కంసుని మట్టు పెట్టినవాడు గదా శ్రీకృష్ణుడు. సర్వలోక మాతయై



సుమసుకుమారపాదయైన నీళాదేవికి వల్లభుడైన ఆ పరమపురుషుని శ్రీపాదములను ఆశ్రయింపని ఆత్మాపహారకులకు పొందుటకు దుర్లభులైన రామానుజులయొక్క కల్యాణగుణములనే నా వాక్కు సదా ప్రస్తుతించు చుండును. పరస్తుతి ఎంత మాత్రమును చేయదు. అహో, నా వాక్కుకు గల్గిన యీ భాగ్యము వాచామగోచరము గదా !

ఇట మధురకవుల యీ శ్రీసూక్తి మననీయము-

**ప॥ నాల్క నిండారఁ బాడి యానందమంది**
**తిని, తదంఘ్ర్యబ్జములు వట్టితిని-తదన్య**
**దేవు నెఱుఁగను-శఠకోపదివ్యగీత**
**సరసగానంబు సేయుచుఁ దిరుగుచుందు.**

పుగళన్ఱి = గుణములు తప్ప; అనుచోట-రామానుజుల వారి కల్యాణగుణములు తప్ప మరే పరునైనను-చివరకు పరాత్పరునైనను- నా వాక్కు పేర్కొనదు- అను నర్థ మిట వ్యంజితము.

**పా॥ కూట్టుమ్విదియెన్ఱుకూడుఙ్గొలో, తెన్గురుగైప్పిరాన్**
**పాట్టెన్నుమ్వేదప్పశున్దమిళ్తన్నై, త్తన్పత్తియెన్నుమ్**
**వీట్టిన్గణ్ వైత్తవిరామానుశన్ పుగళ్మెయ్యుణర్న్దోర్**
**ఈట్టఙ్గళ్ తన్నై,యెన్నాట్టఙ్గళ్ కణ్డిన్బమెయ్దిడవే** **29**

**టీక:** తెన్ = దర్శనీయమైన, కురుకై = కురుకాపురికి, పిరాన్ = స్వామి యగు నమ్మాళ్వారులయొక్క, పాట్టు = పాటలు, ఎన్నుమ్ = అనబడి, వేదమ్ = వేదరూపమైన, పశుమ్ = పచ్చని(సుందరశబ్దసందర్భ మైన), తమిళ్తన్నై = ద్రవిడాభాషామయమగు సహస్రగీతిని, తన్ =తన,పత్తి = భక్తి, ఎన్నుమ్ = అను, వీట్టిన్కణ్ = భవమున, వైత్తు = ప్రతిష్ఠించిన, ఇరామానుశన్= రామానుజుల, పుకళ్ = కల్యాణ గుణములను,

మెయ్ = యథార్థముగ, ఉణర్న్దోర్ = ఎగిరినవారి, ఈట్టజ్గళ్తన్నై = గోష్ఠులను, ఎన్ = నాయొక్క, నాట్టజ్గళ్ = నేత్రములు, కణ్డు = సేవించి, ఇన్బమ్ = నిరతిశయానందమును, ఎయ్తిడ = పొందునట్లు, కూట్టుమ్ = కూర్చునట్టి, విత్తి = విధి (భాగ్యము), ఎన్ఱు = ఎప్పుడు, కూడుజ్గొలో = (సమ) కూడునో గదా !

**వ్యా:** రామానుజుల కత్యంతభక్తులగు శ్రీవైష్ణవుల నెపుడు దర్శింతునో గదా అనుచున్నారు–

అత్యంత మంజులమైన ఆళ్వార్‌తిరునగరిలో నమ్మాళ్వారు లవతరించి నారు. వారు లోకోజ్జీవనార్థమై సహస్రగీతిని ద్రావిడమున అనుగ్రహించిరి. దానియందు మిక్కిలి ప్రావీణ్యము కలిగినవారై శ్రీమద్రామానుజు లా తిరువాయ్‌మొళిని తమ భక్తి యను భవనమున ప్రతిష్ఠించిభద్రపరచుకొనిరి. ఆ యతిరాజు గుణసంపదను యథార్థముగ గుర్తించిన శ్రీవైష్ణవగోష్ఠులను విసుగులేక సర్వకాలము నేత్రాసేచనకముగ సుఖించునట్లు వారి అనుగ్రహ లేశము నాపై ఎప్పుడు ప్రసరించునో గదా !

**పా॥ ఇన్బన్తరు పెరువీడువ న్దెయ్‌దిలెన్, ఎణ్ణిఱన్ద**
**తున్బన్తరు నిరయమ్ పలశూళిలెన్, తొల్లులగిల్**
**మన్బల్లుయిర్‌గట్కి ఱై యవన్ మాయ నెన మొళిన్ద**
**వన్బననగన్, ఇరామానుశన్నై యాణ్డననే 30**

**టీక:** తొల్ = అనాది యైన, ఉలకిల్ = లోకములో, మన్ = నిత్యులై (జన్మమరణములు లేని), పల్ = పల, ఉయిర్ కట్కు = జీవాత్ములకు, ఇఱైయవన్ = ప్రభువైనవాడు, మాయన్ = ఆశ్చర్యావహ స్వరూప స్వభావాదులు గల శ్రీమన్నారాయణు(డొక్కడే), ఎన = అన, మొళిన్ద = (శ్రీబాష్యముఖముగా) పల్కిన, అన్బన్ = ప్రేమగలవారును, అనకన్ = అనఘులు నైన, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్నై = నన్ను, ఆణ్డనన్ = దాసునిగా చేసికొనిరి, ఇన్బమ్ = సుఖమును, తరు = ఇచ్చుచున్న, పెరు = గొప్ప (పురుషార్థమైన), వీడు = మోక్షము, వన్దు = వచ్చి, ఎయ్‌తిల్ = పొందిన, ఎన్ = ఏమి ? ఎణ్ = సంఖ్య, ఇఱన్ద = లేని, తున్బమ్ = దుఃఖములను, తరు = ఇచ్చెడు. పల = పలు, నిరయమ్ = నరకములు,శూళిల్ = చుట్టు ముట్టినను, ఎన్ = ఏమి ? (రెంటను నాకు చలనముండబోదు)



**వ్యా:** రామానుజుల నాశ్రయించిన నాకు స్వర్గనరకములు రెండును ఒకటే అనుచున్నారు–

చిత్తు, అచిత్తు ఈరెండును ఈశ్వరునితోపాటే నిత్యములు. ఈరెంటికిని శ్రీమన్నారాయణుడే ప్రభువను పరమార్థమును శ్రీభాష్యముఖముగా లోకులకు తెలియజెప్పిన భాష్యకారుల అవ్యాజకృప యొక్కటియే మనకు ప్రాప్యము. అది లభించిన తర్వాత నాకు స్వర్గ నరకములు రెండును ఒకటే.

ఇట ఈముకుందమాల శ్లోక మనుసంధేయము–

**శ్లో॥ దివి వా భువి వా మమాస్తు వాసో**
**నరకే వా నరకాంతక ! ప్రకామమ్**
**అవధీరితశారదారవిన్దౌ**
**చరణౌ తే మరణేఽపి చిన్తయామి.**

నేను దివిమీద ఉండనీ, భువిమీద ఉండనీ, అథవా నరకమున ఉండనీ, అందు చింతింపను. శరద్వికసిత నవపుండరీకములను రహి మించు నీచరణకమలములను మరణసమయమున గూడ నేను తలంచుచునే ఉందును గాక ! నరకాంతకుడును, ముకుందుడును అగు నిన్ను ధ్యానించు నన్నితరచింత లెట్లు సమీపింపగలవు !

పా॥ *ఆణ్డుగళ్ నాళ్ తిఙ్గళాయ్, నిగళ్ కాలమెల్లామ్ మనమే
యీణ్డు పల్ యోనిగళ్ తో ఱుళల్వోమ్, ఇన్డోరెణ్ణిన్టియే
కాణ్డగుతోళ్ అణ్ణల్ తెన్నత్తియూరర్ కళలిణైక్కీళ్
పూణ్డవన్బాళన్, ఇరామానుశనై ప్పొరున్దినమే **31**

**టీక:** మనమే = ఓమనసా, ఆణ్డుకళ్ (ఆయ్)సంవత్సరములై, నాళ్ = (ఆయ్) దినము(లు)ఐ, తిఙ్గళ్ + ఆయ్ = మాసములై, నిగళ్ = నడచుచున్న, కాలమ్ + ఎల్లామ్ = కాలమంతయును, ఈణ్డు = కలసి, పల్ పలు (విధములగు), యోనికళ్తోఱు = జాతులన్నిటిలో (పుట్టి),ఉళల్వోమ్= అల్లాడిన మేము, ఇన్డు = ఇపుడు, ఓర్ = ఒక, ఎణ్ = ఎన్నిక (తలంపు), ఇన్టియే = లేకుండ, కాణ్ + తకు = దర్శింపదగిన. తోళ్= భుజములు గల, అణ్ణల్ = స్వామి యైన, తెన్ + అత్తి + ఊరర్ = సుందరమగు హస్తిపురిలో వేంచేసిన వరదరాజుయొక్క, ఇణై = జత గలసిన, కళల్కీళ్ = శ్రీచరణముల క్రింద (యందు), పూణ్డ = బద్ధ (సంలగ్న)మైన, అన్బు + ఆళన్ = ప్రీతి గలవారగు, ఇరామానుశనై = రామానుజులను, పొద్దున్దినమే = ఆశ్రయింప గంటిమి.

**వ్యా:** రామానుజుల పాదములు లభించిన హర్ష ప్రకర్షమును కవి తమ మనస్సుకు విన్నవించుకొనుచున్నారు-

కలాముహూర్తకాష్ఠాహోరాత్రాది విభాగముతో అనాదిగ నడచు చున్న కాలమున మనము దేవమనుష్య పశుపక్ష్యాదిజాతులలో పలుమారు పుట్టి వ్యర్థముగ తిరిగితిమి. రామానుజుల సేవింప తలంపు గూడ లేకుండ నిరతిశయ సుందరబాహువులతో ఒప్పారి దివ్యలావణ్యయుతుడై హస్తి గిర్యగ్రమున వేంచేసి యున్న జగత్ప్రభువు వరదరాజులవారి చరణ నళినములం దత్యంత భక్తియుక్తులైన రామానుజులు మమ్ము నిర్హేతుకముగ కటాక్షించినారు. దానిచేతనే మా సంసారబంధము సడలి వారి (శ్రీపాద పద్మములను) పట్టువదలకుండ ఆశ్రయింపగల్గినాము.



పా॥ పొరున్దియ తేశుమ్పొఱై యున్దిఱలుమ్ పుగళుమ్, నల్ల
తిరున్దియ ఞానముమ్ శెల్వముమ్ శేరుమ్, శెఱుగలియాల్
వరున్దియ ఞాలత్తైవణ్మైయినాల్ వన్దెడు త్తళిత్త
అరున్దవన్, ఎఙ్గళిరామానుశనై యడై పవర్కే **32**

**టీక:** శెఱు = చెరుపు (నశింప) జేయు, కలియాల్ = కలి (దోషము) చేత, వరున్దియ = వ్యథిత మగుచున్న, ఞాలత్తై = భూమిని, వణ్మైయినాల్ = ఔదార్యము (పరదుఃఖ కాతరత)తో, వన్దు = వచ్చి,(ఇచట నవతరించి) ఎడుత్తు = ఎత్తి(ఉద్ధరించి) అళిత్త = రక్షించినవారును, అరుమ్ = దుర్లభమైన, తవమ్ = (శరణాగతరక్షణము అను) తపముగలవారును అగు, ఎఙ్గళ్ = మనయొక్క, ఇరామానుశనై = రామానుజులను, అడైపవర్క్కు = ఆశ్రయించినవారికి, పొరున్దియ = తగిన, (స్వరూపానురూపమైన), తేశుమ్ = తేజస్సు (పరాభిభవన సామర్థ్యము)ను, పొఱైయుమ్ = (సుఖ దుఃఖములను సమముగా భావించు) క్షమయును, తిఱలుమ్ = బలమును (జితేన్ద్రియత్వమును) పుకళుమ్ = కీర్తియును, నల్ల = మంచిదై, తిరున్దియ = తీర్చి దిద్దిన, ఞానముమ్ = సుజ్ఞానమును, శెల్వముమ్ = భక్తి (రూప) సంపదయును, శేరుమ్ = (వచ్చి) చేరును.

**వ్యా:** భగవద్రామానుజుల శ్రీచరణరేణువులను నమ్మినవారిని జ్ఞాన భక్త్యాదులు స్వయముగనే వచ్చి వరించుననుచున్నారు-

ఈఘోరకలిలో సకలప్రాణులును జ్ఞాన హీనులై అరిషడ్వర్గాధీన మనస్కులై దుర్గతిపాలగుచుండగా వారిని తీర్చిదిద్ద దలచి అదిశేషుడే రామానుజ రూపముతో ఈ భువిపై అవతరించినాడు. ఆ రామానుజులు తమ అపార కరుణచే కలిదోషముల రూపుమాపి చేతనుల నుద్ధరించుటకు బద్ధకంకణు లైనారు. వారు శరణాగతత్రాణ బిరుదాంకితులు తదాశ్రయణ ఘనతచే పూర్వ మెంత హీనస్థితిలో ఉన్నను సమాశ్రితుల పాపపటలి అగ్నిలో పడిన

దూదిపింజెలవలెనే దగ్ధమయిపోవును. అంతేగాదు. రామానుజాశ్రితులకు గొప్పపదవి, ఘనగౌరవము, సుకీర్తి, అర్థపంచకజ్ఞానము మొదలగున వన్నియును కోరకుండగనే వచ్చి (అట్టివారిని) వరించును. ఇట్టిది సుడీ భగద్రామానుజుల మహిమాతిశయము!

**పా॥ అడైయార్ కమలత్తలర్ మగళ్ కేళ్వన్, కైయాళి యెన్నుమ్**
**పడైయోడు నాన్దగముమ్ పదర్ దణ్డుమ్, ఒణ్‌శార్‌ఙ్గ విల్లుమ్**
**పుడై యార్ పురిశఙ్గము మిన్దప్పూదల ఙ్గాప్పదఱ్కెన్ఱు**
**ఇడైయే, యిరామానుశముని యాయిన విన్నిలత్తే 33**

**టీక:** అడై = రేకు(దళము)లచే, అర్ = పూర్ణ(దట్ట)మైన, కమలమ్ + అలర్ = తామరపూపునందలి, మకళ్ = మగువ (లక్ష్మీదేవి) కి, కేళ్వన్ = భర్త (యగు సర్వేశ్వరుని) యొక్క, కై = హ స్తమందలి, ఆళి = సుదర్శనము, ఎన్నుమ్ = అను (ప్రసిద్ధమైన),పడై + ఓడు = ఆయుధముతో గూడ, నాన్దకముమ్ = నందఖడ్గమును, పదర్ = (ఆశ్రితరక్షణమున) అప్రమత్తతతోవ్యాపించిన, తణ్డున్ = గదయును, ఒణ్ = విలక్షణమగు, శార్ఙ్గమ్ + విల్లుమ్ = శార్ఙ్గమను ధనుస్సును, పుడై = బెజ్జము (అవకాశము) చేత, ఆమ్ = పూర్ణమై, పురి = సుందరమైన, శఙ్గముమ్ = పాంచజన్యమును, ఇన్ద = ఈ, పూతలమ్ = భూతలమును, కాప్పతఱ్కు = రక్షించుటకై, ఎన్ఱు = అని, ఇన్నిలత్తే = ఈ లోకమున, ఇరామానుశముని = రామానుజ మహర్షియొక్క, ఇడైయే = పక్షమందే, ఆయిన = అయినవి (రామానుజులకు సాయపడుచున్నవి)

**వ్యా:** రామానుజుల నాశ్రయించినవారికి సుదర్శన పాంచజన్యాదులు సహాయపడు ననుచున్నారు–



శ్రియఃపతికరభూషణ మైనందున దర్శనీయ మైన సుదర్శన చక్రము మనస్తత్త్వాభిమానియైన దేవత. పాంచజన్యము పృథివ్యాదిభూతపంచకమునకు కారణమైన తామసాహంకారాధిదేవత. బుద్ధి కభిమాన దేవత కౌమోదకీగద. జ్ఞానతత్త్వాధిదేవత నందకఖడ్గము. ఇంద్రియములకు మూలకారణమైన సాత్త్వికాహంకారమున కధిదేవత శార్ఙ్గము. ఈ పంచాయుధములును చేతనోజ్జీవనార్థమై అవతరించిన రామానుజార్యుల ఆజ్ఞానుసారము ప్రవర్తించుచుండును. తమ నాశ్రయింపక రామానుజార్యుల నాశ్రయించిన వారికి గూడ ఇవి ఉపకరించుచునే యుండును.

**పా॥ నిలత్తై చ్చెఱుత్తుణ్ణుమ్ నీశక్కలియై, నినైప్పరియ**
**పలత్తై చ్చెఱుత్తుమ్ పిఱఙ్గియదిల్లై, యెన్‌పెయ్‌వినై తె**
**న్పులత్తిల్ పొఱిత్త వప్పుత్తగచ్చుమ్మై పొఱిక్కియపిన్**
**నలత్తైప్పొఱుత్తతు, ఇరామానుశన్తన్ నయప్పుకళే 34**

**టీక:** ఇరామానుశన్ తన్ = రామానుజులవారి, నయమ్ = స్పృహణీయమైన, పుగళ్ = సుగుణసంపద, నిలత్తై = (ఈ) భూలోకమును, శెఱుత్తు = హింసించి, ఉణ్ణుమ్ = భుజించు (బాధించు) చున్న, నీశమ్ = నీచమైన, కలియై = కలియొక్క, నినైప్పు = తలచుటకు, అరియ = దుర్లభమైన (అశక్యమైన), పలత్తై = బలమును, శుఱుత్తుమ్ = నశింపజేసినను, పిఱఙ్గియతు + ఇల్లై = ప్రకాశింపలేదు, ఎన్ = నేను, పెయ్ = చేసిన, వినై = పాపములను, తెన్‌పులత్తిల్ = యమలోకమున, పొఱిత్త = వ్రాసిపెట్టిన, అప్పుత్తకమ్ + శుమ్మై = ఆ పుస్తకములయొక్క, భారమును, పొఱుక్కియపిన్ = కాల్చివేసిన తర్వాత, నలత్తై = ప్రకాశమును, పొఱుత్తతు = పొందినవి.

**వ్యా:** యమదండనను గూడ రామానుజులు తప్పింతు రనుచున్నారు–

ఈ లోకమందున్న ప్రాణుల హృదయమందు కలిపురుషుడు ప్రవేశించి సన్మార్గులబుద్ధిని చెడగొట్టి సత్కర్మములను ధ్వంసము చేయ సాగెను. అపుడు

రామానుజులు అవతరించి అతని దుష్టచేష్టల నణచి వేసిరి. అపుడు గూడ వారిమహిమ అంతగా ప్రకాంశిపలేదు. నన్ను దండించుటకై నా అసంఖ్యాపాపములను యమలోకమున చిత్రగుప్తుడు పెద్ద పెద్ద పుస్తకములలో వ్రాసియుండెను. కాని రామానుజుల మహిమచే ఆపుస్తకము లన్నియును యమభటులు దహించివేసిరి. ఈవిధముగ నాసర్వపాపములను సమూలముగ మట్టుపెట్టిన భగవద్రామానుజులవారి (మహిమ) ప్రభావము లత్యుజ్జ్వలములై విలసిల్లుటలో ఆశ్చర్యమేమి ?

విష్ణుభక్తుల మాట యమభటులకు సింహస్వప్న మనుటకు ప్రమాణము-

**శ్లో॥ స్వపురుషమభివీక్ష్య పాశహస్తం**
**వదతి యమః కిల తస్య కర్ణమూలే,**
**పరిహర, మధుసూదనప్రపన్నాన్**
**ప్రభురహమన్యనృణామవైష్ణవానామ్.**

ఈశ్లోకార్థమే క్రిందిపద్యభావము గదా-

**ప॥ "పరమదయానిధే, పతితపావననామ, హరే, యటంచు**
**సుస్థిరమతులై సదా భజన సేయు మహాత్ముల పాదధూళి నా**
**శిరమునఁ దాల్తు మీరటకుఁ జేరకుఁడంచు యముండు కింకరో**
**త్కరముల కాన వెట్టునఁట దాశరథీ, కరుణాపయోనిధీ ! "**

**పా॥ నయవే నొరుదెయ్వమ్నానిలత్తే, శిలమానిడత్తై**
**ప్పుయలే యెనక్క విపోత్తి శెయ్యేన్, పొన్నరజ్గ మెన్నిల్**
**మయలే పెరుగు మిరామానుశన్ మన్నుమామలర్తాళ్**
**అయరే, నరువినై యెన్నై యెవ్వా ఱిన్ఱడర్పదువే** **35**



**టీక:** ఒరు = (మరి) ఒక, తెయ్వమ్ = దేవతను, నయవేన్ = కోరను, నాల్నిలత్తే = విశాలమైన (ఈ) లోకమున, శిల = కొంతమంది, మానిడత్తై = (క్షుద్ర) మానవులను, పుయలే = (దాతృత్వమున) మేఘమా, ఎన =అని, కవి = కవనము కట్టి, పోత్తిశెయ్యేన్ = స్తుతింపను, పొన్ = సుందరమైన, అరజ్గమ్ = శ్రీరంగము, ఎన్నిల్ = అన్నచో, మయవే = వ్యామోహము, పెరుకుమ్ = పెరుగుచున్న, ఇరామానుశన్ = రామానుజుల, మన్ను = పొందిక గల, మా= గొప్ప, మలర్ = పూవువంటి, తాళ్ = పాదములు, అయతేన్ = మరువను, అరు = (పోగొట్టుటకు) అశక్యమైన, వినై = పాపము, ఎవ్వాఱు = ఏవిధముచేత, ఎన్నై = నన్ను, ఇన్ఱు = ఇప్పుడు, అడర్ప్పతు = ఆక్రమింప గలదు ?

**వ్యా:** శ్రీమన్నారాయణుని దప్ప వేరు దైవమును తాను కొలువ ననుచు న్నారు-

రామానుజులను, వారాదేశించిన శ్రీమన్నారాయణుని తప్ప వేరు దేవుని నేను పూజింపను. క్షుద్రమానవులను వెంబడించి మేఘము జలమును వర్షించునట్లు ధనవర్షము కురియించు ఉదారశీలుడా యని పొట్ట కూట్టికై వారితో ఇచ్చకపు పల్కులు పల్కవలసిన గతి నాకు పట్టలేదు. శ్రీరంగ మని ఎవరైనను పల్కగనే విని పరశులైపోయి, అచట నిత్యనివాసము చేయు రామానుజులవారి శ్రీపాదములను మరువను. ఇట్టి నన్నేకర్మలైన ఏమి చేయగలవు ?

కవిపోత్తిశెయ్యేన్ = కవిత చెప్పి నుతింపను అనుచోట

**పా॥ వాయ్ కొణ్డుమానిడమ్పాడవన్దకవియే నల్లేన్,**
**ఆయ్కొణ్డశీర్వళ్ళలాళిప్పి రా నెనక్కే యుళన్,**
**శాయ్కొణ్డ విమ్మైయుమ్ శాతిత్తు వానవర్ నాట్టైయమ్,**
**నీకణ్డుకొళ్ళెన్ఱువీడుమ్ తరుమ్ నిన్ఱు నిన్ఱే.**

అను సహస్రగీతిసూక్తియును–

**శ్లో॥ నాథే నః పురుషోత్తమే త్రిజగతా మేకాధిపే, చేతసా**
**సేవ్యే, స్వస్య పదస్య దాతరి, సురే నారాయణే తిష్ఠతి,**
**యం కంచిత్పురుషాధమం కతిపయగ్రామేశమల్పార్థదం**
**సేవాయై మృగయామహే నర మహో ! మూకా వరాకా వయమ్.**

**ఎల్లలోకాలకు నేకైకవిభుడు**
**మన కందరకు స్వామి మనసార గొలువ**
**దగినట్టి దేవుండు, తనపదం బొసగు**
**పరపదధాముండు పురుషో త్తముండు**
**శ్రీపతి మన యంద జేరి యుండంగ**
**అల్పప్రభువులను నర్థించు టెన్న**
**మూఢత్వ మని మన మూహింపవలయు.**

అను కులశేఖరసూక్తియును మననీయములు గదా !

**పా॥ అదల్కొణ్డ నేమియ నారుయిర్ నాదన్, అన్తారణచ్చోల్**
**కడల్కొణ్డవొణ్పొరుళ్ కణ్డళిప్ప, ప్పిన్నుమ్ కాశినియోర్**
**ఇడరిన్గణ్ వీళ్న్దిడ త్తాను మవ్వొణ్పొరుళ్ కొణ్డవర్పిన్**
**నడరుజ్గుణన్, ఎమ్మిరామానుశన్దన్ పడి యిదువే 36**

**టీక:** అదల్కొణ్డ = (విరోధినిగ్రహ) సామర్థ్యము గల, నేమియన్ = చక్రాయుధము దాల్చిన వాడును, ఆర్ = సంపూర్ణ మగు, ఉయిర్ = జీవాత్మలకు, నాతన్ = నాథుడు (ను అగు జగన్నాధుడు), అన్ట = ఆ (భారతయుద్ధ) కాలమున, ఆరణమ్ + చొల్ = వేదవాక్కు లనెడు, కడల్ = కడలిలో, కొణ్డ = (ప్రచ్ఛన్నముగ) దాగియున్న, ఒణ్ = విలక్షణమైన, పొరుళ్ = (పరమ) అర్థములను, కణ్డు = చూచి, అళిప్ప = (గీతారూపముగ) ప్రసాదించగా, పిన్నుమ్ = తర్వాత, కాశినియోర్ = భూలోకవాసులు, ఇడరిన్ కణ్ = (సంసార) దుఃఖమున, వీళ్న్దిడ = మునుగగా, తానుమ్ = తాముకూడ, అవ్వొణ్ = ఆ విలక్షణమగు, పొరుళ్ = అర్థములను, కొణ్డు = (తీసి) కొనివచ్చి, అవర్ = ఆ మనుష్యుల, పిన్ = వెనుక, పడరుమ్ = పడు (అనుసరించు), కుణన్ = గుణము గల, ఎమ్ = మా యొక్క, ఇరామానుశన్ = రామానుజులవారి, పడి = ప్రకారము (స్వభావము),ఇతువే = ఇదిగదా !



**వ్యా:** గీతార్థము విశదీకరించు రామానుజులే మనకు ప్రాప్యము. విరోధి నిరసనసమర్థ మగు సుదర్శనచక్రము ధరించిన శ్రీకృష్ణపరమాత్మ వేద నిగూఢార్థములను లోకసంగ్రహమునకై భగవద్గీత ద్వారమున విశదీకరించెను. అట్లయ్యును వాని ననుష్ఠింపక సంసారజలధిలో మునిగి పోవుచు దరి గానక పలుబాముల పాలగుచున్న జీవుల వెంటబడి “ఈ మహార్థము మీరు వినితీరవలె” నని రామానుజులవారు భగవద్గీతాగత బ్రహ్మవిద్యను గీతాముఖమున ఉపదేశించుచున్నారు. జనులారా ! ఇట్టి యపార కృపాపరతంత్రులగు భాష్యకారులను మీరును సులభముగ ఆశ్రయించి ఉజ్జీవింపుడీ !

**పా॥ పడికొణ్డకీర్తి యిరామాయణ మెన్నుమ్ పత్తివెళ్ళమ్,**
**కుడికొణ్డకోయి లిరామానుశన్కుణ ఙ్గాఖుమ్, అన్బర్**
**కడికొణ్డ మామలర్తాళ్ కలన్దుళ్ళజ్గనియుమ్ నల్లోర్**
**అడికణ్డుకొణ్డుగన్దు, ఎన్నెయుమాళవ ర్కాక్కినరే 37**

**టీక:** పడి = భూమి (యంతయు), కొణ్డ = (తీసి)కొనిన (వ్యాపించిన), కీర్తి = ఘనతగల, ఇరామాయణమ్ = రామాయణము, ఎన్నుమ్ = అను, పత్తివెళ్ళమ్ = భక్తి (ప్రవాహము) సముద్రమును, కుడి = (నిత్య) నివాసముగా, కొణ్డ = గ్రహించిన, కో + ఇల్ = (ఒక)దివ్యస్థానమైన,

ఇరామానుశన్ = రామానుజులవారి, కుణమ్ = (మంచి)గుణములను, కూఱుమ్ = పలుకుచున్న, అన్బర్ = భక్తులయొక్క కడి = పరిమళము, కొణ్డ = (గ్రహించిన)కలిగిన, మా = శ్లాఘ్యమై, మలర్ = పూవునంటి (భోగ్యమైన), తాళ్ = (శ్రీ) పాదములందు, ఉళ్ళమ్ = ఉల్లము, కలన్దు = కలసి (లగ్నమై), కనియుమ్ = కరగు (స్నేహార్ద్రమగు)చున్న, నల్లోర్ = మంచివారు (శ్రీవైష్ణవులు), అడి = మూలమును (జీవాత్మలభగవచ్ఛేషత్వమును), కణ్డుకొణ్డు = తెలిసికొని, ఉగన్దు = సంతోషించి, ఎన్నైయుమ్ = నన్ను సైతము, అవర్ర్కు = (రామానుజుల) వారికి, అళ్ = శేషమగునట్లు (దాసునిగా), అక్కినర్ = చేసినారు,

వ్యా: నన్నుగూడ రామానుజదాసుని గావించిన భాగవతోత్తములు ప్రశంసనీయులు గదా !

"విశ్వాసః ఫలదాయకః" అనునట్లు నమ్మినవారికి భక్తిప్రబోధకమై సద్యః ఫలప్రదమైన శ్రీమద్రామాయణము ననవరతమును పారాయణము చేయువారుగా రామానుజులు సుప్రథితులు. వారికల్యాణగుణ సంకీర్తనము సేయు భాగవతోత్తములయొక్క శ్రీచరణకమలములం దనురాగము గల పరమవిలక్షణులగు శ్రీవైష్ణవులు నన్నతిప్రీతితో కటాక్షించి భగవద్రామానుజులవారి శ్రీచరణరేణువుగా నొనరించి కృతార్థుని గావించిరి. ఆహా! నేనెంత సుకృతిని !

**పా॥ ఆక్కి యడిమై నిలైప్పి త్తనై, యెన్నై యిన్డవమే**
**పోక్కిప్పుఱత్తిట్ట దెన్పొరుళా, మున్బుపుణ్ణియర్దమ్**
**వాక్కి ప్పిరియా విరామానుశ నిన్నరుళిన్ వణ్ణమ్**
**నోక్కిల్ తెరివరిదాల్, ఉరైయాయ్యిన్ద నుణ్పొరుళే 38**



టీక: ఇన్డు = ఇపుడు. ఎన్నై = నన్ను, ఆక్కి = (శేషభూనిగా)చేసి, అడిమై = దాస్యము, నిలైప్పిత్త = స్థిరపరచిన మీరు, మున్డు = ఇంతకాలము, అవమే = వ్యర్థముగ, పోక్కి = పోనిచ్చి, పుఱత్తు = బాహ్యవిషయములందు, ఇట్టతు = ఉంచినది, ఎన్ = ఏ, పొరుళ్ = నిమిత్తము చేత? పుణ్ణియర్తమ్ = పుణ్యాత్ముల, వాక్కిల్ = వాక్కును, పిరియా = ఎడబాయని, ఇరామానుశ = ఓరామానుజా, ఉన్ = నీ(మీ), అరుళిన్ = కృపయొక్క, వణ్ణమ్ = పద్ధతిని, నోక్కిల్ = గమనించినచో, తెలిసి కొనుట(కు), అరివు = అసాధ్యము (గనున్నది), ఇన్ద = ఈ నుణ్ = సూక్ష్మమైన, పొరుళ్ = విషయమును, ఉరై యాయ్ = చెప్పుదు.

వ్యా: ఇంతకాలము నన్ను మీరేల ఉపేక్షించితిరని రామానుజుల నడుగుచున్నారు-

పరమపవిత్రాత్ము లగు భాగవతోత్తములు మిమ్ముల ననుక్షణము కీర్తించి ధన్యులగుచుందురు గదా! అట్టి మీ అనుగ్రహాతిశయము నేనెట్లు కీర్తింపగలను? ఎంతో కాలమునుండి మీ సన్నిధినే ఉన్న నన్నింతవర కుపేక్షించిన మీరే దుర్విషయాసక్తుడైన యీ దాసునిపై ఇప్పటికి మీ కృపామృత మవ్యాజముగ వర్షించినారే! ఇంతవరకు నన్నేల ఉపేక్షించితిరో యిప్పు డెట్లు కటాక్షింతురో నాకు తెలియచెప్పుడు స్వామీ !

**పా॥ పొరుళుమ్ పుదల్వరుమ్ బూమియుమ్, పూఙ్గుళలారు మెన్డే**
**మరుళ్కొణ్డిళ్కుమ్ నమక్కునెఞ్జే, మత్తుళార్ తరమో**
**విరుళ్ గొణ్డ వెన్దుయర్ మాత్తి త్తన్నీతిల్ పెరుమ్బుగళే**
**తెరుళుమ్ తెరుళ్ తన్దు, ఇరామానుశన్ శెయ్యుమ్ శేమఙ్గళే 39**

టీక: పొరుళుమ్ = ధనమును, పుతల్ వరుమ్ = పుత్రులను, పూమియుమ్ = భూమియును, పూమ్ + కుళల్ + ఆరుమ్ = పూవులచే (అందమైన)

కేశబంధముగల రమణీమణులును, ఎన్గ్ = అను వీరినే (అశించి), మరుళ్ కొణ్డు = అజ్ఞానమున బడి, ఇళైక్కుమ్ = కృశించు (చెడిపోవు) చున్న, నమక్కు = మనకు, ఇరుళ్ = (అజ్ఞానము అను) చీకటిని, కొణ్డ = పొందిన (కూడిన). వెమ్ = క్రూరమైన, తుయర్ = దుఃఖములను, మాత్తి = పోగొట్టి, తన్ = తనయొక్క, ఈఱు = అంతము, ఇల్ = లేక, పెరుమ్ =గొప్ప, పుకళ్ = కల్యాణగుణములనే. తెరుళుమ్ = చింతింపదగిన, తురుళ్ = జ్ఞానమును, తన్దు= ఇచ్చి, ఇరామానుశన్ = రామానుజులు, శెయ్యుమ్ = చేయునట్టి, శేమజ్గళ్ = రక్షణలు, నెఞ్జే = ఓమనసా, మత్తుళార్ = మరియొకరికి, తరమో = తరమా !

వ్యా: రామానుజుల ఔదార్యము నన్ను దుర్విషయములనుండి మరలించి తనవైపుకు త్రిప్పుకొన్నది గదా అనుచున్నారు-

ఈమె నాభార్య, వీరు నాబిడ్డలు, ఇది నాభూమి, ఇది నాధనము, అని వ్యామోహమునకు చిక్కిన పాడుమనస్సుతో అజ్ఞానులమై చెడిపోవుచున్న మనదుఃఖములను పొనెట్టి తమ సద్గుణములనే మనమున ఘనముగా కీర్తింపగల పరమజ్ఞానము ప్రసాదించి రామానుజులు మనలను రక్షించినారు గదా! వారి యీ అవ్యాజానుగ్రహము మనకు తప్ప ఇతరులకు పడయ సాధ్యమా? ఓ మనసా, రామానుజులవంటి కరుణాసాగరు లెచటనైన ఉందురేమో నీకు తెలిసిన చెప్పుము చూతము.

ఇట ఈ ముకుందమాలాపద్యార్థ ముద్ధరణీయము-

ప॥ **"ఘనతరతృష్ణోదకముల నిండారి**
**మనసిజవాతసంజనిత మహోగ్ర**
**భూరితరంగసంపూర్ణంబు నగుచు**
**దారసుతాదిబాంధవసంఘ మనెడి**



**కడుభయంకరమైన గ్రాహముల్ కలుగు**
**బెడిదంపు సంసారభీకరోదధిని**
**ముని పోయెడి మమ్ము మొనసి రక్షింప**
**వనజాక్ష ! నీ పదద్వయభక్తి యనెడి**
**నావ నొసంగవే నయ మొప్ప మాకు**
**భావజసుకుమార భక్తార్తిహరణ."**

మత్తుళార్తరమో = ఇతరులకు తరమా అనుచోట-

శ్లో॥ **నారాయణే మహతి లోకగురా వతస్తే**
**కో మానుషః శ్రియ మవాప సనాతనీం తామ్,**
**రామానుజే భువమితే సకలోఽ పి జన్తుః**
**సంసారదివ్యపదయో ర్నహి వేత్తి భేదమ్"**

అనుశ్లోకభావము మననీయము.

నారాయణుడీ పుడమిపై అవతరించి ఎంత ప్రయత్నించియు జనులను సన్మార్గగాములను చేయజాలకపోయెను. కాని రామానుజు లవతరింపగనే సర్వులును ఇహపరలోకతారతమ్యమును, స్వపరభేదమును మరచి భగవద్భాగవతాచార్య కైంకర్యపరులైరి.

పా॥ **శేమనల్ వీడుమ్ పొరుళుమ్ తరుమముమ్, శీరియన**
**ళ్కా మము మెన్గివై నాన్గెన్బర్, నాన్గినుమ్ కణ్ణనుక్కే**
**యామదు కామ మఱమ్బొరుళ్ వీడిద ఱెన్నురైత్తాన్**
**వామనన్‌శీలన్,ఇరామానుశ నిన్ద మణ్మిశైయే** **40**

టీక: శేమమ్ = క్షేమకరమగు, నల్ = విలక్షణమైన, వీడు = మోక్షమును, పొరుళుమ్ = అర్థమును, తరుమముమ్ = ధర్మమును, శీరియ = శ్రేష్ఠమైన, నల్ = విశిష్టమైన, కామముమ్ = కామమును, ఇవై =

వీనిని, నాన్గు = నాలుగు (పురుషార్థములు), ఎన్బర్ = అందురు, నాజ్గినుమ్ = (ఈ) నాల్గిటిలో, కణ్ణనుక్కే = సర్వేశ్వరుని విషయమందే, అమతు = అగునది, కామమ్ = కామపురుషార్థము (భగవత్కామము– అనదగినది) ఇతఱ్కు = ఈ కామపురుషార్థమునకు అఱమ్ = ధర్మ (పురుషార్థ) మును, పొరుళ్ = అర్థ (పురుషార్థ) మును, వీడు = మోక్ష (పురుషార్థ) మును, (శ్రేష్ఠములు) ఎన్ఱు = అని, వామనన్ = ఉపేంద్రుని, శీలన్ = స్వభావము గల, ఇరామానుశన్ = రామానుజులు, ఇన్ద = ఈ, మణ్మిశై = భూమియందు, ఉరైత్తాన్ = ఆనతిచ్చిరి.

**వ్యా:** భగవద్విషయిక కామమే పురుషార్థములలో ఆదరణీయ మనుచున్నారు.

ధర్మార్థకామమోక్షములు, చతుర్విధ పురుషార్థములు. వీనిలో భగవత్ప్రాప్తిరూప మోక్షమునకే పూర్వులు ప్రాముఖ్యమిచ్చిరి. మన రామానుజులు తద్వ్యతిరేకముగ నడచిరి. భగవంతునియం దభినివేశమే కామపురుషార్థమని– చతుర్విధ పురుషార్థములలో అదియే ప్రధానమని– వారు సిద్ధాంతీకరించిరి. ధర్మము ఆ భగవత్కామమునకు విరోధియైన కామమును ఛేదించుట వలనను, అర్థము కైంకర్యద్వారమున ఉపకారక మగుట వలనను, మోక్షమాకామమునకు దోహదకారి యైనందునను ఈ మూడును దానికే శేషభూతములని వారు అనుగ్రహించిరి. శ్రీమహావిష్ణు ఉపేంద్రుడై అవతరించి త్రివిక్రముడై త్రిలోకములకును తన శ్రీపాదము లనుగ్రహించినట్లు ఈ పరమార్థము నందరికిని రామానుజులవారు చాటి చెప్పినందుననే వామనశీలురని వినుతింపబడినారు.

భగవంతుని జేరు మార్గములలో కామమునే మహాభాగవతోత్తముడగు పోతనామాత్యుడుగూడ శ్రేష్ఠముగ పేర్కొనెననుట కీక్రింది పద్యమే ప్రమాణము–



**ప॥ "కామోత్కంఠ గోపికల్ భయమునన్ఁ గంసుందు, వైరక్రియా**
**సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్, సంబంధులై వృష్ణులున్,**
**ప్రేమన్ మీరలు, భక్తినేము, నిదె చక్రిం గంటి; మెట్లైన ను**
**ద్దామ ధ్యానగరిష్ఠు లైన హరిఁ జెందన్వచ్చు ధాత్రీశ్వరా !"**

**పా॥ మణ్మిశైయోనికళ్ తోఱు మ్పిఱన్దు, ఎజ్గళ్ మాతవనే**
**కణ్ణుఱ నిఱ్కిలుమ్ కాణకిల్లా, ఉలశోర్కళెల్లా**
**మణ్ణ విరామానుశన్ వన్దు తోన్ఱియ వప్పొళుతే**
**నణ్ణరు ఞానన్దలైక్కొణ్డు, నారణ ఱ్కాయినరే** **41**

**టీక:** ఎజ్గళ్ = మన, మాతవనే = మాధవుడే, మణ్మిశై = పుడమి మీద, యోనిగళ్దోరుమ్ = (మనుష్యాది వివిధ) జన్మలందు, పిఱన్దు = ప్రభవించి, కణ్ = నేత్రములకు, ఉఱ = గోచరమగునట్లు, నిఱ్కిలుమ్ = నిలచినను, కాణకిల్లా = చూచుట కసమర్థులైన, (వాని నాశ్రయించి ఉజ్జీవింప జాలని) ఉలకోర్, కళెల్లామ్ = లోకులందరును, అణ్ణళ్ = ప్రభువైన, ఇరామనుశన్ = రామానుజులు, వన్దు = వచ్చి, తోన్ఱియ = అవతరించిన, అప్పొళుతే = ఆ సమయముననే (తక్షణమే), నణ్ = పొందుటకు, అరు = అశక్యమైన, ఞానమ్ = జ్ఞానము, తలై + కొణ్డు = అతిశయించి (వృద్ధిచెంది), నారణఱ్కు = నారాయణునకు, ఆయినర్ = (శేషభూతులు) అయిరి.

**వ్యా:** భగవంతునికంటె రామానుజులే స్వకార్యదురంధరు లనుచున్నారు

చేతనోజ్జీవనార్థమై సర్వేశ్వరు దనేకావతారములెత్తి యెంత ప్రయత్నించినను ప్రజలాయన నాశ్రయింపక పోయిరి. కాని రామానుజస్వామి యీ లోకమున అవతరించినవెంటనే సకలప్రాణులును కనులు దెఱచి సర్వశేషియైన సర్వేశ్వరు నాశ్రయించి ఉజ్జీవించిరి

నారణఙ్కా యినరే = నారాయణునివారైరి. సహస్రగీతి యందలి యీ గాథ దీని కుపష్టంభకము–

**పా॥ నారణన్ ముళువేమలగుక్కుమ్ నాదన్ వేదమయన్,**
**కారణమ్ కిరిశై కరుమ మిలై ముగల్వ నెన్దై,**
**శీరణఙ్గమరర్ పిఱర్ పలరుమ్ తొళుత్త నిన్టు,**
**వారణత్తై మరుప్పొ శిత్తపిరా నెన్మాదవనే.**

సర్వలోకాధిపతియై, యజ్ఞయాగాదులను చేయించువాడై, స్వర్గాది సమస్తపుణ్యఫలప్రదుడై, యావత్పదపదార్థ నిర్వాహకుడై, జ్ఞానానందాది సమస్తదివ్యగుణసంపన్న నిత్యసూర్యాశ్రితుడై, శ్రీకృష్ణావతారమెత్తి కువలయా పీడమును సంహరించినవాడై, సర్వ వేదప్రతిపాద్యుడై శ్రియః పతియైన శ్రీమన్నా రాయణుడే నన్నేలినవాడు.

**పా॥ ఆయిళై యార్ కొఙ్గైతఙ్గుమ్,అక్కాదలళ త్తళున్ది**
**మాయు మెన్నావియై వన్దెడుత్తానిన్టు, మామలరాళ్**
**నాయగ నెల్లావుయిర్ గట్కుమ్నాద నరఙ్గనెన్నుమ్**
**తూయవన్, తీది లిరామానుశన్ తొల్లరుళ్ శురన్తే 42**

**టీక:** మా = శ్లాఘ్యయగు. మలర్ + ఆళ్ = కమలనివాసిని యగు కమలకు, నాయకన్ = నాయకుడగు, అరఙ్గన్ = రంగనాథుడు, ఎల్లా = అన్ని, ఉయిర్కల్కుమ్ = ప్రాణులకును, నాతన్ = నాథుడు. ఎన్నుమ్ = అని (ప్రసాదించినవారును), తూయవన్ = పరిశుద్ధులును, తీతు = దోషము, ఇల్ = లేనివారునుఅగు, ఇరామానుశన్ = రామానుజుల వారు, తొల్ = (అనాది) స్వాభావికమైన, అరుళ్ = కృప, శురన్దు = కలిగి, ఆయ్ = (అనురూపము) అయిన, ఇళైయార్ = ఆభరణములు దాల్చినవా (స్త్రీల) యొక్క, కొఙ్గై = స్తనములందు. తఙ్గుమ్ = లగ్నమైన, అక్కాదల్ = ఆ ఆశ (ప్రేమ) యనెడు, అళత్తు = బురదలో, అళుచి = దిగబడి, మాయుమ్ = నశించుచున్న, ఎన్ = నాయొక్క, ఆవియై = ఆత్మను, ఇన్టు = ఇపుడు, వన్దు = వచ్చి, ఎడుత్తాన్ = ఉద్ధరించిరి



**వ్యా:** విషయలోలుడనైన నన్ను రామానుజులుద్ధరించినా రనుచున్నారు–

చందనకుసుమాలంకారాదులచే తమ దేహము నాచ్ఛాదించుకొని మేడిపండ్లవలె కానిపించు స్త్రీల కుచకుంభములందు సంలగ్నచిత్తుడనై నే నింతవరకు వ్యర్థముగ కాలము గడపితిని. పాపపంకమగ్నుడ నైన అట్టి నన్ను పరిశుద్ధాత్మజ్ఞానవంతులును ఖ్యాతిలాభానపేక్షులును అగు రామానుజుల వారు కమలనివాసిని యగు రమ అను మగువకు నాథుడగు సర్వేశ్వరుడే సమస్తప్రాణులకును స్వామి అని ఉపదేశించి నన్నుద్ధరించినారు.

**పా॥ శురక్కుమ్ తిరువు మిణర్వుమ్, శొలప్పుగిల్ వాయముదమ్**
**పరక్కు మిరువినై పత్తఅవోడుమ్, పడియి లుళ్ళీర్**
**ఉరైక్కిన్టన నుమక్కి యానఅఞ్జేఱు ముఱుగలియై**
**త్తురక్కుమ్పెరుమై, యిరామాశ నెన్టు శొల్లుమినే 43**

**టీక:** పడియిర్ = భూమియందు, ఉళ్ళీర్ = ఉన్నవారా, యాన్ = నేను, ఉమక్కు = మీకు, ఉరైక్కిన్టనన్ = ఉపదేశించుచున్నాను, అఱమ్ = ధర్మమును, శీఱుమ్ = కోపగించు(వ్యతిరేకించు)చున్న, ఉఱు = అధికమైన, కలియై = కలిని, తరక్కు మ్ = తరుమునట్టి, పెరుమై = పేర్మి(మహిమ)గల, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్టు = అని, శొల్లుమిన్ = పల్కుడీ, తిరువుమ్ = భక్తియను, శ్రీ = (సంపద) సంపదయును, ఉణర్వుమ్ = జ్ఞానమును, శురక్కుమ్ = వృద్ధినందును, శొలప్పుకిల్ = చెప్పనారంభించినపుడే, వాయ్ = వాక్కున, అముతమ్ = అమృతము, పరక్కుమ్ = (ఊరి యంతట) వ్యాపించును, ఇరు =

గొప్ప, వినై = పాతకములు, పత్తు = సంబంధము, అఱ = లేనట్లు (సవాసనముగా), ఓడుమ్ = పరుగెత్తును.

**వ్యా:** రామానుజనామోచ్చారణతో నా వాక్కునం దమృత మూరు నను చున్నారు–

జనులారా! నా పరమహితవాక్కుల నాలింపుడు. సమస్తధర్మములను రూపుమాపి అంతటను వ్యాపించిన మహాకలి నీ లోకమునుండి తరిమి వేయగల రామానుజనామానుసంధానము చేయుడు. దీనితో భక్తిజ్ఞాములు మీకభివృద్ధి యగును. తన్నామానుసంధానముతో వాక్కున అమృతమూరి సర్వత్ర వ్యాపించును. బ్రహ్మహత్యాదిమహాపాపములు గూడ సమూలముగ అణగారును.

సరిగా నిట్టి భావమే యీశ్లోకమున గలదు గదా –

**శ్లో॥ ఏతాని తాని భువనత్రయపావనాని**
**సంసారోగ శకలీకరణౌషధాని,**
**జిహ్వాతలే మమ లిఖాని యథా శిలాయాం**
**రామానుజేతి చతురాణ్యమృతాక్షరాణి !**

త్రిలోకపావనమును సంసారరోగహరౌషధమును అగు రామానుజ చతురక్షరిని నాజిహ్వాపై వ్రాసికొందును గాక !

**పా॥ శొల్లార్ తమిళొరుమూన్డుమ్, శరుదిగళ్ నాన్గుమెల్లై**
**యిల్లా వఱనెఱియావుమ్ తెరిన్దవన్, ఎణ్ణరుఞ్జీర్**
**నల్లార్ పరవు మిరామానుశన్దిరునామమ్ నమ్బి**
**క్కల్లా రగలిడత్తోర్, ఎదు పేఱెన్డు కామిప్పరే** **44**



**టీక:** అకల్ = విశాల మగు, ఇడత్తోర్ = భూలోకమువారు, (జనులు) శొల్ + ఆర్ = పదసమృద్ధి కలిగి, ఒరు = ఒక (అద్వితీయ మయిన), మూన్డుమ్ = మూడువిధములగు, (ఇయల్ = గద్యము, ఇశై = పద్యము. నాటకమ్ = నాటకము), తమిళ్ = తమిళమును, శురుతికళ్ = శ్రుతులు (వేదములు), నాన్గుమ్ = నాల్గును, ఎల్లై = ఎల్ల (అవధి) ఇల్లా = లేనట్టి, అఱనెఱి = ధర్మమార్గము లైన, యావుమ్ = యావత్తును (సమస్తమును), తెరిన్దవన్ = తెలిసికొన్నవారును, ఎణ్ = లెక్కించుటకు, అరుమ్ = అశక్య మయిన, శీర్ = గుణములు కలవారును, నల్లార్ = మంచివారిచే, పరవుమ్ = నుతింప బడుచున్న, ఇరామానుశన్ = రామానుజుల, తిరునామమ్ = దివ్యనామములను, నమ్మి = (నామాట) నమ్మి, కల్లార్ = చదువరు, ఎతుపేఱ్ఱున్డు = ఏది పురుషార్థము అని, కామిప్పర్ = అడుగుచున్నారు, (ఏమి మూర్ఖత వీరిది !)

**వ్యా:** రామానుజనామస్మరణ చేయుమని పల్కిన నామాటను ప్రజలు వినుట లేదు గదా అనుచున్నారు–

సంస్కృత ద్రావిడాత్మకోభయ వేదములందును ధర్మశాస్త్రాదులందును ప్రావీణ్యము గలవారును, సమస్తకల్యాణగుణాకరులును, సజ్జనస్తోత్రైక పాత్రులును అగు భగవద్రామానుజుల పవిత్రనామానుసంధానమును మించిన మోక్షోపాయము విశాలోర్వీమీద ఎంత వెదకినను మృగ్యమని నేను మొరపెట్టుకొనుచున్నాను. ఈ ప్రజలు నామాట చెవిని బెట్టక పరమపురుషార్థమును ఇంకను అన్వేషించుట మానకున్నారే ! అయ్యో ! ఏమి వీరి మూర్ఖత !

**పా॥ పేఱొన్డుమత్తిల్లైనిన్శరణన్రి, యప్పేఱళిత్త**
**ఱ్కాఱొన్డుమిల్లై మత్తచ్చరణన్రి, యెన్రిప్పొరుళై**
**త్తేఱుమవర్కు మెనక్కు మునై త్తన్ద శెమ్మైశొల్లాల్**
**కూఱుమ్ పరమన్డు, ఇరామానుశ మెయ్ మైకూఱిడిలే.** **45**

**టీక:** ఇరామానుశ = ఓరామానుజా, నిన్ = నీ (మీ), శరణ్ = చరణములు, అన్ఱి = తప్ప, మత్తు = వేరు, పేఱు = పురుషార్థము (ఉపేయము), ఒన్ఱుమ్ = ఒకటియును, ఇల్లై = లేదు, అప్పేఱు = ఆ పురుషార్థ (ప్రాప్య) మును, అళిత్తఱ్కు = ఇచ్చుటకు, అచ్చరణ్ + అన్ఱి = ఆ శ్రీచరణములు తప్ప, మత్తు = మరొక, ఆఱు = ఉపాయము, ఒన్ఱుమ్ = ఒకటియును, ఇల్లై = లేదు, ఎన్ఱు = అని, ఇప్పొరుళై = ఈ అర్థమును, తేఱుమ్ = (తెలిసికొని) విశ్వసించునట్టి, అవర్క్కుమ్ = వారికిని, ఎనక్కుమ్ = నాకును, ఉన్నై = మిమ్ము (మాకు), తన్ద = ఇచ్చినట్టి, శెమ్మై = మంచితన (ఆర్జవ)మును, మెయ్‌మ్మై = యథార్థముగ, కూఱిడల్ = పల్కినచో, శొల్లాల్ = వాక్కుచే, కూఱుమ్ = పల్కుటకు, పరమ్ = వశము, అన్ఱు = కాదు.

**వ్యా:** రామానుజుల చరణములు తప్ప శరణము లేదనుచున్నారు–

రామానుజా! మీశ్రీచరణరేణువులకంటె వేరు ప్రాప్యప్రాపకములు లేవని – పురుషార్థప్రదములగు, సర్వపదార్థములలో మీ శ్రీపాదద్వందము తప్ప వేరొకటి ముఖ్యము కాదని– దృఢాధ్యవసాయము కల్గిన జ్ఞానులకును– అజ్ఞానము లేని నాకును సమానముగానే మీరు త్వత్పాదభక్తి అనుగ్రహించుచున్నారు. దేవరవారి యీ పరమౌదార్యము వాచామగోచరము గదా !

మత్తుచ్చరణన్ఱి = ఆచరణము తప్ప మరొక ఉపాయములేదు. ఇట ఈ ప్రసిద్ధశ్లోకము సందర్భోచితము–

**శ్లో॥ "సిద్ధిర్భవతి వా నేతి సంశయోఽచ్యుత సేవినామ్**
**న సంశయోఽస్తి తద్భక్తపరిచర్యారతాత్మనామ్"**

అచ్యుతుని సేవించువారికి సిద్ధి లభించునా లేదా యను సందియ ముండవచ్చు గాని తద్భక్తపరిచార్యారతాత్ముల కిందు సందియమేల !



**పా॥ కూఱుమ్‌శమయఙ్గళాఱు ఙ్గులైయ, క్కువలయత్తే**
**మాఱన్‌పణిత్త మఱైయుణర్న్దోనై, మదియిలియేన్**
**తేఱుమ్బడి యెన్‌మనమ్బుగున్దానై త్తిశై యనైత్తు**
**మేఱుఙ్గుణనై, యిరామానుశనై యిఱైఞ్జినమే 46**

**టీక:** కూఱుమ్ = (కుతర్కములు)పలుకుచున్న, శమయఙ్గళ్ = (బాహ్య) మతములు, ఆఱుమ్ = ఆరును. కులైయ = నశించునట్లు, కువలయత్తే = భూమండలమున, మాఱన్ = నమ్మాళ్వారులు, పణిత్త = పల్కిన, మఱై = (ద్రావిడ) వేదము (తిరువాయ్‌మొళిని), ఉణర్న్దోనై = ఎరిగిన వారును, మది = మతి(జ్ఞానము), ఇలైయేన్ = లేని నేను, తేఱుమ్బడి = (మీ శ్రీపాదములే విశ్వసించి) ఉజ్జీవించునట్లు, ఎన్‌మనమ్ = నామనస్సున, పుకున్దానై = ప్రవేశించినవారును, తిశై + అనైత్తుమ్ = దిక్కులన్నింటను, ఏఱుమ్ = వ్యాపించిన, కుణనై = (కల్యాణ) గుణముగల, ఇరామానుశనై = రామానుజులను, ఇఱైఞ్జినమే = ప్రణమిల్లి తిమి (శరణుజొచ్చితిమి).

**వ్యా:** లోకోద్ధారకులగు రామానుజులే నాకు రక్షకు లనుచున్నారు–

యుక్తిదూరములగు వేదబాహ్య షణ్మతములను తమ సహస్రగీతిచే ఖండించినారు శఠకోపమహర్షి, అది సామవేదసారము. ఆ దివ్యప్రబంధమున మిక్కిలి ప్రావీణ్యము గల్గి దిగంతవిశ్రాంత కీర్తిమంతులై నాకు జ్ఞానము కల్గించిన సద్గుణోదారులు రామానుజాచార్యులవారినే మేము సర్వవిధ రక్షకులుగా ఆశ్రయించినాము.

మాఱన్ పణిత్త = శఠకోపమహర్షి కృప చేసిన ఈ యర్థము ఈ పాశుర మెంత మధురముగా వాకొన్నది–

**పా।। మిక్క విఱై నిలైయుమ్ మెయ్యా ముయిర్ నిలైయుమ్,**
**తక్క నెఱియుమ్ తడైయాగి - త్తొక్కియలుమ్**
**ఊళ్వినైయుమ్ వాళ్వినైయు మోదుఙ్కురుగైయర్కోన్,**
**యాళినిశై వేదత్తియల్.**

ఈప్రబంధముఖమున కురుకాపురీవాసులగు నమ్మాళ్వారులు గొప్పదైన సర్వేశ్వరునిస్థితియును (పరత్వము), నాశములేని జీవుల స్థితియును (పారతన్త్ర్యము), జీవులకు తగిన ఉపాయమును, (శ్రీమన్నారాయణ చరణములు) దీనికి ప్రతిబంధకమై బాధించు అనాది కర్మలును, పరమ పురుషార్థమగు బ్రహ్మానందమును అనుగ్రహించినారు. ఈ తిరువాయ్మొళి వీణాగానముబోలె మధురమై సామవేదార్థము ప్రతిపాదించును. ఇందు స్వస్వరూపము, పరస్వరూపము, ఉపాయస్వరూపము, విరోధిస్వరూపము, ఫలస్వరూపము అను అర్థపంచకము యొక్క స్వరూపము వివరింపబడినది. ముముక్షువున కీయర్థపంచకజ్ఞాన మత్యంతావశ్యకము గదా.

**పా।। ఇఱైఞ్జప్పడుమ్ పర నీశనరఙ్గనెన్ఱు, ఇవ్వులగ**
**త్తఱమ్ శెప్పుమణ్ణ లిరామానుశన్, ఎన్నరువినై యిన్**
**తిఱమ్ శెత్తిరవుమ్ విడాదెన్ఱన్ శిన్దైయుళ్ళే**
**నిఱైన్దొప్పఱ విరున్దాన్, ఎన క్కా రుమ్ నిగ రిల్లైయే 47**

**టీక:** ఇఱైఞ్జపడుమ్ = ఆశ్రయింపబడు, పరన్ = (పరాత్) పరుడు(ఐన), ఈశన్ = సర్వేశ్వరుడు, అరఙ్గన్ = రంగడే, ఎన్ఱు = అని, ఇవ్వులకత్తు = ఈలోకమును, అఱమ్ = ధర్మమును, శెప్పుమ్ = చెప్పునట్టి, అణ్ణల్ = (సర్వ) స్వామియగు, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్ = నా, అరు = (పోగొట్టుటకు) అసాధ్యమయిన, వినైయిన్ = పాపములయొక్క, తిఱమ్ = సమూహమును, శెత్తు = ఖండించి, ఇరువుమ్ పకలుమ్ = రాత్రింబగళ్ళు, విడాతు = విడువకుండ, ఎన్ = నా, శిన్దై + ఉళ్ళే = మనస్సున,నిఱైన్దు = నిండి, ఒప్పు + అఱ = సాటిలేనట్లు, ఇరున్దాన్ = ఉన్నారు. ఎనక్కు = నాకు, ఆరుమ్ = ఎవరును, నికర్ = సాటి, ఇల్లై = లేరు.



**వ్యా:** రామానుజులు నా పాపములు ఖండించిన తర్వాత నాతో సమానుడగు భాగ్యశాలి లేడనుచున్నారు-

వేదాంతములలో సర్వులు సులభముగ ఆశ్రయింపదగిన దేవుడు శ్రీరంగనాథు డొక్కడేయని ప్రత్యక్షసాక్ష్యములతో నిరూపించినారు రామానుజులు. ఈ మహోపకారకులు నాహృదయమందలి పాపములను సమూలముగ ఖండించి సాటిలేనివారయినారు. ఇట్టివారిని పూజించు నేనును సాటిలేనివాడ నగుటలో సందేహ మేమి !

ఒప్పు = సాటి.

**శ్లో।। తృణీకృతవిరిఞ్చాది నిరఙ్కుశ విభూతయః,**
**రామానుజపదామ్భోజ సమాశ్రయణశాలినః.**

రామానుజపదాంభోజములను సమాశ్రయించినవారు బ్రహ్మాదుల ఐశ్వర్యమును గూడ తృణీకరించునట్టి నిరంకుశమైన భగవద్భాగవతాచార్య కైంకర్యసంపద గలవారు సుడీ.

**పా।। నిగరిన్ఱి నిన్ఱవెన్నీశతైక్కు, నిన్నరుళిన్గణన్ఱి**
**ప్పుకలొన్ఱు మిల్లై యరుట్కుమఃతే పుకల్, పున్మైయిలోర్**
**పగరుమ్ పెరుమై యిరామానుశ విని నామ్పళు దే**
**యగలుమ్ పొరుళెన్, పయి నిరువోముక్కు మానపిన్నే 48**

**టీక:** నిగర్ = పోలిక, ఇన్ఱి = లేకుండ, నిన్ఱ = ఉన్నట్టి, ఎన్ = నా, నీశతైక్కు = నీచత్వ (స్వభావ) మునకు, నిన్ = మీ, అరుళిన్కణ్ = కృపయందు,

అన్ఱి = (ప్రవేశించుట) తప్ప, పుకల్ = ప్రవేశస్థలము, ఒన్ఱుమ్ = ఒకటియును, ఇల్లై = లేదు, అరుట్కుమ్ = (మీ) కృపకును, అంఃతే = అట్టివారే (నీచులే), పుకల్ = పాత్రులు, పున్మై = దోషము, ఇలోర్ = లేనివారు, పకరుమ్ = చెప్పుచున్న, పెరుమై = మహిమగల, ఇరామానుశ = ఓ రామానుజా, ఇరువోముక్కు = (మన) ఇరువురకును, వయన్ = (పై రెండును) ప్రయోజనము, ఆనపిన్ = అయినచో, నామ్ = మనము, ఇని = ఇక (మీద), పశుతే = వ్యర్థముగా, అకలుమ్ = విశ్లేషించుటకు (ఎడబాయుటకు), పొరుళ్ = కారణము, ఎన్ = ఏమి (కలదు).

వ్యా: నావంటి నీచుల దోషములు పోనెట్టి స్వీకరించుటయే మీ ఘనత యనుచున్నారు –

నిర్దోషులచే ప్రశంసింపబడు ఓ స్వామీ! అధములతో నాకు సాటియు "న భూతో న భవిష్యతి". నా దోషములు పోగొట్టగలిగినది మీ కృప యొక్కటే. అపరాధులను క్షమింపనిచో మీ కృప సైతము సార్థకము కాజాలదు గదా! మన మిక దూరముగ నుండనేల! ఈ యర్థమునే యామునాచా ర్యులవారు తమ సోత్రరత్నమున ఇట్లు ప్రవచించినారు.

**శ్లో॥ "త దహం త్వదృతేన నాథవాన్**
**మదృతే త్వం దయనీయవాన్ న చ,**
**విధినిర్మిత మేత దన్వయం**
**భగవన్ పాలయ మాస్మజీహ్యపః ॥"**

"నీవు తప్ప నన్ను రక్షించునాథుడు లేనట్లే నాకంటె నీచతముడు నీ దయకు పాత్రుడు వేరొకడు నీకు లభింపబోడు. విధిచోదితమగు మన యీ దివ్యబాంధవము నోదేవా! ఎన్నటికిని నీవు వదలిపెట్ట కుందువుగాక!"



అరుట్కుమంఃతేపుకల్ = మీ కృప కట్టి నీచులే పాత్రులు. మధురకవి యాళ్వారుల యీ పాశుర మేతత్ప్రసంగోచితము గదా!

**పా॥ కణ్డుకొణ్డెన్నై క్కారిమాఱప్పిరాన్**
**పణ్డవల్వినై పాత్తియరుళినాన్**
**ఎణ్డిశైయు మరియ వియమ్బుకేన్**
**వణ్డమిళ్ శడకోప నరుళైయే"**

కాంచినంతనే నాయాచార్యులు శఠకోపమహర్షి పాపసంచయమును ధ్వంసము చేసి నన్ను చేపట్టినారు. అట్టి నమ్మాళ్వారుల అకారణ కృపను దశదిశలందును ముక్తకంఠముతో చాటుటయే నాకిక ప్రధాన కర్తవ్యము.

**పా॥ ఆనదు శెమ్మై యఱనెఱిపొయ్మై, యఱుశమయమ్**
**పోనదు పొన్ఱి యిఱన్దదు వెఙ్గలి, పూఙ్గమల**
**త్తేనదిపాయ్ వయల్ తెన్నరఙ్గన్ కళల్ శెన్నివైత్తు**
**త్తానదిల్ మన్నుమ్, ఇరామానుశ నిత్తలత్తుదిత్తె 49**

**టీక:** పూ = అందమైన, కమలమ్ = కమలమందలి, తేన్ = తేనెయొక్క, నతి = నదులు, పాయ్ = పారుచున్న, వయల్ = పొలములుగల, తెన్ = దర్శనీయమైన, అరఙ్గన్ = (శ్రీరంగమందలి) రంగనాథునియొక్క, కళల్ = శ్రీపాదములను, శెన్ని = శిరసున, వైత్తు = ఉంచుకొని, తాన్ = తాము, అతిల్ = ఆ శ్రీపాదములందు, మన్నుమ్ = అమరిన (అధ్యవసాయము గల), ఇరామానుశన్ = రామానుజులు, ఇత్తలత్తు = ఈ (భూ) తలమున, ఉతిత్తు = అవతరించి (నందున), శెమ్మై = మంచిదైన, అఱనెఱి = ధర్మమార్గము, అనతు = (స్థిరము) అయినది, పొయ్మై = అసత్యమైన, అఱు = ఆరు, శమయమ్ = సమయ (మత) ములను, పొన్ఱు = నశించి, పోనతు = పోయినది. (వి) వెమ్ = క్రూరమైన, కలి = కలియుగము, ఇఱన్దతు = నశించినది.

వ్యా: రామానుజావతారముచే భూలోకమున సన్మార్గము స్థాపితమయ్యె ననుచున్నారు –

కమలమధుపూర్ణశాలి క్షేత్రసుందరమైన శ్రీరంధామమున ఆదిశేషునిపై సుఖముగ పవళించిన రంగనాథుని పాదములను తమ శిరమున ధరించినారు రామానుజులు. వారే యీ పుడమిపై సన్మార్గ ప్రదర్శనము చేసి మించినవారు. తన్మహాపురుషావతరణ మాత్రముచే వేదబాహ్య షణ్మతములు తక్షణమే నశించి కలియుగము రూపుమాసెను.

**పా: ఉదిప్పన వుత్తమర్శిన్దైయుళ్, ఒన్నలర్ నెఞ్జమఞ్జి**
**క్కొదిత్తిడమాఱి నడప్పన, క్కొళ్ళైవన్కుత్త మెల్లామ్**
**పదిత్తవెన్పున్కవి పావినమ్ పూణ్డన పాపుతొల్శీర్**
**ఎదిత్తలై నాదన్, ఇరామానుశన్తన్నిణై యడియే 50**

**టీక:** పావు = (విశ్వమంతట) వ్యాపించినవై, తొల్ = అనాదియైన, శీర్ = కళ్యాణగుణములు గల, యతి = యతులకు, తలైనాతన్ = ముఖ్య నాథుడైన, ఇరామానుశన్ = రామానుజుల, ఇణై = జంటకలసిన, అడి = (శ్రీ) పాదములు, ఉత్తమర్ = ఉత్తముల, శిన్దై + ఉళ్ = మనస్సులో, ఉతిప్పన = ఉదయిం (ప్రకాశిం) చినవి, ఒన్నలర్ = శత్రువుల, నెఞ్జమ్ = హృదయము, అఞ్జి = భయపడి, కొతిత్తిడ = పరితపించునట్లు, మాఱి = మారి (వ్యతిరేకమై), నడప్పన = నడచుచున్నది, కొళ్ళై = సమృద్ధమై, వన్ = ప్రబలమైన, కుత్తమ్ = దోషములు, ఎల్లామ్ = అన్నియును, పతిత్త = స్థాపింపబడిన, ఎన్ = నాయొక్క, పున్ = క్షుద్రమైన, కవి = కవితయైన, పా + ఇనమ్ = పద్యసమూహమును, పూణ్డన = ధరించినవి (స్వీకరించినవి).

వ్యా: శ్రీరామానుజుల శ్రీచరణములు నా కవిత్వము నంగీకరించిన వనుచున్నారు –



యతికులోచిత మగు సమస్త సద్గుణములును గల యతిరాజులవారి శ్రీచరణముల అనన్యప్రయోజనులగు ఉత్తములు శిరసావహించిధ్యానింతురు. వేదబాహ్యలగు శత్రువులు మాత్ర మాశ్రీపాదములను స్మరింపరు. దోషపుంజ నిలయమైన నాపద్యబద్ధ కవిత్వమును మా యాచార్యుల శ్రీపాదములు భోగ్యముగ అంగీకరించుట తొలి నే జేసిన పూజాఫలమే గదా!

**పా॥ అడియైత్తొడర్ న్దెళుమైవర్గట్కాయ్, అన్ఱుపారదప్పోర్**
**ముడియప్పరినెడి న్దేర్విడుమ్కోనై, ముళుదుణర్న్ద**
**వడియర్కముద శోరామానుశ నెన్నైయాళవన్దు**
**ఇప్పడియి ఱ్పిఱన్దదు, మత్తిల్లై కారణమ్ పార్త్తిడిలే 51**

**టీక:** అడియై = (తన) పాదములను, తొడర్న్దు = ఆశ్రయించి, ఎళుమ్ = వర్ధిల్లుతున్న, ఐవర్కట్కు + ఆయ్ = ఐదుగుర (పాండవుల) కొరకై, అన్ఱు = అప్పుడు, పారతప్పోర్ = భారతయుద్ధమున, ముడియరి = (శత్రువులు) ముగియు (నశించు) నట్లు, పరి = గుఱ్ఱములు (జోడించిన), నెడుమ్ = నిడుపైన (గొప్ప), తేర్ = తేరు (రథము) ను, విడుమ్ = విడచి (తోలి) న, కోనై = స్వామి (శ్రీకృష్ణు) ని, ముళుతు = పూర్ణముగ, ఉణర్న్ద = తెలిసికొనిన, అడియర్క్కు = దాసులకు, అముతమ్ = అమృతమువంటి, ఇరామానుశన్ = రామానుజులు, ఇప్పడియిల్ = ఈ భూమియందు, వన్దు = వచ్చి, పిఱన్దతు = పుట్టి (అవతరించి) నది, ఎన్నై = నన్ను, ఆశ = కాపాడుటకొరకే, పార్త్తిడిల్ = చూచి (విచారించి) నచో, మత్తు = వేరు, కారణమ్ = కారణము, ఇల్లై = లేదు.

వ్యా: శ్రీరామానుజులు నన్నేలుకొనుటకు మాత్రమే యీ భువినవతరించి రనుచున్నారు –

శరణాగతులైన పాండవులను రక్షించుటకు కురుక్షేత్ర సంగ్రామమున పాండవశత్రు లెల్లరును రూపుమాసి పోవునట్లుగా అర్జునునకు సారథ్యము

గావించి ఆతనికి గల విజయుడను నామాంతరము సార్థకము గావించిన వాడు గదా సర్వస్వామి శ్రీకృష్ణుడు. ఆ నీలఘనశ్యాముని స్వరూప స్వభావాదుల నెరిగిన భక్తుల కమృతమువలె భోగ్యులైన రామానుజు లీభువి నవతరించినది నన్ను కాపాడుటకే కాని వేరు కారణముండి కాదు.

**పా॥ పార్త్తా నఱుశమయజ్గళ్ పదైప్ప, విప్పార్ ముళుదుమ్**
**పోర్త్తాన్ పుగళ్కొణ్డు పున్మైయినేనిదైత్తాన్ పుగున్దు,**
**తీర్త్తానిరువినై తీర్త్తరజ్గన్ శెయ్యతాళిణై యో**
**డార్త్తాన్ ఇవై యెమ్మిరామానుశన్ శెయ్యు మఱ్పుదమే 52**

**టీక:** అఱు = ఆరు, శమయజ్గళ్ = మతములు, పతైప్ప = తల్లడిల్లునట్లు, పార్త్తాన్ = చూచి (చేసి) రి, ఇప్పార్ = ఈ భూమి, ముళుతుమ్ = అంతయును, పుకళ్కొణ్డు = (తన) కీర్తితో, పోర్త్తాన్ = కప్పిరి, పున్మైయినేనిదై = క్షుద్రుడనగు నాయొద్ద, తాన్ = తామే, పుకున్దు = ప్రవేశించి, ఇరు = విస్తారమైన, వినై = పాపములను, తీర్త్తాన్ = తీర్చి (పోగొట్టిరి) రి, తీర్త్తు = పోగొట్టి, అరజ్గన్ = రంగనాథుని, శెయ్య = సుందరమైన, తాళ్ + ఇణై + ఓడు = పాదద్వందముతో, ఆర్తాన్ = కూర్చిరి, ఎమ్ = మన, ఇరామానుశన్ = రామానుజులు, శెయ్యుమ్ = చేయు, అఱ్పుతమే = అద్భుత (కృత్య) ములు, ఇవై = ఇవి (గదా!)

**వ్యా:** రామానుజులు కావించిన అద్భుతకృత్యములు వివరించుచున్నారు.

వేదవిరుద్ధ షణ్మతములను ఖండించి అక్షయకీర్తి నందినారు రామానుజులు. క్షుద్రుడనైన నన్ను నిర్హేతుకముగనే కటాక్షించి శ్రీరంగనాథుని పాదముల నాశ్రయింపజేసిరి. ఇట్లు వారు చేయు అద్భుత కార్యముల కంతులేదు గదా!

అఱుశమయజ్గళ్ = షణ్మతములు : అవి బౌద్ధ చార్వాక శాక్య ఉలూక్య పాశుపత గాణాపత్యములు.



**పా: అఱ్పుదన్ శెమ్మై యిరామానుశన్, ఎన్నైయాళవన్ద**
**కఱ్పగమ్ కత్తవర్ కాముఱుశీలన్, కరుదరియ**
**పఱ్పల్లుయిర్గళుమ్ పల్లులకియావుమ్ పరనదెన్నుమ్**
**నఱ్పొరుళ్ తన్నై, యిన్నానిలత్తైవన్దు నాట్టిననే 53**

**టీక:** ఎన్నై = నన్ను, ఆళ = రక్షించుటకు, వన్ద = వచ్చిన, కఱ్పకమ్ = కల్పకమువంటి (ఉదారులయిన) వారును, కత్తవర్ = (విద్యలు) నేర్చినవారు, కాముఱు = కామింపదగిన, శీలన్ = శీలసంపదగల వారును, అఱ్పుతన్ = అద్భుతకృత్యములు చేసినవారును, శెమ్మై = ఆర్జవముగల వారును అయిన, ఇరామానుశన్ = రామానుజులు, కరుతు = భావించుటకు (సైతము), అరుతు = అశక్యమగు, పల్ + పల్ = అనేకానేకములగు, ఉయిర్కళుమ్ = జీవాత్మలును, పల్ + పల్ = అనేకములగు, ఉలకియావుమ్ = లోకములన్నియును, పనరతు = పరాత్పరునిది, ఎన్నుమ్ = అనియెడు, నల్ = శ్లాఘ్యమైన, పొరుళ్తన్నై = సారమును, నానిలత్తే = లోకమున, వన్దు = వచ్చి, నాట్టినన్ = స్థాపించిరి.

**వ్యా:** భువి నుండి దివికి నన్ను రక్షింప దిగివచ్చిన కల్పవృక్షమే రామానుజు లనుచున్నారు –

సర్వవిద్యావేత్తలును ఆశింపదగిన సౌశీల్యగుణాకరులు రామాజనుజులు. అట్టివారే నన్ను రక్షించుటయందప్రమత్తులై ఉండగా నాకేమి కొరత! అనేక జీవాత్మలకును అసంఖ్యాక లోకములకు శ్రియఃపతియే నాథుడను పరమార్థమును నారీలోకమున స్థాపించినారు.

ఎన్నైయాళవన్దకఱ్పకమ్ = నన్ను కాపాడవచ్చిన కల్పవృక్షము –

స్వర్లోక కల్పవృక్షముకంటె దీనికిగల స్థానము విశిష్టము. ఆ కల్పవృక్షము జడమైనందున తన వద్దకు వచ్చిన వారికే అభీష్టార్థముల నిచ్చును. రామానుజ కల్పవృక్షము సంసార భోగిసందష్ట జీవులు కోరకపోయినను తద్విషము పోకార్చి భగవన్నామామృతపానము చేయించి వారి కమృతపదవి ననుగ్రహించును. ఈ కల్పవృక్షము ఇహికాముష్మిక సమస్త పదార్థములను చేతనుల కనుగ్రహింపదగిన సామర్థ్యౌదార్యములు గలది.

**పా॥ నాట్టియ నీశచ్చమయజ్గళ్ మాణ్డన, నారణనై**
**క్కాట్టియ వేదమ్కళిప్పుత్తదు, తెన్గురుగైవళ్ళల్**
**వాట్టమిలా వణ్డమిళ్మఱై వాళ్న్దరు మణ్ణులగిల్**
**ఈట్టియశీలత్తు, ఇరామానుశన్ట న్నియల్వుకణ్డే 54**

**టీక:** మణ్ + ఉలకిల్ = (మృణ్మయమైన యీ) భూమిలో, ఈట్టియ = (పైపైగా) వృద్ధిచెందిన, శీలత్తు = సౌశీల్యముగల, ఇరామానుశన్ = రామానుజులయొక్క, ఇయల్వు = స్వభావమును, కణ్డు = చూచి, నాట్టియ = (కుయుక్తులచే) స్థాపింపబడిన, నీశమ్ = నీలమైన, శమయజ్గళ్ = మతములు, మాణ్డన = నశించినవి, నారణనై = నారాయణుని, కాట్టియ = చూపిన (ప్రతిపాదించిన), వేతమ్ = వేదము, కళిప్పు + ఉత్తదు = సంతోషము పొందినది, తెన్ = సుందరమైన, కురుకై = కురికాపురియందలి, వళ్ళల్ = ఉదారులైన (శఠకోపుల), వాట్టమ్ = కొరత, ఇలా = లేనిదై, వణ్ = ఉదారమైన, తమిళ్మఱై = ద్రావిడవేదము (సహస్రగీతి) వాళ్న్దతు = వర్ధిల్లినది.

**వ్యా:** రామానుజుల తేజః ప్రభావములచే తిరువాయ్మొళి దశదిశలందును ఉజ్జ్వలముగ వెలుగొందుచున్న దనుచున్నారు –

రామానుజకేసరిని కాంచగనే దుర్మతగజములు పిక్కబలము చూపినవి. చతుర్వేదములును తమ కపార్థములు చెప్పువారు లేకుండ పోయినారు



గదా యని అపారహర్షపారావారమున ఓలలాడినవి. రామానుజ దివాకరావిర్భావముచే మనగతి అకుంఠిత మయినది గదా యని ద్రావిడ వేదమగు సహస్రగీత ఉబ్బి తబ్బిబ్బయినది.

**పా॥ కణ్డవర్శిన్దైకవరుమ్, కడిపొళిల్ తెన్నరజ్గన్**
**తొణ్డర్ కులావు మిరామానుశనై, త్తొగైయిఱన్ద**
**పణ్డరు వేదజ్గళ్ పార్మేల్ నిలవిడప్పార్త్తరుళుమ్**
**కొణ్డలై మేవిత్తొళుమ్, కుడి యా మెజ్గళ్ కోక్కుడియే 55**

**టీక:** తొకై = లెక్క, ఇఱన్ద = లేని, పణ్ = (ఉదాత్తాది) స్వరములను, తరు = ఇచ్చు (ప్రకాశింపజేయు), వేతజ్గళ్ = వేదములు, పార్మేల్ = భూమియందు, నిలవిడ = విస్తరించినట్లు, పార్త్తు = పరిశీలించి, అరుళుమ్ = అనుగ్రహించునట్టి, కొణ్డవై = మేఘమువంటి (ఉదారులైన) వారును, కణ్డవర్ = చూచినవారి, శిన్దై = మనస్సును, కవరుమ్ = హరించునట్టి, కడి = పరిమళముగల, పొళిల్ = తోటలు గలిగి, తెన్ = మనోజ్ఞమైన, అరజ్గన్ = (శ్రీరంగమందలి) రంగనాథునకు, తొణ్డర్ = దాసులచే, కులావుమ్ = నుతింపబడువారును అగు, ఇరామానుశనై = రామానుజులను, మేవి = ఆశ్రయించి, తొళుమ్ = భజించునట్టి, కులమ్ = కులము (వంశము), ఎజ్గళ్ = మనలను, కో = పరిపాలింప దగిన, కుడి = వంశము, ఆమ్ = అగును.

**వ్యా:** రామానుజుల శ్రీచరణముల నాశ్రయించిన వారి శ్రీచరణములతోనే మా సంబంధ మనుచున్నారు –

ఉదాత్తానుదాత్తస్వరితము లను స్వరభేదముతో ఒప్పారు వేదములందు ప్రామాణికబుద్ధి ఎల్లరకును కలిగించినవారు రామానుజులు. పరిమళోద్యాన భరితమును, సర్వజననయనానందకరమును నైన శ్రీరంగమందు శయనించి యున్న శ్రియఃపతియందు భక్తిగల మహామహిములచే స్తుతింపబడు ఆ

రామానుజుల నాశ్రయించువారి వంశమే మనలను పరిపాలించు వంశము. వారు ఏ హీనకులమున బుట్టినను మాకు లెక్కలేదు. అట్టివారే మనకు పూజ్యులు.

ఇట నమ్మాళ్వారుల పాశురభావ మిమిడియున్న యీ పద్యము చింతవ్యము –

**ప॥ కులముల్ నాల్గింటికంటె హీనులవివేకుల్ చండచండాల**
**జాతులవారైన సుదర్శనాంచితభుజున్ ద్యోతేంద్ర నీలాంగు**
**దాసుల మంచున్ మది నమ్మి రేని అలదాసుల్ వారి సేవించు దాసులునున్**
**వారలదాసులున్ మనకు పూజ్యుల్ స్వాములు న్నిచ్చలున్**

**పా॥ కోక్కులమన్నరై మూవెళుగాల్, ఒరుకూర్ మళువాల్**
**పోక్కియ దేవనై ప్పోత్తుమ్ పునిదన్, పువనమెఙ్గుమ్**
**ఆక్కియకీర్త్తి యిరామానుశనై యడైన్దపిన్నైన్**
**వాక్కు రైయాదు, ఎన్మనమ్ నినైయాదిని మత్తొన్నైయే. 56**

**టీక:** కో + కులమ్ + మన్నరై = పాలించు (క్షత్రియ) వంశమందుపుట్టిన రాజులను, మూవెళుకాల్ = ముయ్యేడు (ఇరువదియొక్క) మారులు, ఒరు = ఏకమై (సాటిలేనిదై), కూర్ = వాడిగల, మళువాల్ = గండ్రగొడ్డలిచే, పోక్కియ = సంహరించిన, దేవనై = దేవుని (పరశురాముని), పోత్తుమ్ = స్తుతించుచున్న, పునితన్ = పునీతులను, పువనమ్ = భువనము, ఎఙ్గుమ్ = అంతటా, ఆక్కియ = (వ్యాపింప) చేసిన, కీర్త్తి = కీర్తిగల, ఇరామానుశనై = రామానుజులను, అడైన్దపిన్ = ఆశ్రయించిన తర్వాత, ఇని = ఇక, మత్తు = వేరు, ఒన్నై = ఒకదానిని, ఎన్ = నా, వాక్కు = వాక్కు, ఉరైయాతు = ఉచ్చరింపదు, ఎన్ = నా, మనమ్ = మనస్సు, నినైయాతు = తలంపదు.



**వ్యా:** క్షత్రియ సంహారము చేసిన పరశురాముని కీర్తించు రామానుజులను మాత్రమే నుతింతు ననుచున్నారు –

పదునైన గండ్రగొడ్డలిచే క్షత్రియాధముల ఇర్వదియొక్క మారు నిర్మూలము చేసిన పరశురాములవారి నెప్పుడును శ్లాఘించునట్టి దిగంత వ్యాప్తయశస్కులగు భగద్రామానుజుల నాశ్రయించిన నా మనస్సు వారిని తప్ప ఇతరుల తలంపనేరదు. నా వాక్కు నుతింపనేరదు.

తిరువాయ్‌మొళి ననుగ్రహించిన తమకు శఠకోపమహర్షిని నుతించుచు మధురకవి ఆళ్వారులు పల్కిన యీ శ్రీసూక్తి యేతద్భావ సంవాదియే గదా!

**"ప॥ నాల్క నిండార, బాడి యానంద మంది**
**తిని తదంఘ్ర్యబ్జములు పట్టితిని తదన్య**
**దేవు నెఱుఁగను శఠకోపదివ్యగీత**
**సరసగానమ్ము సేయుచు దిరుగుచుందు"**

**పా॥ మత్తొరు పేఱు మదియాదు, అరఙ్గన్ మలరడిక్కాళ్**
**ఉత్తవరే తనక్కుత్తవరాయ్ క్కొళ్ళు ముత్తమనై**
**నత్తవర్ పోత్తుమిరామానుశనై యిన్నానిలత్తే**
**పెత్తనన్, పెత్తపిన్ మత్తఱియేనొరు పేదైమైయే 57**

**టీక:** మత్తు = మరి, ఒరు = ఒక, పేఱు = ప్రయోజనమును, మఱియాతు = గణింపక, అరఙ్గన్ = శ్రీరంగనాథుని, మలర్ = పుష్పములవంటి (సుకుమారమైన) అడిక్కు = శ్రీపాదములకు, ఆళ్ = దాసులుగా, ఉత్తవరే = అయినవారినే, తనక్కు = తన (మ) కు, ఉత్తవరాయ్ = ఆప్తులుగా, కొళ్ళుమ్ = కొను (పరిగ్రహించు) నట్టి, ఉత్తమనై = శ్రేష్ఠులును, నల్ = గొప్ప, తవర్ = (ప్రపత్తిరూప) తపస్సు చేయువారు, పోత్తుమ్ = పొగడునట్టి, ఇరామానుశనై = రామానుజులను, ఇన్నానిలత్తే

= ఈ లోకమున, పెత్తనన్ = ఆశ్రయించితిని, పెత్తపిన్ = పొందిన తర్వాత, మత్తు + ఒరు = వేరొక, పేతైమై = అజ్ఞానమును, అఱియేన్ = ఎరుగను.

వ్యా: రామానుజుల నాశ్రయించిన పిమ్మట నా యజ్ఞానము తొలగిపోయిన దనుచున్నారు -

ఇతర ప్రయోజనములు కోరక శ్రీరంగనాథుని చరణకమలముల నాశ్రయించిన మహానుభావులనే తమకు సర్వవిధ బంధువులుగా అంగీకరించెడి వారు రామానుజులు. ప్రపన్నాగ్రేసరులచే నుతింపబడు ఆ యతిరాజులే నాకు పరమప్రాప్యము. ఇక నా కజ్ఞాన మనునది లేదు.

**పా॥ పేతైయర్ వేదప్పొరుళిదెన్డున్ని, ప్పిరమన్డై**
**న్వోది మత్తెల్లా వుయిరుమఃఇదు, ఎన్డుయిర్‌గళ్ మెయివిట్టు**
**ఆదిపరనో డొన్ఱా మెన్డు శొల్లు మవ్వల్ల లెల్లామ్**
**వాదిల్ వెన్డాన్, ఎమ్మిరామానుశన్ మెయ్ మదిక్కడలే 58**

టీక: పేతైయర్ = అజ్ఞులు, వేతమ్ + పొరుళ్ = వేదార్థము, ఇతు = ఇది, ఎన్డు = అని, ఉన్ని = నిరూపించి, పిరమమ్ = (పర) బ్రహ్మము, నన్డు = విలక్షణము, ఎన్డు = అని, ఓతి = పలికి (ప్రతిపాదించి), మత్తు = మిగిలిన, ఎల్లా = అన్ని, ఉయిరుమ్ = జీవులు అన్నియు, అత్తున్డు = ఆ పరబ్రహ్మమే, అని = చెప్పి, ఉయిర్‌కళ్ = జీవాత్మలు, మెయ్ = మేను, విట్టు = విడచి (నప్పుడే), ఆతి = ఆది (కారణము) ఐన, పరన్ + ఓడు = పరుని (బ్రహ్మము) తో, ఒన్డు = ఒకటి, ఆయ్ = అగును (ఏకీభవించును), ఎన్డు = అని, శొల్లుమ్ = పలికెడు, అ = ఆ, అల్లల్ = కోలాహలము, ఎల్లామ్ = అంతయు, మెయ్ = యథార్థమైన, మతి = మతికి (జ్ఞానము), కడల్ = సముద్రులైన, ఎమ్ = మనయొక్క,



రామానుశన్ = రామానుజులు, వాతిల్ = వాదమున, వెన్డాన్ = జయించిరి.

వ్యా: మాయావాదుల కుతర్కములను మన రామానుజులే జయించిరను చున్నారు -

పరబ్రహ్మస్వరూపము విలక్షణమైనదని ఒక వంక వక్కాణించుచునే మరొకవంక "సమస్త జీవాత్మలును బ్రహ్మమే; ఈ జీవాత్మలు శరీరమును వీడినపుడే బ్రహ్మముతో ఏకమగును. ఇదే వేదసారము" - అని పల్కు మాయావాదుల సిద్ధాంతములను తత్వజ్ఞానసాగరులగు రామానుజులవారు వాదమున జయించిరి.

**పా॥ కడలళవాయతిశై యెట్టినుళ్ళుమ్ కలియిరుళే,**
**మిదైదరు కాలత్తిరామానుశన్, మిక్క నాన్మఱైయిన్**
**శుడరొళియా లవ్విరుళైత్తు రన్దిలనే లుయిరే**
**యుడైయవన్, నారణనెన్డఱివారిల్లై యుత్తుణర్న్దే. 59**

టీక: కడల్ + అళవాయ = (చతుః) సాగరపర్యంతము, తిశై = దిశలు, ఎట్టు + ఇన్ + ఉళ్ళుమ్ = ఎనిమిదింటిలోను (అంతటను), కిలి + ఇరుళే = కలి (అజ్ఞానము) అను అంధకారమే, మిడతరు = దట్టమగుచున్న, కాలత్తు = (ఈ) కాలమున, ఇరామానుశన్ = రామానుజులు, మిక్క = మిక్కుట (సర్వోత్కృష్టమగు), నాన్ = నాలుగు, మఱైయిన్ = వేదముల యొక్క, శుడర్ + ఒళియాల్ = నిరవధికమగు తేజస్సుతో, అవ్విరుళై = ఆ యంధకారమును, తురైన్దిలన్ + ఏల్ = తరుమగొట్టి ఉండక పోయినచో, ఉయిరై = జీవులను, ఉడైయవన్ = కలవాడు (సర్వజగన్నాథుడు), నారణన్ = నారాయణుడే, ఎన్డు = అని, ఉత్తు = అధ్యవసాయముతో, ఉణర్న్దు = కీర్తించి, అఱివార్ = తెలిసికొనువారు, ఇల్లై = లేరు.

**వ్యా:** రామానుజులు కలిపురుషుని రూపు మాపి యుండకపోయిన యెడల నారాయణుడే సర్వశేషి అను పరమార్థము విశ్వవ్యాప్త మయ్యెడిది కాదు అనుచున్నారు –

కలి ప్రాబల్యమున పొడమిన అజ్ఞానతమస్సు చతుస్సాగరపర్యంతము దశ దిశలందును దట్టముగ వ్యాపించిన యీ కాలమున రామానుజులు లోక సంగ్రహార్థమై అవతరించిరి. చతుర్వేద పరమార్థమును వారు ప్రకాశింప జేసి ఆ యజ్ఞానాంధకారమును తరిమివేసి ఉండకపోయినచో సర్వ జీవాత్మలకును నారాయణుడే శేషి అను వాస్తవార్థము లోకులు తెలిసికొనుట కవకాశము కల్గెడిది కాదు గదా!

**పా॥ ఉణర్న్ద మెయ్‌జ్ఞానియర్ యోగన్దొఱుమ్, తిరువాయ్ మొళియిన్**
**మణన్దరు మిన్నిశై మన్ను మిడన్దొఱుమ్, మామలరాళ్**
**పుణర్న్ద పోన్‌మార్ బన్ పొరున్దుమ్ పతితొఱుమ్ పుక్కునిఱ్కుమ్**
**కుణన్దిగళ్ కొణ్ణల్, ఇరామానుశ నెఙ్గులక్కొళున్దే. 60**

**టీక:** కుణమ్ = (ఆత్మ) గుణములచే, తికళ్ = ప్రకాశించునట్టి వారును, కొణ్ణల్ = (నీల) మేఘమువంటి వారు (పరమోదారులు) ను, ఎమ్ = మన, కులమ్ = కులమునకు, కొళున్దు = చిగురు (మూలకందము) వంటి వారును ఐన, ఇరామానుశన్ = యతిరాజులు, మెయ్ = యదార్థమగు, జ్ఞానియర్ = జ్ఞానము గలవారియొక్క, యోకమ్‌తొఱుమ్ = (యోగము) గోష్ఠులం దంతటను, తిరువాయ్‌మొళియున్ = సహస్రగీతియొక్క, మణమ్ = పరిమళము, తరు = ఇచ్చు (హెచ్చిన), ఇన్ = మధురమగు, ఇశై = గానము, మన్నుమ్ = వ్యాపించిన, ఇడమ్‌తోఱుమ్ = ప్రదేశములందంతటను, మా = శ్లాఘ్యమగు, మలర్ + ఆళ్ = పద్మమందలి స్త్రీ (లక్ష్మీదేవి), పుణర్న్ద = నిత్యనివాసము



చేయు, పొన్ = బంగారమువంటి (స్పృహణీయమైన), మాఱ్బన్ = వక్షము గల శ్రీపతి, పొరున్దుమ్ = నివసించుచున్న, పతితొఱుమ్ = ప్రతి దివ్యదేశమందును, పుక్కు = ప్రవేశించి, నిఱ్కుమ్ = నెలకొని యుందురు.

**వ్యా:** జ్ఞానానుష్ఠానశోభితులగు భాగవతోత్తములున్న ప్రతి ప్రదేశమందును రామానుజులుందు రనుచున్నారు –

వేదాన్త విజ్ఞాన సునిశ్చితార్థులగు పరమభాగవతుల గోష్ఠులందు, శ్రావ్యసహస్రగీతీ దివ్యగానముచే పరిమళించుచున్న పవిత్ర తీర్థములందును, సాగరకన్యాకుచకుంకుమలిప్తవక్షస్కుడగు సర్వేశ్వరుడు నివసించు దివ్య దేశములందును విశిష్టాద్వైతమునకు మూలకందమగు రామానుజు లుందురు.

శ్రీరామచంద్రున కాంజనేయస్వామి యెట్టివాడో శ్రీమన్నారాయణునకు రామానుజస్వామి అట్టివారు. కాననే హనుమంతున కన్వయించు ఈశ్లోక రత్నము రామానుజులకు సైత మన్వయించును.

**శ్లో॥ "యత్ర యత్ర రఘునాథకీర్తనం**
**తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్,**
**బాష్పవారిపరిపూర్ణలోచనం**
**మారుతిం నమత రాక్షసాంతకమ్."**

రఘురాముని దివ్యసంకీర్తన మెచ్చటెచ్చట ప్రవర్తిల్లుచుండునో అచ్చటచ్చట బాష్పవారి పూర్ణలోచనములతో ప్రత్యక్ష మగుచుండు రాక్షసాంతకుడు మారుతికి మా నమస్కారము –

రామానుజులు కూడ కలిరాక్షసుని అంతమందించినవారే కదా!

**పా॥ కొళున్దువిట్టోడిప్పడరుమ్వెఙ్గోళ్ వినైయాల్, నిరయ**
**త్తళున్దియిట్టేనైవన్దాట్కొణ్డపిన్నుమ్, అరుమునివర్**
**తొళున్దవత్తోనెమ్మిరామానుశన్ తొల్పుగళ్శుడర్ మి**
**క్కెళున్దదు, అత్తాల్ నల్లదిశయఙ్గణ్డదిరునిలమే** **61**

**టీక:** అరు = శ్రేష్ఠమైన, మునివర్ = (మననశీలులగు) మునులు, తొళుమ్ = ఆశ్రయించువారును, తవత్తోన్ = (ప్రపత్తి) తపస్సంపన్నులును అగు, ఎమ్ = మా, ఇరామనుశన్ = రామానుజులు, పుకళ్ = (దివ్య) గుణపరంపర, కొళున్ద = చిగురు (ననలు), విట్టు = విడచి (తొడిగి), ఓడి = పరుగులిడి, పడరుమ్ = వ్యాపించునవియును, వెమ్ = క్రూరమైనవియు, కోళ్ = ప్రబలమైనవియు అగు, వినైయాల్ = పాపకర్మలచే, నిరయత్తు = (సంసార) నరకమున, అళున్దివిట్టేనై = నిమగ్నుడనైన నన్ను, వన్ద = వచ్చి, ఆళ్ + కొణ్డపిన్నుమ్ = ఏలుకొన్న తర్వాతగూడ, శుడర్ = తేజస్సుచే, మిక్కు = అధికమై, ఎళున్దతు = వృద్ధినందినది, అత్తాల్ = దానిచే, ఇరు = విశాలమైన, నిలమ్ = భూమి, నల్ = గొప్ప, అతిశయమ్ = ఆశ్చర్యమును, కన్దతు = కన్న (చెందిన) ది.

**వ్యా:** రామానుజుల దివ్యగుణపరంపర పాపకర్ములను రక్షించి గూడ పూర్వాధికముగా ప్రకాశించుచున్న దనుచున్నాడు -

అమిత తపఃప్రభావవంతులు గూడ రామానుజుల పాదముల నాశ్రయించి తీరెదరు. అట్టి ఆ యతిరాజుల దివ్యగుణపరంపర ఘోర నరకయాతనార్హులైన పాపకర్ములను రక్షించిన తర్వాత గూడ పూర్వాధిక తేజస్సుతోనే ప్రకాశించుచున్నది.



**పా॥ ఇరున్దే నిరువినై ప్పాశఙ్గళత్తి, ఇన్ఱియానిఱైయుమ్**
**వరున్దే నిని యెమ్మి రామానుశన్, మన్ను మామలర్త్తాళ్**
**పొరున్దానిలై యుడైప్పున్మైయినోర్క్కోన్ఱుమ్ నన్మై శెయ్యా**
**ప్పెరున్దేవరై ప్పరవుమ్, పెరియోర్ తమ్ కళల్ పిడిత్తే** **62**

**టీక:** ఎమ్ = మన, ఇరామానుశన్ = రామానుజుల యొక్క, మన్ను = జత గలసిన, మా = పూజ్యములైన, మలర్ = పూవుల వంటి, తాళ్ = శ్రీపాదములను, పొరున్దా = ఆశ్రయింపని, నిలై = స్వభావము, ఉడై = కలిగిన, పున్మైయినోర్క్కు = నీచులకు, ఒన్ఱుమ్ = ఒక్కటియు, నన్మై = మంచిని, శెయ్యా = చేయని, పెరుమ్ = గొప్ప, దేవరై = దేవత (శ్రీవైష్ణవు) లను, పరవుమ్ = స్తుతించుచున్న, పెరియోర్తమ్ = పెద్దల, కళల్ = పాదములు, పిడిత్తు = ఆశ్రయించి, ఇన్ఱు = ఇపుడు, ఇరు = రెండు (పుణ్య పాప రూపములు), వినై = కర్మలు అను, పాశమ్ = బంధమును, కళత్తి = వదలించుకొని, ఇరున్దేన్ = ఉన్నాను, ఇని = ఇకమీద, ఇఱైమ్యు = కొంచెమును, వరున్దేన్ = దుఃఖింపను.

**వ్యా:** శ్రీవైష్ణవపరాయణుల నాశ్రయించి స్వస్థచిత్తుడనైనా ననుచున్నారు -

శ్రీరామానుజులవారి సుమసుకుమార శ్రీపాదముల నాశ్రయింపని నీచుల కొక్క ఉపకారమైనను జేయరు శ్రీవైష్ణవులు. అట్టి వారిని మాత్రమే పరదేవతలుగా భావించు మహాత్ములనే నేనాశ్రయించినాను. ఇపుడు పుణ్యపాప రూప కర్మపాశములు సమూలముగ నశించినందున సుఖముగా ఉన్నాను. ఇక నాకే దుఃఖము ఉండబోదు.

**పా॥ పిడియై త్తొడరుమ్ కళిఱెన్న, యానున్పిఱఙ్గియశీర్**
**అడియైత్తొడరుమ్బడి నల్కవేణ్డుమ్, అఱుశమయ**
**చ్చెడియైత్తొడరుమ్ మరుళ్ శెఱిన్దోర్ శిదైన్దోడవన్ది**
**ప్పడియై త్తొడరుమ్, ఇరామానుశన్ మిక్క పణ్డితనే** **63**

**టీక:** అఱు = ఆరు, శమయమ్ = మతములు అను, శెడి = చెట్టు (పొద) ను, తొడరుమ్ = చిక్కుకొన్న, మరుళ్ = అజ్ఞానముతో, శెఱిన్దోర్ = నిండినవారు, శితైన్దు = భగ్నులై, ఓడ = పరుగెత్తునటుల, వన్దు = వచ్చి, ఇప్పడియై = ఈ భూమిని (జనులను), తొడరుమ్ = అనుసరించు, మిక్క = గొప్ప, పణ్డితన్ = పండితులైన, ఇరామానుశా = ఓ రామానుజా!, పిడియై = ఆడ యేనుగును, తొడరుమ్ = అనుసరించు, కళిర్ + ఎన్ద = మగ యేనుగు వలె, యాన్ = నేను, ఉన్ = మీ యొక్క, శీర్ = సుగుణములచే, పిఱఙ్గియ = ప్రకాశించు, అడియై = చరణములను, తొడరుమ్ + పడి = అనుసరించు శీలమును, నల్కవేణ్డుమ్ = ఈయవలయును.

**వ్యా:** ఆడ యేనుగును మగయేనుగు అనుసరించునట్లు నేను నిన్ను సదా అనుసరింపవలెనని అనుచున్నారు.

షణ్మతము లనునట్టి పొదలో చిక్కుకొన్న అజ్ఞానవిలసితులను నిరసించి సమస్తజనులకును సన్మార్గోపదేశము చేయు రామానుజాచార్యా! మీరు సకలాగమశాస్త్రవేత్తలు గదా! అట్టి మీరు కరిణియందు కరికివలె నాకును దేవర శ్రీచరణ కమలములం దత్యంతానురక్తి ననుగ్రహించి కాపాడుడీ!

పిడియైత్తొడరుమ్ కళిర్ = ఆడ యేనుగును వెంబడించు మగ యేనుగు అనుచో -

**పా॥ "యా ప్రీతి రవివేకానాం విషయేష్వనపాయినీ,**
**త్వా మనుస్మరతస్సా మే హృదయాన్నాపసర్పతు"**

- అవివేకులకు శబ్దాది విషయములం దేర్పడు వ్యామోహము నిన్నభిసరింపగోరు నాహృదయమును వదలకుండు గాక!



అను శ్లోకార్థము సందర్భశుద్ధము గదా!

**పా॥ పణ్డరుమాఱన్ పశున్దమిళ్, ఆనన్దమ్ పాయ్ మదమాయ్**
**విణ్డిడవెఙ్గళిరామానుశమునివేళమ్, మెయ్మ్మై**
**కొణ్డనల్ వేదక్కొళున్దణ్డమేన్ది క్కువలయత్తే**
**మణ్డివన్దేన్దదు, వాదదియర్ గాళుఙ్గళ్వాళ్ వత్తదే** **64**

**టీక:** ఎఙ్గళ్ = మాయొక్క, ఇరామానుశమునివేళమ్ = రామానుజ మునియను (భద్ర) గజము, మాఱన్ = నమ్మాళ్వారులు, పణ్ = సంగీతముతో, తరు = ఉపదేశించిన, పశుమ్ = సుందరమైన, తమిళ్ = ద్రావిడ సహస్రగీతియందలి, ఆనందమ్ = ఆనందము, పాయ్ = ప్రవహించుచున్న, మతమ్ + ఆయ్ = మద (జల) మై, విణ్డిడ = వ్యాపించగా, మెయ్మ్మైకొణ్డ = యథార్థము ప్రతిపాదించు, నల్ = విలక్షణమైన, వేతమ్ = వేదమను, కొళుమ్ = దృఢమైన, తణ్డమ్ = దండము, ఏన్ది = ధరించి, కువలయత్తే = భూలోకమునకు, మణ్డివన్దు = త్రోసికొనివచ్చి, ఏన్దతు = ఎదిరించినది, వాతియర్కాళ్ = ఓ వాదులారా!, ఉఙ్గళ్ = మీ యొక్క, వాళ్వు = సుఖము (బ్రదుకు), అత్తదు = నశించినది.

**వ్యా:** రామానుజ వేదండము వేదరూప దండము దాల్చి దుర్వాదులను శిక్షించి పారద్రోలుచున్న దనుచున్నారు -

నమ్మాళ్వారులు రాగతాళలయభాస్వరముగా అనుగ్రహించిన సహస్రగీతి ననుసంధించుటచే గల్గిన బ్రహ్మానందమను మదజలము నిండి ప్రవహించు చుండగా యథార్థ ప్రతిపాదికమై విలక్షణమైన వేదమను దండము చేబూని రామానుజులను వేదండము భూమిలో గల వ్యతిరేక జ్ఞానమును నిగ్రహించును. శత్రునివాసము చేసిన అశ్వమేధాశ్వరాజమువలె నీ గజము

సర్వదిగ్విజయము కావించి వచ్చినది. ఓ ప్రతివాదులారా! ఇపుడు మీ బ్రదుకు తెల్లవారిపోయినది.

ఇరామానుశమునివేళమ్ = రామానుజ భద్రగజము.

సామాన్య గజమునకు జ్ఞాన సంకోచము సహజము. కాని దుష్పథ ప్రవృత్తులగు మిథ్యావాదులను శిక్షించుటకు – విధేయులకు సద్విద్యోపదేశము చేసి రక్షించుటకు – ఉపయుక్తమగు జ్ఞానవికాసము గలది గదా యీ దివ్యగజము! గజముగా ఉత్ప్రేక్షించుట విపక్షులను శిక్షించి చిత్రవధ చేయుటకును తాము పరిగ్రహించినవారిని బ్రహ్మపట్టాభిషేక యోగ్యులను చేయుటకును తగిన సామర్థ్యం ఆచార్య రామానుజులకు సమృద్ధిగా గలదని సూచించుటకని యెరుగునది.

ఆనన్దమ్పాయ్మతమాయ్ – ఆనందము స్రవించు మదజలము, ఇట ఈయాచార్యసూక్తిముక్తావళి సీసము ప్రసంగోచితము –

**ప॥ శ్రీసఖజలధి సుస్థిరకృపాసలిలంబు**
**గ్రోలి శతారాతికాలఘనము**
**నాథమునీంద్రుఁడన్ నగముపై వర్షింప**
**నది రామపుండరీకాక్షు లనెడి**
**ఝరముల యామునాచార్యమహానదిఁ**
**బూరించి పొరలి యిబ్బువి యతీంద్ర**
**పద్మాకరేంద్రంబు పరిపూర్ణ మొనరింప**
**దేశికభ్రమరముల్ దిశలయందుఁ**

**బ్రాణిసస్యంబు లన్నియుఁ బ్రభ వహింప**
**జాలఁ బ్రవహించుచున్నవి సరసులార!**
**నమ్మయాళ్వారి నెమ్మది నమ్ముఁ డనుచు**
**వాదిభీకరగురుఁడనె మోద మలర!**



కువలయత్తేమణ్డివన్దేత్తతు = భూలోకమునెదిరించినది; అనుదళమున – ఆసేతుశీతాచలము వేంకటాచల యాదవాచల శారదా పీఠాధి దివ్యక్షేత్రము లందు తమ నెదుర్కొను ప్రతిపక్షుల శిక్షించి తత్పక్షముల ఖండించి వారిని ప్రాణావశిష్టులను చేసినది ఈ దివ్యగజము అను భావము నిక్షిప్తము.

**పా॥ వాళ్వత్తదుతొల్లైవాదియర్కు, ఎన్జుమ్ మఱైయవర్దమ్**
**తాళ్వత్తదు తవమ్ తారణి పెత్తదు, తత్తువనూల్**
**కూళ్త్తదు కుత్తమెల్లామ్ పదిత్త గుణత్తినర్క**
**న్నాళ్త్తదు, నమ్మిరామానుశన్ తన్దఞానత్తిలే 65**

**టీక:** నమ్ = మన, ఇరామానుశన్ = రామానుజులు, తన్ద = ఇచ్చిన, జ్ఞానత్తిలే = జ్ఞానముచేత, తొల్లై = అనాదిగా, వాదియర్క్కు = వాదము చేయు కుదృష్టులకు, వాళ్వు = సుఖజీవనము, అత్తదు = రూపు మాసినది, మఱైయవర్తమ్ = వైదికుల, తాళ్వు = కొరత, ఎన్జుమ్ = పూర్తిగా, అత్తదు = నశించినది. తారణి = ధారుణి (భూమి), తవమ్ = భాగ్యము, పెత్తదు = పొందినది, తత్తునమ్ + నూల్ = తత్త్వబోధక శాస్త్రముల, కూళ్ = సంశయము, ఎల్లామ్ = అంతయు, అత్తదు = నశించినది, కుత్తమ్ = దోషము (లు), ఎల్లామ్ = అన్నియును, పతిత్త = నిండియున్న, కుణత్తినర్క్కు = స్వభావము గలవారికి, అన్నాళ్ = ఆ దోషము, అత్తదు = నశించినది.

**వ్యా:** రామానుజులు కృపచేసిన జ్ఞానసంపదచే ఈ భూమి సర్వసమృద్ధమైన దనుచున్నారు –

మన స్వామి యతిరాజు లనుగ్రహించిన జ్ఞానవిశేషముచే కుదృష్టుల దుర్వాదములు నశించినవి. అందుచే వైదికాగ్రేసరుల బాధలు తీరినవి. జిజ్ఞాసువులకు తత్త్వశాస్త్రార్థములందు శంకలు తీరి నిశ్చితజ్ఞానము కలిగినది. పాపాత్ము లందరును నిర్దోషులైనారు.

పా॥ ఞానమ్ కనిన్దనలజ్గొణ్డు, నాడొరుమ్ నైబవర్కు
వానజ్గొదుప్పదు మాదవన్, వల్వినైయేన్ మనత్తిల్
ఈనజ్గడిన్ద విరామానుశన్తన్నై యెయ్దినర్క
త్తానజ్గొదుప్పదు, తన్తగ వెన్నుమ్ శరణ్ కొదుత్తే **66**

**టీక:** జ్ఞానమ్ = జ్ఞానముచే, కనిన్ద = పరిపక్వమైన, నలమ్ = భక్తి (ప్రేమ) గా మారి (దానితో), నైపవర్క్కు = కరగుచుండువారికి (మాత్రమే), మాతవన్ = మాధవుడు, వానమ్ = ముక్తి, కొడుప్పతు = ఇచ్చుట (అగును), వల్ = గొప్ప, వినై = పాపముగల, ఏన్ = నా, మనత్తిల్ = మనస్సునందలి, ఈనమ్ = దోషమును, కడిన్ద = పోగొట్టిన, ఇరామానుశన్ = రామానుజులు, తన్నై = తమను, ఎయ్తినర్క్కు = ఆశ్రయించిన వారికి, తన్ = తమయొక్క, తకవు = కృప, ఎన్నుమ్ = అను, శరణ్ = సాధనము (ఉపాయము), కొడుత్తు = ఇచ్చి, అత్తానమ్ = ఆ మోక్షస్థానము (పరమపదము), కొడుప్పతు = ఇచ్చుట (అగును).

**వ్యా:** తమ నాశ్రయించిన వారికి రామానుజులు పరమపదము నిత్తు రనుచున్నారు.

పరభక్తి పరజ్ఞాన పరమభక్తులు పరిపక్వమైనపుడే భగవంతుడు జీవులకు మోక్షమిచ్చును. మరి రామానుజులట్లు గాదు. కృపామాత్రప్రసన్నాచార్యవర్యు లైనందున తన్నాశ్రయించిన వారెట్టి కష్టములును పడనక్కర లేకుండగనే వారు మోక్షమిత్తురు. "వెల అధికము. అరువు గాని తగ్గింపుగాని కుదరదు" అను అంగడి వానిని బోలినవాడు భగవంతుడు. అందరికిని వలయు వస్తువులుచితముగా ఇచ్చు ధర్మశాలాధికారి వంటివారు రామానుజులు. వెల సులభము ఫలమధిక మందురు.



పా॥ శరణ మడైన్ద తరుమనుక్కా, ప్పణ్డు నూత్తువరై
మరణ మడైవిత్తమాయవన్తన్నై, వణజ్గవైత్త
కరణమివై యుమక్కన్ఱెన్ఱిరామానుశ నుయిర్గట్కు
అరణజ్గమైత్తిలనేల్, అరణార్ మత్తివ్వారుయిర్కే **67**

**టీక:** శరణమ్ = చరణములు, అడైన్ద = ఆశ్రయించిన , తరుమనుక్కు = ఆ ధర్మ (నందనుని) కొరకై, పణ్డు = మునుపు, నూత్తువరై = (దుర్యోధనాదులు) నూర్గురను, మరణమ్ = మరణము, అడైవిత్త = పొందించిన, మాయవన్ = ఆశ్చర్యగుణాన్వితుడు (శ్రియఃపతి) తన్నై = తనను, వణజ్గ = ఆశ్రయించుటకు, వైత్త = ఉంచిన (నియమించిన), కరణమ్ = ఇంద్రియములు, ఇవై = ఇవి, ఉమక్కు = మీ కొరకు, అన్ఱు = (శేషములు) కావు, ఎన్ఱు = అని, అజ్గు = అపుడు, ఇరామానుశన్ = రామానుజులు, ఉయిర్కట్కు = జీవులకు, అరణ్ = రక్షను, అమైత్తిలన్ + ఏల్ = కల్గించి యుండక పోయినచో, ఇ = ఈ, ఆర్ = శ్రేష్ఠమైన, ఉయిర్క్కు = అత్మ (ల) కు, అరణ్ = రక్షకులు, మత్తు = ఇతరులు, ఆర్ = ఎవరు? (కలరు).

**వ్యా:** రామానుజులు తప్ప ఈ జీవులకు వేరెవరును రక్షకులు లేరను చున్నారు –

తన్నాశ్రయించిన ధర్మజునికై దుర్యోధనాదుల నందరిని మట్టుపెట్టిన ఆశ్రితవాత్సల్యైక జలధి గదా సర్వేశ్వరుడు. ఆతడు కరచరణాదులు మన కిచ్చినది తన్నాశ్రయించి ఉజ్జీవించుటకే గాని కేవలకుక్షింభరిత్వము నుద్దేశించి కాదు అను విషయము యతిరాజులవారు మనకుపదేశించి ఉండక పోయినచో ఈ యాత్మలకు రక్షణ యెట్లు కలిగియుండెడిది?

వణజ్గవైత్తకరణమ్ = ఆశ్రయించుట కేర్పడిన అవయవములు అను సందర్భమున –

**సీ॥ చిత్తంబు మధురిపు శ్రీపాదములయంద,**
**పలుకులు హరిగుణపఠనమంద**
**కరములు విష్ణుమందిరమార్జనములంద,**
**చెవులు మాధవకథా శ్రవణ మంద**
**చూపులు గోవిందరూపవీక్షణమంద,**
**శిరము కేశవ నమస్కృతులయంద**
**పదము లీశ్వరగేహ పరిసర్పణమునంద,**
**కామంబు చక్రికైంకర్యమంద**

సంగ మచ్యుతజన తనుసంగమంద,
ఘ్రాణ మసురారి భక్తాంఘ్రికమలమంద
రసన తులసీదళములంద రతులు పుణ్య
సంగతియంద యా రాజచంద్రమునకు.

– అను పోతనామాత్యుని పద్యముదాహరణీయము.

**పా॥ ఆరెనక్కిన్డు నిగర్ శొల్లిల్, మాయ నన్దైవర్ తెయ్వ**
**త్తేరిని ఱ్ఱప్పియకీదైయిన్ శెమ్మై, ప్పొరుళ్ తెరియ**
**ప్పారిని ఱ్ఱొన్న విరామానుశనైప్పణియుమ్ నల్లోర్**
**శీరినిఱ్ఱెన్డుపణిన్దదు, ఎన్నావియుమ్ శిన్దైయుమే** **68**

**టీక:** మాయున్ = ఆశ్చర్యచేష్టాన్వితుడు (కృష్ణుడు), అన్డు = అపుడు (కురుక్షేత్రమున), ఐవర్ = ఐదుగురు (పాండవుల) యొక్క తెయ్వమ్ + తేరినిల్ = దివ్యరథమున, శెప్పియ = చెప్పి (ఉపదేశించి) న, కీతైయిన్ = భగవద్గీతలోని, శెమ్మై = స్వరసమైన, పొరుళ్ = అర్థమును, తెరియ = (సుకరముగా) తెలియునట్లు, పారినిల్ = భూమిపై, శొన్న = పల్కిన, ఇరామానుశనై = రామానుజులను, వణియుమ్ = ఆశ్రయించు, నల్లోర్ = సత్పురుషులయొక్క, శీరినిల్ = సద్గుణ



సంపదలో, శెన్డు = చేరి (ప్రవేశించి), ఎన్ = నా, ఆవియుమ్ = ఆత్మయును, శిన్దైయుమ్ = మనస్సును, పణిన్దతు = ప్రవీణమైనది, శొల్లిమ్ = పల్కినచో, ఎనక్కు = నాకు, ఇన్డు = ఇపుడు, నికర్ = సమానులు, ఆర్ = ఎవరు?

**వ్యా:** గీతాభాష్య మనుగ్రహించిన భాష్యకారులందే నా మనస్సు ప్రవణమైన దనుచున్నారు –

మహాభీకర కురుక్షేత్ర సంగ్రామమున పార్థసారథి పార్థున కనుగ్రహించిన భగవద్గీతావిశేషములను భాష్యముఖముగ వివరించిన వారు గదా భగద్రామానుజులు. అట్టి ఆ లోకోపకారులగు రామానుజులవారి సద్గుణ పుంజమందే నా మనస్సు సంలగ్నమైనది. ఇక నాకిప్పుడు సమానులెవరు?

శెప్పియకీతైయిన్శెమ్మై = ఆనతిచ్చిన భగవద్గీత ఘనత –

**శ్లో॥ కార్పణ్యదోషోపహతస్వభావః**
**పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః**
**యచ్ఛ్రేయః స్యాత్ నిశ్చితం బ్రూహి తన్మే**
**శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్.**

"ఈ కురుక్షేత్రమున ఈ ధర్మసంకట సమయమున దిఙ్మూఢుడనై వినీతుడనై ప్రార్థించుచున్నాను. నిన్ను శరణు వేడవచ్చిన నాకిపుడేది శ్రేయస్కరమో కచ్చితముగ ఆనతిమ్ము" – అని పార్థుడు తన సారథితో పల్కినట్టిది గదా భగవద్గీతా ఘనత!

**పా॥ శిన్దైయినోడు కరణఙ్గళ్ యావుమ్శిదైన్డు, మున్నా**
**ళన్దముత్తాళ్న్దదు కణ్డు, అవైయెన్దక్కన్దరుళాల్**
**తన్ద వరఙ్గనుమ్ తన్శరణ్ తన్దిలన్ తానదుతన్డు,**
**ఎన్దై యిరామానుశన్ వన్దెదుత్తనని న్దైన్నైయే** **69**

**టీక:** మున్ + నాళ్ = (సృష్టికి) పూర్వమున, శిన్దైయిన్ + ఓడు = మనస్సుతో గాసిచెంది, అన్దమ్ = అంతము, ఉత్తు = అంది, ఆళ్న్దతు = అచేతనమగుట, కణ్డు = కని, అవై = వానిని (ఆ యింద్రియములను), ఎనక్కు = నాకు, అరఙ్గనుమ్ = రంగ (నాథు) డును, తనొ = తన, శరణ్ = చరణములు, తన్దిలన్ = ఈయలేదు, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్దై = నాకు తండ్రియై, నన్దు = వచ్చి, తాన్ = తాను, అతు = అది (ఆపాదములు), తన్దు = ఇచ్చి, ఎన్నై = నన్ను, ఇన్డు = ఇపుడు, ఎడుత్తనన్ = (ఎత్తిరి) ఉద్ధరించిరి.

**వ్యా:** రంగనాథుడు గూడ తన పాదములు నాకీయలేదు. రామానుజులిచ్చి రనుచున్నారు –

ప్రళయకాలమునకు ముందు మనస్సుతో గూడ దశేంద్రియములును నశించి యుండెను. అపుడు పరమదయాళువైన సర్వేశ్వరుడు ఆ యింద్రియాదులను సృష్టిసమయమున నాకనుగ్రహించెను. కాని తన శ్రీచరణములను మాత్రము శరణముగా చూపలేదు. రామానుజులవతరించి హితైషియైన తండ్రివలె నన్ను కాచి సర్వేశ్వరుని మోక్షదాయక శ్రీపాదములు నాకు చూపి నన్ననుగ్రహించిరి.

**పా॥ ఎన్నైయుమ్‌పార్తెన్నియల్బైయుమ్ పార్తు, ఎణ్ణిల్‌పల్ గుణత్త**
**వున్నైయుమ్‌పార్కిలరుళ్ శెయ్‌వదేనలమ్, అన్ఱియెన్పాల్**
**పిన్నైయుమ్‌పార్కిల్ నలముళదేయున్ పెరుఙ్గరుణై**
**తన్నైయెన్‌పార్పర్, ఇరామానుశా వున్నైచ్చార్న్దవరే 70**

**టీక:** ఇరామానుశా = రామానుజా, ఎన్నైయుమ్ = నన్ను, పార్త్తు = చూచి, ఎన్ = నా, ఇయల్బైయుమ్ = (దుష్ట) స్వభావమును, పార్త్తు = చూచి, ఎణ్ = ఎన్నిక (లెక్క), ఇల్ = లేని, పల్ = చాల, కుణత్త



= గుణములు గల, ఉన్నైయుమ్ = మిమ్మును, పార్క్కిల్ = చూచినచో, ఎన్పాల్ = నాపాలిట, నలమ్ = మంచి, ఉళతే = కలదా, అరుళ్ శెయ్‌వతే = (మీరు నాయందు నిర్హేతుకముగ) కృపచేయుటయే, నలమ్ = మంచి, అన్ఱి = ఇట్లుగాక, పిన్నైయుమ్‌పార్కిల్ = మరియును విమర్శించినయెడల, ఉన్నై = మిమ్ము, (మీకృపకు నాగుణమపేక్షితమైన యెడల), శార్న్దవర్ = చేరినవారు, ఉన్ = నీ, పెరుమ్ = పెద్ద (మితిలేని), కరుణైతన్నై = కరుణను, ఎన్ = ఎట్లుగా, పార్ప్పర్ = చూచెదరు!

**వ్యా:** గుణహీనుడనగు నన్ను గుణవంతులగు మీరు పరిగ్రహించుటయే మేలనుచున్నారు –

ఆశ్రితదోషములనే భోగ్యముగా అంగీకరించు శబ్దాదివిషయ దర్వ్యసనాసక్తుడగు నన్ను క్షమించి మీ వానినిగా స్వీకరించుటయే మేలు. అట్లు గాక సుగుణాకరులనే స్వీకరింతుమని మీరు నిర్ణయించుకొన్నచో నన్ను స్వీకరించు ప్రశ్నయే లేదు గదా! అపుడు మిమ్మాశ్రయించువారు స్వామి సౌశీల్యసౌలభ్యము లీపాటివేనా అని నోరు చప్పరింతురు.

**పా॥ శార్న్దదెన్‌శిన్దైయున్ తాళిణైక్కీళ్, అన్బుదాన్ మిగవుమ్**
**కూర్న్దదత్తామరైత్తాళ్‌గళుక్కు, ఉణ్ణన్‌కుణఙ్గళుక్కే**
**తీర్న్దదెన్‌శెయ్గై మున్‌శెయ్‌వినై నీశెయ్‌వినైయదనాల్**
**పేర్న్దదు, వణ్మై యిరామానుశా వెమ్‌పెరున్దగైయే 71**

**టీక:** వణ్మై = ఔదార్యమును, పెరుమ్‌తకై = గొప్పతనమును (గల), ఎమ్ = మా యొక్క, ఇరామానుశ = ఓ రామానుజా, ఎన్ = నా, శిన్దై = మనస్సు, ఉన్ = మీ, ఇణై = చేరియున్న, తాళ్‌కీళ్ = పాదముల క్రింద, శార్న్దతు = లగ్నమైనది, అత్తామరైత్తాళ్‌కళుక్కు = ఆ పద్మముల

వంటి పాదములందే, అన్బుతాన్ = (నా) భక్తి, మికవుమ్ = మిక్కుటముగా, కూర్న్దతు = అతిశయించినది, ఎన్ = నా, శెయ్ = చేసిన, వినై = పనులు, ఉన్దన్ = మీ, కుణఙ్గళుక్కే = సద్గుణములకే, తీర్న్దతు = అర్పితము, మున్ = మున్ను, శెయ్ = (నేను) చేసిన, వినై = (పాప) కర్మములు, నీశెయ్ = మీరు చేసిన, వినైఅతనాల్ = (కటాక్షవీక్షా) కార్యముచే, పేర్న్దతు = పెరిగి (తొలగి) పోయినది.

**వ్యా:** త్వత్పాదభక్తిభంజకమగు నా పాపకర్మ పరంపర తొలగిపోయిన దనుచున్నారు –

రామానుజా! నా జ్ఞానభక్తులు రెండును మీ చరణద్వయము నాశ్రయించినవి. నా కరణములు త్వద్గుణబద్ధములై త్వదీయ కైంకర్యైక ప్రవణములైనవి. త్వత్కటాక్షపాతమాత్రముననే నా పాపపటలి పటాపంచలైనది. ఇది యంతయు త్వత్కృపాఫలమే కాని వేరు కాదు గదా.

ఎన్శెయ్వినై = నే చేసిన పాపములు.

జీవాత్మచేయు పాపముల స్వరూప స్వభావములను భగవద్రామానుజుల వారే తమ శరణాగతి గద్యమున ఇట్లు వాకొన్నారు –

**“మనోవాక్కాయై రనాదికాలప్రవృత్తా నంతాకృత్యకరణ**
**కృత్యాకరణ భగవదపచార భాగవతాపచారాసహ్యాపచారరూప**
**నానావిధా నన్తాపచారాన్ ఆరబ్ధకార్యాననారబ్ధకార్యాన్ కృతాన్**
**క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ సర్వానశేషతః క్షమస్వ”**

“త్రికరణములతో అనాదికాలముగా నేను త్రికాలములందును చేయుచున్న భగవదపచార భాగవతాపచారరూప సంచితాగామి ప్రారబ్ధ పాపము లన్నియు నో సర్వేశ్వరా! నిశ్శేష మగునట్లు నన్ను నీవు క్షమింపక తీరదు సుమా!”



**పా॥ కైత్తనన్ తీయశమయ క్కలగరై, క్కాశినిక్కే**
**యుయ్త్తనన్ తూయమఱై నెఱిదన్నై, యెన్ఱున్ని యుళ్ళమ్**
**నెయ్త్తవన్బోడిరున్దేత్తుమ్ నిఱైపుగళోరుడనే**
**వైత్తన నెన్నై, యిరామానుశన్ మిక్క వణ్మై శెయ్దే 72**

**టీక:** ఇరామానుశన్ = రామానుజులు, మిక్క = గొప్ప, వణ్మై = ఔదార్యము, శెయ్తు = చేసి (నెరపి), తీయ = హేయమైన, శమయమ్ = మతములను (అవలంబించి), కలకరై = కలహించుచున్న వారిని, కైత్తనన్ = నిరసించిరి, తూయ = విశుద్ధమైన, మఱనెఱితన్నై = వేదమార్గమును, కాళవిక్కే = భూమియందు, ఉయ్త్తనన్ = నడిపించిరి, ఎన్ఱు = అని, ఉన్ని = అనుసంధించి, ఉళ్ళమ్ = హృదయము, నెయ్త్తు = కరగి, అ = ఆ, అన్బోడు = ప్రేమతో, ఇరున్దు = (కూడి) ఉండి, ఏత్తుమ్ = స్తుతించుచున్నట్టి, నిఱై = అఖండమైన, పుకశోర్ + ఉడనే = గుణవంతుల పంక్తిలో, ఎన్నై = నన్ను, పైత్తనన్ = ఉంచిరి.

**వ్యా:** రామానుజులు దుర్మతనిరాసముచే వేదమార్గ ప్రతిష్ఠాపన చేసి రనుచున్నారు –

లోకసంగ్రహకాంక్షతో జైనబౌద్ధాదిదుర్మతముల నవలంబించి కలహించుచున్న వారిని రామానుజులు నిరసించిరి.

“శ్లాఘ్యమైన వేదమార్గము నీ పుడమిపై నిలిపి శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులై వాసి గాంచిరి” అని తమను స్తుతించుచున్న మహాభాగవతోత్తముల పరంపరలో రామానుజులు నన్నుగూడ చేర్చిరి ఏమాశ్చర్యము!

**పా॥ వణ్మైయినాలుమ్ తన్మాదగవాలుమ్, మతి పురై యుమ్**
**తణ్మైయినాలు మిత్తారణియోర్ గట్కు, త్తాన్శరణాయ్**
**ఉణ్మై నన్ఞానమురైత్తవిరామానుశనై యున్నుమ్**
**తిణ్మై యల్లా లెనక్కిల్లై, మత్తోర్నిలై తేర్న్దిడిలే 73**

**టీక:** తన్ = తమ, వణ్మైయినాలుమ్ = ఔదార్యము చేతను, మా = (మహా) గొప్ప, తకవాలుమ్ = కృపచేతను, మతి = చంద్రుని, పురైయుమ్ = పోలిన, తణ్మైయినాలుమ్ = శైత్యముచేతను, ఇత్తారణియోర్కట్కు = ఈ ధారుణి యందలి వారికి, తాన్ = తామే, శరణామ్ = శరణమై, ఉణ్మై = యథార్థమై, నల్ = విలక్షణమైన, ఞానమ్ = జ్ఞానము, ఉరైత్త = ఉపదేశించిన, ఇరామానుశనై = రామానుజులను, ఉన్నుమ్ = చింతించు, తిణ్ణై = బలము (అధ్యవసాయము) తప్ప, తేర్న్దిడిల్ = విచారించినచో, ఎనక్కు = నాకు, మత్తోర్ = వేరొక, నిలై = స్థితి (రక్షణ), ఇల్లై = (లేనే) లేదు.

**వ్యా:** రామానుజులను చింతించు అధ్యవసాయము తప్ప నాకు వేరు బలమేదియు లేదనుచున్నారు –

తమ ఔదార్యానుగ్రహముచేతను, పూర్ణచంద్రుని బోలిన శీతల గుణము చేతను చేతనులకు తామే రక్షకులైనారు గదా రామానుజులు! విలక్షణ పారమార్థిక జ్ఞానము నుపదేశించిన ఆ రామానుజుల ననుసంధించుట అను అధ్యవసాయము తప్ప నాకు ఏ బలమును నాస్తి.

**పా॥ తేరార్ మఱైయిన్ తిఱ మెన్ఱు, మాయవన్ తీయవరై**
**క్కూరాళికొణ్డు కుఱైప్పదు, కొణ్డల నైయవణ్మై**
**యేరార్ గుణత్తెమ్మిరామానుశ నవ్వొళిల్మఱైయిల్**
**శేరాదవరై చ్చిదైప్పదు, అప్పోదొరుశిన్దై శెయ్దే 74**

**టీక:** మఱైయిన్ = వేదముల యొక్క, తిఱమ్ = ప్రకారమును, తేరార్ = నిరూపించరు, ఎన్ఱు = అని, మాయవన్ = ఆశ్చర్యభూతుడు (సర్వేశ్వరుడు), తీయవరై = దుష్టులను, కుఱైప్పతు = ఛేదించుట, కూర్ = తీక్షణమైన, ఆళి = చక్రము, కొణ్డు = (చే) కొని, కొణ్డల్ + అనైయ = మేఘమువంటి, వణ్మై = ఔదార్యము కలవారును, ఏర్ = సౌందర్యముచే, ఆర్ = నిండిన (శ్రేష్ఠమైన), కుణత్తు = గుణములు గల, ఎమ్ = మన, మఱైయిల్ = వేదములందు, శేరాతవరై = చేరనివారిని, శితైప్పతు = నశింపజేయుట, అప్పోతు = ఆ కాలమున, ఒరు = ఒక (విలక్షణమైన), శిన్దై = ఆలోచన (యుక్తి), శెయ్తు = చేసి.

**వ్యా:** భగవంతునికంటె భగవద్రామానుజులే విలక్షణ ప్రభావశాలి అనుచున్నారు.

వేదాభిప్రాయము సరిగా నిరూపింపని కుదృష్టులను సర్వేశ్వరుడు నిర్దాక్షిణ్యముగా తన చక్రధార కెర చేయును. రామానుజు లట్లు కాదు. వారు సమస్త కల్యాణగుణాకరులును, నిర్హేతుకజాయమాన కరుణావరుణాలయులును అయినందున వేదముల కపార్థము కల్పించిన వారిని, వేదముల నంగీకరించని వారిని గూడ తమ యుక్తిప్రయుక్తులచే స్వాధీనపరచుకొని వారికి మోక్షార్హత చేకూర్తురు.

**పా॥ శెయ్త్తలై చ్చఙ్గమ్ ముత్తమీనుమ్, తిరువరఙ్గర్**
**కైత్తలత్తాళియుమ్ శఙ్గము మేన్ది, నఙ్గణ్ ముగప్పే**
**మొయ్త్తలై త్తున్నై విడే నెన్టిరుక్కిలుమ్ నిన్పుగళే**
**మొయ్త్తలైక్కుమ్ వన్దు, ఇరామానుశా వెన్నై ముత్తునిన్దే 75**

**టీక:** శెయ్త్తలై = పొలములందు, శఙ్గమ్ = శంఖములను, శెళు = చక్కని, ముత్తమ్ = ముత్తియములను, ఈనుమ్ = ప్రసవించు, తిరువరఙ్గర్ = శ్రీరంగనాథుని, కైత్తలత్తు = కరతలములందలి, ఆళియుమ్ = చక్రమును, శఙ్గముమ్ = శంఖమును, ఏన్ది = ఊని, నమ్ = మా, కణ్ముకప్పే = కనులముందే, మొయ్త్తు = గోచరుడై, అనైత్తు =

(సౌందర్యాదులతో) వ్యాకులపరచి, ఉన్నై = నిన్ను, విడేన్ = విడువను, ఎన్ఱు = అని, ఇరుక్కిలుమ్ = ఉన్నను, ఉన్ = మీ, పుకళే = దివ్యగుణములే, వన్దు = వచ్చి, ఇరామానుశా = ఓ రామానుజా, ఎన్నై = నన్ను, ముత్తుమ్ = మొత్తము (అంతటను), నిన్ఱు = (చుట్టుకొని) నిలచి, మొయ్త్తు = (తమ) వైలక్షణ్యము చూపి, అవైక్కుమ్ = ఆకర్షించును.

**వ్యా:** రామానుజుల కల్యాణగుణములే నన్ను చుట్టుముట్టి ఆకర్షించుచున్న వనుచున్నారు –

శ్రేష్ఠశంఖములకు, మంచి ముత్యములకు నిలయములగు పొలములచే చుట్టబడియున్న శ్రీరంగమునకు నాథుడైన పరిమళరంగపతి కరములతో శంఖచక్రములు దాల్చి నా కండ్ల యెదుట నిలచి నన్ను తన సౌందర్యాదులచే వ్యాకులపరచినను రామానుజుల సుగుణసంపద నా మనస్సును బలాత్కరించి వశపరచుకొని తనవైపు ఆకర్షించుకొనుచున్నది.

మొయ్త్తవైక్కుమ్ = వైలక్షణ్యముచూపి ఆకర్షించును అను పట్టున ఇది ఉదాహరణీయము –

**పా॥ "సులభం స్వగురుం త్యక్త్వా దుర్లభం య ఉపాసతే,**
**కరస్థముదకం త్యక్త్వా ఘనస్థం సోభివాఞ్ఛతి"**

ప్రత్యక్షముగ నడయాడుచున్నందున సులభుడగు తన గురువును వదలి దుర్లభుడగు భగవంతు నన్వేషించు మానవుడు కరస్థమగు జలము త్రావనొల్లక మేఘజలము గ్రోల వాంఛించు మూర్ఖాగ్రేసరునితో సమానుడు.

**పా॥ నిన్ఱవణ్ కీర్త్తియుమ్ నీళ్ పునలుమ్, నిఱైవేఙ్గడప్పొ**
**ఱ్కున్ఱముమ్ వైగున్దనాడుమ్ కులవియ పాఱ్కడలుమ్,**
**ఉన్ఱనక్కెత్తనై యిన్బన్దరు మున్నిణై మలర్త్తాళ్**
**ఎన్ఱనక్కు మదు, ఇరామానుశావివై యీన్దరుళే** **76**



**టీక:** నిన్ఱ = స్థిరముగ నిలచిన, వణ్ = సుందరమగు, కీర్త్తియుమ్ = యశస్సును, నీళ్ = (జలసమృద్ధితో) ప్రవహించుచున్న, పునలుమ్ = వాగులతో, నిఱై = నిండిన, వేఙ్గడమ్ = వేంకటాఖ్యమగు, పొన్ = స్పృహణీయమైన, కున్ఱముమ్ = పర్వతమును, వైగున్దమ్ + నాడుమ్ = వైకుంఠమను దివ్యదేశమును, కులవియ = స్తోత్రార్హమగు, పాఱ్కడలుమ్ = పాలకడలియును, ఉన్‌తనక్కు = మీకు, ఎత్తనై = ఎంత, ఇన్బమ్ = సుఖము, తరుమ్ = ఇచ్చునో, అతు = ఆ యానందమును, ఉన్ = మీ, ఇణై = చేరియున్న, మలర్ = పుష్పముల వంటి, తాళ్ = శ్రీపాదములు, ఎన్‌తనక్కుమ్ = నాకును (ఇచ్చును), ఇరామానుశ = ఓ రామానుజా!, ఇవై = వీనిని, ఈన్దరుళ్ = ఇచ్చి అనుగ్రహింపుమా!

**వ్యా:** సర్వోత్కృష్ట సుఖప్రదమగు మీ శ్రీపాదముల నిచ్చి అనుగ్రహింపుడని రామానుజుల నర్థించుచున్నారు –

రామానుజా! స్థిరమైన కీర్తిగల్గి జలసమృద్ధి గల వాగులతో పరివేష్టితమగు వేంకటాద్రియును, వైకుంఠమును, క్షీరాబ్ధియును గూడ కలిగింపని ప్రీతిని మీ శ్రీపాదములు కలిగించును గాన వానినే మాకనుగ్రహింపుము.

ఈన్దరుళ్ = ఇచ్చి అనుగ్రహింపుమా!

నమ్మాళ్వారులు గూడ భగవద్విషయముగాఇట్లే యానతిచ్చినారు గదా –

**పా॥ ఎమ్మా వీట్టుత్తిఱముమ్ శెప్పమ్, నిన్**
**శెమ్మాపాదపఱ్ఱుత్తలై శేర్త్తు, ఒల్లై,**
**కైమ్మాతున్బమ్ కడిన్దపిరానే,**
**అమ్మా వడియేన్ వేణ్డువ దీదే.**

గజేంద్రాళ్వారును రక్షించిన ఓ శ్రియఃపతీ! దివ్యసుందరమగు నీ శ్రీచరణకమలయుగళిని నా శిరమున నిక్షేపింపవలెనను కాంక్ష తప్ప ఉత్కృష్టమగు పరమపదమును గూడ నేను వాంఛింపను.

**పా॥ ఈన్దన నీయాద విన్నరుళ్, ఎణ్ణిల్ మఱైక్కుఱుమ్బై**
**ప్పాయ్న్దన నమ్మఱై ప్పల్ పొరుళాల్, ఇప్పడియనైత్తు**
**మేయ్న్ద నన్ కీర్తియినా లెన్వినైగళై వేర్ పఱియ**
**క్కాయ్న్దనన్, వణ్మై యిరామానుశఱ్కెన్ కరుత్తినియే 77**

**టీక:** ఈయాత = (ఎవరికిని) ఈయని, ఇన్ = భోగ్యమైన, అరుళ్ = కృపను, ఈన్దనన్ = ఇచ్చిరి, ఎణ్ = లెక్క, ఇల్ = లేని, మఱై = వేదములందలి, కుఱుమ్బై = దుశ్చేష్టితములను (కుశంకలను), అమ్మఱై = ఆ వేదములందలి, పల్పొరుళాల్ = అనేకార్థములచేత, పాయ్న్దనన్ = తన్నిరి (నిరసించిరి), ఇప్పడియనైత్తుమ్ = ఈ భూమియంతట, కీర్తియినాల్ = (తమ) కీర్తిచేత, ఏయ్న్దనన్ = వ్యాపించిరి, ఎన్ = నా, వినైకళై = కర్మములను, వేర్ = వేరు, పఱియ = నశించునట్లు, కాయ్న్దనర్ = కోపగించిరి (ఛేదించిరి), వణ్మై = ఉదారులైన, ఇరామానుశఱ్క్కు = రామానుజులకు, ఇని = ఇకమీద, కరుత్తు =అభిప్రాయము, ఎన్ = ఏది?

**వ్యా:** నాకై చేయదగినన్ని ఉపకారములు రామానుజులు చేసివేసినారనుచున్నారు –

రామానుజులు తామింతవర కెవ్వరియెడను చూపని దయ నామీద ప్రసరింపచేసినారు. కుదృష్టులు వేదములకు చేసిన అపార్థములను తమ శ్రీభాష్యాది గ్రంథములచే నిరసించినారు. ఈ భూమినంతయును తమ కీర్తిచే నింపినారు. నాదుష్కర్మములను వ్రేళ్లతో పెల్లగించివేసినారు. ఇట్టి అత్యుదారులైన యీ రామానుజులవారు నాకై యింకను ఏమి చేయనున్నారో గదా!



**పా॥ కరుత్తిల్పుగున్దుళ్ళిల్కళ్ళజ్గళత్తి, క్కరుదరియ**
**వరుత్తత్తినాళ్ మిగవఞ్జిత్తు, నీయిన్దమణ్ణగత్తే**
**తిరుత్తి త్తిరుమగళ్ కేళ్వను క్కాక్కి యపిన్ ఎన్నెఞ్జిల్**
**పొరుత్తప్పడాదు, ఎమ్మిరామానుశమత్తోర్ పొయ్ప్పొరుళే 78**

**టీక:** ఎమ్ఇరామానుశ = ఓ రామానుజా!, నీ = మీరు, కరుత్తిల్ = (నా) యెదలో, పుకున్దు = ప్రవేశించి, ఉళ్ + ఇల్ = మదిలోని, కళ్ళమ్ = (ఆత్మాపహార) చౌర్యమును, కళత్తి = పోగొట్టి, కరుతు = (ఇతరులు) తలచుటకు, అరియ = అసాధ్యమైన, వరుత్తత్తినాల్ = శ్రమచేత, మిక = మిక్కిలి, వఞ్జిత్తు = వంచించి, తిరుత్తి = (నన్ను) తీర్చి (దిద్ది), ఇన్ద = ఈ, మణ్ + అకత్తే = భూలోకమందే, తిరుమకళ్కేళ్వనుక్కు = లక్ష్మీపతికి, ఆక్కియపిన్ = (దాసునిగ) చేసిన తర్వాత, ఎన్ = నా, నెఞ్జిల్ = మదిలో, మత్తు = మరి, ఓర్ = ఒక, పొయ్ = అసత్య (దుష్టమైన), పొరుళ్ = విషయము, పొరుత్తప్పడాదు = నిలువజాలదు.

**వ్యా:** రామానుజులు నన్ననన్యార్హదాసునిగా చేసిరనుచున్నారు –

రామానుజా! ఉపదేశాదులచే వీని మనస్సు మార్చలేము అని తలచి నాకు తెలియకుండ నాలో చేరి మీరు నా అహంకార మమకారాదులను సమూలముగ ఛేదించి శ్రియఃపతికి నన్ననన్యార్హదాసునిగా చేసినారు. ఇక మీద దేవతాంతర మంత్రాంతర సాధనాంతరాదులకు నా మనస్సులో స్థానము లేదు.

**పా॥ పొయ్యైచ్చురక్కుమ్ పొరుళైత్తురన్దు, ఇన్దప్పూదలత్తే**
**మెయ్యైప్పురక్కు మిరామానుశన్ నిఱ్క, వేఱునమ్మై**
**యుయ్యక్కొళ్ళవల్ల తెయ్వ మిజ్గియా దెన్ఱులర్ న్దవమే**
**ఐయప్పడానిఱ్పర్, వైత్తుళ్ళోర్ నల్లఱివిళన్దే 79**

**టీక:** పొయ్యై = అసత్య (విషయ) ము, శురక్కుమ్ = ప్రతిపాదించునట్టి, పొరుళై = (దుర్మతస్థుల) అర్థములు, తురన్దు = ఖండించి, మెయ్యై = సత్యము (పరమార్థము) ను, పురక్కుమ్ = రక్షించు, ఇరామానుశన్ = రామానుజులు, నిఱ్క = (వేంచేసి) ఉండగా, వైయమ్ + ఉళ్ళోర్ = (ఈ) భువిని ఉన్నవారు, నమ్మై = మనలను, ఉయ్యక్కొళ్ళవల్ల = ఉజ్జీవింపజేయగల, వేఱు = వేరు, తెయ్వమ్ = దేవత, యాతు = ఏది, ఎన్ఱు = అని (బాధపడి), ఉలర్న్దు = కృశించుచు, నల్అఱివు = (రామానుజుల చరణములే శరణము అను) మంచి జ్ఞానము, ఇళన్దు = నశించి, అవమే = వ్యర్థముగా, ఐయమ్ + పడానిఱ్పర్ = సందేహపడుచున్నారు (అయ్యో).

**వ్యా:** ఆస్తికులుగూడ దేవతాంతరాన్వేషణమున జీవితము వ్యర్థపరచుచున్నారనుచున్నారు –

ఆర్హతులు మొదలగు బాహ్యులను మాయావాదులు మొదలగు కుదృష్టులను జయించి చిదచిదీశ్వరుల స్వరూప స్వభావముల నుపదేశించి చేతనరక్షణకై కంకణము కట్టుకొన్న రామానుజుల నాశ్రయింపక "మనమే దేవత నాశ్రయింపవలెను" అను చింతతోనే చివరకు రాలిపోవుచున్నారు. ఆయ్యో, రామానుజుల నాశ్రయింపక వీరు వ్యర్థముగ చెడిపోవుచున్నారు గదా!

**పా॥ నల్లార్ పరవు మిరామానుశన్, తిరునామమ్ నమ్బ**
**వల్లార్ తిఱత్తై మఱవాదవర్గళ్ యవర్, అవర్కే**
**యెల్లా విడత్తిలు మెన్ఱు మెప్పోదిలు మెత్తొళుమ్బుమ్**
**శొల్లాల్ మనత్తాల్, కరుమత్తినాల్ శెయ్వన్ శోర్విన్ఱియే 80**

**టీక:** నల్లార్ = మంచివారు, పరవుమ్ = స్తుతించు, ఇరామానుశన్ = రామానుజుల, తిరునామమ్ = దివ్యనామములనే, నమ్బవల్లార్ = నమ్మువారి, తిఱత్తై = పద్ధతిని, మఱవాతవర్కళ్ = మరువనివారు, యవర్ = ఎవరో, అవర్క్కే = వారి విషయమందే, ఎల్లా + ఇడత్తిలుమ్ = సర్వ (ప్ర) దేశములందును, ఎన్ఱుమ్ = సర్వకాలములందును, ఎప్పోదిలుమ్ = సర్వావస్థలందును, ఎత్తొళుమ్బుమ్ = సకల కైంకర్యములను, శొల్లాల్ = వాక్కుచేతను, మనత్తాల్ = మనస్సుచేతను, కరుమత్తినాల్ = కర్మ (శరీరము) చేత, శోర్వు = తెంపు, ఇన్ఱి = లేక, శెయ్వన్ = చేసెదను.



**వ్యా:** శ్రీరామానుజుల చరణ కమలముల నాశ్రయించిన భాగవతోత్తములకే నేను కైంకర్యము చేసెద ననుచున్నారు –

సజ్జనస్తుతిపాత్రులగు రామానుజుల దివ్యనామమే మనకు ఉజ్జీవనమని నమ్మిన మహాత్ముల దివ్యచరితములు సదా ధ్యానించునట్టి తద్భృత్యభృత్యులకే సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును త్రికరణశుద్ధిగా సర్వవిధ కైంకర్యములను చేయగలను.

శొల్లాల్ మనత్తాల్ కరుమత్తినాల్ = త్రికరణశుద్ధిగా,

త్రికరణశుద్ధిగా చేయు పనులన్నియు శ్రీమన్నారాయణునకేసమర్పితము అనుభావము నిచ్చు

**శ్లో॥ "కాయేన వాచా మనసేంద్రియైర్వా**
**బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్,**
**కరోమి యద్యత్ – సకలం పరస్మై**
**నారాయణాయేతి సమర్పయామి."**

– అను శ్లోకార్థమిట అనుసంధేయము.

**పా॥ శోర్విన్ఱయున్నన్ తుణై యడిక్కీళ్, త్తొణ్డుపట్టవర్పాల్**
**శార్విన్ఱి నిన్ఱ వెనక్కు, అరఙ్గన్ శెయ్య తాళిణైగళ్**
**పేర్విన్ఱి యిన్ఱు పెఱుత్తు మిరామానుశ వినియున్**
**శీరొన్ఱియ కరుణైక్కు, ఇఱైమాఱు తెరివుఱిలే 81**

**టీక:** శోర్వు = తెంపు, ఇన్ఱి = లేకుండ, ఉన్‌తమ్ = మీ, తుణై = చేరియున్న, అడి + కీళ్ = పాదముల క్రింద, తొణ్డు = దాస్యము, పట్టవర్‌పాల్ = సహించిన వారి విషయమున, శార్వు = చేరిక, ఇన్ఱి = లేక, నిన్ఱ = ఉన్న, ఎనక్కు = నాకు, అరఙ్గన్ = శ్రీరంగనాథుని, శెయ్య = ఎఱ్ఱని, ఇణై = జతయైన, తాళ్‌గళ్ = పాదములను, పేర్వు = తెంపు, ఇన్ఱి = లేకుండ, ఇన్ఱు = ఇపుడు, పెఱుత్తుమ్ = పొందించిన, ఇరామానుశ = ఓ రామానుజా!, ఇని = ఇట్లుండ, ఉన్ = మీ, శీర్ + ఒన్ఱియ = గౌరవము గల, కరుణైక్కు = కరుణకు, తెరివు + ఉఱిల్ = విచారించినచో, మాఱు = సాటి, ఇల్లై = లేదు.

**వ్యా:** రంగనాథుని పాదపద్మములం దీ తుచ్ఛుని చేర్చిన మీ కృపకు సాటి లేదనుచున్నారు –

త్వత్పాదసేవా ప్రవణులందు భక్తిలేని నాపై కరుణించినారు. నిర్హేతుకముగ రంగనాథుని పాదపద్మములు నా హృదయ పద్మమున పీఠము పెట్టుకొని ఉండునట్లు కటాక్షించినారు. రామానుజా! మీ కృపకు సాటి లేనే లేదు గదా!

**పా॥ తెరిపుత్తఞానమ్ శెఱియప్పెఱాదు, వెన్దీవినైయాల్**
**ఉరువత్తఞానత్తుళల్‌గిన్ఱ వెన్నై, ఒరుపొళుదిల్**
**పొరువత్తకేళ్వియ నాక్కి నిన్ఱా నెన్నపుణ్ణియనో**
**తెరివుత్తకీర్త్తి, యిరామానుశ నెన్నుమ్ శీర్‌ముగిలే 82**

**టీక:** తెరివు = (సారాసార) వివేకమున, ఉత్త = ఊనియున్న, ఞానమ్ = జ్ఞానమును, శెఱియ = పొందుటకు, పెఱాతు = లభింపక, వెమ్ = మిగుల, తీ = క్రూరమైన, వినైయాల్ = కర్మముచేత, ఉరువు = రూపము, అత్త = నశించిన, ఞానత్తు = జ్ఞానము గలిగి, ఉళల్‌కిన్ఱ = ఒకదానియందును నిలుకడ లేక తిరుగుచున్న, ఎన్నై = నన్నును, ఒరు = ఒక, పొళుతిల్ = క్షణముననే, పొరువు = సాటి, అత్త = లేని, కేళ్వియన్ = (పరమార్థ) శ్రవణము గలవానినిగా, అక్కి = చేసి, నిన్ఱాన్ = ఉన్నారు, తెరివు = ప్రసిద్ధి, ఉత్త = వహించిన, కీర్తి = కీర్తిగలిగి, శీర్ = సద్గుణశాలి యగు, ముకిల్ = మొగిలు (మేఘమువలె పరమోదారులు), ఎన్నుమ్ = అని ప్రసిద్ధిగాంచిన, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్న = ఎంత, పుణ్ణియనో = పుణ్యాత్ములో (గదా)



**వ్యా:** సదసద్వివేకశూన్యుడనైన నన్ను పరతత్త్వార్థప్రవణుని చేయుటకే రామానుజు లవతరించి రనుచున్నారు –

అనాదిదుష్కర్మపరంపరచే సదసద్వివేకము నశించి సంసార సాగరము నుండి కొట్టుకొనుచుండిన నన్ను పరతత్త్వార్థ శ్రవణాదులలో అద్వితీయునిగా చేయుటకే రామానుజు లవతరించినారు. పరమోదారతకు విశ్వవిఖ్యాతి గాంచిన అట్టి రామానుజుల మహాఘనత నేమని వర్ణింతును!

తెరివుత్తఞ్ఞానమ్ = సదసద్వివేకము.

జ్ఞానశబ్దార్థమును గీతాకారుడిట్లు ప్రవచించెను –

**శ్లో॥ "అమానిత్వ మదమ్భిత్వ మహింసా క్షాన్తిరార్జవమ్,**
**ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః.**

**శ్లో॥ ఇన్ద్రియార్థేషు వైరాగ్య మనహఙ్కార ఏవ చ**
**జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్.**

**శ్లో॥ అసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు,**
**నిత్యఞ్చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు.**

**శ్లో॥ మయి చానన్యయోగేన భక్తి రవ్యభిచారిణీ,**
**వివిక్తదేశసేవిత్వ మరతిర్జనసంసది.**

**శ్లో॥ అధ్యాత్మజ్ఞాననిష్ఠత్వం తత్వజ్ఞానార్థచింతనమ్,**
**ఏతద్ జ్ఞానమితి ప్రోక్త మజ్ఞానం యదతోఽన్యథా."**

అమానిత్వము, అదంభిత్వము, అహింస, క్షమ, ఆర్జవము, గురుశుశ్రూష, శౌచము, స్థైర్యము, ఆత్మనిగ్రహము, జితేంద్రియత్వము, అనహంకారము, జన్మమృత్యుజరారోగాదులలో దుఃఖించుటను దోషముగా జూచుట, దారపుత్రాదులం దనాసక్తి, ఇష్టానిష్టవస్తువులందు సమచిత్తత, అనన్యయోగముతో భగవంతునిపై భక్తి నిలుపుట, ఏకాంతవాసము, విషయాసక్తులపై విరక్తి – ఈ గుణములన్నియు జ్ఞానసాధనమని చెప్పబడినవి. దీనికి వ్యతిరిక్త మగునవి జ్ఞాని వదలివేయదగినవి. అధ్యాత్మ జ్ఞానమే నిత్యమను భావన – తత్వజ్ఞానమున కర్థమైన పరమాత్మను సర్వత్ర దర్శించుట – ఈ రెండు మాత్రమే జ్ఞానము.

**పా॥ శీర్ కొణ్డు పేరఱ ఞ్జెయ్దు, నల్ వీడు శెఱిదు మెన్నుమ్**
**పార్కొణ్డమేన్మైయర్ కూట్టనల్లేన్, ఉన్పదయుగమామ్**
**ఏర్కొణ్డవీట్టైయెళిదిని లెయ్దువన్ ఉన్నుడై య**
**కార్కొణ్డవణ్మై, యిరామానుశా విదు కణ్డుకొళ్ళే 83**

**టీక:** శీర్ = (ఆత్మ) గుణములను, కోణ్డు = గ్రహించి, పేర్ = గొప్ప, అఱమ్ = ధర్మమును (ప్రపత్తిని), శెయ్తు = చేసి (వహించి), నల్ = విలక్షణమగు, వీడు = మోక్షమును, శెఱితుమ్ = పొందెదము, ఎన్నుమ్ = అని (అధ్యవసాయముగల), పార్కొణ్డ = భూలోక ప్రసిద్ధి నందిన, మేన్మైయర్ = ప్రభావముగల వారి, కూట్టన్ = గోష్ఠిలో చేరినవాడను, అల్లేన్ = కాను, ఉన్ = మీ, పదయుగమ్ = పదయుగ్మము, ఆమ్ = అనెడు, ఏర్ = విశిష్టతను, కొణ్డ = వహించిన, వీట్టై = మోక్షమును, ఎయ్తినిల్ = సులభముగ, ఎయ్తువన్ = పొందుదును, కార్ = మేఘమును, కొణ్డ = జయించిన, ఉన్ + ఉడైయ = మీ యొక్క వణ్మైయే = ఔదార్యమే, ఇతు = ఇట్టిది, ఇరామానుశన్ = ఓ రామానుజా!, కణ్డుకొళ్ = చూడుడు (తెలిసికొనుడు).



**వ్యా:** త్వచ్ఛ్రీచరణరేణుప్రాప్తియను మహాపురుషార్థమును మీ నిర్హేతుక జాయమానకటాక్షము చేతనే పొందగల ననుచున్నారు –

శమదమాది సమస్తాత్మగుణ సంపన్నులును, పరమప్రసన్నులును పరమపద ప్రాప్తినే మహాలక్ష్యముగ నుంచుకొన్న వారును అగు ప్రథమ పర్వనిష్ఠులలో నేను చేరను. భగవత్ప్రాప్తికంటె విలక్షణమగు శ్రీపాద రూపమోక్షప్రాప్తియను మహాపురుషార్థమే – చరమపర్వనిష్ఠయే – నా లక్ష్యము. ఇది నా అనుష్ఠానమున మీరు గమనింపగలరు. (ప్రథమ పర్వనిష్ఠ యన భగవత్ప్రావణ్యము, చరమపర్వనిష్ఠ యన భాగవత ప్రావణ్యము.)

**పా॥ కణ్డుకొణ్డే నెమ్మిరామానుశన్దన్నై, క్కాణ్డలుమే**
**తొణ్డుకొణ్డేనవన్ తొణ్డర్ పొత్తాళిల్, ఎన్తొల్లై వెన్నోయ్**
**విణ్డుకొణ్డే నవన్శీర్ వెళ్ళవారియై వాయ్మడుత్తి**
**న్ను, ణ్డుకొణ్డేన్, ఇన్నముత్తనవోతి లుల ప్పిల్లైయే 84**

**టీక:** ఎమ్ = మన (స్వామి), ఇరామానుశన్తన్నై = రామానుజులవారిని, కణ్డు కొణ్డేన్ = కనుగొంటిని (తెలిసికొంటిని), కాణ్డలుమే = తెలిసికొని నపుడే, అవర్ = వారి, తొండర్ = భక్తుల యొక్క, పొన్ + తాళిల్ = అందమైన శ్రీచరణములందు, తొణ్డు = దాస్యము, కొణ్డేన్ = వహించితిని, ఎన్ = నా, తొల్ = అనాదియై, వెమ్ = క్రూరమైన, నోయ్ = కర్మములను, విణ్డుకొణ్డేన్ = విడిపించికొంటిని, అవన్ = వారి, శీర్ = గుణసమృద్ధియను, వారియై = సాగరమును, వాయ్ = నోరు, మడుత్తు = తెరచి, ఇన్డు = ఇపుడు, ఉణ్డుకొణ్డేన్ = త్రావితివి,

ఇన్ఱుమ్ = ఇంకను, ఉత్తన = పొందినదానిని, ఓతిల్ = చెప్పినయెడల, ఉలప్పు = అంతము, ఇల్లై = లేదు.

**వ్యా:** రామానుజదాసదాసుడనైన నా దుష్కర్మముల నన్నింటిని నెట్టివేయ గల్గినా ననుచున్నారు.

రామానుజుల వారి స్వరూప స్వభావములను నేను సంపూర్ణముగా తెలిసికొన్నాను. వెంటనే తద్దాసులకు దాసుడనైనాను. దానిచే అనాదియైన నా దుష్కర్మ బంధము నవలీలగా ఛేదించుకొనగల్గినాను. వారి కల్యాణ గుణశ్రీని కొల్లగొట్టుకొన గల్గినాను. నేనెంత ధన్యాతి ధన్యుడను!

కణ్డుకొణ్డేన్ = కనుగొన్నాను. ఇట నమ్మాళ్వారులు పరమపదనాథుని తనువున పులకాంకురము లెగయగా తిలకించి బ్రహ్మానందముచే ఎట్లు పరవశులైనారో మనము గూడ కన్నులార గాంచుదము రండు –

**పా॥ కణ్డోమ్ కణ్డోమ్ కణ్డోమ్ కణ్ణుక్కినియన కణ్డోమ్,**
**తొణ్డీరెల్లీరుమ్ వారీర్ తొళుదు తొళుదు నిన్ఱార్తుమ్,**
**వణ్డార్ తణ్ణన్తుళాయాన్ మాదవన్ పూదజ్గళ్ మణ్మేల్,**
**పణ్డాన్ పాడి నిన్ఱాడి ప్పరన్దు తిరిగిన్ఱవే.**

**పా॥ ఓదియవేదత్తి నుట్పొరుళాయ్, అదనుచ్చిమిక్క**
**శోదియైనాద నెనవఱియా దుళల్ గిన్ఱ తొణ్డర్,**
**పేదైమై తీర్త విరామానుశనై త్తొళుమ్ పెరియోర్**
**పాదమల్లా లెన్ఱన్నారుయిర్కు, యాదొన్ఱుమ్ పత్తిల్లైయే 85**

**టీక:** ఓతియ = అధ్యయనము చేసిన, వేతత్తిన్ = వేదములందలి, ఉళ్ పొరుళ్ + ఆయ్ = లోపలి యర్థమై, అతన్ + ఉచ్చి = ఆ వేద శిరస్సు (ఉపనిషత్తు) లలో, మిక్క = మిక్కుటమగు, శోతియై = జ్యోతి (యగు శ్రీమన్నారాయణు) ని, నాత్ = నాథుడు (సర్వశేషి), ఎన = అని,



అరియాతు = ఎరుగక, ఉళల్గిన్ఱ = చపలు రైన, తొణ్డర్ = విషయ లోలుర, పేతైమై = అవివేకమును, తీర్త = తీర్చిన, ఇరామానుశనై = రామానుజులను, తొళుమ్ = ఆశ్రయించు, పెరియార్ = పెద్దవారి (మహాత్ముల), పాదమ్ = శ్రీచరణములు, అల్లాల్ = తప్ప, ఎన్దన్ = నా, ఆర్ = శ్రేష్ఠమైన, ఉయిర్క్కు = ఆత్మకు, యాతు = వేరు, ఒన్ఱుమ్ = ఒకటి (ఏది) యు, పత్తు = శరణము, ఇల్లై = లేదు.

**వ్యా:** రామానుజుల కనన్యార్హదాసు లైనవారి శ్రీపాదములు తప్ప నాకు వేరు గతి లేదనుచున్నారు –

సర్వవేదసారభూతుడును, ఉపనిషచ్ఛ్రుతిపాద్యుడును అగు శ్రియఃపతియే మనస్వామి అని యెరుగక సంసారార్ణవమున మునిగి తేలుచున్న పామరుల అజ్ఞానము పోగొట్టిన రామానుజుల వారి నాశ్రయించిన మహాత్ముల శ్రీచరణములే నాకు శరణము.

**పా॥ పత్తామనిశరైప్పత్తి, యప్పత్తు విడాదవరే**
**ఉత్తా రెనవుళ న్ఱోడినైయే నిని, ఒళ్ళియనూల్**
**కత్తార్ పరవు మిరామానుశనై క్కరుదు ముళ్ళమ్**
**పెత్తార్ యవర్, అవ రెమ్మై ని న్ఱాళుమ్ పెరియవరే 86**

**టీక:** పత్తా = (ఎందుకును) కొరగాని, మనిశరై = మనుజులను, పత్తి = ఆశ్రయించి, అప్పత్తు = ఆ బంధము, విడాతవరే = వీడనివారే, ఉత్తార్ = బంధువులు, ఎన = అని (తలచి), ఉళన్దు = (వారివెంట) తిరిగి, ఓడి = పరుగుపెట్టి, ఇని = ఇక, నైయేన్ = ఆయాసపడను, ఒళ్ళియ = (అర్థములు) విశదీకరించు, నూల్ = శాస్త్రములను, కత్తార్ = అభ్యసించినవారు, పరవుమ్ = మతించు, ఇరామానుశనై = రామానుజులను, కరుతుమ్ = జపించునట్టి, ఉళ్ళమ్ = ఉల్లము,పెత్తార్

= కలవారు, యవర్ = ఎవరో, అవర్ = వారు, ఎమ్మై = మమ్ములను, నిన్ఱు = (ఏకరీతిగ) ఉండి, ఆశుమ్ = కాపాడు, పెఱియవర్ = మహాత్ములు.

వ్యా: సర్వశాస్త్రవేత్తలగు పెద్దలు నుతించునట్టి రామానుజుల దాసులే నా స్వాములనుచున్నారు –

నేటివరకు నేను వ్యర్థులగు మానవులను – శరణుజొచ్చి వారి చుట్టును తిరిగి విసిగి వేసారితిని. ఇపుడు విద్వల్లోకము వినుతించునట్టి రామానుజుల వారిని సదా చింతించు భక్తులకు నేను దాసానుదాసుడ నైనాను. కాననే ఇంక దుష్పథగామినై యెంత మాత్రమును చెడిపోను.

ఇరామానుశనైక్కరుదుముళ్ళమ్ పెత్తార్ : రామానుజులను స్మరించు మనస్సుగలవారు; అనుచో ఈ శ్లోకరత్న ముదాహరణీయము.

**శ్లో॥ హే గోదాగ్రజ! హే కృపాజలనిధే! హే శ్రీనిధే! శ్రీగురో!**
**హే యోగీశ్వర! హే కురఙ్గనగరీపూర్ణాశ్రితాఙ్ఘ్రిద్వయ!**
**హే రామానుజ! హే జగత్త్రయగురో! హే పుణ్డరీకాక్ష! మాం**
**హే రామప్రియతాత! పాలయ పరం జానామి న త్వాం వినా.**

ఓ గోదాగ్రజా! ఓ కరుణాసాగరా! ఓ శ్రీనిధీ! శ్రీ గురూత్తమా! ఓ యోగీశ్వరా! తిరుక్కురుంగుడి నగరినున్న విష్ణుదేవు నాశ్రయించిన చరణ కమలములు గలవాడా, ఓ రామానుజా, నన్ను కరుణ జూడుమా, నాకు గతి వేరు నహి.

**పా॥ పెరియవర్ పేశిలుమ్ పేదైయర్ పేశిలుమ్, తన్‌కుణఙ్గ**
**ట్కురియ శొల్లెన్ఱు ముడైయవ నెన్ఱెన్ఱు, ఉణర్విల్ మిక్కోర్**
**తెరియుమ్ వణ్ కీర్తి యిరామానుశన్ మఱై తేర్ న్దులగిల్**
**పురియు నల్‌ఞానమ్, పొరున్దాదవరై ప్పొరుమ్ కలియే 87**



టీక: పెరియవర్ = (జ్ఞానముచే) పెద్దలు, పేశిలుమ్ = పల్కినను, పేతైయర్ = (అజ్ఞానముచే) హీనులు, పేశిలుమ్ = పల్కినను, తమ్ = తమ, కుణఙ్గట్కు = గుణములకు, ఉరియ = తగిన, శొల్ = దివ్య నామములను, ఎన్ఱుమ్ = ఎల్లపుడును, ఉడైయవన్ = కలవారు, ఎన్ఱు + ఎన్ఱు = అని (పలువురు) పలికి, ఉణర్విల్ = జ్ఞానమున, మిక్కోర్ = అధికులైనవారు, తెరియుమ్ = ఆదరించు, వణ్ = దివ్యమైన, కీర్తి = కీర్తిగల, ఇరామానుశన్ = రామానుజులు, మఱై = వేదములను, తేరున్దు = విమర్శించి, ఉలకిల్ = లోకమునకు, పురియుమ్ = ఉపదేశించిన, నల్ = మంచి, ఞానమ్ = జ్ఞానమున, పొరున్దాతవరై = పొందిక లేని వారిని, కలి = కలిపురుషుడు, పొరుమ్ = బాధించును.

వ్యా: రామానుజు లుపదేశించిన అధ్యాత్మ మార్గము ననుసరింపనివారు కలిదోష పీడితులగుదు రనుచున్నారు –

జ్ఞానవృద్ధులు గానిండు, జ్ఞానహీనులు గానిండు – ఎవరెట్లు పేర్కొన్నను వారివారి శక్త్యనుసారము నుతింపదగినవారు భగవద్రామానుజులు. వారుపదేశించిన జ్ఞానమార్గము నవలంబింపని వారిని కలి అనేక రీతులుగా పీడించి తీరును. ఇది సత్యము.

**పా॥ కలిమిక్క శెన్నెల్కళనిక్కుఱైయల్, కలై ప్పెరుమాన్**
**ఒలిమిక్క పాడలై యుణ్ణు తన్నుళ్ళన్దడిన్దు, అదనాల్**
**వలి మిక్క శీయ మిరామానుశన్ మఱై వాదియరామ్**
**పులిమిక్క దెన్ఱు, ఇప్పువనత్తిల్ వన్దమైపోత్తువనే 88**

టీక: మిక్క = అధికమైన, కలి = (వ్యవసాయ) కోలాహలము కలిగి, శెమ్ + నెల్ = ఎఱ్ఱధాన్యము (పండునట్టి), కళని = పొలములు గల, కుఱైయల్ = తిరుక్కుఱైయలూరుకు నిర్వాహకులై, కలై = శాస్త్రరూప

దివ్యప్రబంధములు రచించిన, పెరుమాన్ = వైభవము గల (తిరుమంగై ఆళ్వారుల) వారియొక్క, మిక్క = గొప్ప, ఒలి = ధ్వనిగల, పాడలై = (పెరియతిరుమొళి) పాటలను, ఉణ్డు = అనుభవించి, తన్ = తమ, ఉళ్ళమ్ = హృదయము, తడిన్దు = పుష్టిచెంది, అతనాల్ = దానిచేత, మిక్క = అధికమగు, వలి = బలముగల, శీయమ్ = సింహమైన, ఇరామానుశన్ = రామానుజులు, మఱై = వేదములందు, వాదియర్ + ఆమ్ = దుర్వాదము చేయువారను, పులి = పులులు, మిక్కతు = అధికమైనవి, ఎన్ఱు = అని వానిని దండించుటకై, ఇప్పువనత్తిల్ = ఈ భువనమున, వన్దయై = వచ్చి (అవతరించి) న రీతిని, పోత్తువన్ = స్తుతించెదను.

వ్యా: తిరుమంగైయాళ్వారుల శ్రీసూక్తుల ననుసంధించు రామానుజకేసరి దుర్వాదివ్యాఘ్రములను తరుమగొట్టుచున్నదనుచున్నారు – పొలము పనులతో సదా కోలాహలముగ నున్న తిరుక్కురైయలూరు కధిపతి తిరుమంగైయాళ్వారులు. వారి అద్వితీయ దివ్యప్రబంధము పెరియ తిరుమొళిని సదా అనుసంధించి రామానుజులు పూర్ణమనోరథు లగుచుందురు. వేదముల నంగీకరించి కూడ కుతర్కములు చేయు దుర్వాదులనే బెబ్బులులను తరిమివేయుట కవతరించిన ఆ రామానుజ కేసరి వైభవమునే నే సదా నుతింతును.

పా॥ **పోత్తరుమ్శీల త్తిరామానుశనిన్పుగళ్ తెరిన్దు**
**శాత్తువనేలదుతాళ్వదు తీరిల్, ఉన్శీర్ దనక్కోర్**
**ఏత్తమెన్ఱే కొణ్డిరుక్కిలు మెన్ మన మేత్తియన్ఱి**
**యాత్తకిల్లాతు, ఇతఱ్కెన్నినై వాయెన్ఱిట్టఞ్జువనే** **89**



టీక: పోత్తు = స్తుతించుటకు, అరుమ్ = అశక్యమగు, శీలత్తు = సౌశీల్యము గల, ఇరామానుశ = ఓ రామానుజా!, నిన్ = మీ, పురళ్ = సుగుణాతి శయమును, తెరిన్దు = పరిశీలించి, శాత్తువనేల్ = పేర్కొందునేని, అదు = ఆ పల్కుట (మీకు), తాళ్వు = అవద్యమగును, అదుతీరిల్ = అట్లు స్తుతింపకుండినచో, ఉన్ = మీ, శీర్తనక్కు = దివ్యగుణములకు, ఓర్ = ఒక, ఏత్తమ్ = ఘనత (అగును), ఎన్ఱుకొన్డే = అవి తలచియే, ఇరుక్కిలమ్ = ఉన్నను, ఎన్ = నా, మనమ్ = మనస్సు, ఏత్తియన్ఱి = స్తుతింపక, ఆత్తకిల్లాతు = నిలువలేదు, ఇతర్క్కు = దీనికి, ఎన్ = ఏమి, నినైవాయ్ = అనుకొందురో, ఎన్ఱిట్టు = అని, అఞ్జువన్ = భయపడుచున్నాను.

వ్యా: మీ దివ్యగుణగణములను భూషింప పూనుకొనుట ఒక విధముగా మీకు అవద్యాపాదకమే అగును. అయినను మానలే ననుచున్నారు –

రామానుజా! మీ సుగుణములు వాచామగోచరములు. అట్టి వానిని నేను నుతించుటచే వాని కపకర్షయే కలుగును. సందేహము లేదు. అయినను ఆ పని మానలేకున్నాను. దీనికి మీరేమనుకొందురో గదా!

పా॥ **నినైయార్ పిఱవియైనీక్కుమ్పిరానై, యిన్నీళ్నిలత్తే**
**యెన్నై యాళవన్ద విరామానుశనై, యిరుఞ్కవిగళ్**
**పునైయార్ పునైయుమ్ పెరియవర్తాళ్గళి ల్పూన్దొడైయిల్**
**వనైయార్; పిఱప్పిల్ వరున్దువర్ మాన్దర్ మరుళ్ శురన్దే** **90**

టీక: పిఱవియై = (అశ్రితుల) పుట్టుకలను, నీక్కుమ్ = పోగొట్టు, పిరానై = ఉపకారకు (రామానుజు) లకు, నినైయార్ = ధ్యానింపరు, నీళ్ = విశాలమగు, ఇన్నిలత్తే = ఈ భూమియందు, ఎన్నై = నన్ను, ఆళ = పరిపాలించుటకై, వన్ద = వచ్చి (అవతరించి) న, ఇరామానుశనై =

రామానుజుల విషయముగా, ఇరుమ్ = విస్తారమైన, కవికళ్ = కవిత్వములను, పునైయార్ = కట్టరు, పునైయుమ్ = స్తుతించుచున్న, పెరియవర్ = పెద్దలయొక్క, తాళ్‌కళిల్ = శ్రీపాదములందు, పూమ్ తొడైయల్ = పుష్పమాలికను, వనైయార్ = చేయరు (సమర్పింపరు), మాన్దర్ = మానవులు, మరుళ్ = అజ్ఞానము, శురన్దు = పెరిగి, పిఱప్పిల్ = సంసారమున (బడి), వరున్దువర్ = దుఃఖింతురు.

**వ్యా:** మూర్ఖులు రామానుజదాసులను త్రికరణశుద్ధిగా సేవింపక తమ జన్మము వ్యర్థము చేసుకొనుచున్నా రనుచున్నారు –

ఆశ్రితుల సంసారదుఃఖము తొలగించు రామానుజులను మానవ జన్మమెత్తి గూడ జీవులు ధ్యానింపరు. ఇల విశాల మైనను నన్ననుగ్రహించుటకే యిట వచ్చి అవతరించినవారి విషయమున కవితలు గట్టి పాడరు. కనీసము రామానుజులను నుతించువారి నైనను పుష్పములతో నైన సంభావింపరు. అయ్యో! సారాసారవివేచనాశీలమైన తమ బుద్ధినిట్లు జీవులు దుర్వినియోగ పరచుకొనుచున్నారు గదా!

**పా॥ మరుళ్ శురన్దాగమవాదియర్ కూఱుమ్, అవప్పొరుళామ్**
**ఇరుళ్ శురన్దెయ్ త్తవులగిరుళ్ నీజ్గ, త్తన్నీణ్డియశీర్**
**అరుళ్‌శుర న్దెల్లావుయిర్ గట్కు నాదనరజ్గ నెన్నుమ్**
**పొరుళ్ శురన్దాన్, ఎమ్మిరామానుశన్ మిక్క పుణ్ణియనే 91**

**టీక:** మరుళ్ = అజ్ఞానము, శురన్దు = ఘనీభవించి, ఆకమమ్ + వాదియర్ = (శైవ) ఆగమావలంబులై వాదించువారు, కూఱుమ్ = పలుకుచున్న, అవమ్ = హీనమగు, పొరుళ్ + ఆమ్ = అర్థములు అగు, ఇరుళ్ = చీకటి, శురన్దు = పెరిగి, ఎయ్‌త = క్షీణించిన, ఉలకు = లోకమందలి, ఇరుళ్ = చీకటి, నీజ్గ = తొలగునట్లు, తన్ = తమ, ఈణ్డియ = చేరిన, శీర్ = అందముగల, అరుళ్ = కృపను, శురన్దు = వ్యాపింపజేసి, అరజ్గన్ = రంగనాథుడు, ఎల్లా = అన్ని, ఉయిర్‌కట్కుమ్ = ప్రాణులకును, నాతన్ = నాథుడు, ఎన్నుమ్ = అను, పొరుళ్ = విషయమును, శురన్దార్ = ఉపదేశించిరి, ఎమ్ = మన, ఇరామానుశన్ = రామానుజులు, మిక్క = మిక్కిలి, పుణ్ణియనే = పుణ్యాత్ములు (సుడీ.)



**వ్యా:** కుదృష్టుల అపార్థము నమ్మి చెడిపోవు లోకుల అజ్ఞానధ్వాంతమును రామానుజులు రూపుమాపి రనుచున్నారు –

అజ్ఞతచే శైవాగమ మవలంబించి దుర్వాదముచేయు పాశుపతాది మతావలంబకుల విపపరీత వ్యాఖ్యలు విని కొందరు చెడిపోవుచుండిరి. రంగనాథుడే సర్వస్వామి అను మహార్థము నుపదేశించి వారి అజ్ఞానాంధకారము దూరము చేసిన మహాధార్మికులు రామానుజులు.

**పా॥ పుణ్ణియనోన్బు పురిన్దుమిలేన్, అడి పోత్తిశెయ్యుమ్**
**మణ్ణఱు జ్గేళ్వినువన్దు మిలేన్, శెమ్మైమో ఱ్పులవర్కు**
**ఎణ్ణరు జ్గీర్తి యిరామానుశ విన్దు నీవుగున్దు ఎన్**
**కణ్ణుళ్ళుమ్ నెఞ్జుళ్ళుమ్, నిన్ఱఇక్కారణమ్ కట్టురైయే 92**

**టీక:** పుణ్ణియమ్ + నోమ్బు = పుణ్య (ప్రద) ములగు నోములు, పురిన్దుమ్ + ఇలేన్ = చేయనైతిని, అడి = (మీ) పాదములను, పోపత్తి = స్తుతించుటకు, శెయ్యుమ్ = కారణమైన, నుణ్ = సూక్ష్మమై, అరుమ్ = దుర్లభమగు, కేళ్వి = శ్రవణమును, నువన్దుమ్ + ఇలేన్ = ప్రస్తావింపనైతిని, శెమ్మై = వ్యుత్పన్నులగు, నూల్‌పులవర్క్కు = గ్రంథకర్తలకు (సైతము), ఎణ్ + అరుమ్ = (ఇంతయని) తలచుటకు (గూడ) అశక్యమగు, కీర్తి = కీర్తిగల, ఇరామానుశ = ఓ రామానుజా,

నీ = మీరు, ఇన్ఱు = ఇపుడు, ఎన్ = నాయొక్క, కణ్ + ఉళ్ళుమ్ = కండ్లలోను, నెఞ్జుళ్ళుమ్ = మనస్సులోను, పుకున్దు = ప్రవేశించి, నిన్ఱ = ఉన్నట్టి, ఇక్కారణమ్ = దీనికి హేతువును, కట్టురై = పలుకుడు.

**వ్యా:** భక్తికావ్యప్రణేతలగు పండితులు గూడ గ్రహించలేని మీరు నా హృదయమున నిత్యనివాసము చేయుచున్నా రనుచున్నారు –

రామానుజా! మీరిపుడు నా నేత్రములలోను, నా హృదయములోను, ప్రవేశించి నివసించుచున్నారు. దీనికి తగిన పుణ్యమేమియు నే నాచరింప లేదు. మీ పాద సమాశ్రయణోపయుక్తములగు కావ్యశాస్త్రములు నేను వినను గూడ ఉత్సహింపలేదు. మీ మహిమ మహాకవులకు గూడావాఙ్మనసాగోచరము. ఏతాదృశమహాప్రభావోపేతులగు మీరు నా హృదయమున ప్రవేశించుటకు కారణము మీ నిర్హేతుకానుగ్రహమే కాని వేరుకాదు.

**పా॥ కట్టప్పొరుళై మఱై ప్పొరు ళెన్ఱు, కయవర్ శొల్లుమ్**
**పెట్టై క్కెడుక్కుమ్ పిరానల్లనే, యెన్ పెరువినైయై**
**క్కిట్టిక్కిళఙ్గొడు తన్నరుళెన్ను మొళ్ వాళురువి**
**వెట్టిక్కళైన్ద, విరామానుశ నెన్నుమ్ మెయ్త్తవనే 93**

**టీక:** ఎన్ = నా, పెరు = గొప్ప, వినై = పాపములను, కిట్టి = సమీపించి, కిళఙ్గు + ఒడు = దుంపతోగూడ (సవాసనముగా), తన్ = తమ, అరుళ్ = దయ, ఎన్ను్మ్ = అనెడు, ఒళ్ = తళతళలాడు, వాళ్ = ఖడ్గమును, ఉరువి = (ఒరనుండి) లాగి, వెట్టి + కళైన్ద = ఛేదించివేసిన, మెయ్ + తవన్ = యథార్థతపస్సు కలవారు, ఎన్ను్మ్= అని ప్రసిద్ధులైన, ఇరామానుశన్ = రామానుజులు, కట్టమ్పొరుళై = కష్టా (క్లిష్టా) ర్థములను, మఱై + పొరుళ్ = వేదార్థములు, ఎన్ఱు = అని, కయవర్ = దుష్టులు, శొల్లుమ్ = చెప్పెడు, పెట్టై = మాయమాటలను,



కెడుక్కుమ్ = నశింపజేయు, పిరాన్ + అల్లనే = ఉపకారకులు గదా!

**వ్యా:** మిథ్యావాదులు చెప్పిన వేదార్థములు ఖండించి నిర్హేతుక కృపచే రామానుజులు లోకసంగ్రహము చేసినా రనుచున్నారు.

రామానుజులు తమ భక్తులకు ప్రపత్తినిష్ఠ ననుగ్రహింతురు. తర్వాత భక్తినిత్తురు. పిమ్మట జనన మరణ రూప భవబంధము తొలగింతురు. తట్టుతుదకు పునరావృత్తి రహిత పరమపదము ననుగ్రహింతురు. కాన వారి దివ్యమంగళ విగ్రహవిశిష్టకల్యాణగుణములే నాకు ఉజ్జీవన హేతువులు.

**పా॥ తవన్దరుమ్ శెల్వమ్ తగవున్దరుమ్, శరియా ప్పిరవి**
**ప్పవ న్దరుమ్ తీవినై పాత్తిత్తరుమ్, పరన్దామ మెన్నుమ్**
**తివన్దరుమ్ తీది లిరామానుశన్ తన్నై చ్చార్ న్దవర్గ**
**ట్కువన్దరున్దేన్, అవన్ శీరన్ఱియానొన్ఱుముళ్ మగిళ్న్దే 94**

**టీక:** తీతు + ఇల్ = దోషములేని, ఇరామానుశన్ = రామానుజులు, తన్నై = ప్రపత్తినిష్ఠను, తరుమ్ = ఇత్తురు, శెల్వమ్ = భక్తియను సంపదను, తకవుమ్ = స్వరూపానురూపముగా తమ కృపను, తరుమ్ = ఇత్తురు, శరియా = నశింపని, పిఱవి = పుట్టువులచే కలుగు, పవమ్ = భవబాధను, తరుమ్ = కల్గించు, తీవినై = దుష్కర్మములను, పాత్తిత్తరుమ్ = నుగ్గు చేయుదురు, పరన్దామమ్ + ఎన్ఱుమ్ = పరంధామమను, తివమ్ = దివ (వైకుంఠ) ము, తరుమ్ = అనుగ్రహింతురు, యాన్ = నేను, అవన్ = ఆ రామానుజుల, శీర్ = కల్యాణ గుణములను, అన్ఱి = తప్ప, ఒన్ఱుమ్ = వేరొకదానిని, ఉళ్మకిళ్న్దు = మనస్ఫూర్తిగా, ఉవన్దు = ఆశించి, అరున్దేన్ = అనుభవింపను.

**వ్యా:** సర్వార్థప్రదాతయగు రామానుజులను తత్కల్యాణగుణకీర్తనాను భవమును తప్ప మరేదియు అర్థింప ననుచున్నారు –

రామానుజు లాశ్రితులకు ప్రపత్తినిష్ఠ ననుగ్రహింతురు. పరమాత్మ యందు అమృతస్వరూపమగు భక్తిని కల్గింతురు. జన్మజరామరణాది కారణమగు పాపములు ఛేదించి పరమపద మిత్తురు. ఇట్లు వారు సర్వార్థప్రదు లయినను నేను మాత్రము వారి దివ్యగుణానుభవమును తప్ప వేరొక్కటి వారి నర్థింపను.

శీరన్ని... అరున్దేన్ – వారి కల్యాణగుణములను తప్ప మరేదియు అనుభవింపను;

అనుచోట భగవద్విషయికమైన సహస్రగీతి గాథార్థమగు ఈ పద్యమను సంధేయము –

**తన సాపాటును మంచితీర్థ మటుపై తాంబూలముం గృష్ణుఁడే**
**యనుచుం గన్గవ నీరుఁగార్చు చిలలో నాదేవుశీలంబు నా**
**తని చెల్వొప్పెడు నూరిశ్రోవడుగుచున్ దాఁజొచ్చె నా బిడ్డ దూ**
**కొని యే దివ్యపురంబొ అయ్యది 'తిరుక్కోళూరె' యై తీరెడున్.**

పా॥ **ఉణ్ణిన్టుయిర్ గళుక్కుత్తనవే శెయ్దు, అవర్కుయవే**
**పణ్ణుమ్ పరమమ్ పరివిల నామ్బడి, పల్లుయిర్కుమ్**
**విణ్ణిన్ తలై నిన్టు వీడళిప్పా నెమ్మిరామానుశన్**
**మణ్ణిన్ తలత్తుదిత్తు, మఱై నాలుమ్ వళర్తననే** **95**

**టీక:** ఉల్ + నిన్ను = లోపల (అంతర్యామిగ) ఉండి, ఉయిర్‌కట్కు = ఆ ప్రాణులకు, ఉత్తన = తగినవారిని, శెయ్‌తు = చేసి, అవర్‌క్కు = ఆప్రాణులకు, ఉయవే = ఉజ్జీవనమును, పణ్ణుమ్ = చేయు, పరనుమ్ = పరాత్పరుడు (సర్వేశ్వరుడు) ను, పరివిలన్ = స్నిగ్ధుడుకాడు, ఆమ్ + పడి = అనునట్లు, పల్ + ఉయిర్‌క్కుమ్ = సకలాత్మలకును, వీడు = మోక్షమును, అళిప్పాన్ = కృపచేయుటకై, ఎమ్ఇరామానుశన్



= మన రామానుజులు, విణ్ణిన్‌తలై నిన్టుమ్ = ఆకాశముకంటె ఉచ్చస్థానము (పరమపదము) నుండి, మణ్ణిన్‌తలత్తు = భూలోకమున, ఉదిత్తు = ఉదయించి, ఉయ్ = ఉజ్జీవనహేతువగు, నాలుమ్ = నాలుగు, మఱై = వేదములను, వళర్త్తనన్ = ప్రవర్తింపజేసెను.

**వ్యా:** సర్వేశ్వరునికంటె రామానుజులే చేతనుల విషయమున దయగలవా రనుచున్నారు –

సర్వజీవులకును ముక్తి నిచ్చుటకై యీ భువి నవతరించిన రామానుజులు కుదృష్టినిరాసముచేసి చతుర్వేదములను నిరాఘాటముగ ప్రచారము చేసిరి. వారి నిర్హేతుక కృత్యములు పరిశీలించినచో సర్వేశ్వరుని కంటె గూడ వారే పరమకృపాళువని తెలియును. తమ అవ్యాజకరుణచే సర్వప్రాణులకు అంతర్యామియై యుండి అచేతనోజ్జీవనహేతువగు జ్ఞాన వృత్త్యాదులను వారి కనుగ్రహించిన వారగుటచేతనే యతిరాజులవారు భగవంతునికంటె గొప్పవారయినారు. కాననే భగవద్రామానుజులను నామము వారియెడ రూఢము.

ఉళ్‌నిన్టు = అంతర్యామియై యుండి.

"అందరిహృదయములందును నేనున్నాను. నావలననే సర్వులకును స్మృతిజ్ఞానాదిచిత్తవ్యాపారములు కల్గుచున్నవి. సర్వవేద్యుడను నేనే. వేదాంత కర్తను వేదవిదుడను గూడ నేనే" అను ఈ గీతాశ్లోక మిటఉదాహార్యము –

శ్లో॥ **"సర్వస్య చాఽహం హృది సన్నివిష్టో**
**మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ,**
**వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో**
**వేదాన్తకృద్వేదవిదేవ చాఽహమ్"**

**పా॥ వళరుమ్ పిణి గొణ్డ వల్వినైయాల్, మిక్క నల్ వినైయిల్**
**కిళరుమ్ తుణివు కిడైత్తఱియాదు, ముడైత్తలైయూన్**
**తళరు మళవుమ్ తరిత్తుమ్ విళున్దుమ్ తనిదిరివేఱ్కు**
**ఉళర్ ఎమ్మిఱైవన్, ఇరామానుశన్తన్నై యుత్తవరే. 96**

**టీక:** వళరుమ్ = వృద్ధినందుచున్న, పిణి = దుఃఖమును, కొణ్డ = కల్గించు, వల్ = క్రూరమైన, వినైయాల్ = పాపముచేత, మిక్క = గొప్ప, నల్ = మంచి, వినైయిల్ = (ప్రపత్తి) యను పరమధర్మమున, కిళరుమ్ = పెరుగుచున్న, తుణివు = విశ్వాసము, కిడైత్తఱియాతు = సంభవింపక, ముడైత్తలై = దుర్గంధాశ్రయమైన, ఊన్ = శరీరము, తళరుమ్ + అళవుమ్ = నశించు వరకు, తరిత్తుమ్ = ధరించియుండియు, విళున్దుమ్ = (దుర్విషయములందు) పడియు, తని = ఒంటరిగా, తిరివేఱ్కు = తిరుగుచున్న నాకు, ఎమ్ = మన, ఇఱైవన్ = స్వామియైన, ఇరామానుశన్ తన్నై = రామానుజులను, ఉత్తవర్ = ఆశ్రయించిన వారు, ఉళర్ = సహాయభూతులుగ ఉన్నారు.

**వ్యా:** విషయలంపటుడనైన నేను రామానుజాశ్రితుల అభిమానపాత్రుడను కాగలిగినా ననుచున్నారు –

శరణాగతినిష్ఠ కవసరమగు మహావిశ్వాసమును జీవిని వాని మహా పాతకములు కలుగనీయవు. రక్తమాంసమయ దుర్గంధభూయిష్ఠ శరీరమున్నంత వరకు దుర్విషయాసక్తుడనై సంసారసాగరమున మునకలు వేయుచున్న నేను మనస్వామి రామానుజుల నాశ్రయించిన మహాత్ముల ఆదరాభిమానములకు పాత్రుడనై యున్నాను.

**పా॥ తన్నైయుత్తాట్చెయ్యుమ్ తన్మైయినోర్, మన్ను తామరైత్తాళ్**
**తన్నైయుత్తాట్చెయ్య వెన్నై యుత్తానిన్ఱు, తన్తగవాల్**
**తన్నైయుత్తా రన్ఱిత్తన్మై యుత్తారిల్లై యెన్ఱఱిన్దు**
**తన్నైయుత్తారై, యిరామానుశన్గుణమ్ శాత్తిడుమే 97**



**టీక:** తన్నై = తమరిని, ఉత్తార్అన్ఱి = ఆశ్రయించినవారు తప్ప, తన్నై ఉత్తారై = తమరిని ఆశ్రయించినవారి యొక్క, కుణమ్ = గుణములను, శాత్తిడుమ్ = పొగడుచున్న, తన్మై = స్వభావమును, ఉత్తార్ = పొందినవారు, ఇల్లై = లేరు, ఎన్ఱు = అని, అఱిన్దు = తెలిసికొని, తన్నై = తమను, ఉత్తు= ఆశ్రయించి, ఆళ్శెయ్యుమ్ = దాస్యము చేయు స్వభావముగలవారి యొక్క, మన్ను = చేరియుండి, తామరై = పద్మముల వంటి, తాళ్తన్నై = శ్రీపాదములను, ఉత్తు = ఆశ్రయించి, ఆళ్ = దాస్యము, శెయ్య = చేయుటకు, ఇరామానుశన్ = రామానుజులు, తన్ = తమ, తకవాల్ = కృపచేత, ఇన్ఱు = ఇపుడు, ఎన్నై = నన్ను, ఉత్తాన్ = అంగీకరించిరి.

**వ్యా:** తమ భక్తుల శ్రీపాదకింకరుని గావించి రామానుజులు నన్ననుగ్రహించినా రనుచున్నారు –

లోకమున తమకు భక్తులున్నారుగాని తమభక్తుల కెవ్వరు భక్తులు లేరని తలచి రామానుజులు నన్ను తమ భక్తులైన కూరేశుల పాదకింకరునిగా చేసికొని అనుగ్రహించినారు. ఈ భాగవతకైంకర్యము రామానుజానుగ్రహము చేతనే నాకు లభించినది. భగవద్భక్తులసేవకంటె భగవద్భక్త భక్తులసేవ ఘనమైనట్లు ఆచార్యభృత్యుల కైంకర్యముకంటె ఆచార్యభృత్యభృత్యుల కైంకర్యము విశిష్టమైనది గదా!

తన్తకవాల్ = తమ దయచే;

అను చోట ఈశ్లోక ముదాహరణీయము –

**శ్లో॥ "సవిత్రీ ముక్తానాం సకలజగదేనః ప్రశమనీ**
**గరీయోభిస్తీర్థై రుపచితరసా యామునముఖైః,**
**నిరుచ్ఛేదా నిమ్నేతర మపి సమాప్లావయతి మాం**
**యదృచ్ఛావిక్షేపా ధృతిపతిదయా దివ్యతటినీ."**

గట్లు తెగి పొరలి పారుచున్న కావేరీనదివంటిది గదా భగవ ద్రామానుజుల దివ్యకృపానది!

తామరైత్తాళ్ తన్నైయుత్తాట్చెయ్య = పాదపద్మముల నాశ్రయించి సేవించుటకు;

ఇట ఈ శ్లోకము సందర్భశుద్ధము –

**శ్లో॥ రామానుజార్య చరణద్వన్ద్వ కైఙ్కర్యవృత్తయః,**
**సర్వావస్థాసు సర్వాసు ధారకాః పోషకాశ్చ మే.**

రామానుజాచార్య శ్రీపాదకైంకర్యపరులు మాత్రమే సర్వావస్థలందును నాకు ధారకపోషకభోగ్యభూతులు.

**పా॥ ఇడుమే ఇనియశువర్కత్తిల్, ఇన్నమ్ నరకిలిట్టు**
**చ్చుడుమే యవత్తై త్తొడర్ తరుతొల్లై, చ్చుళల్ పిఱప్పిల్**
**నడుమే యిని నమ్మిరామానుశన్ నమ్మైనమ్వశత్తే**
**విడుమే శరణ మెన్హాల్, మనమే నైయల్ మేవుదఱ్కే 98**

**టీక:** నమ్ = మన, ఇరామానుశన్ = రామానుజులు, శరణమ్ = (మీరే) శరణము, ఎన్హాల్ = అని పల్కినచో వారిని, ఇనియ = (మనకు) సుఖకరమగు, శువర్కత్తిర్ = స్వర్గమున, ఇడుమే = ఉంచుదురో, ఇన్నుమ్ = ఇక మీద కూడ, నరకిల్ = నరకమున, ఇట్టు = ఉంచి, శుడుమే = దహింపజేయుదురో, అవత్తై = ఆ స్వర్గనరకములను, తొడర్తరు = అనుసరించియున్న, నొల్లై = తొలిదై, శుళల్ = సుళ్ళు తిరుగుచున్న, పిఱప్పిల్ = సంసారమున, నడుమే = ఉంచుదురో, ఇని = ఇకమీద, సమ్మై = మనలను, నమ్ = మన, వశత్తే = వశ (ఇష్ట) మున, విడుమే = విడుచుదురో (అని), మనమే = (ఓ) మనసా, మేవుతఱ్కు = (మోక్ష) ప్రాప్తిని గురించి, నైయల్ = వ్యాకులపడవద్దు.



**వ్యా:** సర్వవిధములచేత మనలను రక్షించు రామానుజులుండగా మోక్షప్రాప్తిని గురించి విచారింప నక్కరలేదనుచున్నారు –

మీరు మమ్ము రక్షింపక తప్పదని శరణుజొచ్చిన వారిని రామానుజులు స్వర్గానుభవమునకు గాని నరకానుభవమునకు గాని పాలు పడనీయరు. చక్రమువలె పరివర్తనశీలమగు ఈ సంసారమున వారినుంచరు. వారి యిష్టము వచ్చినట్లు పోనీయరు. న్యస్తసర్వభరులైనవారికి రామానుజులు తప్పక మోక్షమనుగ్రహింతురు.

ఎమ్మిరామానుశన్ : మన రామానుజులెట్టివారో చూడుడు –

**శ్లో॥ సాక్షాన్నారాయణో దేవః కృత్వామర్త్యమయీం తనుమ్**
**మగ్నానుద్ధరతే లోకాన్ కారుణ్యాత్ శాస్త్రపాణినా.**

భగవంతుడు శ్రీమన్నారాయణుడే మానవుడై రామానుజరూపము దాల్చి సంసారసాగరమగ్నులగు లోకులకు దయాపరవశుడై శాస్త్రమను హస్తమూతగా ఇచ్చి రక్షించును.

శరణమెన్హాల్ : శరణమని పల్కినచో; ఇట –

**శ్లో॥ మూలే నివేశ్య మహతాం నిగమద్రుమాణాం**
**ముష్ణన్ ప్రతారకభయం ధృతనైకదణ్డః,**
**రఙ్గేశభక్తజన మానసరాజహంసో**
**రామానుజశ్శరణమస్తు మునిః స్వయం నః.**

వంచకభయమును వేదవృక్షమూలమున పాతిపెట్టి త్రిదండధారియై రంగనాథభక్తుల మానసరాజహంసమగు రామానుజమునియే మాకు శరణము అను శ్లోకార్థము మన స్మృతిపథమున తట్టక మానదు గదా!

ఇనియ శువర్కత్తిల్ ఇడుమే – రుచికరమగు స్వర్గమున ఉంచెదరో అనునెడ –

**శ్లో॥ క్షేత్రాణి మిత్రాణి ధనాని నాథ**
**పుత్రాశ్చ దారాః పశవో గృహాణి,**
**త్వత్పాదపద్మ ప్రవణాత్మవృత్తే**
**ర్భవన్తి సర్వే ప్రతికూలరూపాః.**

"క్షేత్రమిత్రధనాదులు పుత్రదారపశుగృహాదులు వీనివలన లభించు సుఖాభాసము లన్నియు త్వత్పాదపద్మార్పిత చిత్తవృత్తిగల మానవునకు ప్రతికూలములే అగును"

అను శ్లోకభావము ప్రకరణోచితము!

**పా॥ తర్కచ్చమణరుమ్ శాక్కియప్పేయ్గళుమ్, తాళ్ శడైయోన్**
**శొల్కత్తశోమ్బరుమ్ శూనియవాదరుమ్, నాన్మఱైయుమ్**
**నిఱ్కక్కుఱుమ్బుశెయ్ నీశరుమ్ మాణ్డవర్ నీణిలత్తే**
**పొఱ్కఱ్పగమ్, ఎమ్మిరామానుశముని పోన్దపిన్నే** **99**

**టీక:** పొన్ = సుందరమగు, కల్పకమ్ = కల్పవృక్షమువంటి, ఎమ్ = మన, ఇరామానుశముని = రామానుజులు, నీళ్ = విశాలమగు, నిలత్తే = భూలోకము, పోన్దపిన్ = అవతరించిన పిదప, తర్కమ్ + శమణరుమ్ = తర్కవేత్తలగు శ్రమణు (జైను) లును, పేయ్ = పిశాచములవంటి, శాక్కియర్కళుమ్ = శాక్య (బౌద్ధ) లును, తాళ్ = వ్రేలాడు, శడైయోన్ = జడలుగలవాని (రుద్రుని) యొక్క, శొల్ = మాటలను, కత్త = అభ్యసించిన, శోమ్బరుమ్ = తామసులును, శూనియవాతరుమ్ = శూన్యవాదులును, నాల్ = నాల్గువిధములగు, మఱైయుమ్ = వేదములును, నిఱ్క = ఉండగా, కుఱుమ్బుశెయ్ = కుటిలత్వము చేయుచున్న, నీశరుమ్ = నీచులు (కుదృష్టులు) ను, మాణ్డనర్ = నశించిరి.



**వ్యా:** మాయావాదులు మొదలగు కుదృష్టుల మతములను రామానుజులు ఖండించి మనకు పరమార్థ ముపదేశించినా రనుచున్నారు –

ఆభాసయుక్తులచే తమ మతమును నిలుపుకొన జూచు జైనుల మతమును, పిశాచమువలె పట్టినపట్టు వీడని బౌద్ధులమతమును, జటాధారులై శైవాగమము నవలంబించిన పాషండుల మతమును, కనబడు వస్తువులే తప్ప మిగిలినవి మిథ్యయను శూన్యవాదులమతమును, వేదములు ప్రమాణముగా అంగీకరించియు వాని కపార్థములు చెప్పు మాయావాదుల మతమును శ్రీభాష్యమున ఖండించి రామానుజులు మనకు పరమార్థ ముపదేశించినారు. కాన మనము దుర్మత మార్గములం దికి దారి తప్పి తిరుగ నక్కరలేదు.

**పా॥ పోన్దదెన్నెఞ్జెన్నుమ్ పొన్వణ్డు, ఉనదడిప్పోది లొణ్శీర్**
**ఆన్దెళిదే నుణ్ణమర్ న్దిడవేణ్డి, నిన్పాలదువే**
**యీన్దిడ వేణ్డు మిరామానుశ విదువన్ఱి యొన్ఱుమ్**
**మాన్దకిల్లాతు, ఇని మత్తొన్ఱు కాట్టి మయక్కిడలే** **100**

**టీక:** ఎన్ = నా, నెఞ్జు = మనస్సు, ఎన్నుమ్ = అను, పొన్ = అందమగు, వణ్డు = భ్రమరము, ఉనతు = మీ, అడి = పాదములనుపట్టి, పోతిల్ = పుష్పమందలి, ఒణ్ = మంచి, శీర్ = గుణములు, ఆమ్ = అను, తెళి = స్వచ్ఛ మగు, తేన్ = తేనెను, ఉణ్డు = త్రాగి, అమర్న్దిడవేణ్డి = నిత్యవాసము చేయదలచి, నిన్పాల్ = నీ యొద్దకు, పోన్దతు = వచ్చినది, ఇరామానుశ = ఓ రామానుజా!, అతువే = దానినే, ఈన్దిడవేణ్డుమ్ = (మీరు) ఈయవలయును, ఇతు = ఇది, అన్ఱు = తప్ప, ఒన్ఱుమ్ = (మరి) ఒక వస్తువును, (నా మనస్సు) మాన్దకిల్లాతు = అనుభవించదు, ఇని = ఇకమీద, మత్తు + ఒన్ఱు = మరి ఒకదానిని, కాట్టి = చూపి, మయక్కిడవే = భ్రమింపజేయకుము.

వ్యా: నాచిత్త భ్రమరమునకు నీ పాదపద్మ మధువును అనుగ్రహింపు మనుచున్నారు –

రామానుజా! నా మనస్సను తుమ్మెద మీ పాదపద్మములందలి మధువును సదా పానము చేయ నాశపడుచున్నది. కాన దాని కామధువు ననుగ్రహింపుడు. ఏలయన అది దానిని తప్ప ఇతరమును త్రావ దలపదు. మరొకవస్తువును చూపి మీరు నా మదిని భ్రమింపజేయ వలదు.

ఇందు కవి తనమనస్సును తుమ్మెదతోను, రామానుజుల దివ్య గుణావళిని తేనెతోను పోల్చి ఈ తుమ్మెదకు ఆ తేనె తప్ప వేరేదియు హితవు గాదని పల్కుట సహృదయైక సంవేద్యము.

ఈ సందర్భమున ప్రహ్లాదచరిత్రలోని యీ పద్యమకరంద మాస్వాద్యము –

**సీ॥ మందారమకరంద మాధుర్యమునఁ దేలు**
**మధుపంబు వోవునే మదనములకు,**
**నిర్మలమందాకినీ వీచికలఁ దూగు**
**రాయంచ చనునె తరంగిణులకు,**
**లలితరసాల పల్లవఖాదియై చొక్కు**
**కోయిల సేరునే కుటజములకుఁ,**
**బూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరక**
**మరుగునే సాంద్రనీహారములకుఁ,**

**గీ॥ నంబుజోదర దివ్యపాదారవింద**
**చింతనామృత పాన విశేషమత్త**
**చిత్త మే రీతి నితరంబు సేర నేర్చు**
**వినుతగుణశీల, మాటలు వేయునేల!**



పోతనార్యుని యీ మధురభావము వ్యాసరచిత మహాభాగవతము లోనిది కాక సుప్రసిద్ధవైష్ణవాచార్యులగు యామునాచార్యులవారి స్తోత్ర రత్నమను కావ్యములోనిది. పరిశీలింపు డాశ్లోకము –

**శ్లో॥ "తవామృతస్యన్దిని పాదపఙ్కజే**
**నివేశితాత్మా కథమన్యదిచ్ఛతి**
**స్థితేఽ రవిన్దే మకరన్దనిర్భరే**
**మధువ్రతో నేక్షురసం హి వీక్షతే!"**

**పా॥ మయక్కు మిరువినై వల్లియిల్పూన్డు, మదిమయఙ్గి**
**త్తుయక్కుమ్ పిఱవియిల్ తోన్ఱియ వెన్నై, త్తుయరగత్తి**
**ఉయ్యక్కొణ్డు నల్గుమ్ ఇరామానుశ వెన్ఱదున్నైయున్ని**
**నయక్కు మవర్కిదిళుక్కెన్బర్, నల్లవరెన్ఱునైన్దే 101**

టీక: మయక్కుమ్ = (మతిని) చెడగొట్టు, ఇరు = ఇరుతెగల, వినై = (పుణ్యాపాప) కర్మ లనియెడి, వల్లియిల్ = పాశములందు, పూణ్డు = చిక్కుకొని, మతి = మతి, మయఙ్గి = భ్రమించి, తుయక్కుమ్ = భ్రమింపజేయు, పిఱవియిల్ = సంసారమున, తోన్ఱియ = జన్మించిన, ఎన్నై = నన్నును, తుయల్ = దుఃఖములను, అకత్తి = పోగొట్టి, ఉయ్య = ఉజ్జీవించునట్లు, కొణ్డు = అంగీకరించి, నల్కుమ్ = అనుగ్రహించిన, ఇరామానుశ = ఓ రామానుజా!, ఎన్ఱు = అని, ఇతు = ఇట్లు (చెప్పుటను), నల్లవర్ = మంచివారు, ఉన్నై = మిమ్ములను, ఉన్ని = కీర్తించి, నైన్దు = శైథిల్యమునొంది, ఎన్ఱుమ్ = ఎల్లప్పుడును, నయక్కుమ్ + అవర్క్కుమ్ = ప్రీతిచేయువారికి, ఇతు = ఇట్లు పల్కుట, ఇళుక్కు = హీనము, ఎన్బర్ = అని చెప్పుదురు.

వ్యా: మీ గుణానుభవ మగ్నచిత్తులై గాసి చెందు భక్తులు ఆభోగ్యత ననుభవింపక మీ పావనత్వమును ప్రశంసించుట మేలు కాదు అనుచున్నారు.

"భగవద్విషయము దెస బుద్ధిని పోనీయక మనస్సును విషయాంతర సంలగ్నము చేయుచు పుణ్యపాపములను సంకెలలకు చిక్కి మతి చెడి సంసారమున జన్మించి అల్లాడు నా బాధలు నశింపజేసి నన్నుజ్జీవించునట్లు చేసిన స్వామీ" అని నేనిదివరలో మీయెడ చేసిన పావనత్వానుసంధానమును – "మీ గుణానుభవ సంలగ్నచిత్తులై గాసి చెందుచున్న భక్తులు ఆభోగ్యతనే అనుభవింపవలెను గాని అట్లు చేయక మీపావనత్వమును మాత్రమే ప్రశంసించుట మంచిది కాదు." అని పెద్దలందురు.

రామానుజుల వద్ద పావనత్వము, భోగ్యత్వము అను రెండు దివ్య గుణములున్నవి. భక్తుల పాపములు పోగొట్టునది పావనత్వము. సుగుణచింతనచే అనుభవయోగ్యులుగ నుండుట భోగ్యత్వము. ఈ రెంటిలో భోగ్యత్వ ముత్తమము. పావనత్వము సోపాధికము. భోగ్యత్వము నిరుపాధికము. కాని వారి పావనత్వమును ప్రశంసించుటకంటె భోగ్యత్వమును ప్రశంసించుటయే లగ్గు.

**పా॥ నైయుమ్మనమున్ కుణఙ్గళై యున్ని, యెన్నా విరున్దు ఎమ్**
**ఐయ నిరామానుశ నెన్ఱళైక్కుమ్, అరువినైయేన్**
**కైయున్దొళుమ్ కణ్కరుదిడుఙ్గాణక్కడల్ పుడైశూళ్**
**వైయ మిదినిల్, ఉన్వణ్మైయెన్బా లెన్వళర్న్దదువే 102**

**టీక:** మనమ్ = నా మనస్సు, ఉన్ = మీ, కుణఙ్గళై = గుణములను, ఉన్ని = కీర్తించి, నైయుమ్ = ద్రవించుచున్నది. ఎన్ = నా, నావు = నాలుక, ఇరున్దు = (స్థిరముగ) ఉండి, ఇరామానుశన్ = రామానుజులు, ఎమ్ = నా, ఐయన్ = స్వామి, ఎన్ఱు = అని, అళైక్కుమ్ = పిలచుచున్నది, అరు = క్రూరమైన, వినైయేన్ = పాపముగల నాయొక్క, కైయుమ్ = కరములును, తొళుమ్ = అంజలి చేయుచున్నవి, కణ్ = కన్నులు, కాణ = కాంచుటకు, కరుతుమ్ = కుతూహలపడుచున్నవి, కడల్ = కడలిచే, పుడై = చుట్టును, శూళ్ = చుట్టబడిన, ఇతు = ఈ, వైయత్తిల్ = భువిలో, ఉన్ = మీ, వణ్మై = ఔదార్యము, ఎన్బాల్ = నాయెడ, ఎన్ = ఏల, వళర్న్దతు = వర్ధిల్లుచున్నది.



**వ్యా:** నా సకలేంద్రియములును రామానుజ భక్తినే కాంక్షించుచున్న వనుచున్నారు –

స్వామీ! మది మీ సుగుణ పరంపరను కీర్తించుచున్నది. వాక్కు మీ దివ్యనామానుసంధానము చేయుచున్నది. కరములు మీకంజలి చేయుచున్నవి. నేత్రములు మిమ్మే దర్శించుచున్నవి. ఇట్లు నా సకలేంద్రియ ములును శేషావతారులైన మీ శేషత్వముననే కాలక్షేపము చేయదలచు చున్నవి. ఇది మీ నిర్హేతుక కృపాఫలమే గాని వేరు కాదు.

**పా॥ వళర్న్ద వెఙ్గోప మడఙ్గ లొన్ఱాయ్, అన్ఱు వాళవుణన్**
**కిళర్న్ద పొన్నాగఙ్గిళిత్తవన్, కీర్త్తిప్పయిరెళున్దు**
**విళైన్దిడుమ్శిన్దైయిరామానుశనెన్ఱన్ మెయ్వినైనోయ్**
**కళైన్దునన్ ఞానమళిత్తనన్, కైయిల్కనియెన్నవే 103**

**టీక:** అన్ఱు = అప్పుడు (మునుపు), వళర్న్ద = వృద్ధినందిన, వెమ్ = తీక్షణమైన, కోపమ్ = కోపము గల, ఒన్ఱు = ఒక (అద్వితీయమైన), మడఙ్గల్ ఆయ్ = (నర) సింహమై, వాళ్ = వాలు (దాల్చిన), అవుణన్ = హిరణ్యకశిపుని, కిళర్న్ద = పెరిగిన, పొన్ = బంగారు (ఛాయగల) ఆకమ్ = దేహమును, కిళిత్తవన్ = చీల్చినవానియొక్క, కీర్తి = కీర్తియనెడి, పయిర్ = పైరు, ఎళున్దు = (లేచి) వృద్ధినొంది, విళైన్దిడుమ్ = సఫల మగుచున్న, శిన్దై = మనస్సుగల, ఇరామానుశన్ = రామానుజులు, ఎన్తన్ = నా, మెయ్ = శరీరముచే గలిగిన, వినై =

కర్మములచే వచ్చిన, నోయ్ = దుఃఖమును, కళైన్దు = పోగొట్టి, కైయిర్ = చేతులో నున్న, కనియెన్న = ఉసిరికవలె, నల్ = మంచి, ఞానమ్ = జ్ఞానమును, అళిత్తనన్ = అనుగ్రహించిరి.

వ్యా: హిరణ్యకశిపుని సంహరించిన స్వామిని కీర్తించు రామానుజులు నా కర్థపంచకజ్ఞానము కల్గించినా రనుచున్నారు –

ఖడ్గముతో ప్రహ్లాదుని సంహరింపబూనిన హిరణ్యకశిపుని దేహమును నరసింహస్వామియై చీల్చి చెండాడిన శ్రియఃపతి కల్యాణ గుణముల ననుభవించి కృతకృత్యులైన రామానుజులు పుణ్యపాపరూప దుఃఖములు దూరము చేసి నాకర్థపంచకజ్ఞాన మిచ్చిన ఘనులు గదా!

అన్ట = అపుడు, శఠకోపమహర్షి వదనకమల నిస్సృత కవితామృతము నందరకు పంచియిచ్చు సహస్రగీతిలోని యీ భావ మెంత చక్కగ ఇచ్చట నప్పినచో పరిశీలింపుడు –

**పా॥ కలఁడెచ్చో హరియన్న పిన్ననుడువుల్ ఖండించి యిచ్చోటనున్**
**గలడా? యంచునుఁ గంబమున్ విరువ నక్కంబంబునంబుట్టి ని**
**స్తులరోషాప్తి హిరణ్యుఁ జక్కడఁచె దోర్త్తో మా నృసింహుండు త**
**ద్బలమాహాత్మ్యము లౌను కాదనుచు వాదా? యెంత హాస్యం బగున్!**

**పా॥ కైయిఱ్కని యెన్న కణ్ణనై క్కాట్టి త్తరిలుమ్, ఉన్ఱన్**
**మెయ్యిత్పిఱజ్గియ శీరన్ఱి వేణ్డిలన్ యాన్, నిరయ**
**త్తొయ్యి త్కిడక్కిలుమ్ శోదివిణ్ శేరిలుమ్ ఇవ్వరుళ్ నీ**
**శెయ్యిల్ తరిప్పన్, ఇరామానుశా వెన్ శెళుజ్గొణ్డలే 104**

టీక: శెళుమ్ = విలక్షణమగు, కొణ్డల్ = మేఘమువంటి (ఉదారులైన), ఎన్ = నా (స్వామి), ఇరామానుశ = రామానుజా, కణ్ణనై = కృష్ణుని, కైయిల్ = చేతిలోని, కని = (ఉసిరిక) పండు వలె, కాట్టి + తరిలుమ్ = సాక్షాత్కరింప జేసినను, ఉన్తన్ = మీ, మెయ్యిల్ = విగ్రహమున, పిఱజ్గియ = ప్రకాశించుచున్న, శీర్ = గుణములను, అన్ఱి = తప్ప, యాన్ = నేను (ఇతరము), వేణ్డిలన్ = కోరను, నిరయతమ్ = నరకమను, తొయ్యిల్ = బురదలో, కిడక్కిలుమ్ = (పడి) ఉండినను, శోతి = జ్యోతిర్మయ మగు, విణ్ = పరమపదమును, శేరిలుమ్ = చేరినను, ఇవ్వరుళ్ = ఈ దయను, నీ = మీరు, శెయ్యిల్ = చేసినచో, తరిప్పన్ = ధరిం (జీవిం) చెదను.

వ్యా: మీరు నాకు సర్వేశ్వరుని సాక్షాత్కరింపజేసినను నామది మాత్రము మీ దివ్యవిగ్రహ సౌందర్యాదులనే స్మరించు ననుచున్నారు.

ఆశ్రితసులభుడై అవతరించిన సర్వేశ్వరుని స్వరూప స్వభావాదులను నాకు సాక్షాత్కరింపజేసినను నా మనస్సెంతమాత్రమును మీ దివ్యమంగళ విగ్రహ సౌందర్యాదులను వదలి యితరమును స్మరింపదు. నేను సంసారపంకమున చిక్కుకొన్నను తేజోమయమైన పరమపదమును చేరినను రెంటిలోని సుఖదుఃఖములతో నాకు ప్రమేయము లేదు. సర్వదా నాకు కావలసినది మీకల్యాణగుణానుభవమే కాని వేరుకాదు.

పంచదార కలిపిన పాలవలె గురువందనపూర్వకమైన భగవద్వందనమే ఆస్వాదనీయ మను అర్థ మిచ్చు ఈశ్లోకమెంత అర్థవంతము –

**శ్లో॥ “భగవద్వన్దనం స్వాద్యం గురువన్దనపూర్వకమ్,**
**క్షీరం శర్కరయా యుక్తం స్వదతే హి విశేషతః”**

**పా॥ శెలున్దిరైప్పాఱ్కడల్ కణ్డుయిల్ మాయన్, తిరువడిక్కీళ్**
**విళున్దిరుప్పార్ నెఞ్జిల్ మేవుననఞాని, నల్వేదియర్గళ్**
**తొళు న్దిరుప్పాద నిరామానుశనై త్తొళుమ్ పెరియోర్**
**ఎళున్దిరై త్తాడుమిడమ్, అడియేను క్కిరుప్పిడమే 105**

**టీక:** శెళుమ్ = అందమైన, తిరై = అలలుగల, పాఱ్కడల్ = పాలకడలిలో, కణ్‌తుయిల్ = నిద్రించు, మాయన్ = ఆశ్చర్యభూతు (మాధవు) ని, తిరు + అడి + కీళ్ = పాదముల క్రింద, విళన్దు = పడి, ఇరుప్పార్ = ఉన్నవారియొక్క, నెఞ్జిల్ = మనస్సున, మేవుమ్ = లగ్నమైన, నల్ = మంచి, జ్ఞాని = జ్ఞానము గలవారును, నల్ = మంచి, వేదియర్‌కళ్ = వైదికులచే, తొళుమ్ = ఆశ్రయింపబడిన, తిరు + పాతన్ = శ్రీపాదములు గల, ఇరామానుశన్ = రామానుజులను, తొళుమ్ = సేవించుచున్న, పెరియోర్ = పెద్దలు, ఎళున్దు = లేచి, ఇరైత్తు = ఘోషించి, ఆడుమ్ = నృత్యముచేయు, ఇడమ్ = (దివ్య) స్థలములు, అడియేనుక్కు = ఈ దాసునకు, ఇరుప్పు + ఇడమ్ = ఆవాసభూమి (గానుండును).

**వ్యా:** రామానుజుల నాశ్రయించు మహాత్ములు నృత్యము చేసిన స్థలములే నాకు పరమప్రాప్యము లనుచున్నారు –

చల్లనితరంగములచే హాయినిచ్చు పాలకడలిలో శేషతల్పమున పవ్వళించి యోగనిద్ర గూడి యుండువాడు సర్వేశ్వరుడు. అట్టివాని శ్రీచరణరేణువులనే ఉపాయోపేయములుగా ఆశ్రయించిన వైదికోత్తములు సైతము వానిని వదలి రామానుజులనే సదా ధ్యానింతురు. అట్టి వారు గుణానుభవపరవశులై రామానుజులవారి దివ్యనామముల నుద్ఘోషించుచు హర్షాతిరేకముతో నృత్యము చేసిన పవిత్రతీర్థములే నాకు పరమప్రాప్యములు.

శ్రీబదరీనాథుని సేవింపనేగిన భక్తులు తద్దివ్యగుణసంకీర్తనము జరుగుచున్నంతసేపును స్వామిని దర్శింప నేగుట మాని సంకీర్తనస్థలము ననే కథావాచకుని గొంతుతో గొంతు కలిపి మైమరచుట అనుభవ సిద్ధము –

ఇట ఈ ముకుందమాలశ్లోకభావ ముదాహార్యము –



**"క్షీరసాగరతరంగశీకరా సారతారకిత చారుమూర్తయే,**
**భోగిభోగశయనీయశాయినే మాధవాయ మధువిద్విషే నమః"**

క్షీరసాగర తరంగములనుండి వెడలిన పాలచినుకులు వటపత్రశాయి యగు శ్రీమహావిష్ణువు శరీరమున చింది నక్షత్రముల వలె మెరయుచుండును. ఆ చారుమూర్తి ఆదిశేషునిపడగ అను మెత్తని శయ్యపై ఒయ్యారముగ పవ్వళించియుండును. అట్టి మధువైరి మాధవునకు నా నమస్కారము!

**పా॥ ఇరుప్పిడమ్ వైకున్దమ్ వేఙ్గడమ్, మాలిరుఞ్జోలైయెన్నుమ్**
**పొరుప్పిడమ్ మాయను క్కెన్బర్ నల్లోర్, అవైదన్నొడుమ్ వ**
**న్దిరుప్పిడమ్ మాయ నిరామానుశన్ మనత్తిన్నవన్ వ**
**న్దిరుప్పిడమ్, ఎన్దనిదయత్తుళ్ళే తనక్కిన్బుఱవే 106**

**టీక:** నల్లోర్ = విలక్షణులు, (జ్ఞానులు), మాయనుక్కు = ఆశ్చర్యభూతు (డగు సర్వేశ్వరు) నకు, ఇరుప్పు + ఇడమ్ = వాసస్థానము, వైకున్దమ్ = శ్రీవైకుంఠము, వేఙ్గడమ్ = తిరుపతి, మాలిరుమ్‌శోలై = (వనాద్రియను) తిరుమాలిరుఞ్జోలై, ఎన్నుమ్ = అను, పొరుప్పు = పర్వతము, ఇడమ్ = స్థలములు, ఎన్బర్ = అందురు, అవైతన్నొడుమ్ = ఆదివ్య దేశములతోగూడ, వన్దు = వచ్చి, ఇరుప్పిడమ్ = నివసించు ప్రదేశము, మాయన్ = ఆశ్చర్యగుణచేష్టితులగు, ఇరామానుశన్ = రామానుజుల యొక్క, మనత్తు = మనస్సు, ఆమ్ = అగును, అవన్ = వారు (రామానుజులు), ఇన్ఱు = ఇపుడు, వన్దు = వచ్చి, తనక్కు = తమకు, ఇన్బు = ప్రీతి, ఉఱ = కలుగునట్లు, ఇరుప్పిడమ్ = వసించు స్థలము, ఎన్‌తన్ = నా యొక్క, ఇతయత్తుళ్ళేఆమ్ = హృదయమందు అగును.

**వ్యా:** దివ్యక్షేత్రవాసి యగు శ్రియఃపతిని హృదయమందు నిలుపుకొన్న రామానుజులు నాహృదయక్షేత్రవాసి యయినా రనుచున్నారు –

ఆళ్వారులు మొదలగు విలక్షణులు.

సరేశ్వరుడు శ్రీవైకుంఠమున శేషాద్రియందు వనాద్రియందు నివసించు నందురు. ఆ దివ్యదేశవాసి యగు సర్వేశ్వరుడు రామానుజ హృదయకమల నివాసి. అట్టి భగవద్రామానుజులు నాహృదయకమలము నధిష్ఠించి యుండగా నాకే కొరతయు లేదు.

**పా॥ ఇన్బుత్తశీలత్తిరామానుశ, వెన్డు మెవ్విడత్తుమ్**
**ఎన్బుత్తనోయుడల్దోఱుమ్ పిఱన్దిఱన్దు, ఎణ్ణరియ**
**తన్బుత్తవీయినుమ్ శొల్లువదొన్టుణ్డు ఉన్తొణ్డర్ గట్కే**
**యన్బుత్తరుక్కుమ్బడి, యెన్నై యాక్క యఙ్గాట్పడుత్తే** **107**

**టీక:** ఇన్బు = ఆనందము, ఉత్త = పొందియున్న, శీలత్తు = సౌశీల్యముగల, ఇరామానుశ = ఓ రామానుజా, (మీకు నేను) శొల్లువతు = చెప్పవలసినది, ఒన్టు = ఒకటి, ఉణ్డు = కలదు, ఎన్బు = ఎముకలను, ఉత్త = పట్టుకొనిన, నోయ్ = వ్యాధిగల, ఉడల్తోఱుమ్ = ప్రతిశరీరమందును, పిఱన్దు =జన్మించి, ఇఱన్దు = మృతిచెంది, ఎణ్ + అరియ = లెక్కింపనసాధ్యమయిన, తన్బు = దుఃఖము, ఉత్తు = పొంది, వీయినుమ్ = నశించినను, ఎన్టుమ్ = సర్వదా, ఎవ్విడత్తుమ్ = సర్వదేశములందును, ఉన్ = మీ, తొణ్డర్కట్కే = భక్తుల విషయముననే, అన్బు = ప్రీతిని, ఉత్తు = పొంది, ఇరుక్కుమ్బడి = ఉండునట్లు, ఆక్కి = చేసి, ఎన్నై = నన్ను, అఙ్గు = అక్కడ, (వారిపాదము లందు), ఆళ్పడుత్తు = దాసునిగా చేయవలయును.

**వ్యా:** అస్థిగతముగా జీర్ణించిన రోగములు పీడించుచున్నను సదా మీ పాదభక్తియే నాకనుగ్రహింపవలె ననుచున్నారు –



నానైచ్యము గమనింపక ఆనందముగ నాతో కాలక్షేపము చేయు రామానుజా! అస్థిగతముగా జీర్ణించిన వ్యాధు లీశరీరమును బాధించినను, జననమరణాది దుఃఖము లెన్ని యెదురయినను లెక్కపెట్టదు. సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును త్వచ్చరణకమలైకదాస్యమునే నేను వాంఛింతును. ఇది ఒక్కటియే నాచివరి విన్నపము.

**పా॥ *అఙ్గయల్ పాయ్వయల్ తెన్నరఙ్గన్, అణియాగ మన్నుమ్**
**పఙ్గయ మామలర్పావైయై పోత్తుదుమ్, పత్తియెల్లామ్**
**తఙ్గియదెన్న తళైత్తునెఞ్జే నన్తలైమిశైయే**
**పొఙ్గియకీర్త్తి, యిరామానుశనడి ప్పూమన్నవే** **108**

**టీక:** నెఞ్జే = ఓమనసా, పత్తి = భక్తి, ఎల్లామ్ = అంతయును, తఙ్గియతు = (మనయందు) స్థిరముగ నున్నది, ఎన్న = అనునట్లు, తళైత్తు = సమృద్ధమై, పొఙ్గియ = వృద్ధిపొందుచున్న, కీర్త్తి = కీర్తిగల, ఇరామానుశన్ = రామానుజుల, అడి = శ్రీచరణద్వయమను, పూ = పుష్పము, ఎమ్ = మన, తలైమిశైయే = శిరస్సున, మన్న = అమరి యుండునట్లు, అమ్ = ఇంపగు, కయల్ = చేపలు, పాయ్ = ఎగురుచున్న, వయల్ = (పంట) పొలములు గల, తెన్ = సుందరమగు, అరఙ్గన్ = శ్రీరంగమునకు నాథుడైనవాని, అణి = చక్కని, ఆకమ్ = వక్షఃస్థలమున, మన్నుమ్ = నిత్యము నివసించు, మా = శ్లాఘ్యమయిన, పఙ్గయమలర్ = పంకజ పుష్పమున (నివసించు), పావైయై = స్త్రీ (శ్రీదేవి) ని, పోత్తుదుమ్ = ఆశ్రయింతము (స్తుతింతము).

**వ్యా:** ఓ మనసా! రామానుజ చరణములే మన శిరస్సున వసించునట్లు రంగనాథుని వక్షఃస్థలస్థితయగు మహాలక్ష్మిని ప్రార్థింతము రమ్మను చున్నారు –

ఓ హృదయమా! మనము సదా భక్తిసంపత్పరిపూర్ణుల మగునట్లు, అమేయకీర్తిశాలియగు ఎంబెరుమానారుల శ్రీచరణరేణువులు మన శిరస్సున నిత్యము నివసించునట్లు, మదించిన మత్స్యములు త్రుళ్ళిపడుచున్న పంటపొలములచే అత్యంతాభిరామమగు శ్రీరంగక్షేత్రమున బవ్వళించియున్న రంగనాథుని వక్షఃస్థలమున నిత్యనివాసము చేయు పద్మాదేవి నాశ్రయించి స్తుతింతము రమ్ము.

పరమప్రాప్య మయిన రామానుజుల శ్రీపాదపద్మములందు మన భక్తి కుదురుకొని నవనవోన్మేషశీల యగుటకై సకలార్థప్రదయగు శ్రీరంగ నాయకినే ఆశ్రయింతము.

శ్రీపరాశరభట్టార్యుల యీ శ్లోకరత్నముతో ఈ భగవద్రామానుజ స్తుతిరత్నమునకు మంగళమాశాసింతము గాక!

**శ్లో॥ ఉల్లాసపల్లవిత పాలితసప్తలోకీ**
**నిర్వాహకోరకిత నేమకటాక్షలీలామ్,**
**శ్రీరఙ్గహర్మ్యతల మఙ్గళదీపరేఖాం**
**శ్రీరఙ్గరాజమహిషీం శ్రియమాశ్రయామః**

అర్ధకటాక్షపాతమాత్రము చేతనే సప్తలోకములను హేలగా పరిపాలించు నదియును, జంగమసువర్ణలతను బోలిన తనూవిలాసముతో శ్రీరంగనాథాల యముననే గాక ఆ భగవంతుని హృదయసదనమున సైతము మంగళ దీపరేఖయై నడయాడు శ్రీరంగనాథుని పట్టపురాణియునగు శ్రీరంగనాయకినే మనమందర మాశ్రయింతము రండు!

ఈ దివ్యప్రబంధమును భగవత్కవితాధుర్వహులగు తిరువరంగత్తముద నారు మహాకవీంద్రులు –



"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని కావ్యాని ప్రథంతే" అను కావ్యశాస్త్రనియమానుసారముగ "పూమన్నుమారు" అని లక్ష్మీస్తుతితో ఆరంభించినారు. నడుమ గూడ లక్ష్మీస్తుతి నచ్చటచ్చట చేసినారు. ఇపుడును "పంజ్గయమామలర్ పావైయై పోత్తుతుమ్" అని ముగించినారు.

ఉడైయవర్ తిరువడిగళే శరణమ్.
(శ్రీరామానుజుల శ్రీచరణములే శరణము)

తిరువరంగత్తముదనార్ తిరువడిగళే శరణమ్
(శ్రీతిరువరంగత్తముదనారుల శ్రీచరణములే శరణము)

జీయర్ తిరువడిగళే శరణమ్.
(శ్రీమణవాళమహామునుల శ్రీచరణములే శరణము)

* * *

## ఇయల్శాత్తు త్తనియన్లు

**కర్త:** పిళ్లైయుఙఙ్గాఎల్లి దాసులు

**నన్ఱుమ్ తిరువుడైయోమ్ నానిలత్తి లెవ్వుయిర్క్కుమ్**
**ఒన్ఱుమ్ కుఱై యిల్లై యోతినోమ్ - కున్ఱమ్**
**ఎడుత్తా నడిశే రిరామానుశన్ఱాళ్**
**పిడిత్తార్ పిడిత్తారైప్పత్తి** **1**

**టీక:** కున్ఱమ్ = (గోవర్ధన) గిరిని, ఎడుత్తాన్ = ఎత్తినవాని (కృష్ణుని) యొక్క, అడి = శ్రీపాదము (లైన నమ్మాళ్వారులను) శేర్ = ఆశ్రయించిన, ఇరామానుశన్ = రామానుజుల, తాళ్ = శ్రీపాదములను, పిడిత్తార్ = ఆశ్రయించిన (భట్టరును), పిడిత్తారై = ఆశ్రయించిన నఞ్జీయర్ మొదలగు పూర్వాచార్యులను, పత్తి = ఆశ్రయించి, నన్ఱుమ్ = విలక్షణమైన, తిరు = (దాస్య) శ్రీని, ఉడైయోమ్ = లభించితిమి, నా = నాల్గు (విధములగు), నిలత్తిల్ = భూమియందున్న, ఎవ్వుయిర్క్కుమ్ = సకలప్రాణులకును (ఈవిషయము), ఒన్ఱుమ్ = ఒకటియును, కుఱై = కొరత, ఇల్లై = లేకుండునట్లు, ఓతినోమ్ = ఉపదేశించినాము.

**వివ:** గోవర్ధనధారియగు శ్రీకృష్ణభగవానుని శ్రీపాదస్థానీయులు నమ్మాళ్వారులని ప్రసిద్ధులైన శఠకోపమహర్షి. కాననే దేవాలయములందు మన శిరస్సులపై ఉంచు విష్ణుపాదములకు శఠకోపమను పేరు సార్థకమయినది. వారి పాదముల నాశ్రయించిన రామానుజుల నాశ్రయించినారు కూరేశకుమారులు శ్రీపరాశరభట్టార్యులు. శ్రీభట్టరు



శ్రీపాదశుశ్రూషాఫలముగ శఠకోపు లనుగ్రహించిన శ్రీముఖసూక్తి యనబరగు తిరువాయ్మొళికి వ్యాఖ్యానపరంపర ననుగ్రహించినారు నంజీయర్ నమ్బిళ్ళ మొదలగు పూర్వాచార్యులు. వారిభృత్యభృత్యులమై రామానుజపారంపర్యముగ భగవత్కైంకర్యశ్రీ లభించిన మేము చతుస్సాగరపర్యంత ధరాచక్రమందలి సర్వప్రాణిలోకమును ఉజ్జీవించునట్లే భగవద్విషయమును కొరత యెంతమాత్రము లేనట్లుపదేశించినాము.

* * *

**కర్త:** వకుళాభరణ భట్టర్

**వాళి తిరుక్కురుకూర్ వాళితిరుమళిశై**
**వాళి తిరుమల్లివళనాడు - వాళి**
**శుళి పొఱిత్తనీర్ప్పొన్ని త్తెన్నరఙ్గన్తన్నై**
**వళి పఱిత్త వాళన్ వలి.** **2**

**టీక:** తిరుక్కురుకూర్ = శ్రీకురుకాపురి, వాళి = శ్రీవైష్ణవ శ్రీసమృద్ధమగుగాక, తిరుమళిశై = తిరుమళిశై నగరము, వాళి = భాగవత శ్రీపూర్ణమగుగాక, వళమ్ = (పెరియాళ్వారుల అవతారమునకు) తగిన, తిరుమల్లినాడు = తిరుమల్లి అను దేశము, వాళి = భగవద్గుణగాన సమృద్ధమగుగాక, శుళి = సుడిగుండములచే, పొఱిత్త = అతిశయించిన, నీర్ = నీరు గల, పొన్ని = (తిరుక్కావేరిచే) చుట్టబడిన, తెన్ = దర్శనీయమైన, అరఙ్గన్ తన్నై = శ్రీరంగమందు పవళించిన రంగనాథుని, వళి = మార్గమున, పఱిత్త = దోచుకొన్న, వాళన్ = రంపము గలవాని, (తిరమంగై యాళ్వారుల), వలి = బలము, వాళి = నిరుపద్రవముగనుండు గాక!

**వివ:** ఆళ్వారుతిరునగరి అను పేర బరగిన నమ్మాళ్వారుల యవతార క్షేత్రమైన కురుకాపురి శ్రీవైష్ణవ శ్రీసమృద్ధితో శోభిల్లుగాక. తిరుమళిశై ఆళ్వారులను నామాంతరముతో విలసిల్లు భక్తిసారయోగీంద్రుని దివ్యావతారక్షేత్ర మగు మహీసారపురము భాగవతశ్రీతో పరిపూర్ణముగా విరాజిల్లుగాక. పెరియాళ్వారులను విష్ణుచిత్తులవతరింప ననువైన తిరుమల్లి అను దేశము భగవద్గుణానుభవసంకీర్తనలతో కాలక్షేప యోగ్య మగుగాక! సుడులు తిరుగుచున్న కొత్త నీరుగల కావేరీ నదిచే పరివేష్టితమగు సుందర శ్రీరంగనగరమున భాగవతకైంకర్యమునకై రంపము దొంగిలించిన తిరుమంగైయాళ్వారుల బలము నిరుపద్రవముగా ఉండుగాక!

* * *

**కర్త:** పరాఙ్కుశదాసులు.

**తిరునాడు వాళి తిరుప్పొరునల్ వాళి**
**తిరునాట్టుత్తెన్‌కురుకూర్ వాళి – తిరునాట్టు**
**చ్చిట్టత్తమర్ వాళి వాళి శడకోపన్**
**ఇట్టత్తమిళ్ ప్పావిశై** **3**

**టీక:** తిరునాడు = పాండ్యదేశము, వాళి = సుభిక్షమగు గాక, తిరుప్పొరునల్ = శ్రీతామ్రపర్ణీనది, వాళి = జలసమృద్ధముగ నుండుగాక, తిరునాట్టు = పాండ్యదేశమండలి, తెన్ = సుందరమగు, కురుకూర్ = కురుకాపురి, వాళి = సమృద్ధమగుగాక, తిరునాట్టు = తిరువళుతిదేశమున నున్న, చిట్టత్తమర్ = శిష్టతములు (అగు శ్రీవైష్ణవులు), వాళి = పూర్ణ మనోరథులగుదురు గాక, శడగోపన్ = శఠకోపమహర్షి (ప్రసాదించిన), ఇట్టమ్ = (శ్రియఃపతికి) ఇష్టమై, తమిళ్ = తమిళమండలి, పా = పాశురముల యొక్క, ఇశై = గానము, వాళి = అవిచ్ఛిన్నముగ సాగుగాక!



**వివ:** పాండ్యదేశము సుభిక్షమగుగాక! తామ్రపర్ణీనది జలసమృద్ధమగుగాక! కురుకాపురి పాడిపంటలతో నొప్పారుగాక! తిరువళుది అను దేశమున ఉన్న శ్రీవైష్ణవుల మనోరథములు ఫలించుగాక! శఠకోపముఖకమల వినిస్సృతమగు ద్రావిడ సహస్రగీతీ గాథాగానము సదా కొనసాగుగాక!

* * *

**కర్త:** పరకాలదాసులు.

**మఙ్గైనకర్ వాళి వణ్‌కుఱైయలూర్ వాళి**
**శెఙ్గైయరుళ్ మారి శీర్ వాళి – పొఙ్గు పునల్**
**మణ్ణిత్తుఱై వాళి వాళి పరకాలన్**
**ఎణ్ణిల్ తమిళ్ ప్పావిశై** **4**

**టీక:** మంగైనగర్ = తిరుమంగైయను నగరము, వాళి = నిత్యశ్రీగ ఉండుగాక, వణ్ = విలక్షణమైన, కుఱైయలూర్ = తిరుక్కుఱైయలూరు, వాళి = జయించుగాక, శెమ్ = సుందరమైన, కై = శ్రీహస్తముగల, అరుళ్‌మారి = తిరుమంగైయాళ్వారుల, శీర్ = కల్యాణగుణములు, వాళి = అవిచ్ఛిన్నముగ ప్రవర్తిల్లుగాక, పొఙ్గు = పొంగుచున్న, పునల్ = జలము గల, మణ్ణి + తుఱై = మణ్ణియను నదియొక్క తీరములు, వాళి = ఉపద్రవ హీనమగు గాక, పరకాలన్ = తిరుమంగైయాళ్వారులు, ఎణ్ణిల్ = సాధించినవై, (సర్వేశ్వరుని హృదయమున చోటు చేసికొని యున్న), తమిళ్ = ద్రావిడభాషారూపమైన, పా = పాశురముల, ఇశై = గానము, వాళి = అవిచ్ఛిన్నముగ జరుగుగాక!

**వివ:** తిరుమంగైనగరము నిత్యశ్రీతో వర్ధిల్లుగాక. తిరుక్కుఱైయలూరుకు మంగళము. చక్కని హస్తద్వయముతో శోభిల్లునట్టి తిరుమంగై ఆళ్వారుల దివ్యగుణసంపద అవిచ్ఛిన్నముగ ప్రవర్తిల్లుగాక. జలసమృద్ధమగు

మణ్ణినదీ తీరములు ఉపద్రవరహిత మగుగాక. వారనుగ్రహించిన ద్రావిడ గాథాగాన మవిచ్ఛిన్నముగ ఈలోకమున ప్రచార మగుచుండు గాక.

* * *

**కర్త:** పిళ్లై రామానుజదాసులు

**వాళియరో తెన్‌కురుకై వాళియరో తెన్‌పుతువై**
**వాళియరో తెన్‌కుఱైయల్ మానకరమ్ – వాళియరో**
**తక్కోర్ పరవుమ్ తడమ్ శూళ్ పెరుమ్బూతూర్**
**ముక్కోల్ పిడిత్తముని** 5

**టీక:** తెన్ = దక్షిణదిశ నున్న, కురుకై = కురుకాపురి, వాళియరో = నిత్య సంపన్నిలయమగు గాక, తెన్ = దక్షిణమందలి, పుతువై = శ్రీవిల్లిపుత్తూరుకు, వాళి = జయము, తెన్ = అందమై, మా = శ్లాఘ్యమైన, కుఱైయల్‌నకరమ్ = తిరుక్కురైయలూరునగరము, వాళియరో = సర్వసమృద్ధమగు గాక! తక్కోర్ = పండితులచే, పరవుమ్ = నుతింపబడుచు, తడమ్ = తటు (తటాకము) లచే, శూళ్ = చుట్టబడియున్న, పెమ్బూతూర్ = శ్రీపెరుమ్బూతూరున (వెలసియున్న), ముక్కోల్ = త్రిదండము, పిడిత్త = ధరించిన, ముని = రామానుజముని, వాళియరో = ఉత్తరాభివృద్ధి నందెదరు గాక.

**వివ:** దక్షిణకురుకాపురికి జయము. శ్రీవిల్లిపుత్తూరుకు జయము జయము. తిరుక్కురైయలూరుకు జయము జయము జయము.సుందరసరోవర పరివేష్టితమై శ్రీ పెరుమ్బూతూరులో విద్వన్నికర సంస్తూయమాన కల్యాణ గుణైకసాగరులై వేంచేసియున్న భగవత్ రామానుజులవారి కుత్తరోత్తర ముత్కర్ష లభించుగాక.

* * *



**కర్త:** తిరువరంగత్తముతనార్

**మొళియై క్కడక్కుమ్ పెరుమ్బుకళాన్ వఞ్జముక్కుఱుమ్బామ్**
**కుళియై క్కడత్తుమ్ నఙ్గూరత్తాళ్వాన్ శరణ్ కూడియపిన్**
**పళియై క్కడత్తు మిరామానుశన్ పుకళ్ పాడియల్లా**
**వళియై క్కడత్త లెనక్కిని యాతుమ్ వరుత్త మన్ఱే.** 6

**టీక:** దీని అర్థాదులు మూలగ్రంథము ఏడవ పాశురమున కలవు.

* * *

**కర్త:** పిళ్లై అళకియ మణవాళదాసులు.

**నెఞ్జత్తిరున్దు నిరన్దరమాక నిరయ త్తుయ్క్కుమ్**
**వఞ్జక్కుఱుమ్బర్ వకైయఱుత్తేన్ మాయవాతియర్ తామ్**
**అఞ్జప్పిఱన్దవన్ శ్రీమాతవనడిక్కన్బు శెయ్యుమ్**
**తఞ్జత్తొరువన్ శరణామ్బుయ మెన్ తలై క్కణిన్దే.** 7

**టీక:** మాయావాతియర్ తామ్ = మాయావాదులు, అఞ్జ = భయపడునట్లు, పిఱన్దవన్ = ప్రభవించినట్టి, శీమాతవన్ = నఞ్జీయరుయొక్క, అడిక్కు = శ్రీపాదవిషయముగా, అన్బు = భక్తి, శెయ్యుమ్ = చేయుచు, తఞ్జమ్ = రక్షకులై, ఒరువన్ = సాటి లేని నమ్బిళ్ళగారి యొక్క, శరణామ్బుయమ్ = చరణామ్బుజ (ద్వయ) మును, ఎన్ = నా, తలైక్కు = తలమీద, అణిన్దు = అలకంరించుకొని, (దానిచే), మాక = నిరంతరము, నెఞ్జత్తు = మనస్సులో, ఇరున్దు = ఉండి, నిరయత్తు = నరకమును, ఉయ్క్కుమ్ = అనుభవింపజేయుచున్న, వఞ్జమ్ = వంచకములై, కుఱుమ్బర్ = దుష్టములగు ఇంద్రియముల యొక్క, వకై = పద్ధతి (మార్గము) ని, అరుత్తేన్ = ఛేదించితిని.

**వివ:** నంజీయర్ మాయావాదులకు ప్రక్కలో బల్లెమై అవతరించిరి. అట్టి వారి శ్రీపాదద్వంద్వైక ప్రవణులు శ్రీనంబిళ్ళగారు. వారి చరణకమలములనే చూడామణిగా ధరించి నరకపు రుచి చూపు దుష్టేంద్రియముల మార్గమున నడచుట వదలివేసిన నాకిప్పు డేభయమును లేదు.

* * *

**కర్త:** పిన్బళకరామ్ పెరుమాళ్‌శీ (జీ) యర్.

**ఊళితొఱు మూళితొఱు ములకముయ్య**
**ఉమ్బర్‌కళుమ్ కేట్టుయ్య వన్బినాలే**
**వాళియెనుమ్ పూతమ్ పేయ్ పొయ్‌కై మాఱన్**
**మళిశైయిర్‌కోన్ పట్టర్‌పిరాన్ మఱైవేన్దన్**
**కోళియర్‌కొన్ తొణ్డర్ తుకళ్ పాణన్ కోతై**
**కులమునివన్ కూఱియనూలోతి వీతి**
**వాళి యెన వరుం తిరళై వాళ్ త్తువర్**
**తమ్ మలరడియెన్ శెన్నిక్కు మలర్న్దపూలే.** **8**

**టీక:** ఊళితొఱుమ్ + ఊళితొఱుమ్ = ప్రతికల్పమునందును, ఉలకమ్ = లోకము, ఉయ్య = ఉజ్జీవించునట్లును, ఉమ్బర్‌కళుమ్ = దేవతలను, కేట్టు = విని, ఉయ్య = ఉజ్జీవించునట్లును, అన్బినాలే = ప్రీతిచేత, వాళియెనుమ్ = మంగళాశాసనముచేయు, పూతమ్ = భూతత్తాళ్వారులు, పేయ్ = పేయాళ్వారులు, పొయ్‌కై = పొయ్‌కైయాళ్వారులు, మాఱన్ = నమ్మాళ్వారులు, మళిశైయర్‌కోన్ = తిరుమళిశైయాళ్వారులు, పట్టర్ పిరాన్ = పెరియాళ్వారులు, తొణ్డర్‌తుకళ్ = తొండరడిప్పొడి యాళ్వారులు, పాణన్ = తిరుప్పాణాళ్వారులు, కోతై = ఆండాళ్ (వీరు),



కులమునివన్ = (ప్రపన్న) కులమునకు (మూలమైన) ముని (రామానుజుల) విషయముగ, కూఱియ = (ఈకవి తిరువరంగత్త ముదనారు) ప్రసాదించిన, నూల్ = దివ్యప్రబంధములను, ఓతి = పారాయణము చేయుచు, వీతి = వీధివీధిని, వాళియన = మంగళము పాడుచు, వరుమ్ = వచ్చు (వేంచేయు) చున్న, తిరళై = గోష్ఠిని, వాళ్‌త్తువర్‌తమ్ = మంగళాశాసనము చేయువారి, మలర్ + అడి = శ్రీపాదపద్మములు, ఎన్‌శెన్నిక్కు = నా శిరస్సుకు, మలర్న్ద = వికసించిన, పూ = పుష్పములు (గానుండును).

**వివ:** ప్రతికల్పమునందు సృష్టింపబడు లోకము లన్నియు ఉజ్జీవించునట్లుగా ప్రీతితో మంగళము నాశాసించుచున్న ద్వాదశసూర్యులను బోలు ఈ పన్నిద్దరాళ్వారుల విషయముగా తిరువరంగత్తముదనారు చేతనోజ్జీవ నార్థమై ప్రసాదించిన యీ ఇరామానుశనూత్తందాది అను దివ్యప్రబంధమును పారాయణము చేయుచు వీధిలో వాళి యని మంగళము పాడుకొనుచు వేంచేయుచున్న ప్రసన్నజనాగ్రేసరుల దివ్యగోష్ఠిని మంగళాశాసనము చేయువారి శ్రీపాదపద్మములను వికసించిన పుష్పములవలెనే నాశిరసున ధరింతును.

ఆండాళును, ఉడైయవరులను ఇందు పేర్కొన్నందున వారిద్దరి నడుమ ఉన్న మధురకవియాళ్వారు గూడ ఈ పాశురమున సూచింపబడి నట్లైనది.

ఇతిశమ్

* * *

# ఈ దివ్యప్రబంధము - గ్రంథకర్త

ఈ దివ్యప్రబంధ రచయిత "తిరువరంగత్తముదనారు." వీరికి శ్రీరంగామృతకవియని నామాంతరము. భగవద్రామానుజుల అంతేవాసియు ఆంతరంగికులును అగు శ్రీకూరత్తాళ్వారుల నిరవధిక కృపకు పాత్రులైన యీ సుకవి జ్ఞానభక్త్యాదిసద్గుణసాగరులై ఒప్పారియుండిరి. కవిలోకచూడామణి అయినందున వీరు తమ ఆచార్యుల కాచార్యులయిన రామానుజాచార్యుల వారి స్తుతిరూపముగ ఈ దివ్యప్రబంధము నిర్మించి తమకు లభించిన కవితామృతధారను సఫలము గావించుకొనిరి.

రామానుశనూత్తన్దాది అని సుప్రథితమైన యీ ప్రబంధరత్నమునకు "ప్రసన్నగాయత్రి" అని గూడ పేరు గలదు. ఇది అంతాదియను కావ్యరీతితో నిర్మింపబడిన కృతి. తెనుగున ముక్తపదగ్రస్తమును బోలినదే యీ విధానము. ఒక పద్యము చివర వదలిపెట్టిన పదమును తరువాత పద్యము మొదట గ్రహించుట దీని విశిష్టత. ఈ ప్రక్రియతో కావ్యమంతయు సులభముగ కంఠస్థయోగ్య మగును. ఇదే రీతిలో నమ్మాళ్వారుల తిరువాయ్‌మొళి ప్రణీతమైనది.

నూత్తన్దాదియన శతగాథాత్మకాంతాదిగ్రంథమని భావము. పేరుకే శతముగాని యిందు నూటయెనిమిది పాశురములు గలవు. తెలుగున శతకవాఙ్మయమున చివరిపాదమున మకుట ముండునట్లే యీ కృతిగూడ "రామానుజ" అను మకుటముతో సునిబద్ధమగుట దీని మరియొక విశిష్టత. ద్విజులకు గాయత్రీమంత్రము శాస్త్రవిహితమైనట్లు ప్రసన్నుల కీ గ్రంథము నిత్యపారాయణయోగ్యము.



గాయత్రీమంత్రద్వారమున సవితృదేవతాంతర్వర్తియగు శ్రియఃపతి నుపాసించునట్లే యీగ్రంథమూలమున భగవద్రామానుజ మంత్రమును జపించుచు శ్రీవైష్ణవులు తరించుటకు రాజమార్గము నేర్పరచిన యీ మహాకవి ధన్యాతిధన్యులనుటలో సందియమేల.

ఈ కవి శ్రీరంగక్షేత్ర నివాసి. మొదట శ్రీరంగపూర్ణులను నామమున సుప్రసిద్ధులు. ఈ విద్వత్కవికులతిలకులు శ్రీరంగనాథుని ఆలయమున పౌరోహిత్యము నెరపుచుండువారు. రామానుజులవారు వీరిని సన్మార్గ గాములను చేయదలచి తమ శిష్యులగు కూరత్తాళ్వారులకు వీరికి శ్రీవైష్ణవ దీక్షనిమ్మని ఆదేశించిరి. ఆచార్యాజ్ఞను శిరసావహించి కూరేశులు తమ ప్రేమపూర్ణమయిన మధురోపదేశాదులచే మనసు మరలించి వీరికి పంచసంస్కారదీక్ష ననుగ్రహించిరి. శ్రీవైష్ణవులందరును రామానుజ దాసులగుట అవశ్యం భావ్యమని యీ కవిశేఖరులు మృదుమధుర శబ్దాలంకార రసాదిపరిపూర్ణమై శోభిల్లు ఈ దివ్యప్రబంధము నిర్మించి రామానుజదాసకోటికే మూర్ధన్యులై విరాజిల్లిరి.

పరమసాత్వికాగ్రేసరులగు ఈ కవిచక్రవర్తి రామానుజసన్నిధినే యీ దివ్యప్రబంధము సమర్పించి "అమృతకవి" అని సార్థకబిరుదు మందిరి.

రామానుజులు మొదట ఈ గ్రంథప్రకాశమున కనుమతింపలేదు. కాని కూరేశులు, దాశరథి మొదలగు తమ ఆంతరంగిక భక్తులు దీనిని స్వీకరింపక తప్పదని నిర్బంధించినందున ఈ ప్రబంధము నంగీకరించి దివ్యప్రబంధ శ్రేణిలో దీనికి గూడ స్థాన మిప్పించిరి. మధురకవి ఆళ్వారులు రచించిన "కణ్ణినుణ్‌శిరుత్తాంబు" కు వలెనే యీ గ్రంథమునకు గూడ నాలాయిర దివ్యప్రబంధమున సముచితస్థానము లభించినది. కృత్తికోత్సవమునకు తర్వాత దీనికి గూడ అనధ్యయన నియమము గలదు. నాలాయిరమున ఇయఱ్పాయను మూడవ వేయిలో చివరి ప్రబంధముగ దీనిని పరిగణింతురు.

శ్రీరామచంద్రుడు తన ప్రియపుత్రులు లవకుశుల ముఖమున రామాయణ గాథ విని ఆనందించినట్లే భగవద్రామానుజులు గూడ ఈ దివ్యస్తుతి నాలకించి బ్రహ్మానంద విహ్వలు లైనారట. ఈ గ్రంథమున దివ్యసూరులనబడు ఆళ్వారులను గురించి, వారి దివ్యప్రబంధములను గురించి రామానుజుల నిస్సీమభక్తిప్రకర్ష వర్ణితమగుటయే వారంతగా ఆనందించుటకు ముఖ్య కారణమని వేరుగ నుడువ నక్కరలేదుగదా!

ఈ మహర్షి తిరునక్షత్ర తనియన్

**శ్లో॥ మీనేహస్తు సముద్భూతం శ్రీరంగామృతమాశ్రయే**
**కవిం ప్రసన్నగాయత్ర్యాః కూరేశపదసంశ్రితమ్ ॥**

**శ్లో॥ శ్రీరంగే మీనహస్తే చ జాతం రంగార్యనందనమ్,**
**రంగనాథగురుం వందే రామానుజపదాశ్రితమ్ ॥**

* * *

# ఇరామానుశనూత్తన్దాది త్తనియన్ కారికై

ప్రాగ్జన్మార్జిత కర్మణోఽపహతయే వంశాఖ్య సత్సన్తతౌ
జాతస్యామృత దేశికస్య కనక శ్రీమత్పదాబ్జద్వయమ్ ।
సుశ్లిష్టం కృతవానహం మమ శిరస్యభ్యర్థితం భూషణం
యామ్యస్థాననివాసినా మృణమతః కిం వా నివర్త్యం మయా ॥

సర్వాత్మాదరణీయకృత్స్న సుమహానన్దా నిరర్థా ఇతి
జ్ఞాత్వా స్వీయపదాశ్రితేషు జయకృత్కీర్తే ర్యతిక్ష్మాభృతః ।
రక్త్యా పాదయుగే మహాగుణవతా రంగామృతేనోదితాం
సద్వృత్తాం పఠితుం రుచిం కురు కలామన్తాదిరూపాం మనః ॥

ఆదాయోక్తితతీ స్త్వదీయచరణామ్భోజద్వయే సన్తతం
సుస్నిగ్ధైః కృతదాసకర్మభిరతిస్తుత్యాని నామాని తే ।
జిహ్వాన్తర్మమ లక్ష్మణార్య కృపయా సిక్తాని నక్తం దివం
కుర్యాష్షణ్మతభఞ్జనప్రభవితా విజ్ఞప్తిరేషా మమ ॥

శ్రీరంగామృతదేశికేన రచితాం శ్రీలక్ష్మణాచార్య స్తుతిం
తత్కల్యాణగుణాభివర్ధన లసద్వర్ణాం శ్రుతిం ద్రావిడీమ్ ।
తద్గాథాగణనాసమానగణనై శ్శార్దూలవిక్రీడితా
శ్లోకైర్వ్యాకురుతే ముదే సుమనసాం శ్రీశ్రీనివాసస్సుధీః ॥

* * *

# శ్రీభగవద్రామానుజస్తుతిః

1. అబ్జస్థాయ్యబలాధ్యహృద్ధరిగుణప్రోత్సాహిగాథారత
శ్రీమత్కారితనూభవాఙ్ఘ్రివినతిం ప్రాప్యాత్మసత్తాజుషః
నానాతన్త్రవిదాం సునిశ్చయకృతే ప్రాన్తస్య యోగీశితుః
పాదాబ్జం హృదవాప్య జీవితుమదోనామాని వక్ష్యామహే

2. మాధ్వీపూర్ణ సమావృతోపవనక శ్రీరఙ్గపృథ్వీపతే
రబ్జాఙ్ఘ్రీ హృదయేఽదధ త్కుమనుజాన్హిత్వా కలిధ్వంసినః
పాదే నిశ్చలభక్తికస్య యమినాం పత్యు స్సుశీలాదృతే
చిత్తం మే న విగాహతేఽన్యదిహ నో జానే మహత్కారణమ్

3. శ్రీమత్త్వాం హృదయాఽనతః కుజనిమద్దుష్టై స్సమం సఙ్గతిం
సన్త్యజ్యాఽనుపమానశోభనగుణే శాస్త్రార్థసంవేదిని
యోగీన్ద్రే సహజార్జవే కృతశుభప్రేమాభిధానార్థవ
త్సూరీణాం శుభపాదపద్మతలయోస్సంప్రాపణేనైవ మే

4. మేదిన్యామపదార్థభూతమపి మాం కృత్వైకమర్థం భృశం
ప్రాచీనాన్యపి దుష్కృతాన్యమతిజా న్యున్మూల్యభాష్యాదినా
శ్రీనేతా జగతాం నిదాన మితి సువ్యక్తం వదన్ యోగిరాట్
పాదౌ మచ్ఛిరసి న్యధాచ్చ పరమౌ న న్యూనతా కాపి మే.

5. అస్మత్ప్రాప్తధనం యతీడితి న సమ్మన్యాత్మ దోషైర్యుతాః
నిన్దేయు ర్మనుజా యది స్తుతిరియం తత్సద్గుణస్నేహినః
తన్నామ ప్రచురాస్మదీయ కవితాసఙ్ఘస్య దోషాన్బహూన్
ద్రష్టుం భక్తిబలాత్కృతా స్తుతి రసౌ జాతేతి నైవ క్షమాః.



6. శబ్దార్థౌ మిళితౌ నిబధ్య కవిభిః ప్రేమ్ణా విముగ్ధాత్మభిః
స్తుత్యం లక్ష్మణదేశికం పరిగదద్గాథా స్వభక్తేన మే
పాపిష్ఠేన హృదా తదీయసుమహాకీర్తిం ప్రవక్తుర్మమ
ప్రజ్ఞాయా రహితత్వతోఽహ మధునా జాతో మహోత్సాహవాన్.

7. వాచాతీతమహాగుణస్య మదకృద్గర్తత్రయోల్లఙ్ఘినః
కూరేశస్య పదాశ్రయా దను మహాపాపౌఘ విధ్వంసినః
శ్రీరామానుజదేశికస్య సుగుణానుక్త్వా కుమార్గానితః
సద్యస్సన్తరితుం న కోపి హి మమాయాసో దరీదృశ్యతే.

8. పీడాకారి బహిర్గతార్థ విషయజ్ఞానాన్ధ కారచ్ఛిదా
మత్కాసార మునీశ్వరేణ నిగమాన్తార్థాన్ సుభాషాగిరః
ఏకీకృత్య మహాప్రబన్ధకపటాద్దీపం తదా దీపితం
స్వస్యాన్తే విదధన్మహావిభవవాన్రామానుజో మద్గురుః.

9. రామాలోకనహేతు మానస తమోనాశాయ బుద్ధ్యాఖ్య స
ద్దీపం భూతమునేః ప్రకాశితవతః పాదౌ సదా మానసే
సంభర్తుర్యతినాయకస్య సుగుణస్తోత్రోజ్జ్వలాస్వాధవః
వేదాన్తాన్ పరిరక్ష్య భువ్యలమిహాఽమీషాం ప్రతిష్ఠాపకాః.

10. గాఢాజ్ఞానతమోహతౌ సహ మయా కృష్ణస్థలే వల్లవం
దృష్ట్వా తద్ద్రమిడ ప్రబన్ధముఖతో కర్తుర్మహాయోగినః
రమ్యాఙ్ఘ్రిస్తుతి కృద్యతిక్షితిపతి ప్రావణ్యభూషాజషాం
పాదామ్భోజశిరోవిభూషణధృతి శ్రీకాన్థిరశ్రీయుతాః.

11. శ్రీమద్వేదచతుష్టయార్థగదితృ శ్రీద్రావిడామ్నాయకృత్
భూమిన్దాస్సుసుకీర్తిపాణమునిపత్పద్మోల్లసన్మస్తకమ్
శ్రీరామానుజదేశికం ప్రణమతాం శ్రీమద్గురూణాం క్రియా
మాహాత్మ్యం నమయా సముద్రవసనామధ్యే క్షమం భాషితుమ్.

12. క్షోణీవ్యాప్తయశోజషో వసుమతీసారేశితుస్సంహత
త్రీపాదాబ్జనివాసిహృద్యతిపతేశ్రీరమ్యపాదౌ సదా
స్వాభావ్యానుగుణౌ విచిన్త్య వినతిశ్రీకాన్మునీన్ద్రాన్వినా
ప్రేమాఽనాచరతాం పరం దృఢధియాం దాసస్య భక్తేః క్రియా.

13. మాలాం శ్రీతులసీకృతాం ద్రమిడవాగ్బద్ధాగమాఖ్య స్రజం
స్థేయస్సద్గుణరఙ్గరాజపదయోర్ధాతుర్మునిక్ష్మాపతేః
పాదాబ్జాదితరత్ర భక్తిరహితన్వాన్తస్వ సత్యాత్మనః
శ్రీరామానుజదేశికస్య చరణౌ ప్రాప్యా విశిష్యైవ మే.

14. సన్త్వర్యాద్యఫలాప్తయే ఖరవనాగాబ్ధి ష్వశేష్వపి
క్వాథోత్పాదితపః క్రియావిరచనస్వాభావ్యహీనోఽభవమ్
యస్మాచ్ఛ్రీకులశేఖరోదిత కలాగానే రతానాం సతాం
పాదస్తోత్రపరః పరో యతిపతిస్త్యక్తుం న మాం మన్యతే.

15. పూర్ణప్రేమభరేణ సర్వజగతీసంరక్షకే శ్రీపతౌ
రక్ష్యత్వం పరికల్ప్య మఙ్గళకృతో యోగీశితుః పాదయోః
సంసక్తస్వమనోయతీన్ద్రసుగుణాంస్త్యక్త్వా స్థితాన్మానవాన్
సేవే నాహ మితఃపరం ప్రభవితా కా వా మమ న్యూనతా.

16. వేదాన్ద్రోషవినాకృతా న్కుమతిసంక్షుబ్ధాంస్తు కృత్వా కలౌ
శాసత్యాత్మబలేన భూమిమఖిలామేత్యాఽవితా పశ్యత
శ్రీరఙ్గేశశిరోధృతే రనుగుణాం ధృత్వా దదాన్త్యాస్స్రజం
గోదాయాః కృపయైధితస్సహజయా దాతా యతీన్ద్రో మునిః

17. నిర్విణ్ణా న భవన్త్యహంప్రథమికాం ప్రాప్యాగతే ష్వప్యకే
ష్వావృణ్వత్సు సుఖేషు హృ న్న వివశం కుర్వన్తి శాస్త్రస్తుతే
భక్తాసౌ మదహస్తిని ద్రమిడవాగ్బద్ధుః కలిధ్వంసినః
లోకేఽస్మిన్ ప్రణయాస్పదం యతిపతిం మన్నాథమేత్య శ్రితాః.



18. అధ్యేతుం కఠినా శ్రుతీర్దశశతం గాథాస్సుభాషాగిరః
కర్తుం భువ్యవతీర్ణ మాత్మహృదయే భర్తుశ్శఠద్వేషిణమ్
మాధుర్యోజ్జ్వలవాన్మనే శ్శుభగుణానుజ్జీవనార్థం వదన్
సర్వేషాం చ శరీరిణాం యతిపతిః శ్లాఘ్యస్సహాయో మమ.

19. బన్ధు శ్శ్రీ ర్మహతీ పితా చ జననీ శ్రేయాన్ గురుః పద్మజా
కాన్తః కారిసుత ప్రకాశితగుణాన్వక్తా క్రమాద్ద్రామిడః
వేదః కేవల మిత్యతః పృథుమహీభాజాం ప్రదాతుం మతిం
స్థాతా లక్ష్మణదేశికో విజయతే మద్భాగ్యభూతో భృశమ్.

20. శ్రీఖణ్డో పవనాభిరామకురుకానాథామృతాస్యోద్భవ
శ్రీమద్ద్రామిడవేదగానరసిక ప్రీత్యాస్పదానాం గుణాన్
స్తుత్వోజ్జీవనశీలమాప్తమధికం నాథం హృదా సంశ్రయన్
శ్రీరామానుజదేశికో మమ నిధిః పూర్ణోఽపి జేజీయతే.

21. మూర్ఖాణాం ప్రతిహారభూమిముపయన్వర్షన్నిధీర్వారిద
స్త్వం రాజన్నితి సంస్తుతిం విరచయన్నాహం చరేయం క్షితౌ
శుద్ధాచారయతీన్ద్రయామునమునే స్సుశ్లిష్టపాదాభిద
ప్రాప్యం లక్ష్మణదేశికోఽధిగతవాన్ మామద్య రక్షత్యతః

22. షడ్వక్త్రే ద్విరదాననే హుతవహే త్ర్యక్షేఽమ్బికాయాం జ్వరే
దిక్షు ప్రాప్తపలాయనేషు భగవన్ త్రైలోక్యహేతో విభో
త్రాయస్వేతి సువత్సు బాణరచితం క్షన్తారమాగో హరిం
స్తోతా శ్రీయతిరాట్సమస్తవిపదస్సంరక్షకో మే నిధిః.

23. ఆపద్రక్షకమక్షయం ధనమితి స్నిగ్ధై ర్భృశం సజ్జనైః
నిక్షిప్తం హృదయే సదా యతిపతిం భూమావసాదృశ్యవాన్
కర్మౌఘస్య హి వఞ్చకే మనసి నిక్షిప్య త్రిసన్ధ్యం స్తవం
కుర్వేహం తదిదం తదీయయశసశ్శ్లాఘ్యస్య కింవా భవేత్.

24. సంప్రాప్తాదతిఘోరకర్మనివహాద్దేహేష్వనేకేష్వపి
స్థిత్వాఽస్మాదవసానవాన్ సమభవం కాలాననాదీన్ బహూన్
అద్యాఽఽలోక్య సమున్నతోఽనృతతపశ్శంసన్మతస్యాసతః
భూమావస్తమితత్వకార్యమలవిజ్ఞానం యతీశామ్బుదమ్.

25. అమ్భోదప్రతిమానుకమ్పయతిరాడబ్ధ్యంశుకాభ్యన్తరే
కోవా వేద భవత్కృపోన్నతిమహం దుఃఖస్య ముఖ్యాశ్రయః
మామాగత్య భవాన్ శ్రితోఽథ భవతశ్శ్రీమద్గుణా హ్యాత్మనః
సన్త్రాణప్రవణా భజన్తి నితరాం మద్భోగ్యతాం సంప్రతి.

26. ఆశావ్యాప్తయశస్తతిం యతిపతిం మత్కర్మసంజ్ఞం స్థిరం
దోషం ప్రాప్య విరాజమానమధికోదారం శ్రితాస్సాధవః
యద్దోషేణ యుతా యదుద్భవజుషో యద్వృత్తియుక్తాః స్థితాః
తద్దోషోద్భవవృత్తయః ప్రియకరా దాస్యే నియుఞ్జన్తి నః.

27. అక్షయ్యాద్గ్రహణేఽపి భాసురతరాద్దానేఽపి వృద్ధ్యాశ్రయాత్
ఔదార్యాత్తవ మానసం మమ భవాన్ సంప్రాప్తవాన్ పాపినః
శుద్ధప్రోజ్జ్వల తావకీనయశసో దోషం విదద్యాదిదం
మత్త్వైవం హి విముహ్యతి ప్రశిథిలం యోగిన్ మమైకం మనః.

28. చిత్తే దోషజుషం వినాశితవతః కంసం విశుద్ధాత్మనః
మన్నాథస్య మనోజ్ఞమార్జవలసచ్ఛ్రీపాదనీళాపతేః
పాదత్యాగ్యసతాం సుదుర్లభ యతిక్ష్మాభద్గుణౌఘాన్వినా
మద్వాక్ స్తౌతి న ముగ్ధమద్య కుశలం కిన్నామ యాతం మమ.

29. సన్ధాస్యత్కరుణాఽద్య కిన్ను భవితా రమ్యాకృతి శ్రీపురీ
నేతుర్గీతిమయశ్రుతి ద్రమిడవాగ్జాతం స్వభక్తా గృహే
నిక్షేప్తుర్యతినాయకస్య సుగుణాన్ సమ్యగ్విదాం సంహతీః
ఆస్మాకీన విలోచనా న్యవికలం దృష్ట్వాఽధిగన్తుం సుఖమ్.



30. ప్రాప్తానన్దదముక్తిభిః కిముదితై ర్నిస్సఙ్ఖ్యదుఃఖప్రదైః
నై కైర్వానరకైః కిమస్తి భువనే నిత్యే ప్రవాహాత్మనా
స్థేయోఽనేకచిదీశ్వరో హరిరితి స్నిగ్ధోబ్రువన్నిర్మలః
శ్రీరామావరజస్స్వదాస్యకరణే సక్తాశయం మాం వ్యధాత్.

31. కాలాన్ వత్సరమాసఘస్రవిధయా జాతాన్బహూన్ హే మనః
సజ్జీభూతబహుప్రకారజనిషు ప్రాప్తప్రవేశా వయమ్
అద్యాఽతర్కితమేవ దృశ్యభుజవన్నాథస్య హస్తీశితుః
పాదద్వన్ద్వతలే నివిష్టహృదయం రామానుజం సంశ్రితాః.

32. యోగ్యోత్కర్షశుభక్షమాబలయశస్సిద్ధిశ్రియః ప్రాప్నుయుః
దుష్టక్షుద్రకలిప్రపీడితమహీమాగత్య కారుణ్యతః
ఉద్ధృత్యాఽవనకారిణం వరతపోయుక్తం మదిష్టప్రదం
శ్రీరామానుజదేశికం శ్రితవతో భట్టార్యసూక్తిక్రమాత్.

33. పత్రాలఙ్కృతపఙ్కజాతతనయానాథస్య హస్తాశ్రిత
శ్రీచక్రాయుధహేతినన్దకగదాశ్రీశార్ఙ్గశఙ్ఖోత్తమాః
ఏతత్క్షోణితలావనాయ ధరణీభాగే జగద్రక్షక
శ్రీరామానుజదేశికేన్ద్రవిధయాఽజాయన్త ధన్యాత్మకాః.

34. క్షోణీం సంపరిభావ్య హింసనకరం నీచం కలం దుర్బలీ
కృత్యాఽప్యుజ్జ్వలితం న యాతి యమునాభ్రాతుః పురే స్థాపితమ్.
మత్పాపౌఘవిలేఖపుస్తకభరం సన్దహ్య పశ్చాద్భృశం
తేజిష్మత్త్వమవాప లక్ష్మణమునేశ్శ్లాఘ్యా గుణానాం తతిః.

35. నాన్యం దేవమహం భజే న చ నరానబ్దోపమత్వోక్తితః
స్తౌమ్యుర్వ్యాం స్పృహణీయరఙ్గనగరీత్యుక్త్వా విముగ్ధాత్మనః,
శ్రీరామావరజస్య పద్మచరణౌ నో విస్మరామ్యఞ్చితౌ
క్రూరం పాపమతోద్య పీడయతు మాం కేన ప్రకారేణ వా.

36. సామర్థ్యాఞ్చిత చక్రశోభితకరే సర్వాత్మనాథే తదా
వేదామ్భోనిధిమగ్నమర్థమతులం దృష్ట్వోపదేష్టర్యపి
భూమిష్ఠాన్ భవదుఃఖసిన్ధుపతితాన్కృష్ణోదితార్థై స్స్వయం
సంబోధ్యానుసరద్గుణస్య యమినాం పత్యుస్స్వభావో హ్యయమ్.

37. క్షోణీవ్యాప్తయశః ప్రకాశభగవద్రామాయణాఖ్యా నవ
త్ప్రేమామ్భోనిధివాసభూమి యతిరాట్కీర్తిం స్తుతిం కుర్వతామ్,
స్నిగ్ధానాం శుభగన్ధపద్మపదయోస్సక్తాశయాస్సాధవః
మచ్ఛేషత్వవిలోకనోదితముదో మాం తస్య దాసం వ్యధుః.

38. త్వద్దాస్యం విరచయ్య తావకజనాసక్తం త్వమద్యాకృథాః
మాం వ్యర్థం విషయాతిసక్తమనసం పూర్వం కిమర్థం వ్యథాః.
భాగ్యోత్కృష్టవచస్పదేద్యయతిరాట్ కారుణ్యరీతిర్హితే
దుర్జ్ఞేయైవ విలోకనే వదతు మే సూక్ష్మార్థమేతం భవాన్.

39. సంపత్పుత్త్రమహీకళత్రవిషయ వ్యామోహసన్నాత్మనా
మస్మాకం హృదయాఽన్యపూరుషకృతా రక్షాఽనుకుర్యాత్కిము
అజ్ఞానాన్విత తీవ్రదుఃఖనిచయం ప్రాప్య స్వకీయధ్రువ
శ్రీమత్కీర్తిమతిం ప్రదాయ విహితా రక్షా యతిక్ష్మాభృతా.

40. క్షేమోభ్యర్థితముక్తిరర్థనివహో ధర్మస్స్వతస్సున్దరః
కామశ్చేత్యముకాన్ గృణన్తి చతురస్తత్రాఽపి కామోహరౌ,
శ్రేష్ఠ స్తస్య హి వృద్ధిహేతవ ఇమే ధర్మార్థమోక్షా ఇతి
ప్రావోచద్బలివైరిశీలయతిరాడస్మిన్ జగత్యాస్తలే.

41. మేదిన్యాం ప్రతియోనిజన్మబహుళం ప్రాప్యాస్మదీయే ప్రభౌ
శ్రీనేతర్యపి చక్షుషోర్విషయతాం ప్రాప్తే క్షమా నేక్షితుమ్!
లోకస్థాస్సకలా ధవే యతిపతావాగత్య జాతే క్షితౌ
దుష్ప్రాపాం ధిషణామవాప్య భగవద్దాసాస్తదైవాభవన్.



42. అర్థాద్భూషణసున్దరీ స్తనలగత్ప్రేమప్రకర్షోల్లుర
న్నశ్యన్మామకజీవమేత్య ధృతవానద్యాబ్ధికన్యాపతిః,
సర్వాత్మాధిపతిర్హి రఙ్గనగరీ నేతేతి జల్పన్ సుధీః
నిర్దిష్టో యతిరాట్స్వభావకృపయా సంపూర్ణయా సంయుతః

43. స్యాతాం భూతిమతీ వచోవిరచనోద్యోగే సుధా సంభవేత్
వాచాయామవిలమ్బ్య పాపనివహో ధావేత్సమూలక్షయమ్,
భూస్థావః ప్రవదామ్యహం వృషరిపుస్థేయః కలిధ్వంసక
శ్రీమాహాత్మ్యసమేధితో యతికులత్రాతేతి నఙ్జల్పత.

44. సూక్త్యా పూర్ణవిలక్షణత్రివిధతారమ్యం వచో ద్రావిడం
వేదానాం చ చతుష్టయం నిరవధీన్ ధర్మస్య మార్గానపి,
సర్వాన్ జ్ఞాతవతోప్యసఙ్ఖ్యగుణవత్సత్కీర్త్యయోగీశితుః
నామాన్యాదరతో వదన్తి న కుగా ఇచ్ఛన్తి కోర్థస్త్వితి.

45. న ప్రాప్యం కిమపి త్వదీయచరణాదన్యన్న తత్ప్రాపణే
కిఞ్చిత్సాధనమన్యదస్తి చరణాత్తస్మా దృతేఽర్థం త్విమమ్,
ఇత్థం జ్ఞాతవతాం మమాపి చ భవద్దానప్రయుక్తార్జవం
నో వాచా విదితుం క్షమం యతిపతే తత్వే నిరూప్యే సతి.

46. ఉక్త్యైకార్థక షణ్మతప్రమథనాయోర్వీతలే సూనునా
కారేర్ద్రామిడభాషయా విరచితాం ప్రత్యక్షయన్తం శ్రుతిమ్,
అజ్ఞస్యాపి మమార్థనిర్ణయకృతే ప్రాప్తం మనో మామకమ్
సర్వాశాప్రవిసృత్వరామితగుణం ప్రాప్తా యతీశం వయమ్.

47. సంప్రాప్యః పరమః పతి స్త్రిజగతాం శ్రీరఙ్గపృథ్వీడితి
క్షోణ్యాం ధర్మముదీరయన్ పరిబృఢో రామానుజో మత్కృతమ్
పాపౌఘం వినివార్య రాత్రిదివసాభేదేన మన్మానసే
పూర్ణో నిష్ప్రతిమాం స్థితిం సమకరో న్నాత స్సమః కోఽపి మే.

48. నీచత్వస్య మమోపమావిరహిణ స్త్వత్కానుకమ్పాం వినా
నాన్యద్రక్షకమస్తి తావకకృపాపాత్రం తదేవాభవత్,
నిర్దోష స్తవనీయవైభవయతిక్షోణీశ్వరేతఃపరం
వ్యర్థం నౌ విరహే నిదానమిహ కిం సిద్ధే ఫలేఽపి ద్వయోః.

49. ఋజ్వీ ధర్మసృతిర్బభూవ వితథా షడ్దర్శనీ నాశగా
నష్టో దుష్టకలిర్మనోజ్ఞజలరుణ్మధ్వాపగాఇచ్ఛద్భువః,
శ్రీరఙ్గస్య విభోః పదే స్వశిరసి న్యస్య స్వయం తద్ధృతే
శ్రీమత్సంయమిసార్వభౌమ ఇహ భూభాగేఽవతీర్ణే సతి.

50. భాసేతే మహతాం మనస్సు విమతస్వాన్తేష భిత్త్యాస్పదం
సఞ్చారం కురుతస్సమృద్ధబలవద్దోషాఢ్య మద్దుర్గిరామ్,
ఛన్దస్సన్తతిమాత్మభూషణతయా సందధ్ధృతుర్వ్యాపక
ప్రాచీనాగ్ర్యగుణస్య లక్ష్మణమునేః పాదౌ యతిక్ష్మాభృతః.

51. పాదాలమ్బనమత్తపాణ్డవకృతే యుద్ధే కురూణాం తదా
శత్రుచ్ఛేదకృతే రథం హయయుతం దీర్ఘం నయన్తం పతిమ్.
సర్వం జ్ఞాతవతాం తమాశ్రితవతాం భోగ్యస్య యోగీశితుః
భూమావేత్య జనిర్మమావనకృతే నాన్యార్థమాలోచనే.

52. అద్రాక్షీ త్సమయాన్ షడాహితభయాస్తే స్యర్యథా గామిమాం
సర్వాం ఛాదితవాన్ స్వకీయ యశసా మయ్యేత్య దుష్టే స్వయమ్,
దుష్పాపాన్యవధీన్నిహత్య విలసత్పాదద్వయే నేశితుః
శ్రీరఙ్గస్య సమాయుజద్యతిపతేశ్చర్యా విచిత్రా ఇమాః.

53. ఆశ్చర్యాస్పదమార్జవైకనిలయో రామానుజార్యో మమ
త్రాణాయాఽఽగతకల్పకో బుధజనైః కామ్యస్స్వశీలోజ్జ్వలః,
దుర్జ్ఞేయామితచేతనా బహువిధా లోకాస్సమస్తా హరేః
శేషా ఇత్యభిరూపమర్థమిహ భువ్యాగత్య చాస్థాపయత్.

54. యుక్తిస్థాపితదుర్మతాని విలయం యాతాని సర్వేశ్వరం
సర్వత్ర ప్రతిపాదయచ్ఛ్రుతికులం సంప్రాప గర్వం భృశమ్,
రమ్యశ్రీకురుకావదాన్య సుదృఢేష్టార్థప్రద ద్రామిడ
త్రయ్యాప శ్రియమాప్తశీలయతిరాణ్మాహాత్మ్యమీక్షావనౌ.

55. పశ్యచ్చిత్తహృదాప్తసౌరభవన శ్రీరమ్యరఙ్గేశితుః
భక్తశ్లాఘనభాజనం యతిపతిం నిస్సఙ్ఖ్యతామీయుషామ్
వేదానాం స్వరశాలినాం భువి సుఖావాసప్రదామ్బోధరం
ప్రీత్యా పూజనకృత్కులం భవతి నస్స్వామిత్వశీలం కులమ్.

56. ప్రాప్తక్షత్రకులాన్ నృపాన్ పరశునా త్రిస్సప్తకృత్వో భృశం
ఘ్నన్తం తీక్ష్ణతరేణ రామమనిశం స్తోతుర్విశుద్ధాత్మనః
క్షోణీవ్యాప్తయశస్తతేర్యతిపతేః పాదాశ్రయానన్తరం
వాచామేన పరం వదేన్మమ మనో నేతశ్చ కిఞ్చిత్స్మరేత్.

57. అన్యత్రాప్యముపేక్ష్య రఙ్గకమితుర్భోగ్యాఙ్ఘ్రిదాస్యేరతాన్
బన్ధూనాత్మన ఆచరన్తమఖిలశ్రేష్ఠం ప్రపన్నేడితమ్,
శ్రీమల్లక్ష్మణయోగివర్యమిహ భూభాగే ప్రపన్నోఽస్మ్యహం
తత్ప్రాప్తేరను నాన్యదేకమపి చాజ్ఞానం సమాలోకయే.

58. అఙ్గైర్వేదశిరోర్థ ఏష ఇతి హి జ్ఞాత్వా పరం బ్రహ్మ తత్
వ్యావృత్తం నిఖిలాదితి శ్రుతిగిరా చోక్త్వా తదన్యే చితః
తద్బ్రహ్మేతి విహాయకాయ మథ తే సంప్రాప్నువన్త్యేకతాం
తేనైవేతి తదుక్తమర్థమజయద్వాదే యతీట్సత్యధీః.

59. అబ్ధివ్యాప్తదిశాష్టకం కలితమస్యావృత్య సంజృమ్భతే
కాలే లక్ష్మణసూరిరుత్తమచతుర్వేదత్విషా తత్తమః,
న ప్రాప్యేద్యది సర్వచేతనపతిర్నారాయణ స్స్యాదితి
జ్ఞాతుం నైవ హి శక్నువన్తి మనుజా ధ్యాత్వా ప్రకారిత్వతః.

60. జ్ఞాతవ్యార్థయథార్థధీకనివహే సర్వత్ర కార్యాత్మజ
ప్రోక్తద్రామిడవేదగన్ధి సుఖకృద్గీత్యాధ్యధామస్వపి,
పద్మాశ్లిష్టసుహృద్ధరిశ్రితగృహేష్విష్ట్వా ప్రవిశ్య స్థితః
దాతా దివ్యగుణోజ్జ్వలో యతిపతిర్మద్వంశసత్పల్లవః.

61. సంవృద్ధోద్గతివిస్తృతైః ఖరదృఢైర్దుష్కర్మభిస్సంసృతౌ
దుర్గత్యాం వినిమగ్నమేత్య కృపయా దాసం విధాయాపి మామ్,
కృచ్ఛ్రప్రాప్యమునీన్ద్రసేవ్య సుతపో మత్స్వామియోగీశితుః
సందీప్తాస్సుగుణాస్తతశ్చ వితతా భూః ప్రాప చిత్రం శుభమ్.

62. ఆసే దుష్కృతపుణ్యరూపముభయం పాశం విముచ్యాధునా
దుఃఖం నాల్పమపి వ్రజామ్యహమితో మత్స్వామియోగీశితుః.
సుశ్లిష్టాఖిలపూజ్యభోగ్యచరణాయోగస్వభావాసతాం
అల్పేనాప్యనుకూలతా విధుర సత్‌స్తోత్రార్య పాదాశ్రయాత్.

63. దన్తీన్ద్రోఽనుసరేద్వశాం ప్రణయతో యద్వత్తథా తావక
శ్రీమత్సద్గుణపాదయోరనుసృతిం కుర్యాం యథాఽహం తథా,
సంసిద్ధిం దిశ బాహ్యషణ్మతవనానుస్యూత దుర్బుద్ధయః
భగ్నాయానియథా తథేత్య వశయద్భూస్థాన్ యతీడ్డీనిధిః.

64. గానోద్భాసి శరారిరమ్యఫణితే ర్గానోత్థితా నన్దథౌ
ప్రచోతన్మధురూపతః ప్రదితతే మద్యోగిరాజద్విపః,
సత్యోదఞ్చితమాన్య వేద సుమహాదణ్డం ప్రగృహ్యా క్షితౌ
అభ్యేత్య ప్రహణోన్ముఖః కుకథకా జాతా భవచ్ఛీర్గతా

65. శ్రీర్నష్టాఽఽదికువాదినాం శ్రుతివిదాం దైన్యం గతం సర్వదా
భూః ప్రాప్తాఽతిశయం గతశ్చ విశయస్తత్త్వార్థశాస్త్రావలేః,
దోషా దుర్గుణినాం గతాశ్చ విలయం సర్వే మమ స్వామినా
శ్రీరామానుజదేశికేన సుధియా కారుణ్యతో దత్తయా.

66. ప్రాప్య జ్ఞానవిపాకరూపపరమప్రేమాఽనుఘస్రంత్వరాం
సంప్రాప్యే సముపేయుషాం భగవతో మోక్షస్య విశ్రాణనమ్
క్రూరాంహఃపదమన్మనోదురితహృద్రామానుజార్యస్య త
ద్దానం స్వం భజతాం స్వకీయకరుణాం దత్వా పరం సాధనమ్.

67. పాదైకాశ్రయ ధర్మనన్దనకృతే పూర్వం శతం కౌరవాన్
నాశం ప్రాపితవాన్ హరి స్సమసృజత్ స్వాత్మానమాసేవితుమ్
ఖానీమాని న సౌఖ్యదాని వ ఇతి వ్యాహృత్య యోగీట్ తదా
రక్షాం కల్పితవాన్ నచేత్తనుభృతాం కోఽన్యో భవేద్రక్షకః.

68. కోవా మే సదృశోఽధునా నిగదనే పార్థస్య దివ్యే రథే
గీతాయాం స్వరసం శుభార్థ ముదితం కృష్ణేన తర్హి స్ఫుటమ్
భూమౌ భాషితవన్త మానతవతాం రామానుజార్యం సతాం
ధ్యాత్వా సద్గుణసన్తతౌ ప్రవణతాం యాతం మమాత్మా చ హృత్.

69. ప్రాక్స్వాన్తేన సహాఖిలాని కరణాన్యాప్త్వా విశీర్ణాత్మతాం
నాశం ప్రాప్య విలీనతా ముపయయుర్మూలప్రకృత్యాం తదా
దృష్ట్వా తాని దదౌ తు మే న కృపయా రఙ్గీ దదౌ స్వం పదం
తద్ధత్వా స్వయమేత్య మజ్జనయితా యోగీడ్ధధారాఽద్యమామ్.

70. మాం హీనం సమవేక్ష్య వృత్తమపి మే దృష్ట్వాప్యసజ్జైర్గుణై
ర్జుష్టం త్వాం చ నిరీక్షసే యది కృపాసన్ధానమేవోచితమ్,
నోచేన్మయ్యవలోక్యతే యది పునః కశ్చిద్గుణస్సంభవేత్
పశ్యేయుః కి మితి త్వదృద్ధకరుణాం యోగీన్ద్ర తేఽఙ్ఘ్ర్యాశ్రితాః.

71. చిత్తం లగ్నమభూత్త్వదీయపదయోస్సుశ్లిష్టయోర్మామకం
తత్పఙ్కేరుహపాదయోస్సమధికా ప్రీతిస్త్వభూన్మామికా,
వృత్తి స్త్వద్గుణమాత్రపర్యవసితా పూర్వం కృతం దుష్కృతం
త్వత్కార్యేణ వినాశితం యతిపతే మన్నాథ దాతర్మహన్.

72. ప్రాస్య న్నీచమతస్థితాన్ కలహినశ్శుద్ధాం శ్రుతే ర్వర్తనీం
భూమౌ స్థాపితవానితి స్వహృదయే ధ్యాత్వా కృతప్రేమభిః,
ప్రేమ్ణా సాకమురుస్తవై ర్బహుగుణైస్సార్ధం సుగణ్యం వ్యధాత్
మాం రామానుజదేశికో నిరవధిస్వోదారతాం ఖ్యాపయన్.

73. ఔదార్యాత్స్వమహాకృపావిభవతశ్శైత్యాత్సుధాంశోస్సమాత్
ఏతద్భూతలవాసినాం శరణతాం ప్రాప్తస్య దాతుస్స్వయమ్,
సత్యక్షేమధియో యతిక్షితిపతేర్ధ్యాతృత్వదార్ఢ్యం వినా
భిన్నా న స్థితిరస్తి కాచిదపి మే సమ్యగ్విచారే సతి.

74. నో జానన్తి యథార్థ నైగమవచోరీతిం త్వితి శ్రీపతిః
తీక్ష్ణాగ్రేణ సుదర్శనేన కురుతే ఛేదం సుదుష్టాత్మనామ్.
జీమూతోపమదాతృభావమహితో రాజద్గుణో మత్పతిః
యోగీట్తచ్ఛుభవేదరీతిగళితాన్ వృఙ్క్తే తదైకోక్తితః.

75. యత్కేదారతటీషు శఙ్ఖనివహా సూతే సుముక్తాఫలం
తచ్ఛ్రీరఙ్గపతౌ కరేఽరిజలజౌ ధృత్వా సమక్షం మమ
సత్యం త్వాం న పరిత్యజామ్యహమితి స్థాతర్యపి త్వద్గుణాః
వ్యాకర్షన్తి పరం సమేత్య యతిరాడావృత్య మాం చ స్థితాః.

76. స్థాస్నుప్రోజ్జ్వల కీర్తిదీర్ఘసరసీయుగ్వేఙ్కటశ్రీగిరిః
వైకుణ్ఠాభిధలోకరాట్స్రుతపయఃపాథోనిధిశ్చాపి తే
ఆనన్దం హి కియన్తమావహతి తే సుశ్లిష్టభోగ్యే పదే
తన్మే దత్త ఇమే దదస్వ యమినాం నేతః పుమర్థోత్తమే.

77. ప్రాగశ్రాణితసత్కృపామవితరచ్ఛ్రుత్యా విరుద్ధం మతం
నిస్సఙ్ఖ్యం బహుభిస్తదాగమభవై రర్థైర్నిరస్యన్మహీమ్
వ్యాప్యోద్య స్సకలా మిమాం స్వయశసా పాపాని మే మూలతః
ప్రాస్యత్తస్య వదాన్యలక్ష్మణమునేః కిం వా హృది స్యా దితః.



78. స్వాన్తే మే ప్రసభం ప్రవిశ్య విలయం నీత్వా తదన్తస్థమ
ప్యాత్మస్తేయ మమేయయత్ననిచయైర్మాం వఞ్చయిత్వా భృశమ్
త్వయ్యస్యామవనౌ వినీయ కృతవత్యబ్జాపతేః కిఙ్కరం
చిత్తే మే న లగన్తి కేచన యతీడన్యే మృషార్థాస్తతః.

79. మిథ్యావాదికుదృష్టిబాహ్య గదితానర్థాన్నిరస్య క్షితా
వస్యాం సత్యసురక్షకే యతిపతౌ రక్షాప్రతీక్షే స్థితే
అస్మద్రక్షణశక్తమన్యదిహ కిం దైవం భవేదిత్యతి
క్లాన్తాస్సత్యమతిం విహాయ హి వృథా సంశేరతే భూమిగాః.

80. సత్సంస్తుత్యయతీన్ద్రదీవ్యదభిధాం స్వేచ్ఛాముపాయత్వతో
రీతిం ప్రత్యయశాలినామవిరతం ధ్యాయన్తి యే సాధవః
తేషా మేవ సమస్తదేశసమయాఽవస్థాసు దాస్యక్రియాం
వాక్చిత్తావయవైః కరోమి నిఖిలాం విశ్లేషగన్ధం వినా.

81. అన్యార్థాభిరుచిం వినా తవ పదద్వన్ద్వైకభక్త్యాశ్రయ
ప్రావణ్యేన వినా స్థితస్య మమ చ శ్రీరఙ్గపృథ్వీపతేః,
విచ్ఛేదేన వినాఽరుణాఙ్ఘ్రియుగళం సన్దత్తవాన్ సంప్రతి
శ్రీయోగీన్ద్రవిచారణే నహి తవ శ్రీమద్దయాయాస్సదృక్.

82. విజ్ఞానం సదసద్వివేచనచణం న ప్రాప్య దుష్కర్మభిః
సత్తాశూన్యమతిం ప్రపద్య విషయే సంభ్రామ్యమాణం సదా
మామేకక్షణ ఏవ సంవిరచయన్ దృష్టాన్తహీనశ్రుతిం
స్థాతా కీదృశపుణ్యవాన్ స్ఫుటయశా రామానుజస్త్వమ్బుదః.

83. శాన్త్యాదీన్ సుగుణానవాప్య పరమం ధర్మం ప్రపత్త్యాహ్వయం
కృత్వా మోక్షమియామ ముఖ్యమితి భూవ్యాప్తప్రథాశాలినామ్
గోష్ఠీస్థో న భవామి తేఽఙ్ఘ్రియుగసన్ముక్తిం భజేయం సుఖాత్
ఏషాఽబ్ధాధికదాతృతా తవ యతీడేతద్భవాన్ పశ్యతు.

84. అద్రాక్షం మమ శేషిణం యతిపతిం దృష్టే చ తద్దాసతాం
ప్రాప్తానాం స్పృహణీయపాదయుగళే దాసత్వమాపం మమ
ప్రాప్స్యం ప్రత్నకఠోరపాపమపిబం తత్సద్గుణౌఘామ్బుధిం
ప్రీత్యేతోన్యపుమర్థలాభకథనే సీమా న సన్దృశ్యతే.

85. స్వాధీనశ్రుతిహృద్గతార్థ మధికజ్యోతిస్తదగ్రే స్థితం
స్వామీతి ప్రతిపత్తుమక్షమతయా సంభ్రామ్యమాణాత్మనామ్
అజ్ఞానక్షతికృద్యతిక్షితిపతేస్సంసేవకానాం సతాం
పాదాన్యన్మమ రక్షకం న హి భవేద్యత్కిఞ్చిదప్యాత్మనః.

86. ప్రాప్య క్షుద్రనరాంస్తదాప్తిమజహన్ తానేవ బన్ధూన్ స్మరన్
భ్రామంభ్రామమపి ప్రధావ్య శిథిలో న స్యామితోఽనన్తరమ్
సర్వార్థప్రతిపాదిశాస్త్రనిపుణైః స్తుత్యం యతిక్ష్మాపతిం
ధ్యాయత్స్వాన్తజుషో హి యేఽపి సతతం నశ్శేషిణస్తే బుధాః.

87. విజ్ఞేఽజ్ఞే స్తువతోర్ద్వయోరపి గుణౌ చిత్యాన్నిజ శ్రీగుణ
స్తోమావేదకశబ్దవాననిశమిత్యుత్కృష్టధీభిస్సదా
విజ్ఞేయోజ్జ్వలకీర్తియోగిపతినా వేదాన్ విదిత్వాఽవనౌ
దత్తాం శ్లాఘ్యమతిం నరా న భజతః కామం కలిర్బాధతే.

88. సారాధిక్యసుశాలివర్ధక మహాక్షేత్రోల్లసచ్ఛ్రీపురీ
నేతుశ్శాస్త్రకృతోఽనుభూయ చ కలేర్ధ్వన్యాధ్యగాథా రిపోః
సంపూర్ణస్వమనాస్తతోఽధికబలస్సింహో యతేర్వేద వి
త్కుజ్ఞాన్యాఖ్యతరక్షవస్త్విహ భువీత్యద్ధాయ దై త్త త్సువే.

89. స్తోతుం దుశ్శకశీలలక్ష్మణమునే జ్ఞాత్వా త్వదీయాన్ గుణాన్
స్తోతా స్యాం యది దోషకృత్తదకృతౌ త్వత్సద్గుణానాం మహాన్
ఉత్కర్షో భవితేతి మయ్యతితరాం తూష్ణీం స్థితే మన్మనః
స్తుత్యా హీనమసద్భవేత్త్వ మిహ కిం స్మర్తేతి భీతోఽస్పృహమ్.



90. న ధ్యాయన్తి భవాపహం పతిమిహ క్షోణీతలే కిఙ్కరం
మాం కర్తుం స్వయమాగతం యతిపతిం తస్మిన్న బధ్నన్త్యపి,
కావ్యం తత్ప్రవితన్వతాం చరణయోః కుర్వన్తి నో మాలికాః
పౌష్పీమజ్ఞతరా నిమజ్జ్య మనుజాః క్లిశ్యన్త్యహో జన్మసు.

91. అజ్ఞానాధికశైవతంత్రకథక ప్రోక్తాఽసదర్థాభిధ
ధ్వాన్తాధిక్య కృతావసానజగతీమోహాన్ధకార క్షతేః,
స్వీయోద్భాసికృపాం ప్రదాయ సకలక్షేత్రజ్ఞరాడ్జఙ్గరాట్
ఇత్యేవంవిధ మర్థమప్యకథయద్యోగీ మహాపుణ్యవాన్.

92. పుణ్యం న వ్రతమాచరం తవ పదప్రాప్త్యైకహేతుం భృశం,
దుష్ప్రాపం శ్రవణం చ నావదమృజుశ్రౌత ప్రబన్ధవ్రజైః.
దుర్విజ్ఞేయ సుకీర్తిమాన్ యతిపతే త్వం మేఽద్య చక్షుర్భృదో
రన్తః ప్రాప్యసుగోచరస్థిత ఇహ బ్రూయాద్భవాన్ కారణమ్.

93. కష్టార్థాన్ నిగమార్థ ఇత్యభిదధద్దుష్టైః కృతం భ్రామకం
వాక్యం ప్రాస్య మహోపకృత్కిల మహాపాపం సమూలం మమ,
దృష్ట్వైత్య స్వకృపాఖ్యతైక్ష్ణ్యవదసిం కృత్వా వికోశం భృశం
ఛిత్త్వోత్పాదితవాన్ యథార్థసుతపా రామానుజార్యాహ్వయః

94. దత్తే న్యాస తపోఽనుయచ్చ్యుతి పరాం ప్రాప్యోచితాం సంపదం
భక్త్యాఖ్యామవినాశ్యజన్మభవదక్రూరాఘ మప్యస్యతి
స్వీయానా మనఘో దదాతి చ పరం ధామేతి యోగీడ్దివం
కిఞ్చిత్తద్గుణభిన్న మాదృతియుతః ప్రేమ్ణా న భోక్ష్యామ్యహమ్.

95. స్థిత్వాన్తస్సకలాత్మనామపి కృషీ రుజ్జీవనార్థాః పరం
కృత్యోత్కృష్టగతిం భృశం ప్రవిదధత్తేషాం చ సర్వేశ్వరః
నిస్స్నేహోఽహి భవేద్యథాఖిలచితాం ముక్తిం ప్రదాస్యంస్తథా
వ్యోమ్నో భువ్యవతీర్య మే యతిపతిస్తేనే చతస్రశ్శ్రుతీః.

96. ప్రోద్యద్దుఃఖగత ప్రదుష్కృతవశాదప్రాప్య ధర్మేగ్రియే
విశ్వాసం ప్రబలం కుగంధపిశితప్రాయస్య దేహస్య హి
ఆశైథిల్యగతే భవేషు చ రతో భూత్వా నిపత్యాపి మే
సన్త్యేకస్య సురక్షకా యతిపతిం మత్స్వామినం సంశ్రితాః.

97. మత్ప్రాప్యాంస్తు వినా మదాశ్రితగుణస్తోత్రస్వభావా న హి
జ్ఞాత్వేతి స్వమవాప్య దాస్యకరణే సక్తస్వభావాత్మనామ్
సుశ్లిష్టాబ్జపదానవాప్య సతతం దాస్యం విధాతుం వ్యథాత్
శ్రీమల్లక్ష్మణదేశికస్స్వకృపయా మామద్య సత్తాశ్రయమ్

98. మద్రామానుజదేశికశ్శరణ మిత్యుక్తౌ శుభయాం దివి
న్యస్యేద్వా స్వపదే స్థితేఽపి నిరయే నిక్షిప్య వా తాపయేత్
తేచోభేఽప్యనుగచ్ఛదాదిరహితభ్రామ్యజ్జనౌ స్థాపయేత్
నో చేతస్స్వవశే త్యజేన్న శిథిలీభూయా మనో మద్గతేః.

99. తర్కస్థాపిత దుర్మతాః క్షపణకా బుద్ధాః పిశాచోపమాః
శైవా దీర్ఘజటేశసూక్తినిపుణాశ్శూన్యార్థవాదాస్తథా
అజ్గీకృత్య చతుశ్శ్రుతీః కుమతయో నీచాశ్చ నాశం గతాః
సంప్రాప్తే సతి రమ్యకల్పకతరౌ రామానుజే భూతలమ్.

100. ప్రాప్తో మద్ధృదయాఖ్యరమ్యమధుపస్త్వత్పాదపఙ్కేరుహ
ప్రోద్యత్సద్గుణశుద్ధమాక్షికరసం పీత్వైకవస్తుం త్వయి
దాతవ్యం హి తదేవ లక్ష్మణమునే నైతద్వినాఽన్యక్షమం
భోక్తుం కిఞ్చిదతఃపరం తదితరత్సందర్శ్య నో మోహయేః

101. వ్యామోహావహ పుణ్యపాపకపటైః పాశైః పినద్ధం తతో
మామజ్ఞం పరిమోహయజ్జనిగతం దుఃఖం వ్యపోహ్యావితుమ్
కుర్వన్ ప్రేమ యతీశ్వరేతివచనం నిధ్యాయ తే భోగ్యతాం
శైథిల్యం భజతాం వదన్తి సుజనా దోషం సదా స్నిహ్యతామ్.



102. ధాత్వా తే సుగుణాన్ మనశ్శిథిలతాం ధత్తే రసజ్ఞా చ మే
మత్స్వామిన్ యతిశేఖరేతి సతతం వక్త్యేకతానా సతీ
క్రూరాఘస్య కరౌ మమ ప్రణమతో ద్రష్టుం దృశౌ వాఞ్ఛతః
వార్ధ్యన్తావృతభూతలే మయి తదౌదార్యం కథం హ్యుచ్ఛ్రితమ్.

103. భూత్వా ప్రౌఢకఠోరరుద్విసదృశస్సింహస్సురారేస్తదా
సాసేర్వృద్ధ సువర్ణభాసురతనుచ్చేత్తుర్యశశ్శాలయః,
యస్త్వైధన్త ఫలోన్ముఖా హృది యతీట్ఛారీరకర్మోద్భవం
దుఃఖం మే స నివర్త్య హస్తఫలవత్ ప్రజ్ఞాం దయాళుర్దదౌ.

104. పాణిస్థామలకోపమం మధురిపౌ సన్దర్శితేఽపి త్వయా
సౌన్దర్యాదిగుణానహం తవ తనౌ దీప్తాన్ వినా నాఽర్థయే,
సంసారాహ్వయకర్దమేఽస్తు వసతిర్జ్యోతిర్మయే ఖే గతిః
కుర్యాశ్చేత్త్వమిమాం కృపాం ధృతిమిమాం యోగిన్మదిష్టార్థద.

105. శ్లాఘ్యోర్మావమృతోదధౌ మధురిపోర్నిద్రావతః పాదయోః
ప్రహ్వై ర్మానసమానితాతివిమలజ్ఞానం సువేదోజ్జ్వలైః,
సేవ్యాఙ్ఘ్రిం యతిరాజమాశ్రితవతాం హృష్టాశయానాం సతా
మాప్లుత్యోత్కట ఘోషనర్తనపదం దాసస్య మే వాసభూః.

106. వైకుణ్ఠం వృషభాచలం వనగిరిం వాసక్షితిం మాయినః
శ్రీకాన్తస్య బుధా వదన్తి సహ తై రాగత్య వాసస్థలమ్
తస్య శ్రీయతిరాజచేతసి మమ స్వాన్తాన్తరే వాసభూః
తస్య స్వస్య మహాప్రమోదభరతస్సంప్రత్యుపేత్యాదరాత్.

107. ప్రేమప్రాపిసుశీల లక్ష్మణమునే విజ్ఞప్తి రేకాఽస్తి మే
కుల్యావ్యాపిరుజాఢ్యదేహనివహే జన్మవ్యథాద్యైర్మయి
సంపీడ్యేఽప్యమితైర్వ్యథాసముదయైస్సర్వత్ర మాం సర్వదా
త్వద్దాసేషు విధాయ సక్తమనసం తద్దాసమేవం తను.

108. పుఞ్జీభూతసమస్తభక్తిమదయి స్వాన్తాఽభిసంవృద్ధయా
భక్త్యా వ్యాప్తయశస్కలక్ష్మణమునేః పాదామ్బుజే సన్తతమ్,
అస్మన్మూర్ధని ధర్తుముజ్జ్వలరుషప్రస్పందకేదారవ
ద్రజ్గక్ష్మాధిపబాహుమధ్యలలితాం పద్మాలయాం సంశ్రయే.

ఇతి
శ్రీహరికులతిలక శ్రీరఙ్గగురుచరణతనూభవేన
శ్రీనివాసదాసేన విరచితా
భగవద్రామానుజమునివిషయ
శ్రీరఙ్గామృతకవి విరచిత
ద్రావిడ ప్రబన్ధ
సంస్కృతపదవ్యాఖ్యా
శ్లోకరూపా
పరిసమాప్తా

* * *